ఆదివారం నవ్య వారపత్రిక సాహితీ వినోదాల వేదిక
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

శ్రీకాకుళం fb.com/vaartha

PUBLISHED FROM SRIKAKULAM, VISAKHAPATNAM ,VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM

13-7-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 163, పేజీలు : 10+6 వెల : 6.50

ఫ్రాన్స్ 'నేషనల్ డే' వేడుకలకు ప్రధాని మోడీ

ప్రపంచ వేద విజ్ఞాన కేంద్రంగా ఎస్‌కెయు

## అధికారంలోకి వచ్చాక సంపద సృష్టిస్తాం సంక్షేమం సాధిస్తాం..



రాష్ట్రానికి విభజన నష్టం కంటే వైఎస్సార్సీతో జరిగిన నష్టం ఎక్కువ

జల్లికట్టుకోసం తమిళనాడు ఏకమైంది రాష్ట్రంకోసం మనం కాలేమా?

రాష్ట్రాన్ని మళ్లీ గాడిన పెడతా..

మీడియాతో ఇష్టాగోష్టిలో మాజీ సిఎం చంద్రబాబు

**అమరావతి, జులై 12, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర విభజన సమయంలో ప్రజలు బాధను అనుభవించారి, రాష్ట్రం కూడ నష్టపోయిందని, కానీ రాష్ట్రానికి విభజనతో జరిగిన నష్టం కంటే వైఎస్సార్సీ పాలనలోనే ఎక్కువ నష్టం జరిగిందని టిడిపి అధినేతచంద్రబాబునాయుడు అన్నారు. సిఎం జగన్ మూర్ఖపు నిర్ణయాలకు రాష్ట్రం బలైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.. జగన్ తన అసమర్ధతతో పోలవరంను, కక్షతో అమరావతిని నాశనం చేశారని అన్నారు.. దీని వల్ల అంతిమంగా నష్టపోయింది రాష్ట్రం, ప్రజలే అన్నారు.. బుధవారం ఉండవల్లిలోని తన నివాసంలో మీడియా ప్రతినిధులతో చంద్రబాబు చిట్‌చాట్ చేశారు. రాష్ట్రంలోని ప్రస్తుత పరిస్థితులు, పాలనా పరమైన వ్యవహారాలు, ప్రజల సమస్యలు, టిడిపి నిర్వహించబోయే కార్యక్రమాలపై తన ఆలోచనలను పంచుకున్నారు..

**మహిళ జీవితాలు మార్చేలా మహాశక్తి':**

మహానాడులో భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ప్రకటించిన పథకాలను మరింతగా ప్రజల్లో తీసుకెళ్లనున్నట్టు తెలిపారు. ఇప్పటికే బస్సు యాత్ర నడుస్తోందని, మహిళలకు ప్రకటించిన పథకాలపై ప్రత్యేకంగా ప్రచార కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈనెల14న పార్టీకార్యాలయంలో మహాశక్తి కార్యక్రమంపై ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని చంద్రబాబు తెలిపారు.. బస్సులు, కార్లు ద్వారా మహిళా నేతలు, కార్యకర్తలు రాష్ట్రవ్యాప్తంగా 50 రోజులపాటు పర్యటనలు చేస్తారని అన్నారు. ఇందులో భాగంగా వేలాది గ్రామాల్లో డోర్‌టుడోర్ ప్రచారం ఉంటుందని అన్నారు. అన్ని అంశాలు చర్చించి మహిళలకు సంబంధించిన 'తల్లికి వందనం', 'మూడు గ్యాస్ సిలెండర్లు ఉచితం', 'ఆడబిడ్డ పథకం కింద నెలకు రూ.1500, ఉచిత బస్సు ప్రయాణం కార్యక్రమాలు ప్రకటించినట్టు ≫5



### ఎన్నికలు వస్తున్నాయి..

## సిద్ధంకండి: సిఎం

**విజయవాడ,జులై12 ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో మరో తొమ్మిదినెలల్లో ఎన్నికలు వస్తున్నాయని,సిద్దపడాలని సిఎం జగన్ స్పష్టం చేసారు.బుధవారం మంత్రి మండలి సమావేశం తరువాత ఆయన మంత్రులతో మాట్లాడుతూ జగన్న సురక్షణను గమనించాలన్నారు.రాష్ట్రంలో నిర్దేశిత షేడ్యూల్ మేరకు ఎన్నికలు జరుగుతాయన్నారు.మన లక్ష్యం 175/175 ఇందుకుఅనుగుణంగా వ్యూహాత్మకంగా ముందుకు వెళ్లాలన్నారు.ఎన్నికలకు ఇంకా మిగిలి ఉన్నది తొమ్మిది నెలలేనన్నారు.ఈ తొమ్మిది నెలలు మనం కష్టపడితే మన అనుకున్న లక్ష్యాలకుఅనుగుణంగా పూర్తిస్థాయి గెలుపు మన దేనన్నారు. ఉద్యోగుల వేతనాల సవరణ కోసం కమిటీ వేసామన్నారు. లంక భూములు, అసైన్డ్ ≫2

### లంక భూములపై హక్కు

# సాగుదారులకే

- కేబినెట్ సమావేశంలో నిర్ణయం
- అమరావతి ఆర్-5 జోన్‌లో 47 వేల ఇళ్లు
- వర్సిటీ అధ్యాపకుల రిటైర్మెంట్ 65కు పెంపు
- గండికోట రిజర్వాయర్ నిర్వాసితులకు ప్యాకేజి
- శ్రీసిటీలో కోకోబటర్, పౌడర్ ఫ్యాక్టరీ నిర్మాణం

**విజయవాడ,జులై12, ప్రభాతవార్తప్రతినిధి:** భూమిలేని నిరుపేదలకు అసైన్డ్‌ల్యాండులు, లంక భూములను వాటి సాగుదారులకే కేటాయింపుకు మంత్రి మండలి సమావేశం కీలక నిర్ణయం తీసుకుంది.కృష్ణా,గోదావరి లంకభూముల్లో ఇప్పటికే వాటిని సాగు చేసుకుంటున్న రైతులకు వాటిపై హక్కు కల్పించింది. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధ్యక్షతన సచివాలయంలోని కేబినెట్ సమావేశ మందిరంలో మంత్రిమండలి భేటీ జరిగింది. సిఆర్‌డిఎ పరిధిలోని ఆర్-5 జోన్‌లో 47వేల ఇళ్ల నిర్మాణాలకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. మొత్తం 55 అంశాలు అజెండా మంత్రి మండలి సమావేశం జరిగింది.ఆయా అంశాలపై మంత్రిమండలి క్షుణంగా చర్చించింది. మొత్తం 63,191,84 ఎకరాల అసైన్డ్‌మెంట్ ల్యాండ్స్, లంకభూముల విషయంలో 66,111 మందికి పూర్తి హక్కులు కేటాయిస్తూ కేబినెట్ తీసుకున్న నిర్ణయం తీసుకుంది.ఈ ప్రతిపాదనపై సిఎం జగన్ మాట్లాడుతూ లంకభూముల సాగుదారులకు పట్టాలు అందిస్తామన్న మన మాటను నిలుపుకుంటున్నామన్నారు. అసైన్డ్ భూములకు సంబంధించి మనం గతంలోఇచ్చిన వాగ్దానాలకు అనుగుణంగానే చర్యలు తీసుకుంటు న్నామన్నారు. లంక భూముల సాగుదారులకు పట్టాలను అందించే కార్యక్రమాన్ని త్వరలో అమలు చేస్తామన్నారు.లంకభూములకు సంబంధించి రెవెన్యూ యంత్రాంగం 9,062.39 ఎకరాలకు సంబంధించిన 19,176 దరఖాస్తులను అర్హమైనవిగా గుర్తించింది.ఎ-కేటగిరిలో 475.93 ఎకరాలను,1,178 మందికి, బి.- కేటగిరిలో 848.22 ఎకరాలను 2,333 మందికి,సీ- కేటగిరిలో 7,73,25 ఎకరాలు 15,665 మందికి ఇవ్వాలని నిర్ణయించారు.

ఈ భూములకు జిల్లా కలెక్టర్ సంతకంతో పట్టాలు ఇస్తారు.లంకభూముల పంపిణీలో అత్యధికంగా కృష్ణాజిల్లాలో 3,570 ఎకరాలకు సంబంధించి 6,257 మందికి పట్టాలు ఇవ్వనున్నారు.రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం లంకభూములకు పట్టాలను అందజేస్తోందని సిఎం జగన్ గతంలోనే స్పష్టం చేసారు.ఈ వారంలో మంత్రి మండలి సమావేశం సిఎం జగన్ అధ్యక్షతన జరుగుతుంది,ఈ సమావేశంలో లంకభూములను సాగు చేసుకుంటున్న రైతులకు పట్టాలు ఇచ్చే దిశలో ప్రతిపాదన ప్రవేశపెట్టి తీర్మానం చేస్తారు.త్వరలో లంకభూములకు సంబంధించి రైతులకు పట్టాలనుఇచ్చే కార్యక్రమాన్ని సిఎం జగన్ చేపడతారు. లంక భూములసాగుదారులకు గతంలో మనం ఏమైతే హక్కులు ≫2

## వలంటీర్ల జీతం రోజుకు 164 రూపాయలా?

వారి పరిస్థితిపై విచారం వ్యక్తం చేసిన పవన్

వలంటీర్లలో కొందరు ఇళ్లలో రెక్కీ చేస్తున్నారు

లొంగకపోతే పథకాలు ఆపేస్తామని బెదిరిస్తున్నారు

తాడేపల్లిగూడెం బహిరంగసభలో జనసేనాని

**తాడేపల్లిగూడెం, జులై12,ప్రభాతవార్త:** జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వలంటీర్లను వదలలేదు. వారాహి విజయ యాత్ర రెండో విడతలో భాగంగా పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం ఎస్.వి.ఆర్. సర్కిల్‌లో బుధవారం రాత్రి జరిగిన బహిరంగ సభలో వారాహి వాహనంపైనుంచి పవన్ ప్రసంగించారు. వలంటీర్‌కు ప్రభుత్వం ఇచ్చే ఒక రోజు జీతం 164 రూపాయలు 38 పైసలు బూమ్ బూమ్‌కు ఎక్కువ...ఆంధ్రా గోల్డ్‌కు తక్కువ... అంటూ మద్యం ధరలతో పోల్చి చెప్పారు. వలంటీర్లు తనకు సోదర సమానులని అన్నదమ్ములు, అక్కా చెల్లెలు లాంటివారు, ఇపుడు వస్తున్న రూ.5 వేలకు మరో రూ.5 వేలు వేసి ఇచ్చే మనసున్న వాడిని...అంటూనే మరోవైపు వలంటీర్లలో పుచ్చులు, కుళ్లిపోయిన వ్యక్తులు, క్రిమినల్స్ ఉన్నారంటూ తీవ్ర స్థాయిలో విమర్శించారు. వలంటీర్లు అనే గద్దల కాళ్లు కింద జనం కోడి పిల్లల్లా నలిగిపోతున్నారని పేర్కొన్నారు. ఏ వలంటీరు అయినా ఇబ్బంది పెడితే పోలీస్ స్టేషన్‌కు వెళ్లండి, జనసేనను ఆశ్రయించండి అంటూ పిలుపు ఇచ్చారు. వలంటీర్లు ఇళ్లలో రెక్కీ చేస్తున్నారంటూ పవన్ తీవ్రమైన వ్యాఖ్యలు చేసారు. ఒంటరి ఆడ పిల్లలను టార్గెట్ చేస్తున్నారని, పెద్దలు ఇంట్లో లేని సమయంలో వెళ్లి వాళ్లను లొంగదీసుకుంటున్నారని, లొంగకపోతే పథకాలు ఆపేస్తామని బెదిరిస్తున్నారని వాలంటీర్లనుద్దేశించి పవన్ తీవ్రమైన



తాడేపల్లిగూడెం బహిరంగ సభలో ప్రసంగిస్తున్న జనసేన అధినేత పవన్

ఆరోపణలు చేసారు. తిరుపతిలో ఎర్ర చందనం స్మగ్లింగ్, గుంటూరులో రౌడీయిజం, మద్యం అక్రమ రవాణా వంటి కేసుల్లో వలంటీర్లు పట్టుబడ్డారని ఉదహరించారు. జగన్ మాట్లాడితే నేను హైదరాబాద్‌లో ఉంటున్నానంటాడు, మరి వలంటీర్లు ద్వారా సేకరించిన ఈ రాష్ట్ర ప్రజల మొత్తండేటా హైదరాబాద్ నానక్ ≫2

## ఎపి పిఆర్సీ చైర్మన్‌గా మన్మోహన్‌సింగ్

**విజయవాడ,జులై12, ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి ప్రభుత్వ ఉద్యోగుల వేతన సవరణకు 12వ పీఆర్సీని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వం ఇటీవల ఉద్యోగులకు 12వ పేస్కేలు సవరణకు సంబంధించి కమిటీని నియమిస్తామని వాగ్దానం చేసింది.ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఉద్యోగుల వేతన సవరణకు 12వ పీఆర్సీని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

ఈ కమిటీకి చైర్మన్‌గా విశ్రాంత ఐఎఎస్ అధికారి మన్మోహన్‌సింగ్‌ను నియమిం చింది. ఏడాదిలోగా పీఆర్సీసీ వివిధ అంశాలపై అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల్లో పేర్కొంది, వివిధ ప్రభుత్వశాఖలు, కేటగిరిలకు చెందిన ఉద్యోగులందరి వివరాలు, వారికి సంబంధించిన అంశాలతో పాటు స్థానికంగా ఉన్న పరిస్థితులు, కరువు భత్యంపై అధ్యయనం చేసిన తరువాత సిఫార్సులు చేయాలని పీఆర్సీకి ప్రభుత్వం సూచించింది.

ఉద్యోగుల వేతనాల పెంపు ఇతర సదుపాయాల కల్పన తదితరంశాలపై పీఆర్సీ పరిశీలన చేస్తుంది.12వ పీఆర్సీని ఏర్పాటు చేయాలని ప్రభుత్వ ఉద్యోగులు ఆందోళన చేసారు.ఈ క్రమంలో వారిని మంత్రుల కమిటీ ద్వారా చర్చలకు పిలిచిన ప్రభుత్వం పీఆర్సీ ఏర్పాటుకు అంగీకరించింది.ఈ కమిటీకి సంబంధించిన పలు వివరాలను ప్రభుత్వం ప్రకటించాల్సి ఉంది.



## తక్కువ ధరకే టమాటా!

అందించేందుకు కేంద్రం వ్యూహం

మిగులు రాష్ట్రాలు ఎపి, కర్ణాటక, మహారాష్ట్ర నుంచి కొనుగోలు చేసి ఇతర రాష్ట్రాలకు సరఫరా

కొన్ని రాష్ట్రాల్లో రూ. 250 దాటిన ధర

**న్యూఢిల్లీ, జులై 12:** దేశవ్యాప్తంగా టమాటా ధరలు మండి పోతున్నాయి. అన్ని రాష్ట్రాల్లో దాదాపు కిలో టమాటా ధర రూ.150 నుంచి రూ.200 పలుకుతోంది. కొన్ని ప్రాంతాల్లో అయితే రూ. 250 కంటే అధిక ధరకు టమాటాను విక్రయిస్తున్నారు. అయితే ఇటీవల భారీగా పెరిగిన చికెన్ ధరలు, నేల చూపులు చూడటంతో కిలో చికెన్ రూ.150 నుంచి రూ.180 మధ్య అమ్ముతున్నారు. దీంతో చికెన్ కన్నా టమాటానే ఎక్కువ ధర ఉందని నెటిజన్లు ట్రోల్స్ చేస్తున్నారు. అటు ప్రతిపక్షాల నుంచి కూడా కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. టమాటా ధరలను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం నియంత్రించలేకపోతోందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే కేంద్ర ప్రభుత్వం, టమాటా ధరలను తగ్గించి అందరికి అందుబాటులో ఉండేలా చర్యలు చేపడుతోంది. అయితే ఈ టమాటా పంటను ప్రభుత్వం అధిక సంఖ్యలో సేకరించి సబ్సిడీ మీద వినియోగదారులకు అందించాలని కేంద్రం నిర్ణయం తీసు ≫2



ప్రయోగానికి సిద్ధంగా ఉన్న ఎల్‌విఎం3-ఎం4 రాకెట్

## 'చంద్రయాన్'కు కౌంట్‌డౌన్

రేపే ముహూర్తం, షార్‌లో తుది ఏర్పాట్లు

పర్యవేక్షిస్తున్న ఇస్రో చైర్మన్ సోమనాథ్

**శ్రీహరికోట (తడ), జులై 12 ప్రభాతవార్త:** చంద్రయాన్-3 ఉపగ్రహం చంద్రుని వైపు దూసుకెళ్లే సమయందగ్గరపడింది. శుక్రవారం మధ్యాహ్నాం 2.35 గంటలకు తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని సతీష్‌థవన్ అంతరిక్ష కేంద్రం నుంచి ఈ ఉపగ్రహాన్ని ప్రయోగిస్తున్నారు. ఇక్కడి సెకండ్ లాంచ్ ప్యాడ్‌పై ఎల్‌విఎం3-ఎం4 రాకెట్ ద్వారా ఈ ఉపగ్రహాన్ని అంతరిక్షంలో ప్రవేశపెట్టనున్నారు. ఇందుకు సంబంధించి గురువారం మధ్యాహ్నాం 2.35 గంటలకు కౌంట్‌డౌన్ ప్రారంభం కానుంది. ఈ కౌంట్‌డౌన్‌లో అన్ని ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ వ్యవస్థలను సరిచూసుకొని ఇంధనాన్ని నింపే ప్రక్రియ కొనసాగిస్తారు. ద్రవ ఇంధన దశ, అతి శీతల క్రయో ఇంధన దశను నింపడం ముగించి రాకెట్‌ను ప్రయోగానికి సిద్ధం చేస్తారు.

ఇందుకు సంబంధించి శాస్త్రవేత్తలు షార్‌లో ఎంఆర్ఆర్, ఎల్‌ఎబి సమావేశాలు నిర్వహించారు. లాంచ్ రిహార్సల్స్‌ను విజయవంతంగా పూర్తి చేశారు. ఈ ప్రయోగ వీక్షణకు కేంద్ర శాస్త్ర సాంకేతికశాఖ మంత్రి జితేంద్రప్రసాద్‌తో పాటు పలువురు విఐపిలు వస్తున్నట్లు తెలిసింది. ఇస్రో చైర్మన్ ఎస్. సోమ నాథ్ ఆధ్వర్యంలో రాకెట్ ప్రయోగ ఏర్పాట్లు చేస్తున్నారు. ఇదిలావుంటే ఎల్‌విఎం3-ఎం4 రాకెట్ ప్రయోగానికి సంబంధించి ఇస్రో విడుదల చేసిన వీడియోలో అత్యద్భుత దృశ్యాలు ఉన్నాయి. రైలు పట్టాల వంటి దారిలో రాకెట్ లాంచ్ ప్యాడ్‌కు వెళ్లే సమయాన దూరంగా ఉన్న తాటిచెట్లు కూడా ఈ దృశ్యాలలో కనిపించి కనువిందు చేశాయి.

చంద్రయాన్-3లో ప్రయోగించే ల్యాండర్, రోవర్‌లు చంద్రునిపై దిగినప్పుడు జరిగే ప్రక్రియను కూడా ఊహాచిత్రాలలో పొందుపరిచారు. రాకెట్ శీర్షభాగాన చంద్రయాన్-3ని అమర్చిన ప్రదేశాన్ని కూడా గ్రాఫిక్స్‌లో ఉంచారు. మొత్తంమీద రాకెట్ ప్రయోగ సన్నాహాలలో శాస్త్రవేత్తలు తలమునకలై ఉంటే, ఇప్పటికే ప్రసార మాధ్యమాల ద్వారా చంద్రయాన్-3 గురించిన సమాచారం ఎప్పటికప్పుడు దేశ ప్రజలు తెలుసుకుంటూనే ఉన్నారు. శ్రీహరికోటలో ఈ రాకెట్ ప్రయోగానికి ≫2

## మదనపల్లెలో రైతు దారుణ హత్య

కాళ్లు, చేతులు కట్టేసి హతమార్చిన వైనం


నిందితుల కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు

**మదనపల్లెక్రైం, జులై 12 ప్రభాతవార్త :** రైతు దారుణ హత్యకుగురైన సంఘటన మదనపల్లెలో మంగళవారం రాత్రి చోటు చేసుకొంది. రైతుకు కాళ్లు, చేతులు కట్టేసి గొంతు నులిమి హత్య చేశారు. వివరాలిలావున్నాయి. మండలంలోని కొండామర్రిపల్లె పంచాయితీ బోడిమల్ దిన్నెకు చెందిన మంచూరి రాజారెడ్డి అలియాస్ రాజశేఖర్‌రెడ్డి(60)రైతు ఇతనికి భార్య జ్యోతి, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కాగా మంగళవారం సాయంత్రం పాలు పితికి సమీపంలోని పాల కేంద్రానికి తీసుకెళ్లాడు. ఈ క్రమంలో డిపోలో పాలు పోసిన అనంతరం రాత్రి 8గంటల సమంయలో తిరిగి ఇంటికి బయలుదేరాడు. దారిలో చెరువు మొరవ వద్ద గుర్తు తెలియని వ్యక్తులు కాళ్లు, చేతులు కట్టేసి గొంతుకు టవల్ బిగించి హత్య చేసి ఉండడాన్ని స్థానికులు గుర్తించి బాధిత కుటుంబ సభ్యులకు, తాలూకా పోలీసులకుసమాచారంఅందించారు. సిఐ సత్య నారాయణ సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని ≫2

## ఆలయ అర్చకులకు ఇక 'నో' రిటైర్మెంట్

కేబినెట్ సమావేశంలో నిర్ణయం

**విజయవాడ,జులై12,ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖలో భూముల కుంభకోణంపై మరో మారు విచారణ చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకు న్నట్లు ఏపీ సమాచార,పౌర సంబంధాల మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ స్పష్టం చేసారు. ఏపీ మంత్రి మండలి సమావేశా లను ఆయన బుధవారం మీడియాకు వివరిస్తూ విశాఖ ల్యాండ్ స్కామ్‌కు సంబంధించి సిట్ ఇచ్చిన నివేది కను మంత్రి మండలి ఆమోదించిందన్నారు, దేవాలయాల్లో అర్చకులకు శాశ్వతంగా పనిచేసే అవకాశం కల్పించామన్నారు.వారికి ఇక ఉద్యోగ విరమణ ఉండదన్నారు.అందుకు అనుగుణంగా చట్టాన్ని సవరించనున్నామన్నారు.దీంతో పాటు కొన్ని ఆలయాల అర్చకులకు వేతనాలు పెంచుతామన్నారు. పోలవరం ప్రాజెక్టు పునరావాసం కోసం ప్రత్యేకంగా ఇంజినీరింగ్ విభాగం ఏర్పాటు చేసామన్నారు. అంతేకాకుండా ఈ విభాగంలో పోస్టుల భర్తీ చేస్తామన్నారు. సిఎం జగన్ ప్రతిపాదించిన తీర్మానాలకు మంత్రి మండలి ఆమోదం తెలిపిందన్నారు.రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటైన జిల్లాల్లో 13 డిప్యూటీ కలెక్టరుల పోస్టులను ఏర్పాటు చేస్తామన్నారు. ఎపి లోని అయిదు కొత్త వైద్య కళాశాలల్లో



706 పోస్టులు ఏర్పాటు చేస్తున్నామన్నారు.బోధన కోసం 480 పోస్టుల భర్తీచేస్తామన్నారు. ఇందుకు మంత్రి మండలి ఆమోదం తెలిపిందన్నారు.సున్నా వడ్డీ కింద రూ.1,350కోట్లు, జగనన్న విదేశీ విద్య తదితర పథకాలకు ఆర్థిక సాయం అందించేందుకు కేబినేట్ ఆమోదం తెలిపిందన్నారు,.20 యేళ్ల హక్కులు లేని అసైన్డ్ భూములకు హక్కులు కల్పిస్తూ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.22ఏలో ఉన్న ఇనాం భూముల విషయంలో హక్కులు కల్పించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింద న్నారు.20 ఏళ్లగా హక్కులు లేని అసైన్డ్ భూములకు హక్కులు కల్పిస్తూన్నట్లు తెలిపారు.



భారత్‌లో అమెరికా రాయబారి ఎరిక్ గార్సెట్టి బుధవారం కేంద్ర మంత్రి జితేంద్రసింగ్‌తో భేటీ దృశ్యం

# సుప్రీంకోర్టు జడ్జిలుగా జస్టిస్ భూయాన్, జస్టిస్ భట్

**న్యూఢిల్లీ, జులై 12:** తెలుగు రాష్ట్రాలతో సంబంధం ఉన్న ఇద్దరు హైకోర్టు న్యాయమూర్తులు సుప్రీంకోర్టు జడ్జీలుగా నియమితులయ్యారు. ప్రస్తుత తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన్, కేరళ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేస్తున్న జస్టిస్ ఎస్.వెంకటనారాయణ భట్‌లను సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా నియమిస్తున్నట్లు కేంద్రం వెల్లడించింది. ఇటీవల సర్వోన్నత న్యాయస్థానం కొలీజియం చేసిన సిఫారసు మేరకు వీరి నియామకాన్ని రాష్ట్రపతి ఖరారు చేశారు. వీరి నియామకంపై కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్వాల్ బుధవారం ట్వీట్ చేశారు. తాజా నియామకాలతో సుప్రీంకోర్టుకు మంజూరైన న్యాయమూర్తుల సంఖ్య 34 కాగా, ప్రస్తుతం 30 మంది జడ్జిలు మాత్రమే పనిచేస్తున్నారు. ఇంకా నాలుగుపోస్టులు ఖాళీగా ఉన్నాయి. అయితే వీరిద్దరూ ప్రమాణస్వీకారం చేసిన తర్వాత సుప్రీంకోర్టులో పనిచేసే న్యాయమూర్తుల సంఖ్య 32కి చేరుకోనుంది. జస్టిస్ ఉజ్జల్ భూయాన్ 2011 అక్టోబర్ 17న గువాహటి హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. ఆ హైకోర్టు నేపథ్యం ఉన్న న్యాయమూర్తుల్లో ఆయన అత్యంత సీనియర్. 2022 జూన్ 28 నుంచి తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా సేవలందిస్తున్నారు. హైకోర్టు న్యాయమూర్తిగా సుదీర్ఘకాలం సేవలు అందించిన జస్టిస్ భూయాన్ న్యాయరంగానికి సంబంధించిన విభిన్న అంశాలపై విశేష అనుభవం సంపాదించారు. ట్యాక్సేషన్‌లో ప్రత్యేక నైపుణ్యం పొందారు. ఆయన బాంబే హైకోర్టు న్యాయమూర్తిగానూ సేవలందించి ట్యాక్స్ సంబంధిత కేసులను విచారించారు. మంచి గౌరవం, నిబద్ధత, సమగ్రత ఉన్న న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన్ అని ఇటీవల సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. జస్టిస్ వెంకటనారాయణ భట్ 2013 ఏప్రిల్ 12న ఏపీ హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. ఆ హైకోర్టు నేపథ్యం ఉన్నవారిలో ఆయన అత్యంత సీనియర్ న్యాయమూర్తి. 2022 జూన్ నుంచి ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు సుప్రీంకోర్టులో ప్రాతినిధ్యం లేదు. 2019లో మార్చిలో జస్టిస్ భట్ కేరళ హైకోర్టుకు బదిలీ అయ్యారు. 2023 జూన్ 1 నుంచి ఆ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా సేవలందిస్తూ వస్తున్నారు. ఆంధ్రప్రదేశ్, కేరళ హైకోర్టుల న్యాయమూర్తి, ప్రధాన న్యాయమూర్తిగా ఆయన న్యాయరంగానికి సంబంధించిన వివిధ శాఖల్లో విస్తృత అనుభవంగడించారు. విభిన్న కోణాలను స్పృశిస్తూ రాసినతీర్పులు ఆయన న్యాయ చతురత, సామర్థ్యాన్ని చాటిచెబుతాయి.

# సాగుదారులకే

≫ కల్పిస్తామన్నామో వాటినన్నింటిని అమలు చేస్తామన్నారు. శ్రీకాకుళం జిల్లా భావనపాడు- మూలపేట పోర్టు నిర్మాణం కోసం రూ.3,880 కోట్ల రుణాన్ని పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా తీసుకునేందుకు మంత్రివర్గం ఆమోదించింది. స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు(ఎస్ఐపీబీ) సమావేశంలో ఆమోదం తెలిపిన ప్రాజెక్టుల ఏర్పాటుకు మంత్రిమండలి అనుమతినిచ్చింది. ఇందులో కడప జిల్లాలో 3314.93 మిలియన్ యూనిట్ల కరెంటు ఉత్పత్తి లక్ష్యంగా జెఎస్‌డబ్ల్యు నియో ఎనర్జీలిమిటెడ్ పరిశ్రమ,కడప జిల్లాలో 3314.93 మిలియన్ యూనిట్ల కరెంటు ఉత్పత్తి లక్ష్యంగా జెఎస్‌డబ్ల్యు నియో ఎనర్జీలిమిటెడ్ పరిశ్రమ,నంద్యాల జిల్లా కోటపాదులో హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ 225 మెగా వాట్లసోలార్,150 మెగా వాట్ల విండ్ పవర్ ఉత్పత్తి పరిశ్రమలు , అన్నవరంలో రూ.525కోట్ల పెట్టుబడితో మైఫెయిర్ హోటళ్ళు నిర్మాణం తిరుపతి పేరూరులో రూ.218 కోట్లతో హయత్ ఇంటర్ నేషనల్ హోటళ్ళు,విశాఖ అచ్యుతాపురం సమీపంలో హిందుస్తాన్ కోకోకోలా బెవరెజెస్ ,తిరుపతి వరదాయపాలెం మండలం కువ్వకొల్లిలో సీసీఎల్ ఫుడ్స్,నెల్లూరు జిల్లా కృష్ణపట్నం సమీపంలో రూ.230కోట్ల ఎబిఐఎల్ ఆయిల్ ఫ్యాక్టరీ,తిరుపతి జిల్లా శ్రీసిటీలో కోకో బటర్,పౌడర్,మాస్ తయారీ ఫ్యాక్టరీ ఏర్పాటు మంత్రి మండలి ఆమోదం లభించింది.అన్నమయ్య జిల్లా వేంపల్లి వద్ద జిందాల్ న్యూ ఎనర్జీ పంపెడ్ స్టోరేజ్ ఫ్యాక్టరీకి, టిడ్కో కాలనీల్లో 260 ఎకరాలను విక్రయించడంతో పాటు వడ్డీ నుంచి రూ.750 కోట్ల రుణం తీసుకునే ప్రతిపాదనకు మంత్రి మండలి అనుమతినిచ్చింది.గండికోట రిజర్వాయర్ ప్రాజెక్టు నిర్వాసితులకు రూ.454 ప్యాకేజీ మంజూరు ఆమోదం తెలిపింది.1966 రెవెన్యూ గ్రామాల్లో ఎస్సీలకు స్మశాన వాటికలు ఏర్పాటుకు నిర్ణయం తీసుకుంది.ఈ విషయంలో సీఎం జగన్ మాట్లాడుతూ ఈ విషయంలో మనం ఒక స్పష్టమైన వాగ్దానం చేసామన్నారు.కచ్చితంగా ఇచ్చిన మాటను నిలుపుకుంటున్నామన్నారు. వివాదస్పదంగాని భూముల రెవెన్యూ అధికారులు పరిశీలించి, ప్రతిపాదన చేసిన తరువాత ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు.స్మశాన వాటికలకు సంబంధించి మరిన్ని గ్రామాల్లో భూములు కేటాయించే దిశలో చర్యలు ఉంటాయన్నారు.రాష్ట్ర విభజనకు ముందు ల్యాండ్ పర్చేజ్ స్కీం కింద దళితులకు ఇచ్చిన 16,21 ఎకరాలకు సంబంధించిన వారి కట్టాల్సిన రుణాలను మాఫీ చేసింది,వారికి భూములపై పూర్తి హక్కులు కల్పించింది.ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఇచ్చిన 22(ఎ)లో ఉన్న భూములను నిషేధ జాబితా నుంచి తొలగింపుకు ఆమోద ముద్ర తెలిపింది.వైఎస్సార్ సున్నా వడ్డీ ఈ పథకం అమలుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. కేంద్రం నుంచి వచ్చిన క్లియరెన్స్‌తో అమరావతి సీఆర్డీఏలో 47వేల ఇళ్ళనిర్మాణానికి మంత్రిమండలి సమావేశం ఆమోదం తెలిపింది. విశ్వవిద్యాలయాల స్థాయిలో శాశ్వత అధ్యాపకుల పదవీ విరమణ 65 ఏళ్లకు పెంచేందుకు కేబినెట్ నిర్ణయం తీసుకుంది. జూలైలో చేపట్టబోయే పలు సంక్షేమ పథకాలకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది.ఈ నెల21వ తేదిన నేతన్న నేస్తం కింద లబ్దిదారులకు నిధుల జమ, ఈ నెల 26వ తేదిన సున్నా వడ్డీ కింద డ్వాక్రా మహిళలకు డబ్బు జమ చేయనున్నారు.జగనన్న సురక్ష అమలుపైనా మంత్రిమండలిలో ప్రస్తావనకు వచ్చినప్పుడు ఈ కార్యక్రమం ద్వారా అద్భుత ఫలితాలు సాధించడం పట్ల సీఎం జగన్ హర్షం వ్యక్తం చేసారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి ఇప్పటి వరకు 6,424 క్యాంపులు నిర్వహిస్తే 86,16,887 గృహాల సర్వేచేసి ప్రభుత్వం గణనీయమైన ప్రగతిని సాధిస్తోందని సీఎం జగన్ వ్యాఖ్యానించారు. ప్రభుత్వం గణనీయమైన ప్రగతిని సాధిస్తోందన్నారు. ఫలితంగా 27,87,188మందికి అవసరమైన ధృవీకరణ పత్రాలు అక్కడికక్కడే సచివాలయాల ద్వారా అందిస్తున్నారన్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూస్తున్నామని, మనం మంచిచేస్తున్నాం, ప్రజలు మనల్ని వెన్నంటే ఉంటున్నారు. రైతులకు మనం కీలక ప్రాధాన్యతను ఇస్తున్నామన్నారు.ప్రతి అంశంలోను మన నిర్ణయాలు ప్రజలకు మంచి చేసేవిగా ఉండాలన్నారు.

# ‘చంద్రయాన్’కు కౌంట్‌డౌన్

≫ సంబంధించి పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు.

**ఆగస్టు 23న సాఫ్ట్ ల్యాండింగ్**

చంద్రుని దక్షిణ ధ్రువంపై విభిన్న పరిశోధనలు చేసేందుకు ప్రయోగిస్తున్న చంద్రయాన్-3 ఉపగ్రహం ఆగస్టు 23న సాఫ్ట్ ల్యాండింగ్ జరిగే విధంగా శాస్త్రవేత్తలు ప్రణాళిక రూపొందించారు. 39రోజుల ప్రయాణం అనంతరం ఈ చంద్రయాన్-3 చంద్రుని వద్దకు చేరుకుంటుంది. గతంలో సాఫ్ట్ ల్యాండింగ్ జరగకపోవడం వల్లనే చంద్రయాన్-2 ప్రయోగం చివరి క్షణంలో విఫలమైంది. అయితే అప్పట్లో ఆ ఉపగ్రహంతో ప్రయోగించిన ఆర్బిటర్ మాత్రం ఆశించిన స్థాయిలో పనిచేసి చంద్రుని చుట్టూ కొన్ని పరిశోధనలు చేసి శాస్త్రవేత్తలకు అందించింది. అంతకుముందు చంద్రయాన్-1లో ప్రయోగించిన ఆర్బిటర్ మూన్ ఇంపాక్ట్ ప్రోబ్ వల్ల కూడా కొంత పరిశోధన జరిగింది. ఈసారి పరిశోధనలో చంద్రునిపై గతంలో ఏ దేశం కూడా శోధించని రీతిలో విలువైన సమాచారం అందిస్తుందని నమ్ముతు న్నారు. ఇందుకు గాను శుక్రవారం మధ్యాహ్నం జరిగే ప్రయోగం తర్వాత కొన్నిరోజుల పాటు వేచి చూడక తప్పదు. మన శాస్త్రవేత్తలు, ఇతర దేశాల అంతరిక్ష ప్రయోగశాలల నుంచి కూడా ఈ సారి సహకారం సహకారం తీసుకుంటూ ముందుకు పోతున్నారు. గ్రహాలపై పరిశోధనలు కేవలం ఖర్చులతో కూడుకున్నవని కొంతమంది అంటున్నప్పటికీ వాటివల్ల మన పరిజ్ఞానం ఇతర దేశాలకు ఏమాత్రం తీసిపోదని చాటిచెప్పడంకూడా ఒకకారణంగా పలువురు అంటున్నారు. నిజంగానేఅటువంటి పూర్తిస్థాయి పరిశోధన జరిగి మనకీర్తి ప్రపంచ దేశాలకు చాటిచెప్పాలని ప్రజలు ఆసక్తితో ఎదురు చూస్తున్నారు.



బుధవారం మహారాష్ట్ర ఆర్టీసీ బస్సు నాసిక్ జిల్లాలో ఒక లోయలోకి పడిపోయిన దృశ్యం

# సిద్ధంకండి: సిఎం

≫ భూములు సాగుదారులకు అందిస్తామన్నారు. పిచ్చిపట్టినట్లు విపక్షాల నాయకులు మాట్లాడుతున్నారు. మనం ఏమీ చేయలేమని విపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయన్నారు. ఆఖరికి వలంటరీ వ్యవస్థపైన విమర్శలు చేస్తున్నారు.అందుకు తగిన మూల్యం చెల్లించుకుంటారన్నారు.అయినప్పటికి ప్రజలతో ఉంటున్నారంటే, దానికి కారణం చేస్తామన్న పనులు 98శాతం దాకా పూర్తి చేసామన్నారు. చెబితే జగన్ చేస్తాడనే నమ్మకం ప్రజల్లో ఉందన్నారు. మనం ఇప్పటికన్నా మంచి ప్రభావితమైన రీతిలో వచ్చే శాసనసభ ఎన్నికల్లో విజయం సాధిస్తామన్నారు.చంద్రబాబు ఎత్తులు, జిత్తులు జనం నమ్మరన్నారు.మీరు చేయాల్సిందల్లా మనం చేసిన పనులు ప్రజలకు వివరించాలన్నారు. ప్రజలతో మనం ఇంట్రాక్ట్ అవుతన్న సందర్భంలో కొంతమంది విపక్షాల అభిమానులు పలు ఎత్తుగడలు వేస్తుంటారన్నారు. వాటిని కుడా సమన్వయంతో తట్టుకోవాలన్నారు. ఎన్నికలకు ఇంకా 9 నెలలు కాలం ఉందనే అలసత్వం లేకుండా ప్రజా సంక్షేమంకోసం కృషి చేయాలన్నారు. వారితో కలిసి పనిచేయాలన్నారు. ప్రజలను మనం ఓన్ చేసుకోవాలి, వాళ్ల మనలను ఓన్ చేసుకోవాలన్నారు. తొమ్మిది నెలలు పాటు కష్టపడండి,మిగిలినదంతా తాను చూసుకుంటానంటూ మంత్రులతో సిఎం జగన్ తెలిపారు.జనంతో కలిసి ఉండటానికి,వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరించండి.మనం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు నేరుగా చెప్పగలిగామన్నారు.గడప,గడపకు కార్యక్రమంలో మన ప్రజాప్రతినిధులు,ఇంటింటికి వెళ్లిన సందర్భంలో ప్రజలనుంచి వచ్చిన సమస్యలను పరిష్కరించడానికి మంచిచొరవ చూపించారన్నారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి మంచి స్పందన వచ్చిందన్నారు.ప్రతి పథకాన్ని అవినీతికి తావులేకుండా పారదర్శకంగా అమలు చేస్తున్నామన్నారు. ఉద్యోగులు ఏళ్ల తరబడి ఉద్యమిస్తున్న సిపిఎస్ రద్దు కార్యక్రమాన్ని అమలు చేయగలిగామన్నారు.10వేల మంది ఒప్పంద ఉద్యోగులకు క్రమబద్ధీకరించామన్నారు.మనం ఏమీ చేయలేమని విపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయన్నారు. అయినప్పటికి ప్రజలతో ఉంటున్నారంటే,దానికి కారణం చేస్తామన్న పనులు 98శాతం దాకా పూర్తి చేసామన్నారు. చెబితే జగన్ చేస్తాడనే నమ్మకం ప్రజల్లో ఉందన్నారు. మనం ఇప్పటికన్నా మంచి ప్రభావితమైన రీతిలో వచ్చే శాసనసభ ఎన్నికల్లో విజయం సాధిస్తామన్నారు.చంద్రబాబు ఎత్తులు,జిత్తులు జనం నమ్మరన్నారు.మీరు చేయాల్సిందల్లా మనం చేసిన,చేసిన పనులు ప్రజలకు వివరించాలన్నారు. ప్రజలతో మనం ఇంట్రాక్ట్ అవుతన్న సందర్భంలో కొంతమంది విపక్షాల అభిమానులు పలు ఎత్తుగడలు వేస్తుంటారన్నారు.వాటిని కుడా సమన్వయంతో తట్టుకోవాలన్నారు.

# తక్కువ ధరకే టమాటా!

≫ కుంది. ధరల తగ్గింపు చర్యల్లో భాగంగా అధికంగా టమాటాలను పండించిన రాష్ట్రాల నుంచి పంటను సేకరించనున్నారు. దీనికోసం కేంద్ర వినియోగదారుల వ్యవహారాల శాఖ చర్యలు చేపట్టింది. టమాటా పంటను కొనుగోలు చేయాలని నేషనల్ అగ్రికల్చరల్ కో ఆపరేటివ్ మార్కెట్ ఫెడరేషన్ నాఫెడ్, నేషనల్ కోఆపరేటివ్ కన్స్యూమర్ ఫెడరేషన్‌లకు ఆదేశాలు జారీ చేసింది. అయితే దేశంలోని దాదాపు అన్ని రాష్ట్రాల్లోని రైతులు టమాటా పంటను పండిస్తారు. మిగతా రాష్ట్రాలతో పోల్చితే మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఉన్న అన్నదాతలు ఎక్కువగా టమాటా పంటను వేస్తారు. దేశంలో వినియోగించే టమాటా పంటలో దాదాపు 58 శాతం టమాటాలు ఈ మూడు రాష్ట్రాల నుంచి వస్తాయి. దీంతో మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్‌ల నుంచి టమాటా పంటను భారీగా సేకరించాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. దేశంలోని దాదాపు అన్ని రాష్ట్రాలలో టమాటా ధరలు చుక్కలు చూపిస్తున్నాయి. ముఖ్యంగా ఉత్తర భారతదేశంలోని రాష్ట్రాల్లో టమాటా ధర మరింత ఎక్కువగా ఉంది. ప్రస్తుతం అక్కడ భారీగా వర్షాలు, వరదలు వస్తుండటంతో అక్కడి పరిస్థితులు చాలా దారుణంగా తయారయ్యాయి.

దీంతో దేశ రాజధాని ఢిల్లీ సహా వివిధ రాష్ట్రాల్లో టమాటాలను తక్కువ ధరకు విక్రయించనున్నారు. ముఖ్యంగా ఢిల్లీ ఎన్‌సిఆర్ ప్రాంతంలో భారీగా ధర పలుకుతున్నందున అక్కడి వినియోగదారులకు తక్కువ ధరకు టమాటాను అందించాలని నిర్ణయించారు.

**SINGAM KUIL RED WEDNESDAY**
DrawDate on:12/07/23

DAY - SINGAM SERIES Dr No:195
1st Prize Rs.100000/- 782562
2nd Prize Rs.7000/- 70922
3rd Prize Rs.3500/-
03645 08835 11200 23299 25686
45536 68294 72117 93993 99721
4th Prize Rs.200/-
0817 1030 1495 1721 2808 3311 3590
3926 7297 8018
5th Prize Rs.100/-
0109 0825 1470 2092 4332 4899 5691
8054 9314 9776
6th Prize Rs.50/-
0301 1598 3278 4777 5904 7563 9200
0312 1616 3296 4813 5991 7643 9212
0345 1641 3571 4830 6055 7798 9358
0497 1742 3605 4944 6066 7888 9388
0589 1782 3676 4983 6118 7899 9437
0637 1838 3807 5027 6199 7948 9455
0676 1975 3814 5141 6295 8027 9464
0679 2120 3908 5198 6430 8188 9687
0820 2150 3918 5282 6499 8489 9845
0839 2321 4189 5325 6618 8668 9884
0970 2503 4285 5367 7108 8776
1018 2525 4355 5399 7133 8844
1164 2572 4450 5538 7223 8868
1463 3124 4481 5718 7437 8938
1540 3185 4681 5766 7553 8969

DAY - KUIL SERIES Dr No:195
1st Prize Rs.100000/- 236799
2nd Prize Rs.7000/- 43174
3rd Prize Rs.3500/-
11993 20532 33516 42804 44326
59805 67103 68246 74503 84194
4th Prize Rs.200/-
2139 2878 3763 4027 5899 6470 6822
7918 9795 9935
5th Prize Rs.100/-
0375 0979 1099 3810 3991 4340 6646
7037 9026 9076
6th Prize Rs.50/-
0009 1332 2614 4479 6126 7619 8934
0094 1350 2657 4557 6136 7631 8936
0153 1417 2880 4566 6300 7689 8990
0217 1767 3046 4568 6501 7797 9087
0259 1773 3059 4741 6632 7802 9484
0307 1846 3135 4904 6654 7826 9672
0341 1855 3172 5080 6795 7895 9701
0352 1902 3437 5214 6805 8026 9711
0506 1924 3523 5247 6838 8300 9866
0538 2106 3550 5299 6922 8431 9910
0545 2148 3752 5337 6929 8633
0559 2303 4018 5351 7171 8764
0880 2389 4103 5940 7309 8797
1025 2416 4181 6110 7376 8800
1178 2581 4363 6115 7595 8900

**ROSA DEAR PEARL WEDNESDAY**
DrawDate on:12/07/23

DAY - ROSA SERIES Dr No:195
1st Prize Rs.100000/- 769435
2nd Prize Rs.7000/- 60016
3rd Prize Rs.3500/-
12059 13658 14887 19254 45721
53499 57870 74316 84934 97369
4th Prize Rs.200/-
0083 0567 2625 4646 5025 5130 5188
6462 6562 7605
5th Prize Rs.100/-
0181 0279 2866 4843 5238 7083 8005
8539 9079 9686
6th Prize Rs.50/-
0038 1092 2342 3678 5029 6600 8714
0110 1126 2550 3699 5109 6660 8798
0147 1252 2600 3727 5114 6782 8895
0550 1347 2732 3844 5441 6799 9041
0594 1364 2782 3892 5532 6929 9138
0613 1529 2788 4257 5726 7099 9193
0675 1546 2791 4265 5728 7377 9380
0726 1650 2883 4377 6287 7510 9776
0748 1707 2940 4427 6307 7511 9843
0823 1709 2948 4709 6343 7570 9979
0840 1719 3045 4715 6370 7904
0855 1838 3143 4845 6447 7932
0901 2033 3173 4891 6486 8097
0951 2108 3446 4945 6503 8593
1085 2287 3669 5000 6536 8597

DAY - DEAR SERIES Dr No:195
1st Prize Rs.100000/- 673337
2nd Prize Rs.7000/- 99526
3rd Prize Rs.3500/-
00834 05685 16920 23992 30435
44150 70790 77225 94019 99216
4th Prize Rs.200/-
0557 1103 2276 2520 4865 5379 5650
6121 7151 7409
5th Prize Rs.100/-
0953 2543 4000 4193 4955 5399 6786
6890 7251 7983
6th Prize Rs.50/-
0098 1380 2397 3943 5171 6532 8432
0110 1471 2434 3960 5212 6664 8938
0165 1488 2447 4017 5291 6901 9097
0221 1518 2642 4048 5332 6919 9141
0363 1521 2706 4117 5518 7028 9192
0409 1609 2792 4158 5641 7208 9209
0663 1696 2862 4276 5979 7476 9445
0714 2049 3014 4303 6086 7588 9467
0847 2072 3067 4357 6130 7700 9542
0997 2113 3096 4440 6187 7729 9651
1098 2197 3138 4574 6241 7730
1126 2255 3159 4585 6243 7881
1132 2269 3485 4773 6271 8060
1265 2274 3809 4814 6474 8208
1287 2345 3887 4939 6511 8420

**THANGAM VAIRAM FORTUNE WEDNESDAY**
DrawDate on:12/07/23

DAY - THANGAM SERIES Dr No:195
1st Prize Rs.100000/- 352186
2nd Prize Rs.7000/- 34463
3rd Prize Rs.3500/-
01601 10742 16826 17158 18952
49419 59889 74130 75812 76048
4th Prize Rs.200/-
0146 0202 2700 4086 5166 5721 6737
7457 7959 9830
5th Prize Rs.100/-
0465 1638 3337 4399 5653 6271 7606
7793 8283 9336
6th Prize Rs.50/-
0002 1163 2573 4741 6216 7815 9306
0045 1289 3006 4812 6560 7882 9311
0122 1323 3131 4819 6766 7962 9323
0211 1353 3487 5064 6816 7985 9372
0281 1427 3562 5171 6897 8008 9457
0414 1430 3588 5215 6903 8133 9605
0473 1492 3646 5275 6959 8340 9696
0677 1561 3755 5305 7009 8404 9744
0720 1634 3998 5477 7041 8412 9806
0727 1699 4048 5483 7098 8570 9967
0890 1840 4074 5870 7317 8577
0950 2078 4160 5929 7465 8853
0994 2148 4396 5978 7569 8904
0999 2200 4406 6117 7667 9171
1013 2334 4515 6161 7759 9297

DAY - VAIRAM SERIES Dr No:54
1st Prize Rs.50000/- 829571
2nd Prize Rs.7000/- 38690
3rd Prize Rs.3500/-
14689 22591 27927 41044 46274
51407 66388 68692 72632 94716
4th Prize Rs.200/-
0081 1574 4019 5340 5748 6480 7277
7568 8675 9900
5th Prize Rs.100/-
3226 3247 3944 4235 6804 7716 7759
8292 8898 9849
6th Prize Rs.50/-
0124 2104 2871 4455 5864 7782 8974
0485 2160 2939 4503 6206 7805 9028
0624 2161 3123 4653 6279 7850 9123
0836 2188 3337 4859 6527 8020 9192
0927 2189 3409 4987 6718 8132 9320
0955 2241 3419 5022 6788 8159 9335
1254 2242 3424 5067 6844 8213 9533
1364 2331 3448 5073 6903 8224 9628
1448 2341 3634 5168 6910 8308 9708
1456 2368 3662 5171 6989 8332 9769
1690 2475 3712 5330 7045 8458
1918 2605 3943 5703 7054 8659
1958 2649 4010 5705 7109 8817
2048 2844 4162 5764 7175 8895
2077 2870 4249 5799 7585 8920

**NALLANERAM MANI FORTUNE WEDNESDAY**
DrawDate on:12/07/23

DAY - NALLANERAM SERIES Dr No:195
1st Prize Rs.50000/- 814275
2nd Prize Rs.7000/- 25989
3rd Prize Rs.3500/-
07214 08928 17699 37038 61244
62594 82280 87289 89473 91571
4th Prize Rs.200/-
0509 0975 2423 3155 3367 6368 7460
8106 8398 8413
5th Prize Rs.100/-
1090 1295 1334 2079 2550 2752 3737
4425 5252 7695
6th Prize Rs.50/-
0057 1414 2711 3894 5381 7183 8746
0097 1480 2713 3937 5389 7256 8766
0144 1576 2849 4083 5393 7298 9090
0145 1582 2850 4212 5412 7477 9262
0179 1588 2880 4231 5494 7489 9316
0182 1609 3045 4242 5608 7495 9549
0286 1617 3201 4245 5623 7614 9624
0625 1728 3301 4256 5669 7620 9665
0696 2015 3332 4328 5690 7642 9859
0770 2146 3333 4546 5918 7772 9939
0837 2312 3518 5069 5921 8282
1068 2448 3593 5102 6218 8348
1162 2471 3802 5140 6730 8524
1346 2540 3818 5146 6887 8573
1387 2664 3836 5159 7052 8600

DAY - MANI SERIES Dr No:54
1st Prize Rs.50000/- 138497
2nd Prize Rs.7000/- 63109
3rd Prize Rs.3500/-
05264 31402 36209 54620 64494
75934 77012 89451 94226 98602
4th Prize Rs.200/-
0438 0458 1689 2087 5382 6957 7759
7831 9729 9807
5th Prize Rs.100/-
0021 1358 3294 3391 3519 6443 6600
7812 8057 9034
6th Prize Rs.50/-
0007 1197 2356 3888 5731 7316 8951
0028 1336 2415 4213 5898 7343 8993
0087 1409 2443 4322 5962 7348 9121
0224 1593 2445 4572 6208 7397 9423
0269 1620 2466 4611 6246 7478 9544
0273 1629 2612 4815 6345 7560 9640
0304 1642 3009 4877 6557 7794 9669
0571 1678 3023 5112 6613 7834 9815
0609 1759 3094 5132 6706 7911 9963
0667 1778 3138 5175 6966 8022 9995
0786 1835 3187 5179 6975 8328
0859 2007 3603 5180 7099 8457
0923 2274 3682 5220 7125 8553
0968 2324 3771 5280 7256 8657
1010 2334 3863 5650 7289 8728

**KUMARAN VISHNU STAR WEDNESDAY**
DrawDate on:12/07/23

DAY - KUMARAN SERIES Dr No:195
1st Prize Rs.50000/- 839914
2nd Prize Rs.7000/- 62231
3rd Prize Rs.3500/-
01319 07420 12925 13459 24026
26465 33072 69680 73682 82236
4th Prize Rs.200/-
0067 2081 2973 3691 5723 6312 6672
6965 8664 9005
5th Prize Rs.100/-
0156 2357 2592 5426 5998 6420 8449
8755 9021 9660
6th Prize Rs.50/-
0088 0940 2584 4202 6125 7921 9309
0148 1019 2935 4259 6286 8006 9354
0184 1152 3007 4595 6306 8197 9404
0229 1237 3130 4607 6410 8248 9409
0232 1498 3332 4629 6506 8274 9562
0233 1602 3383 5002 6687 8312 9715
0389 1692 3533 5346 6787 8477 9720
0429 1711 3743 5359 7020 8684 9796
0434 1804 3757 5668 7183 8858 9872
0435 1860 3768 5727 7334 8882 9988
0439 2141 3771 5829 7376 8999
0534 2228 3816 5957 7526 9034
0566 2458 3871 5985 7582 9222
0678 2469 3930 6008 7774 9277
0879 2568 3997 6079 7902 9290

DAY - VISHNU SERIES Dr No:195
1st Prize Rs.50000/- 435170
2nd Prize Rs.7000/- 52734
3rd Prize Rs.3500/-
03229 20806 26215 45526 52891
55127 62494 91538 92534 93772
4th Prize Rs.200/-
0612 0733 1483 2545 2896 3724 5656
7378 9821 9942
5th Prize Rs.100/-
1591 2967 3311 4481 5697 5736 5893
6481 7428 8071
6th Prize Rs.50/-
0140 1850 3053 4173 5738 7068 9226
0223 1875 3076 4380 6043 7194 9304
0307 1993 3086 4397 6090 7368 9353
0325 2075 3212 4491 6121 7454 9425
0359 2120 3441 4611 6353 7473 9470
0542 2244 3448 4641 6394 7648 9640
0859 2264 3523 4902 6460 7661 9696
0942 2394 3557 5182 6501 7783 9723
1211 2398 3689 5212 6614 8269 9843
1335 2411 3750 5260 6641 8341 9926
1365 2465 3931 5537 6717 8492
1399 2701 3943 5542 6766 8595
1487 2801 3976 5633 6768 8734
1490 2829 4014 5668 6805 8746
1808 3003 4015 5726 6853 9088

**SWARNALAXMI LION EMERALD WEDNESDAY**
DrawDate on:12/07/23

SWARNALAXMI SERIES Dr No:195
1st Prize Rs.50000/- 929788
2nd Prize Rs.7000/- 42603
3rd Prize Rs.3500/-
18418 29343 31105 42295 53519
64721 75301 75832 86632 97906
4th Prize Rs.200/-
1403 1943 5099 5591 5915 6118 6304
8433 8746 9696
5th Prize Rs.100/-
0386 4885 5380 5430 5547 6309 8422
8697 8779 9862
6th Prize Rs.50/-
0066 1616 2827 4382 5724 6975 8492
0160 1639 2943 4396 5770 7075 8547
0252 1711 3068 4465 6057 7096 8628
0474 1811 3070 4563 6172 7190 8701
0540 1881 3111 4624 6181 7205 8762
0656 2110 3176 4781 6227 7340 9290
0661 2112 3470 4823 6335 7373 9481
0961 2175 3499 4949 6422 7387 9630
1031 2222 3509 4968 6469 7410 9909
1037 2471 3529 5061 6481 7412 9916
1137 2487 3806 5089 6559 7493
1287 2516 3848 5254 6583 7702
1361 2673 4152 5402 6586 8041
1401 2789 4365 5439 6701 8104
1610 2821 4378 5677 6842 8305

DAY - LION SERIES Dr No:54
1st Prize Rs.50000/- 574427
2nd Prize Rs.7000/- 63989
3rd Prize Rs.3500/-
17846 28548 39339 39904 41405
52492 63263 74605 85722 96844
4th Prize Rs.200/-
2151 3524 4341 6439 6714 6841 7875
8327 8338 8783
5th Prize Rs.100/-
0336 0369 2676 2907 3998 5001 5510
7124 7595 7689
6th Prize Rs.50/-
0140 1741 2892 4131 5797 7156 9310
0363 1774 2899 4301 5935 7352 9416
0429 2007 2946 4394 6029 7487 9448
0433 2220 2979 4492 6287 7810 9488
0575 2224 3057 4532 6322 8024 9535
0584 2251 3147 4983 6383 8036 9635
0605 2365 3205 5180 6422 8118 9686
0672 2369 3268 5347 6564 8179 9790
0708 2439 3277 5468 6603 8195 9900
0716 2481 3297 5493 6713 8332 9969
0919 2500 3494 5653 6789 8396
0920 2511 3893 5673 6801 8422
1036 2558 4079 5710 7074 8705
1133 2578 4113 5776 7139 8853
1134 2798 4125 5777 7153 9100

# 164 రూపాయలా?

≫ రామ్‌గూడాలోని ఫీల్డ్ ఆపరేషన్ ఏజెన్సీ (ఎఫ్.ఓ.ఎ.) అనే సంస్థ చేతిలో ఎందుకు పెట్టావని పవన్ ప్రశ్నించారు. ఈ ఏజెన్సీపై విచారణ జరపాలని డిమాండ్ చేసారు. జగన్ నా భార్యల గురించి మాట్లాడిన సంస్కారహీనుడు. ఆ కారణంగానే ఏక వచనంతో మాట్లాడుతున్నానన్నారు. రెడ్ క్రాస్ సంస్థకు దేశంలో రాష్ట్రపతి, రాష్ట్రాల్లో గవర్నర్‌లు అధిపతులు, మరి నీ వలంటీర్ వ్యవస్థకు అధిపతి ఎవరు అని సిఎం జగన్‌ను జనసేనాని పవన్ కల్యాణ్ సూటిగా ప్రశ్నించారు. వలంటీర్లు అందరూ చెడ్డవాళ్లని తాను చెప్పడం లేదన్నారు. వలంటీర్లు గురించి నేను విన్నది చెబుతున్నాను, నువ్వు నిర్ధారణ చేసుకో అని సూచించారు. నేరం చేసిన వలంటీర్లకు భయం లేదన్నారు. వలంటీర్లు సేకరించిన డేటా చోరీ అయితే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు.

**మహిళలకు ఇబ్బంది లేని మద్యం పాలసీ :**

జనసేన అధికారంలోకి వస్తే మహిళలకు ఇబ్బంది లేని మద్యం పాలసీ తీసుకువస్తామని ఆ పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ప్రకటించారు. మహిళలు వద్దనుకున్న చోట మద్యం ఉండదన్నారు. మగవాళ్లకు కావాలి కాబట్టి స్వచ్ఛమైన మద్యాన్ని పాత ధరలకే ఇస్తానని ప్రకటించారు. దశలవారీ మద్య నిషేధం అని చెప్పిన ముఖ్యమంత్రి జగన్ మద్యం ద్వారా లక్షా 30 వేల కోట్లు ఆదాయం సంపాదిస్తున్నాడని విమర్శించారు. జగన్ మద్దతుదారులు అయోగ్యుడు..మా వాడు...అని ఒక పుస్తకం రాయాలని, దానికి ముందుమాట తాను రాస్తాను అన్నారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధి నుంచి ఎస్సీ,ఎస్టీ,బి.సి.,మైనారిటీ సంక్షేమ నిధులన్నీ జగన్ పక్కదారి పట్టించారని ఆరోపించారు.

**నేనెవరితో ఉంటే మీకెందుకు? మంచి చేస్తానో,లేదో ఆలోచించండి :**

నేను బిజెపితో ఉంటానని ముస్లింలు వ్యతిరేకిస్తారు, కాని నేను ఎవరితో ఉంటే మీకెందుకు, మీకు నేను మంచి చేస్తానో, లేదో అని మాత్రమే ఆలోచించండి...అంటూ జనసేన అధినేత పవన్ కల్యాణ్ కోరారు. జగన్ మావాడు అని నెత్తిన పెట్టుకున్న దళితులు కూడా ఆలోచించాలన్నారు. తాడేపల్లిగూడెం గురించి ప్రస్తావిస్తూ జువ్వలపాలెం- కుంచనపల్లి బ్రిడ్జి నిర్మించలేకపోయారు, పిచ్చి మొక్కలు మొలుస్తున్న టిడ్కో ఇళ్లను ఇంతవరకు ఇవ్వలేదు..ఇదేం శాడిజం నీకు జగన్ అంటూ విమర్శలు గుప్పించారు. ఎర్రకాల్వ పూడిక తీయలేదు, గండ్లు పూడ్చలేదు, దేశానికి 2700 మంది సైనికులను అందించిన మిలటరీ మాధవరం గామాన్ని అభివృద్ధి చేయలేదు అంటూ విమర్శించారు.

**ముష్కరులతో పెట్టుకుంటున్నా :**

ముష్కరులతో పెట్టుకుంటున్నాను, నన్ను చంపుతానని బెదిరిస్తున్నారు, మీ కోసం అన్ని భరిస్తున్నాను అంటూ పవన్ అన్నారు. జగన్ నువ్వు ఇంతవరకు రాజకీయ నాయకులతో పెట్టుకున్నావు, కాని విప్లవకారుడైన రాజకీయ నాయకుడుతో పెట్టుకుంటున్నావు, విప్లవకారుడు రాజకీయ నాయకుడు అయితే ఎలా ఉంటుందో చూపిస్తాను అని హెచ్చరించారు. జనం బాగుండాలంటే జగన్ పోవాలని నినదించారు. హోలో ఎపి..బైబై వైఎస్సార్సీ...వెల్‌కమ్ జెఎస్‌పి...అంటూ పవన్ కల్యాణ్ తన ప్రసంగాన్ని ముగించారు.

# మదనపల్లెలో రైతు దారుణ హత్య

≫ పరిశీలించి ఘటనపై ఆరా తీశారు. అయితే మృతదేహం పడి ఉన్న తీరును బట్టి చూస్తే పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆస్థి వివాద గొడవలా, లేక వేరే ఇతర కకక్షలా అనే కోణంలో పోలీసులు ఆరా తీస్తున్నారు. కానీ కుటుంబసభ్యులు మాత్రం ఎలాంటి కక్షలు, గొడవలు లేవని చెబుతున్నారు. అనంతరం మృతదేహాన్ని జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ పేర్కొన్నారు.

**డాగ్‌స్కాడ్‌తో తనిఖీలు :**

రైతు దారుణత్యకు గురికావడంతో నింధితుల గాలింపుకోసం డాగ్‌స్కాడ్‌లు తనిఖీ చేసినట్లు డిఎస్‌పి కేశప్ప తెలిపారు. హతుని భార్య జ్యోతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. నిందితుల ఆచూకి కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చేపట్టామని డిఎస్‌పి తెలిపారు. మృతదేహానికి శవపంచనామ పూర్తి చేసి కుటుంబసభ్యులకు అప్పగించినట్లు తెలిపారు.

**సంఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎస్‌పి**

రైతు హత్యగావించబడిన సంఘటనా స్థలాన్ని ఎస్‌పి గంగాధర్‌రావు బుధవారం పరిశీలించారు. హత్యకు ముందు కుటుంబంలో జరిగిన విషయాలపై కుటుంబసభ్యులతో చర్చించారు. కేసు దర్యాప్తు వేగవంతం చేయాలని డిఎస్‌పి, తాలూకా సిఐ సత్యనారాయణలకు ఆదేశించారు.

## వారం - వర్జ్యం

**13-7-2023 గురువారం**
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం,
ఆషాఢ మాసం, కృష్ణ పక్షం, కార్తి పునర్వసు
ఏకాదశి రా.07-57; కృత్తిక రా.11-01
వర్జ్యం ఉ. 10-57 ల 12-33
రా.కా.మ.1-30 ల 3-00 వ
యమగండం ఉ.6-00 ల 7-30 వ
దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** శుభ కార్యాలకు అధిక ధనం ఖర్చు చేస్తారు. ఆరోగ్య సలహాలు పాటించండి.

**వృషభం:** రుణాలు చేస్తారు. ఎదురు చూస్తున్న సమాచారం తెలుస్తుంది.

**మిథునం:** వ్యాపారులకు లాభాలు. విద్యార్థులకు పరీక్షల్లో విజయం.

**కర్కాటకం:** ప్రశాంతత కరువవుతుంది. గొప్పవారిని దర్శించుకుంటారు.

**సింహం:** పనులు పూర్తి చేస్తారు. సామాన్య ధన లాభం.

**కన్య:** వ్యాపారులకు సమస్యలు. కోర్టు వ్యవహారాలు సానుకూలం.

**తుల:** ఆర్థికంగా అంతంత మాత్రంగా ఉంటుంది. సంయమనం పాటించండి.

**వృశ్చికం:** అనుకోని సంఘటనలు జరుగుతాయి. మిత్రుల మధ్య మనస్పర్థలు.

**ధనుస్సు:** ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది. విద్యార్థులకు బాగుంటుంది.

**మకరం:** స్వల్ప ధన లాభం. శుభ వార్తలు వింటారు. కీర్తి ప్రతిష్టలు లభిస్తాయి.

**కుంభం:** దూర ప్రాంత ప్రయాణ సూచన లున్నాయి. ఉత్సాహంగా గడుస్తుంది.

**మీనం:** క్రయ-విక్రయాలు లాభదాయకం. విద్యార్థులకు పోటీ పరీక్షల్లో విజయం.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# పార్టీని విజయపథంలో నడపాలి: లోకేష్

**శ్రీకాళహస్తి,జూలై 12 ప్రభాతవార్త:** నెల్లూరుజిల్లాలో విజయపథంలో నడుస్తున్న నారాలోకేష్ పాదయాత్రలో బుధవారం శ్రీకాళహస్తికి చెందిన మాజీ శాసనసభ్యులు ఎస్‌సివి నాయుడు, సత్రవాడ మునిరామయ్య మరి కొందరు యువకులు ఉదయగిరిలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో కలిసారు. ఆయన యాత్రకు సంఘీభావంగా ఎర్రాబాలెం క్రాస్ విడది వద్ద పాల్గొన్నారు. ఈ సందర్భంగా నారాలోకేష్ వారిని ఆప్యాయంగా పలకరించారు. పార్టీలో భారీ సంఖ్యలో చేరటంపై సంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. ఈ సందర్భంగా నారాలోకేష్ ఉమ్మడి చిత్తూరుజిల్లాలో పార్టీని బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇక్కడ పార్టీ పరిస్థితి ఆశాజనకంగా లేదన్నారు. అందరిని ఒకే తాటిపై తీసుకురావాల్సిన బాధ్యత ఉందన్నారు. కాగా శ్రీకాళహస్తి, సత్యవేడు, సూళూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాల్లో పార్టీ జెండా ఎగురవేయాలన్నారు. నేడు రాష్ట్రంలో కొనసాగుతున్న సైకో పాలనను అంతమొందించాలంటే మనం పార్టీ విజయమే లక్ష్యంగా పని చేయాలని సూచించారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎంతో కీలకమైందన్నారు. పుణ్యక్షేత్రంలో నేడు అరాచక పాలన సాగుతుందని తన దృష్టికి వచ్చిందన్నారు. ప్రశాంత నియోజకవర్గంలో శాంతి భద్రతలు సన్నగిల్లాయని పోలీసులు అధికార పార్టీ నాయకునికి తొత్తులుగా మారి ప్రతిపక్షాలను వేధిస్తున్నట్లు తనకు సమాచారం ఉందన్నారు. బుధవారం కూడా ఓ పార్టీకి


నారాలోకేష్‌ను కలసిన ఎస్‌సివి నాయుడు, సత్రవాడ మునిరామయ్య

చెందిన కార్యకర్తను ఓ సిఐ పరిత్యాగించి చెంప ఛేళ్లుమనిపించినట్లు తనకు సమాచారం అందిందన్నారు. అలాంటి సంఘటనలపై ప్రజలకు చైతన్య పరచాలని నారాలోకేష్ ఇద్దరు శాసనసభ్యులకు సూచించినట్లు సమాచారం.

నేడు రాష్ట్రం అధ్వాన్నంగా మారటమే కాకుండా అప్పుల పాలైందన్నారు. అప్పులు చేసి తమ జేబులు, బొజ్జలు నింపుకుంటున్న అధికార పార్టీకి బుద్ధిచెప్పాలంటే తెలుగుదేశం పార్టీని గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

**ఆలయంలో అవినీతిపై దృష్టిసారించండి:**

శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రం. శ్రీకాళహస్తి అంటేనే శ్రీకాళహస్తీశ్వరాలయం గుర్తుకు వస్తుందని అక్కడ జరిపే రాహుకేతుదోష నివారణ పూజలు గుర్తుకు వస్తాయని అలాంటి ఆలయాన్ని అధికార పార్టీ నాయకులు ఉపాధి కేంద్రంగా, ఆదాయ వనరుగా మార్చుకున్నట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. ఈ అంశంపై సమగ్రంగా అధ్యయనం చేయాలని ఏం జరుగుతుందో ప్రజలకు చెప్పాలని నారాలోకేష్ ఎస్‌సివి నాయుడు, సత్రవాడ మునిరామయ్యలకు సూచించినట్లు సమాచారం.

**త్వరలో నియోజకవర్గ సమీక్ష:**

తాను పాదయాత్రలో ఉన్నానని త్వరలోనే శ్రీకాళహస్తి నియోజకవర్గ సమీక్షను జరుపుతామని నారాలోకేష్ వివరించినట్లు సమాచారం. ఉమ్మడి చిత్తూరుజిల్లాలో శ్రీకాళహస్తి నియోజకవర్గం కీలకమైందని ఇక్కడ నుంచి మన విజయం ప్రారంభం కావాలని బాధ్యతాయుతంగా ఎవరి పరిధిలో వారు పార్టీ గెలుపుకు కంకణ బద్దులుగా పని చేయాలని సూచించినట్లు తెలిసింది. మాజీ శాసనసభ్యులు ఎస్‌సివినాయుడు, సత్రవాడ మునిరామయ్య, మల్లికార్జున్ నాయుడు, నాగభూషణం యాదవ్, సత్రవాడ ప్రవీణ్, ఎస్‌సివి దిలీప్‌లు నారా లోకేష్‌ను కలసిన వారిలో ఉన్నారు.



## మెట్లోత్సవంలో పాల్గొనడం పుణ్యఫలం

### భజనమండళ్ల గోవిందనామస్మరణలతో మార్మోగిన మెట్లమార్గం

**తిరుమల, జులై 12ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమలకు నడచివచ్చి శ్రీవేంకటేశ్వరస్వామిని వేకువజామున దర్శించుకుంటే ఎంతో పుణ్యఫలం లభిస్తుందని దాససాహిత్యప్రాజెక్టు ప్రత్యేక అధికారి ఆనందతీర్థాచార్యులు, శ్రీనివాసులు ఉద్ఘాటించారు. పూర్వం పురందరదాసులు, వ్యాసరాజయతీశ్వరులు, అన్నమాచార్యులు, శ్రీకృష్ణదేవరాయలు వంటి ఎందరో మహానుభావులు తిరుమలకొండలను కాలినడకన అధిరోహించి స్వామివారి వైభవాన్ని దశదిశలా వ్యాప్తిచేశారని తెలిపారు. త్రైమాసిక మెట్లోత్సవంలో భాగంగా బుధవారం వేకువజామున హిందూ ధర్మప్రచారపరిషత్ కార్యదర్శి శ్రీనివాసులు, దాససాహిత్యప్రాజెక్టు ప్రత్యేక అధికారి ఆనందతీర్థాచార్యులు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, తమిళనాడు, కర్ణాటకనుంచి తరలి వచ్చిన వేలాదిమంది భజనకళాకారులు, భజన మండళ్లతో కలసి తిరుపతి అలిపిరి పాదాల మండపం వద్దనుంచి మెట్లపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇక్కడ భజనకళాకారులనుద్దేశించి వక్తలు మాట్లాడుతూ వేకువజామున మెట్లోత్సవంలో పాల్గొనడం ఎంతో పుణ్యఫలమన్నారు. వివిధ ప్రాంతాలనుండి పెద్దసంఖ్యలో విచ్చేసిన భజనమండళ్ల సభ్యులు సాంప్రదాయ భజనలు చేసుకుంటూ సప్తగిరులను అధిరోహిస్తున్నట్లు చెప్పారు. ఇక్కడ శిక్షణ పొందిన సభ్యులు తమతమ ప్రాంతాలకెళ్లి భక్తజనావళికి సనాతన ధార్మిక అంశాలపై శిక్షణనిస్తారని తెలిపారు. అంతకు ముందు వేకువజామున 3గంటలకు తిరుపతి నగరంలోని టిటిడి మూడోసంత్రం వద్ద నుండి అలిపిరి శ్రీవారి పాదాల మండపం వద్దకు భజన మండళ్ల సభ్యులు చేరుకున్నారు. పాదాలమండపం వద్ద సాంప్రదామంగా మెట్లపూజ నిర్వహించారు.



## అధికారంలోకి రాగానే రైతులకు ఉచిత విద్యుత్

### తెలంగాణ ఆశయాలు సాధించుకునే దిశగా అడుగులు : కాంగ్రెస్‌నేత భట్టి

**తిరుమల,జులై 12ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణా ఆశయసాధనలో కాంగ్రెస్ ప్రభుత్వం తన లక్ష్యాన్ని నెరవేర్చుకుందని, తెలంగాణా ప్రజల ఆశయాలు నెరవేరేలా శ్రీవేంకటేశ్వరస్వామి, తెలంగాణ ప్రజల ఆశీస్సులు కావాలని కోరుతున్నట్లు చెప్పారు. తెలంగాణాలో రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని, రైతులకు ఉచిత విద్యుత్ అందిస్తామని, ఇదే తమపార్టీపేటెంట్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు. తెలంగాణాలో చేపట్టిన పాదయాత్ర వేంకటేశ్వరస్వామి దయతో ఎలాంటి ఆటంకాలు లేకుండా నిర్విఘ్నంగా పూర్తిచేశానని, అందుకే స్వామివారిని దర్శించుకున్నానన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు బలోపేతమై విజయం సాధిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. తెలంగాణాలో టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను మభ్యపెడుతోందని విమర్శించారు. రెండు తెలుగురాష్ట్రాల ప్రజలు అన్ని విధాలా బాగుండాలని, ప్రజలకు మంచి జరగాలని తిరుమల వేంకటేశ్వరస్వామిని ప్రార్థించినట్లు తెలిపారు. బుధవారం ఉదయం కుటుంబసభ్యులతో కలసి తిరుమలకు వచ్చిన తెలంగాణా కాంగ్రెస్ పార్టీ నేత భట్టివిక్రమార్క ఉదయం విఐపి బ్రేక్ దర్శన సమయంలో ఆలయంలోనికి చేరుకుని దేవదేవుని దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశర్వచనం చేశారు. టిటిడి అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ప్రకృతి విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కొందాం

### టిటిడి జెఇఒ సదాభార్గవి

**తిరుమల,జులై 12ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలం కొండల్లోని తిరుమలగిరులపై ప్రకృతి విపత్తులను సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు అనుసరించాల్సిన విధి విధానాలతో సిద్దమవుతున్నట్లు టిటిడి జెఇఒ సదాభార్గవి తెలిపారు. గతంలో భారీ వర్షాల కారణంగా తిరుమలఘాట్‌రోడ్లులో బండరాళ్ళు విరిగిపడి తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. విపత్తుల నిర్వహణకు చర్యలు చేపట్టాలని టిటిడి నిర్ణయించినట్లు చెప్పారు. టిటిడిలోని వివిధ విభాగాధిపతులతో బుధవారం డిజాస్టర్ మేనేజ్ మెంట్‌పై శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సదాభార్గవి మాట్లాడుతూ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ తరహాలో ప్రణాళికలు రూపొందించేందుకుచర్యలు ప్రారంభించామన్నారు. ఇందుకోసం యూనిసెఫ్ సంస్థతో కలిసి మాన్యువల్ రూపకల్పన చేశామన్నారు.

## యూనివర్సిటీల్లో బోధనేతర సిబ్బందికీ ఉద్యోగ విరమణ వయస్సు పెంచండి

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జూలై12, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా యూనివర్సిటీల్లో పనిచేస్తున్న పర్మినెంట్ అధ్యాపకులకు ఉద్యోగ విరమణ వయస్సు 62ఏళ్ళ నుంచి 65ఏళ్ళకు పెంచుతూ ఏపి మంత్రి మండలి తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ యూనివర్సిటీ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు వై.వెంకటప్పారెడ్డి పేర్కొన్నారు. అధ్యాపకుల మాదిరిగానే బోదనేతర సిబ్బందికి కూడా ఉద్యోగ విరమణ వయస్సును 60 ఏళ్ల నుంచి 62 ఏళ్లకు పెంచాలని కోరారు. ఈవిషయంపై సిఎం జగన్ సానుకూలంగా స్పందించి యూనివర్సిటీల్లో పనిచేస్తున్న బోధనేతర సిబ్బందికి కూడా అమలుచేయాలని విన్నవించారు. రాష్ట్రంలో ప్రభుత్వం చేపడుతున్న అనేక సంక్షేమ కార్యక్రమాల్లో రాష్ట్రం సుభిక్షంగా ఉందని పేర్కొన్నారు.

## పవన్ కల్యాణ్ చాలా అసహ్యంగా మాట్లాడుతున్నారు

### పోసాని కృష్ణ మురళి



**విజయవాడ,జులై12,ప్రభాతవార్త ప్రతినిధి:** గ్రామ/వార్డు సచివాలయాల పరిధిలోని వలంటీర్లను పవన్ కల్యాణ్ చాలా అసహ్యంగా మాట్లాడారని ఎపి చలనచిత్ర, నాటక, టీవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ పోసాని కృష్ణమురళీ వ్యాఖ్యానించారు. ఆయన బుధవారం మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు ఏదీచెబితే పవన్ అది మాట్లాడుతున్నారన్నారు. సిఎం జగన్‌ను విమర్శించమే పని పెట్టుకున్నారన్నారు. ప్రజలు గుండెల్లో సిఎం జగన్ ఉన్నంత కాలం పవన్ కల్యాణ్‌గాని, చంద్రబాబుగాని ఏమీ చేయలేరన్నారు. పవన్‌కు ఎథిక్స్ ఉంటే వలంటీర్లకు క్షమాపణలు చెప్పాలన్నారు. డేటా చౌర్యం చేసింది చంద్రబాబు, లోకేష్‌లే అన్నారు. వలంటీర్లను తిడితే వారి కుటుంబ సభ్యులు బాధపడరా? చంద్రబాబు ఏంచెబితే దానిపై పవన్ స్పందిస్తాడన్నారు. చలనచిత్ర పరిశ్రమలోని ఆడవాళ్లను తిట్టిన వాళ్లపై పవన్ ఎందుకు స్పందించడు, భీమవరంలో టిడిపివల్లే పవన్ కల్యాణ్ ఓడిపోయాడన్నారు. ప్రజలు ఆశీస్సులున్నంత కాలం సిఎంగా జగన్ ఉంటారన్నారు, పవన్ తన ప్రవర్తనతో ఆయన అన్న చిరంజీవి మానసిక క్షోభకు గురవుతున్నారన్నారు.

ఆయన మాటలకు రాష్ట్ర మంతటా ప్రజా వ్యతిరేకత వ్యక్తమవుతున్నా, ఇంకా, ఇంకా అదే రీతిలో పవన్ మాట్లాడుతున్నా రంటే ఆయనను జనం క్షమించరన్నారు. పవన్ కల్యాణ్‌ను అతి దారుణంగా అవమానించిన వ్యక్తు లకు, ఆయన తల్లిపట్ల అనుచిత వ్యాఖ్యానాలు చేసిన వారికి ఆయన ఊడిగం చేస్తున్నారన్నారు. పవన్ ప్రజల్లో కల్లోలం సృష్టించాలని ప్రయత్నించి భంగపడుతున్నారన్నారు. ఆయన ఏమీ చేస్తున్నాడో ఆలోచించుకోవాలన్నారు. పోసాని కృష్ణ మురళి పవన్ కల్యాణ్ తీవ్ర విమర్శలనే చేసారు. ఆయన ప్రవర్తనా వళి తదితరంశాలపై మండిపడ్డారు.

## మంగళగిరి కోర్టులో వాంగ్మూలం ఇవ్వనున్న లోకేష్

### నేడు, రేపు యువగళం పాదయాత్రకు బ్రేక్

**అమరావతి, జులై 12, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ గురువారం మంగళగిరిలోని మెజిస్ట్రేట్ కోర్టు ముందు వాంగ్మూలం ఇవ్వనున్నారు. దీనితో నెల్లూరు జిల్లాలో జరుగుతున్న యువగళం పాదయాత్రకు గురు, శుక్రవారాల్లో బ్రేక్ పడనుంది. ఆ తరువాత పాదయాత్ర యథాతథంగా కొనసాగుతుంది. తనపై సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేశారని గుర్రంపాటి దేవేందర్‌రెడ్డి, పోతుల సునీతలపై క్రిమినల్ కేసులు దాఖలు చేశారు. వైఎస్సార్సీ సోషల్ మీడియా కోఆర్డినేటర్, ఏపీ ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గుర్రంపాటి దేవేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ పోతుల సునీతలు కొన్ని ఆరోపణలు చేస్తూ లోకేష్‌కు వ్యతిరేకంగా సోషల్ మీడియాలో పోస్టింగ్‌లు చేశారు. లోకేష్ పిన్ని కంఠమనేని ఉమామహేశ్వరి అనారోగ్య సమస్యలతో ఆత్మహత్య చేసుకున్నారు. అయితే ఆమె మృతికి లోకేష్ కారణమని సోషల్ మీడియాలో పోస్టింగ్‌లు చేశారు. జూబ్లీహిల్స్‌లోని సుమారు ఆరు ఎకరాల భూమి వివాదమే దానికి కారణమని పేర్కొన్నారు. ఆ తరువాత హెరిటేజ్ కంపెనీలో 5 వందల కోట్ల రూపాయలు పెట్టుబడులు పెట్టిన ఉమామహేశ్వరిని మోసం చేయడంతో ఆమె ఆత్మహత్య చేసుకున్నట్లు మరో పోస్టింగ్ చేశారు. ఈ మెస్సేజ్ వైరల్ అయ్యాయి. దీనితో లాయర్ ద్వారా నోటీసులు పంపించారు. దీనికి స్పంధించకపోవడంతో కోర్టును ఆశ్రయించారు. మంగళగిరికోర్టులో ఈకేసు విచారణ జరుగుతోంది. ఇందులో భాగంగా లోకేష్ వాంగ్మూలం ఇవ్వడానికి కోర్టు ముందు హాజరు అవుతున్నారు.

## ఎస్ఎస్ఎల్‌వి రాకెట్ ఇక ప్రైవేటుపరం

### మన చోటా భాయ్‌కి వేలంపాట తప్పదా?



**శ్రీహరికోట (తడ), జూలై 12 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ఛోటా భాయ్‌గా పేరుపొందిన చిన్న రాకెట్ సాంకేతికతను వేలం ద్వారా ప్రైవేట్‌కు బదిలీచేస్తుందా? ఇటీవల కొందరు ఇస్రో సీనియర్ అధికారులు దీన్ని ధ్రువీకరిస్తున్నారు. స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్ (ఎస్ఎస్ఎల్‌వి)ని ప్రైవేటు పరిశ్రమకు బదిలీ చేసేందుకు నిర్ణయించినట్లు ఇస్రోకు చెందిన ఒక అధికారి ఇటీవల చెప్పడం విశేషం. 500 కిలోల బరువు ఉన్న ఉపగ్రహాలను భూసమీప కక్ష్యలోకి ప్రవేశపెట్టేందుకు వాణిజ్యపరంగా కూడా ఈ తరహా చిన్న రాకెట్లు ఉపయోగపడుతున్నాయి. ఇందుకోసమే ఇటువంటి రాకెట్లను ఇస్రో అభివృద్ధి చేసింది. ఇప్పటికి రెండుసార్లు శ్రీహరికోట నుంచి ఎస్ఎస్ఎల్‌వి రాకెట్లు ప్రయోగించింది. ఇందులో తొలి ప్రయోగం విఫలమైంది. 2022ఆగస్టులోజరిగిన ఆ ప్రయోగం రాకెట్‌లోని రెండవ దశ విడిపోయే సమయంలో ఎక్విప్‌మెంట్‌బే డెక్‌పై కొద్దిసేపు ఏర్పడిన కంపనం కారణంగా విఫలమైంది. ఆ లోపం తర్వాత లోతైన విశ్లేషణ చేసి ఇస్రో దిద్దుబాటు చర్యలు చేపట్టింది. దీని ఫలితంగా ఈ సంవత్సరం ఫిబ్రవరిలో జరిగిన ఎస్ఎస్ఎల్‌వి రెండవ ప్రయోగం విజయవంతమైంది. ఈ ప్రయోగంలో ఇఓఎస్07 ఉపగ్రహంతో పాటు అమెరికా సంస్థ అంటారిస్ యొక్క జానస్1 ఉపగ్రహాన్ని, చెన్నైకి చెందిన స్పేస్ స్టార్టప్ స్పేస్ కిడ్స్ యొక్క ఆజాది శాట్2 ఉపగ్రహాన్ని అంతరిక్షంలోని 450 కిలోమీటర్ల వృత్తాకార భూసమీప కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. ఎస్ఎస్ఎల్‌వి 10 కిలోల నుంచి 100కిలోల బరువున్న అతి సూక్ష్మ మరియు సూక్ష్మ ఉపగ్రహాలను భూసమీప కక్ష్యలోకి ప్రవేశపెట్టే లక్ష్యంగా అభివృద్ధి చేయబడింది. చిన్న చిన్న ఉపగ్రహాలను అభివృద్ధిపరిచి కక్ష్యలోకిపంపే వ్యాపార సంస్థలు రాకెట్ల కోసం వేచి ఉండాల్సిన అవసరం లేకుండా ఆన్ డిమాండ్ ప్రాతిపదికన ఎస్ఎస్ఎల్‌వి ప్రయోగ సేవలు అందుబాటులోకి వచ్చాయి. అయితే ఈ ఉపగ్రహ ప్రయోగ వాహనం యొక్క సాంకేతికతను బిడ్డింగ్ ద్వారా ప్రైవేటు రంగానికి బదిలీ చేసేందుకు సిద్ధమవుతున్నట్లు వార్తలు వస్తున్నాయి.

మేము పూర్తిగా ఎస్ఎస్ఎల్ విని ప్రైవేటు రంగానికి బదిలీ చేస్తాం, కేవలం తయారీ మాత్రమే కాదు, పూర్తి సాంకేతికతను బదిలీ చేస్తామని ఒక ఇస్రో అధికారి పేర్కొన్నారు. విజయవంతమైన ప్రయోగాలతో నమ్మదగిన రాకెట్‌గాపేరుపొందిన పిఎస్ఎల్‌వి (పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్) లను నిర్మించడానికి హిందూస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ మరియు లార్సెన్ అండ్ టూబ్రోల కన్సా ర్టియంకు ఇస్రో గత సంవత్సరం కాంట్రాక్టు ఇచ్చి ఉంది. వాణిజ్య ఉపగ్రహ ప్రయోగ సేవల వలన మన దేశీయ అంతరిక్ష పరిశ్రమ 2025నాటికి ఇంకాబాగా అభివృద్ధి చెందు తుందని ఒక వైపు భావిస్తుండగా, ఈ ప్రైవేటుపరం చేయడాన్ని కొందరు ప్రశ్నిస్తున్నారు. ఇస్రో ఇప్పటికి శాటిలైట్ లాంచ్ వెహికల్-3 (ఎస్ఎల్‌వి3) అడ్వాన్స్‌డ్ శాటిలైట్ లాంచ్ వెహికల్ (ఎఎస్ఎల్‌వి), పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్ (పిఎస్ఎల్‌వి), జియో సింక్రనస్ శాటిలైట్ లాంచ్ వెహికల్ (జిఎస్ఎల్‌వి)మరియు ఎల్‌విఎం3 (లాంచ్ వెహికల్‌మిషన్3) తర్వాత అభివృద్ధి చేసిన ఉపగ్రహవాహకరాకెట్లలో ఎస్ఎస్ఎల్‌వి6వది. ఇందులో ఎస్ఎల్‌వి3, ఎఎస్ఎల్‌వి ఇప్పుడు వాడుకలో లేవు.

## వలంటీర్ల వ్యవస్థ మంచిదే

### పార్టీలకు అతీతంగా ప్రజల కోసం పని చేయాలి: టిడిపి ఎంపి కేశినేని



**విజయవాడ,జులై 12, ప్రభాతవార్తప్రతినిధి:** వలంటీర్ల వ్యవస్థ మంచిదేనని, పార్టీలకు అతీతంగా ప్రజల కోసం పనిచేయాలని టిడిపికి చెందిన విజయవాడ లోక్‌సభ నియోజకవర్గ సభ్యులు కేశినేని శ్రీనివాస్(నాని) వ్యాఖ్యానించారు. వలంటీరీ వ్యవస్థపై వచ్చిన పవన్ కల్యాణ్ చేసిన విమర్శలను పరోక్షంగా ప్రస్తావిస్తూ ప్రతి వ్యవస్థలో అయిదు గురో, ఆరుగురో తప్పులు చేస్తుంటారన్నారు. దీనికి వ్యవస్థను నిందించడం, మనోభావాలు దెబ్బ తీయడం మంచిది కాదన్నారు. రాజకీయంగానే, మరో దృష్టితోనే మంచికి ఉపకరించే వ్యవస్థలను చూడకూడదన్నారు. ఘటైన మాటలు మాట్లాడటం సరికాదన్నారు. మంచి చేసే ఏ వ్యవస్థనైనా ప్రోత్సహిస్తామని, కొనసాగిస్తామని తమ నాయకుడు చంద్రబాబు చెప్పిన మాటను ఈ సందర్భంగా గుర్తు చేసారు. వలంటీర్లు అధికార పార్టీకే పరిమితమై పనిచేయనంత కాలం వారికి ఇబ్బంది ఉండదన్నారు. తమ ప్రభుత్వ హాయంలో మంచి కార్యక్రమాలు జరిగాయన్నారు. తమ ప్రభుత్వంలో జన్మభూమి కమిటీలుండేవన్నారు. ఆ వ్యవస్థను ప్రజల కోసమే పెట్టారన్నారు. ఎన్టీఆర్ పాలనా కాలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను టిడిపి అమలు చేసిందన్నారు. తరువాత ముఖ్యమంత్రైన చంద్రబాబు రైతులకు మంచి చేయాలని చూసారన్నారు. తమ ప్రభుత్వ హాయంలో రైతులకు రాయితీపై ట్రాక్టర్లు అందించారన్నారు. ఇప్పుడా పరిస్థితి ఉందా అన్నారు. అబివృద్ధి అంటే అన్ని వర్గాలకు మంచి జరగాలన్నారు. ప్రజల ఉపయోగపడే వ్యవస్థలపై మంచి కోణంలోనే చూడాలని, వాటి లోటుపాటు సరిచేసుకునే ప్రయత్నాలు జరగాలన్నారు. ఎక్కడా ఎటువంటి ఇబ్బంది ప్రజలకు కలుగకూడదన్నారు. ప్రభుత్వ పథకాల అమలు విషయంలో రాజకీయాలు ఉండకూడదన్నారు.

## చిలకలగెడ్డ వద్ద 'టోల్ ప్లాజా' ఏర్పాటుకు

# ఐటిడిఏ సన్నాహాలు



టోల్ గేటు వద్ద వాహనాల రుసుము వసూలు ఏర్పాటు చేసిన బోర్డు

### యుద్ధప్రాతిపదికపై జరుగుతున్న టోల్‌గేట్ పనులు

### ముందుగా చిలకలగెడ్డ తర్వాత పాడేరు, లంబసింగి ప్రాంతాల్లో టోల్ గేట్లు ఏర్పాట్లకు చర్యలు

### వచ్చే ఆదాయంతో గిరిజన నిరుద్యోగులకు ఉపాధి, పర్యాటక ప్రాంతాల అభివృద్ధి

**పాడేరు/అరకులోయ, జూలై 12,ప్రభాతవార్త :** అల్లూరి సీతారామరాజు జిల్లా ఏజెన్సీ ముఖద్వారం అనంతగిరి మండలం చిలకలగెడ్డ వద్ద పాడేరు ఐటిడిఎ ఆధ్వర్యంలో టోల్ ప్లాజా(గేట్) ఏర్పాటు చేసిందుకు యుద్ధప్రాతిపదికన పనులు జరుగుతున్నాయి. ముందుగా చిలకగెడ్డ వద్ద టోల్ గేట్‌ను ప్రారంభించి తర్వాత పాడేరు ముఖద్వారం వద్ద , లంబసింగి ముఖద్వారం వద్ద టోల్ ప్లాజా గేట్లను ఏర్పాట్లు చేయడానికి అధికారులు నిర్ణయించినట్టు తెలిసింది. 2021 డిసెంబర్ 12వ తేదీన జరిగిన పాడేరు ఐటిడిఎ పాలకవర్గ సమావేశంలో అదనపు ఎజెండా తీర్మాణం నెం 99 ప్రకారం పాడేరు ఏజెన్సీ ప్రాంత ముఖద్వారమైన చిలకలగెడ్డ వద్ద ఐటిడిఎ టోల్ గేట్ ఏర్పాటు చేసి ఏజెన్సీ పర్యాటక ప్రాంతాలకు వచ్చే పర్యాటకుల నుంచి వచ్చే నామమాత్రపు రుసుము వసూలు చేసి టోల్ గేట్‌పై వచ్చిన ఆధాయం నుండి కొంతమంది గిరిజన నిరుద్యోగులకు, ఉపాధి కల్పించుటకు గాను అలాగే ఐటిడిఎ పరిధిలో ఉన్న మరికొన్ని పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి కోసం వినియోగించాలని ఐటిడిఎ చైర్మన్, జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగిన పాలక వర్గ సమావేశంలో చర్చించి చేసిన అదనపు ఎజెండా తీర్మాణ ం నెం 99 ప్రకారం చిలకలగెడ్డ వద్ద టోల్‌గేట్‌ను ఏర్పాటు చేయడానికి ఐటిడిఎ టోల్ గేట్ ఏర్పాటు పనులను చేపట్టింది. అల్లూరి జిల్లా ఏజెన్సీ ప్రాంతానికి వచ్చే వాహనాలకు నామమాత్రపు రుసుమును అధికారులు నిర్ణయించి టోల్‌గేట్ ప్రదేశం వద్ద బోర్డును ఏర్పాటు చేశారు.

**టోల్‌గేటు వద్ద ఏఏ వాహనాలకు ఎంత రుసుము వసూలు**

ఏజెన్సీ ముఖద్వారం చిలకలగెడ్డ వద్ద ఏర్పాటు చేయనున్న టోల్ గేట్ వద్ద ఏఏ వాహనానికి టోల్ గేట్ వద్ద రుసుము చెల్లించాల్సిన వాటి వివరాలు ఈ విధంగా ఉన్నాయి. కారుకు రూ/- 40 రూపాయలు, మినీ బస్‌కు రూ/- 60 రూపాయలు, ప్రైవేటు బస్సుకు, భారీ వాహనాలకు ఆల్ ట్రక్స్‌కు, ఆల్ లారీలకు రూ/-100 చొప్పును రుసుము వసూలు చేయడానికి అధికారులు నిర్ణయించారు.

ఈ టోల్ గేట్ వద్ద ద్విచక్రవాహనాలకు, ఆటోలకు, ఎపిఎస్ఆర్టీసి బస్సులకు, వాహనాలకు, ప్రభుత్వ అధికారుల వాహనాలకు, ప్రభుత్వ వాహనాలకు, ప్రజా ప్రతినిధుల వాహనాలకు టోల్ గేట్ వద్ద మినహంపులు ఇచ్చారు. ఈ వాహనాలకు వద్ద టోల్ గేట్ నిర్వాహకులు రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని బోర్డులను అధికారులు ఏర్పాటు చేశారు. చిలకలగెడ్డ టోల్ గేట్ నిర్మాణ పనులు పూర్తయిన వెంటనే టోల్ గేట్ ప్రారంభించడానికి ఐటిడిఎ అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. చిలకలగెడ్డ టోల్ గేట్ ప్రారంభం అనంతరం పాడేరు, లంబసింగి ముఖద్వారాల్లో కూడా టోల్ గేట్లను ఏర్పాటు చేయడానికి అధికారులు చర్యలు తీసుకోనున్నారు. ఈ పర్యాటక సీజన్‌లోనే టోల్ గేట్‌ను ప్రారంభించి దానిపై వచ్చే ఆదాయాన్ని గిరిజన నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలతో పాటు ఈ ప్రాంత పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి అధికారులు ప్రణాళికలు సిద్దం చేస్తున్నారు.

## రాష్ట్రం మీదుగా తిరిగే పలు రైళ్లు దారి మళ్లింపు

**గుంతకల్లు రైల్వే జులై 12 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే, గుంతకల్లు డివిజన్ పరిధిలోని ప్రఖ్యాత పుణ్యక్షేత్రమైన తిరుపతి రైల్వే స్టేషన్‌లోని 02, 03వ ప్లాట్‌ఫామ్‌లలో యుద్ధ ప్రాతిపదికన చేపట్టిన అభివృద్ధిపనులకారణంగా వివిధ ప్రాంతాల నుంచి తిరుపతి పట్టణానికి రాకపోకలు సాగించే అనేక రైళ్లను రైల్వేశాఖ ఇప్పటికే రద్దు చేయడంతో పాటు మరికొన్ని రైళ్లను పాక్షికంగా రద్దు చేసిన విషయం విధితమే. కాగా మరికొన్ని రైళ్లను మెల్పక్క మీదుగా దారి మళ్లించిన నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

ఈ నెల 11, 18, 25 ఆగస్టు 01, 08 తేదీల్లో తిరువనంతపురం నుంచి హజరత్ నిజాముద్దీన్‌కు బయల్దేరే నెంబర్ 12643 స్వర్ణ జయంతి సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలుతోపాటు, ఈ నెల 14, 21, 28, ఆగస్టు 04, 11 తేదీల్లో హజరత్ నిజాముద్దీన్ నుంచి తిరువనంతపురం వెళ్లే నెంబర్ 12644 స్వర్ణ జయంతి సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌లను, ఈ నెల 15, 22, 29 ఆగస్టు 05 తేదీల్లో ఎర్నాకులం నుంచి హజరత్ నిజాముద్దీన్‌కు బయల్దేరే నెంబర్ 12645 మిలీనియం సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్, ఈ నెల 11, 18, 25 ఆగస్టు 01, 08 తేదీల్లో హజరత్ నిజాముద్దీన్ నుంచి ఎర్నాకులంకు బయల్దేరే నెంబర్ 12646 మిలీనియం సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను, ఈ నెల 15, 22, 29 ఆగస్టు 05 తేదీల్లో హాటియ నుంచి బెంగుళూరుకు బయల్దేరే నెంబర్ 18637, ఈ నెల 11, 18, 25 ఆగస్టు 01, 08 తేదీల్లో బెంగుళూరు నుంచి హాటియకు బయల్దరే నెంబర్ 18638 ఎక్స్‌ప్రెస్ రైళ్లను, ఈ నెల 17, 24, 31 ఆగస్టు 07 తేదీల్లో కాచిగూడ నుంచి మధురైకు బయల్దేరే నెంబర్ 07191, ఈ నెల 12, 19, 26, ఆగస్టు 02, 09 తేదీల్లో మధురై నుంచి కాచిగూడకు బయల్దేరే నెంబర్ 07192 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను మొల్పక్కంల మీదుగా మళ్లించారు. చిత్తూరు, పాకాల, తిరుపతికి చెందిన ప్రయాణికు లకు కాట్పాడి, రేణిగుంట నుంచి రైళ్లు ఎక్కేందుకు అనుమతించామన్నారు.

**PUBLIC NOTICE**

In pursuance of S.O.2900 (E) dated 24/10/2015 and clause 13 and clause 21 of the Fertiliser (Control) Order, 1985, we hereby intimate our intent to sell the following grades of hundred per cent water soluble fertiliser and micronutrients as per FCO in the state of Andra Pradesh : KSC - I (NPK 14-40-05), KSC - III (NPK 15-05-35), KSC - V (NPK 08-16-42), Timaspray N (NPK 21-7-7), Timaspray K (NPK 8-11-39), Timaspray B (Boron 10.5 %)

Date :13.07.2023 Place: Guntur

**Timac Agro India Pvt.Ltd.,**
Door no:4-16-350,Potti sri ramulu nagar, Revenue ward 15,Guntur, 522002, Andrapradesh
Regd.Office:32, Palani Centre, Venkata Narayana Road, T- Nagar, Chennai, Chennai, Tamil Nadu, 600017
Ph – 044 4201 2105 ,email: contact@in.timacagro.com

13-7Pg4 :Layout 1 7/13/23 12:16 AM Page 1



వార్త


నాలుకను అదుపులో ఉంచితే ప్రపంచమే నీ వశం అవుతుంది.

- సత్యసాయి బాబా

## ఒత్తిళ్లలో విద్యార్థిలోకం!

మేధస్సును పంచేవారు మనిషి, మనస్సును పంచేవారు మహర్షి అన్నారు పెద్దలు. మన విద్యాలయాల్లో అంతోఇంతో మేధస్సును అందిస్తున్నారు. కానీ మనస్సును పంచేవారే కరవైపోతున్నారు. అందుకే పరిస్థితులు వికటించి భావిభారత పౌరులుగా ఎదిగి ఎంతో ఉజ్వల భవిష్యత్ ఉన్న ఎంతో మంది విద్యార్థుల జీవితాల్లో అంధకారం అల్లుకొని అర్ధాంతరంగా బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. విద్య ఒక వ్యాపారంగా రూపాంతరం చెందినప్పటి నుండి ఈ దురదృష్టపు పరిస్థితులు దాపురిస్తున్నాయి. ఇవి రానురాను పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే అంశం.మారుతున్న కాలమాన పరిస్థితులకు అనుగుణంగా తల్లిదండ్రుల ఆకాంక్షలను దృష్టిలో ఉంచుకొని అవసరమైన విద్యను అందించడంలో పాలకులు విఫలమవుతున్నారని చెప్పొచ్చు. ఇదేదో ఈ ప్రభుత్వాలు వచ్చిన తర్వాత జరుగుతుందని చెప్పడం లేదు. ఏనాటి నుంచో కొనసాగుతున్నది. అలాగని ప్రభుత్వరంగంలోని విద్యకు నిధులేమి తక్కువ ఖర్చుపెట్టడం లేదు. దేశవ్యాప్తంగా కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నారు. విద్యాబోధన ప్రమాణాలు ఆశించిన మేరకు పెరగడం లేదు. ఇందుకు కారణాలు ఏమిటి? కారకులు ఎవరు? గాడితప్పుతున్న విద్యారంగాన్ని ఎలా సక్రమమైన మార్గంలో పెట్టాలనే ఆలోచన అప్పుడప్పుడు పాలకులు ఆలోచిస్తున్నా అవి ప్రకటనలకే పరిమితమవుతున్నాయి. అన్నింటికంటే ముఖ్యంగా పాఠశాలల్లో, కళాశాలల్లో చివరకు యూనివర్సిటీల్లో కూడా ఏం జరుగుతున్నది? పాఠాలు ఎలా చెబుతున్నారు? బోధనా సిబ్బందితో ఇతర పనులు ఏమేమీ చేయిస్తున్నారు? అందువల్ల విద్యార్థులకు జరుగుతున్న నష్టం అధ్యయనం చేసి లొసుగులను సరిదిద్దే పర్యవేక్షణా యంత్రాంగం దాదాపు లేదనే చెప్పాలి. అందుకే ప్రభుత్వ పాఠశాలల్లో చేరితే చదువురాదనే అభిప్రాయం బలంగా ఉంది. రెక్కాడితే డొక్కాడని రోజువారీ కూలీలు సైతం ఏమాత్రం అవకాశం ఉన్నా ప్రైవేట్ విద్యవైపే మొగ్గు చూపుతున్నారు. మారుమూల గ్రామాల్లో ఉన్నవారు మరోమార్గం లేని పరిస్థితుల్లో ప్రభుత్వపాఠశాలలకు పంపుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేసినవారిపై చర్యలు తీసుకుంటామని పాలకులు పదేపదే ప్రకటన చేస్తున్నా అవేమీ పట్టించుకోకుండా 'అమ్మా'అని స్పష్టంగా పిలవలేని మూడేళ్లు నిండని పసిపిల్లల కోసం ప్రీ స్కూళ్ల పేరుతో లక్షలాది రూపాయలు వసూలు చేసే కార్పొరేట్ పాఠశాలలు వెలిశాయి. ఇంటర్నేషనల్ స్కూల్ పేరుతో ఎయిర్‌కండిషన్ బస్సులు, గదులు తదితర ఆకర్షణచూపి మధ్య తరగతి కుటుంబాల నుండి ఒకటో తరగతి చదువుకే వేలు, లక్షలు దండుకుంటున్నారు. ప్రాథమిక విద్య పరిస్థితి ఇలావుంటే ఇంటర్మీడియేట్ విద్యకూడా అందుకు భిన్నంగా లేదు. ఇంటర్మీడియేట్ అనేది విద్యార్థుల భవిష్యత్ నిర్ణయంలో ఎంతో కీలకపాత్ర వహిస్తున్నది. పాఠశాల విద్యకు ఉన్నత విద్యకు వారధిగా ఉంటుంది ఇంటర్ విద్య. ఈస్థాయిలోనే విద్యార్థులు తమ గమ్యాన్ని ఎంచుకుంటారు. ఈ దశలోనే పాలకులు కూడా ఒక స్పష్టమైన, నిర్దిష్టమైన పటిష్టమైన విధానం ఉండాలి.కానీ గత రెండున్నర దశాబ్దాలుగా పరిశీలిస్తే అధికారంలో పార్టీలు మారినప్పుడే కాదు ముఖ్యమంత్రులు మారినప్పుడు కూడా విధానాలు మారిపోతున్నాయి. దీంతో విద్యార్థుల పరిస్థితి అగమ్యగోచరంగా మారుతుంది. ఇంటర్ స్థానంలో పరీక్షలు సమర్థవంతంగా నిర్వహించలేక ఆనాడు దానిని అధిగమించేందుకు ఎంసెట్ విధానాన్ని ప్రవేశపెట్టారు. అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు రెండువేలకుపైగా పరీక్షాకేంద్రాలు ఉండగా, ఎంసెట్ కేవలం మూడువందలకు పరిమితం చేసి పకడ్బందీగా పర్యవేక్షణ పేరుతో అవకతవకలకు అవకాశం లేకుండా నిర్వహించాలని ఉద్దేశించారు. కానీ అందులో కూడా ఆనాటి పాలకులు ఘోరంగా విఫలమయ్యారు. ఎంసెట్ అనేది ఎంతో కీలకంగా మారిపోయింది. దీనిని సొమ్ము చేసుకునేందుకు కొన్ని ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలు పోటీపడ్డాయి. ఆ తర్వాత ఇంటర్ మార్కులను కూడా కలిపే విధానానికి శ్రీకారం చుట్టారు. వెయిటేజ్ ఇవ్వడం వల్ల అరకొర వసతులతో ప్రభుత్వ కళాశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులు నష్టపోతారని ఎంత మంది ఎన్ని రకాలుగా చెప్పినా పట్టించుకోలేదు. ఇలా ఎంసెట్ విధానంలో ఎన్ని మార్పులు చేశారో లెక్కకు అందదు. ఒక దశలో ఎంసెట్‌ను ఎత్తివేయాలనే ప్రతిపాదనను ముందుకు తెచ్చారు. అనేక తర్జనభర్జనల అనంతరం ప్రొఫెసర్ దయారత్నం ఆధ్వర్యంలో ప్రభుత్వం కమిటీని నియమించింది. ఈ కమిటీ అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో విస్తృతంగా పర్యటించి ముఖ్యమైన విద్యాకేంద్రాల్లో సమావేశాలు పెట్టి విస్తృతంగా అభిప్రాయాలు సేకరించింది. ఎక్కువ మంది ఎంసెట్ ఉండాలనే అభిప్రాయాన్ని వెల్లడించారు. మరెన్నో సూచనలు చేసింది. కానీ అవి అమలుకు నోచుకోలేదు. మరొకపక్క పిల్లల చదువుల కోసం తల్లిదండ్రులకు ఆరాటం, ఆసక్తి అంతకంతకు పెరిగి వారిని చదివించుకోవడం ఒక్కటే తమ జీవిత లక్ష్యంగా మారింది. అందుకోసం తల్లిదండ్రులు చేస్తున్న త్యాగాలు చూస్తుంటే విస్తుపోవాల్సి వస్తుంది. ఆ బలహీనతను సొమ్ము చేసుకోవడంలో కొన్ని ప్రైవేట్ కాలేజీలు వ్యవహరిస్తున్న తీరు ఆందోళన కలిగిస్తున్నది. ఫలితంగా విద్యార్థులపై ఒత్తిడి పెరిగిపోతున్నది.అటు తల్లిదండ్రులకు చెప్పుకోలేక, ఇటుఒత్తిడి భరించలేక అర్థాంతరంగా ప్రాణాలు వదులుతున్న విద్యార్థులెందరో ఉన్నారు. రాజకీయాలకు అతీతంగా అందరూ ఆలోచించాల్సిన తరుణమిది.

నాలుక నుండి జారిన ఒక దురదృష్టకరమైన మాటను, ఆరు గుర్రాలతోనైనా వెనక్కు రాబట్టలేము.



గోల్డ్‌స్మిత్

మనిషి బుద్ధిని కోల్పోయి, ఉద్రేకానికి లొంగిపోయినప్పుడు తన మానవత్వాన్ని కోల్పోతాడు.



ఇలియట్

## ప్రజావాక్కు



### రెగ్యులర్ టీచర్లను నియమించాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వపాఠశాలల్లో భారీఎత్తున విద్యా సంస్కరణలు చేపడుతున్నప్పటికీ ప్రతీ సంవత్సరం విద్యార్థుల సంఖ్య తగ్గుతోంది. అంతేగాక ప్రాథమిక స్థాయిలో ఏకోపాధ్యాయ పాఠశాలల సంఖ్య పెరుగుతోంది. దీంతో ఉపాధ్యాయుల మీద ఒత్తిడి పెరుగుతోంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పాఠశాలల్లో పలు సింగిల్, డబుల్ టీచర్ స్కూళ్లు ఉన్నాయి. వీటిలో కేవలం ఒకరు లేదాఇద్దరు ఉపాధ్యాయులు మాత్రమే ఉంటున్నారు.టీచర్లలో ఒకరులేదా ఇద్దరుసెలవు పెడితే ఆ ప్రభావం విద్యార్థులచదువుపై తీవ్రంగాపడుతోంది. ప్రభుత్వం అమలు చేస్తున్న పలు విద్యాసంస్కరణలకు తోడు మధ్యాహ్నభోజనం, ఇతర కార్యక్ర మాలకారణంగా టీచర్లు ఒత్తిడికి గురవుతున్నారు. మామూలు స్కూలులో అయితే ఒక టీచర్‌సెలవుపెట్టినా మరో టీచర్‌తో నడిస్తారు.కానీసింగిల్, డబుల్ టీచర్‌స్కూళ్లలో మాత్రంఇబ్బందులు తప్పడంలేదు.కావునపూర్తిగారెగ్యులర్ టీచర్లను నియమించాలి. లేకపోతే సియార్పిలను ఎంటిఎస్ టీచర్లుగా పూర్తిగా ఒకేస్కూలులో పూర్తికాలంపనిచేసేలా చూడాలి.

-వాసిలి సురేష్, నెల్లూరు

### గుత్తేదారునిదే బాధ్యత?

పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన లోపాలకు, జాప్యానికి గుత్తేదారుడే బాధ్యుడు!రాష్ట్రానిదే బాధ్యత అని కేంద్రం స్పష్టం చేసిన నేపథ్యంలో రివర్స్ టెండర్ ద్వారా నిర్మాణ బాధ్యతలు తీసుకున్న గుత్తేదారు జరిగిన జాప్యానికి, నాణ్యతా ప్రమాణాలు పాటించనందువలన జరిగిన నష్టానికి పూర్తి బాధ్యత గుత్తేదారునిదే. రాష్ట్రపాలకులు ఈవిషయంలో రాజీ పడకూడదు. పాలకులతప్పుడు నిర్ణయాలకు,గుత్తేదారుల వైఫల్యాలకు ప్రజలపై భారం పడకూడదు. ఇప్పటికే నాలుగు సంవత్సరాలుగా జరుగుతున్న జాప్యానికి నిర్మాణ వ్యయం పెరగడమే కాకుండా ప్రాజెక్టు ఫలితాలు పొందడంలోనూ పరోక్షంగా ఎంతో నష్టం జరుగుతున్నది. పాలకుల అనుభవరాహిత్యం, బాధ్యతారాహిత్యం వెరసి ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారు.

-గరిమెళ్లరామకృష్ణ, ఏలూరుజిల్లా

### మహిళలకు రక్షణ ఏది?

రాష్ట్రంలో మహిళలపై హత్యలు, అత్యాచారాలు లైంగిక దాడులు,కిడ్నాప్‌లు, యాసిడ్‌దాడులు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. ముఖ్యంగా దళిత, గిరిజన బలహీన వర్గాలకుచెందిన మహిళలు ఎన్నోఅవమానాలకు గురవుతున్నారు.మరోవైపు పోలీసుసిబ్బందిలేక నేరాలను అదుపు చేయడం, నేరస్తులను పట్టుకొని శిక్షించడం కష్టమైపోతున్నది.

-ఎన్.స్వామి, నల్గొండజిల్లా

### అనాలోచిత విమర్శలు

రాష్ట్రంలో గ్రామ వాలంటీర్లపై జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చేసిన అనాలోచిత విమర్శలు బాధాకరం. నిరుద్యోగం విలయతాండవం చేస్తున్న ఈ రోజుల్లో యువత చాలీచాలని జీతాలతో గంపెడు చాకిరీ చేస్తున్నారు. వీరి పట్ల సానుభూతి చూపించాల్సిందిపోయి,వారు గ్రామంలో ఉన్న అవివాహిత యువత వివరాలను సంఘ విద్రోహశక్తులకు అందచేస్తున్నారని కొన్ని సందర్భాల్లో వారికిడ్నాపింగ్‌కు కూడా సహకరిస్తున్నారని అనాధారిత విమర్శలు చేయడం సహించరానివిషయం. అధికారపార్టీ విధానాలపై ఎన్ని విమర్శలు చేసినాపర్వాలేదు. కాని ఉద్యోగస్తులపై ఈ విధమైన ఆరోపణలు చేయడం బాధాకరం. ఈ రకమైన వ్యాఖ్యలు ఆయన అపరిపక్వతకు చిహ్నం. నిజానికి అత్తెసరు జీతాలతో రోజుకు పన్నెండు గంటలపాటు అవిశ్రాంతంగా గడపగడపకు వెళ్లి సేవలందిస్తున్న గ్రామ వాలంటీర్ల సేవల గురించి ఎంత చెప్పినా తక్కువే.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### వెకిలి వ్యాఖ్యలు సబబుకాదు!

కరవుచంద్రబాబు కవలపిల్లలు అని రాష్ట్రవ్యవసాయశాఖమంత్రి వ్యాఖ్యానించడం వారి అజ్ఞానాన్ని,అహంకారాన్ని తెలియచేస్తున్నది. వాస్తవానికి గత నాలుగు సంవత్సరాలుగా అతివృష్టి, అనావృష్టి, అకాలవర్షాలు,వరదలతో రైతాంగం ఎంతో నష్టపోయారు. అయినా వారికి అందిన సహాయం అరకొర మాత్రమే. ఈ సంవత్సరం రాష్ట్రంలో 26 జిల్లాల్లో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి.ఇందుకు ఎవరిని నిందిస్తారు?కొంతమంది సోషల్ మీడియాలో ఇలాంటితుంటరి వ్యాఖ్యలుచేయడం చూస్తున్నాం. మంత్రులు కూడా చేష్టలుడిగి, బాధ్యతలు మరిచి దిగజారుడు వ్యాఖ్యలు చేస్తున్నారు. రైతులు ప్రకృతి వైపరీత్యాలతో అనేక ఇబ్బందులు పడుతున్నారు.వారిని ఆదుకునే ఆలోచనలు మాని నోటిదూల వ్యాఖ్యలు చేస్తే తగినమూల్యం చెల్లించుకోవాలి.

-ఉప్పలపాటిరాజా, ఏలూరుజిల్లా

### నకిలీ విత్తనాల భయం

రాష్ట్రంలో వాతావరణం చల్లబడింది.నైరుతి రుతుపవనాలు ప్రవేశించాయి. పలుజిల్లాల్లో వర్షం కురుస్తోంది. వేసవిలోనే దుక్కులు దున్ని విత్తనాలు నాటేందుకు రైతన్నలు సిద్ధంగా ఉన్నారు. అదును చూసి నాటేవిత్తనాలు మొలకెత్తడం జరుగుతోంది.ఇప్పుడు అన్నదాతలకు నకిలీపత్తివిత్తనాల భయం మొదలైంది. రాష్ట్రవ్యాప్తంగా అన్నిజిల్లాల్లో పలు గ్రామాల్లో ఏజెంట్లద్వారా నకిలీ పత్తివిత్తనాలు అంటగట్టే ప్రయత్నాలు మొదలయ్యాయనే విమర్శలు వస్తూ ఉన్నాయి.

-కె.సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఉమ్మడి పౌరసత్వం ఎవరికోసం?

**ఒకే దోపిడీ, ఒకే వివక్ష, ఒకే విధ్వంసం, ఒకే ఉన్మాదంతో జనాన్ని ముంచే యత్నాలకు ఇప్పుడు పాలకులకు ఉమ్మడి పౌరస్మృతి ఒక ఆయుధంలా దొరికింది. స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్లయినా ఆర్థిక అసమానతలు అంతరించకపోగా పెరిగాయి. సామాజిక అసమానతలు అలానే ఉన్నాయి. ఉన్నవాడి బాధలకు, లేనివాడి బాధలకు ఏకరూపత లేదు. స్త్రీ, పురుషుల సమానత్వమూ సాధించబడలేదు. చదువుకునే హక్కును అందరూ ఇంకా పొందలేకపోతున్నారు. పసిపిల్లల ఆహారం, ఆరోగ్యం,అందరికి సమానంగా సాధించబడలేదు. ఉండటానికి కూడు, గుడ్డ, నీడ సమకూర్చలేదు. ఒకే దెబ్బకి రెండు పిట్టలు అన్నట్లుగా ఎన్నికల సమయంలో ఈ పౌరస్మృతి చట్టాన్ని ప్రచారంలోకి తెచ్చారు. ఒకటి మతాల మధ్య ద్వేషాలను పెంచడం, రెండోది ఉమ్మడి పేరుతో సామాన్య బడుగు, బలహీన ప్రజల ప్రత్యేక హక్కులను కాలరాసి కార్పొరేట్లకు మేలు చేయడం. పేదల రాయితీలను రద్దు చేయడం అనేవి దీని మూలంగా జరిగే అనర్థాలు.**

నాదెండ్ల శ్రీనివాస్

యూనిఫామ్ సివిల్ కోడ్ ఆర్టికల్ 44 ప్రకారం ఒకే దేశం, ఒకే చట్టం, ఉమ్మడి పౌరస్మృతి అంటే ఇంతేనా? వినడానికి ఇంత సింపుల్‌గా ఉన్నా అమలు అంత ఈజీ కాదా? యూనిఫామ్ సివిల్ కోడ్‌పై ఎందుకు వ్యతిరేకత వస్తోంది. మత సంస్థలు ఎందుకు ఒప్పుకోవడం లేదు. ఉమ్మడి పౌరస్మృతి వల్ల కలిగే ప్రయోజనాలేంటి?తలెత్తబోయే సమస్యలేంటి? కేంద్రంలోని బిజెపి సర్కార్ యూనిఫామ్ సివిల్ కోడ్‌ని ఎందుకింత సీరియస్‌గా తీసుకుంది? ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్లుగా ఖచ్చితంగా అమలు చేసే తీరుతుందా? ఇంతటి వ్యతిరేకత మధ్య అది సాధ్యమయ్యే పనేనా? యూనిఫామ్ సివిల్ కోడ్ అంటే ఏమిటి? ముందు దీని గురించి తెలిస్తేనే ఇది ఎందుకింత సున్నితమైన అంశంగా మారిందో అర్థమవుతుంది. కొన్ని వర్గాల వారు ఎందుకు దీనిని వ్యతిరేకిస్తున్నారో బిజెపి సర్కార్ ఎందుకు దీనిని ప్రతిష్టాత్మకంగా తీసుకుందో తెలుస్తుంది. ఉమ్మడి పౌరస్మృతి అంటే మతపరమైన ఆచారాలు, సంప్రదాయాలకు అతీతంగా భారత భూభాగం పరిధిలో ఉన్న పౌరులందరికీ ఒకే చట్టాన్ని వర్తింపచేయడం ఈ దేశంలో పెళ్లిళ్లు, విడాకులు, వారసత్వంగా వచ్చే ఆస్తులు, పిల్లలను దత్తత తీసుకోవడం, జీవనభృతి లాంటి విషయాలకు సంబంధించి చట్టాలు అందరికీ ఒకేలాలేవు. పౌరులు ఆచరించే మతం,విశ్వాసాల ఆధారంగా ఒక్కో వ్యక్తికి చట్టం ఒక్కోలాఉంది. అయితే మతంతో సంబంధం లేకుండా, లింగ బేధాల్లేకుండా భారత పౌరులందరికీ ఒకేచట్టం వర్తింపచేయడమే యూనిఫాం సివిల్ కోడ్. ఈ డిమాండ్ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచే ఉంది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్-44 కూడా ఇదే చెబుతోంది. దేశ పౌరులకు యూనిఫామ్ సివిల్ కోడ్ తీసుకొచ్చేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలంటూ ఆదేశిక సూత్రాల రూపంలో రాజ్యాంగం సూచిస్తోంది. ఇప్పటివరకు దేశంలో ప్రజా చట్టాలకు భిన్నంగా మతపరమైన చట్టాలున్నాయి. హిందూ వివాహ, వారసత్వ, చట్టాలు, షరియా లాంటి ముస్లిం పర్సనల్ చట్టాలు అమలవుతున్నాయి. అయితే ఉమ్మడి పౌరస్మృతిలో ఎవరికి వాళ్లుగా అమలు చేసుకునే చట్టాలు చెల్లవు. దాంతో చాలా కాలంగా దేశంలో మెజారిటీ అయిన హిందువుల,మైనారిటీ అయిన ముస్లింలు యూనిఫామ్ సివిల్ కోడ్‌ని వ్యతిరేకిస్తూ వచ్చారు. ఇప్పుడు మళ్లీ ఉమ్మడి పౌరస్మృతి అంశంపై చర్చ మొదలవడంతో ముస్లింల షరియా చట్టాలకు కౌంటర్‌గానే యూనిఫామ్ సివిల్ కోడ్ తెస్తున్నారనే అభిప్రాయాలున్నాయి. షరియా చట్టాలు అనాగరికంగా ఉన్నాయనేదే వాళ్ల వాదన. ఇందుకు ఇస్లాం మతంలో భార్యలకు విడాకులిచ్చే ట్రిపుల్ తలాక్‌ని ఉదాహరణంగా చూపిస్తున్నారు. 2019లో ట్రిపుల్ తలాక్‌ని నేరంగా మారుస్తూ కేంద్ర ప్రభుత్వం చట్టం చేసింది. యూనిఫామ్ సివిల్ కోడ్ వచ్చే దాకా దేశంలో లింగ సమానత్వం సాధ్యం కాదనే వాదనలున్నాయి. కానీ ఉమ్మడి పౌరస్మృతి వల్ల కలిగే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని కొత్త సమస్యలు పుట్టుకొస్తాయని చెబుతున్నారు విశ్లేషకులు.భారత రాజ్యాంగంలోని 25వ అధికరణంలోని కొన్ని అంశాలతో ఉమ్మడి పౌరస్మృతి విభేదిస్తుందనే వాదనలు కూడా ఉన్నాయి. పౌరులు తమకు నచ్చిన మతాన్ని స్వీకరించేందుకు, అనుసరించేందుకు, వ్యాప్తి చేసేందుకు ఆర్టికల్ 25వీలు కల్పిస్తుంది. కానీ యూనిఫామ్ సివిల్ కోడ్ వల్ల మతస్వేచ్ఛ విషయంలో ఎలాంటి మార్పులుండవు. అయితే భిన్నమతాలు, నమ్మకాలున్న భారత్ లాంటి పెద్ద దేశాల్లో సివిల్ కోడ్స్ ద్వారా అందరినీ ఏకం చేయడమనేది ఎంతో కష్టమైన విషయం. హిందువులైనా, ముస్లింలైనా వాళ్లలో వాళ్లకు అనేకభిన్నమైన నమ్మకాలు,విశ్వాసాలు ఉంటాయి. హిందువుల్లోనూ భిన్న ఆచారాలు, సంప్రదాయాలు పాటించేవాళ్లున్నారు. ముస్లింలలోనూ షరియా చట్టాలను పాటించని వాళ్లున్నారు. బోరా ముస్లింలు ఆస్తుల వారసత్వం విషయంలో హిందువుల చట్టాలను అనుసరిస్తుంటారు. ఆస్తుల వారసత్వం విషయంలో ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధంగా చట్టాలున్నాయి. ఇక క్రైస్తవులు మెజారిటీగా





ఉండే నాగాలాండ్, మిజోరం లాంటి రాష్ట్రాలు తమకంటూ ప్రత్యేకమైన సివిల్ చట్టాలను రూపొందించుకున్నాయి. వాటికి ఆధారం వారి సంప్రదాయాలే గాని మతంకాదు. గోవాలో 1867 నాటి కామన్ సివిల్ కోడ్ అమల్లో ఉంది. కానీ క్యాథలిక్స్, ఇతర మతస్తులకు భిన్నమైన నియమాలున్నాయి. భారత్‌లో పౌరస్మృతులు ఉమ్మడి జాబితాలో ఉన్నాయి. అందువల్ల 1970ల నుంచి రాష్ట్రాలు తమకంటూ సొంత సివిల్ కోడ్‌ని రూపొందించుకుంటూ వస్తున్నాయి. హిందువుల్లో కొడుకులతో సమానంగా కూతుళ్లకు వారసత్వ ఆస్తిలో వాటా పొందేలా 2005లో చట్టాలను సవరించారు. కానీ దీనికంటే ముందే ఐదు రాష్ట్రాలు మహిళలకు వారసత్వ ఆస్తిలో వాటా హక్కును కల్పిస్తూ చట్టాలు చేశాయి. అయితే యూనిఫామ్ సివిల్ కోడ్ అమలు వల్ల కొన్ని ప్రతికూలతలు ఉన్నాయి. ఉమ్మడి పౌరస్మృతి తమ మతంపై, సంస్కృతిపై దాడి అని ముస్లింలు సహా మిగతా మైనారిటీ వర్గాలు భావించే అవకాశం ఉంది. మతం లాంటి వ్యక్తిగత విషయాల్లో ప్రభుత్వ జోక్యమేంటనే నిరసనలు తలెత్తొచ్చు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 25 ద్వారా సంక్రమించే మత స్వేచ్ఛకు అడ్డంకిగా భావించొచ్చు. ప్రజల భావోద్వేగాలకు సంబంధించిన సున్నితమైన అంశం కావడం వల్ల కొందరు దీనిని వ్యతిరేకించొచ్చు. ఇప్పటివరకు ఉమ్మడి పౌరస్మృతి అంశంపై కోర్టులు కూడా స్పష్టమైన ఆదేశాలివ్వలేదు. గడిచిన 40 ఏళ్లలో భిన్న తీర్పుల్లో భాగంగా దేశ సమైక్యత కోసం యూనిఫామ్ సివిల్ కోడ్ తీసుకురావాలని సుప్రీంకోర్టు ప్రభుత్వాలకు సూచిస్తూ వచ్చింది. అయితే తీవ్రమైన పరిణామాలకు దారి తీసే ఉమ్మడి పౌరస్మృతిని తీసుకురావడం కంటే లింగ అసమానతలను తొలగించేందుకు పౌరస్మృతులను సవరణ చేస్తే సరిపోతుంది. కానీ ఆ పరిస్థితులు కనిపించడం లేదు. ఒకే దోపిడీ, ఒకే వివక్ష, ఒకే విధ్వంసం, ఒకే ఉన్మాదంతో జనాన్ని ముంచే యత్నాలకు ఇప్పుడు పాలకులకు ఉమ్మడి పౌరస్మృతి ఒక ఆయుధంలా దొరికింది. స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్లయినా ఆర్థిక అసమానతలు అంతరించకపోగా పెరిగాయి. సామాజిక అసమానతలు అలానే ఉన్నాయి. ఉన్నవాడి బాధలకు, లేనివాడి బాధలకు ఏకరూపత లేదు. స్త్రీ, పురుషుల సమానత్వమూ సాధించబడలేదు. చదువుకునే హక్కును అందరూ ఇంకా పొందలేకపోతున్నారు. పసిపిల్లల ఆహారం, ఆరోగ్యం,అందరికి సమానంగా సాధించబడలేదు. ఉండటానికి కూడు, గుడ్డ, నీడ సమకూర్చలేదు. ఒకే దెబ్బకి రెండు పిట్టలు అన్నట్లుగా ఎన్నికల సమయంలో ఈ పౌరస్మృతి చట్టాన్ని ప్రచారంలోకి తెచ్చారు. ఒకటి మతాల మధ్య ద్వేషాలనుపెంచడం, రెండోది ఉమ్మడి పేరుతో సామాన్య బడుగు, బలహీన ప్రజల ప్రత్యేక హక్కులను కాలరాసి కార్పొరేట్లకు మేలు చేయడం. పేదల రాయితీలను రద్దు చేయడం అనేవి దీని మూలంగా జరిగే అనర్థాలు. చాలా మంది ప్రజలు ఉమ్మడి పౌరస్మృతి అనగానే మతపరమైన అంశమని, అదీ మన ప్రత్యర్థి మతాన్ని నియంత్రించేదని అనుకుంటున్నారు. కానీ ఇది అన్నిమతాలకూ, అందరు ప్రజలకూ సంబంధించినది. అందుకనే చాలా జాగ్రత్తగా ఆలోచన చేయాలి. ఆనాడు అంబేద్కర్ హిందూకోడ్ బిల్లును తీసుకువచ్చే ప్రయత్నం చేస్తే హిందూ సాంస్కృతిక మహాసౌధం కూలిపోతుందని వ్యతిరేకించిన శ్యాంప్రసాద్ ముఖర్జీ హిందూ సంఘీయుల వారసులు ఇప్పుడెలా ఉమ్మడి విధానాన్ని ముందుకు తెస్తున్నారు? హిందూ సంస్కృతిలో ఏ అంశాన్నీ వేలెత్తి చూపడానికి వీల్లేదని వాదించిన వారే నేడు ఈ వివాదాన్ని ఎత్తుకోవడం వెనుక వారి ఉద్దేశాలు వేరుగా ఉన్నాయి. పర్సనల్ 'లా'లు ఒక్క ముస్లింలకే లేవు అన్ని మతాలకూ ఉన్నాయి. అందరూ సమానంగా వ్యవహరించడానికి మన రాజ్యాంగం అందరికి అన్ని హక్కులనూ కల్పిస్తున్నది కూడా. ముస్లిం షరియత్, పెండిళ్లు, తలాక్‌లకు మాత్రమే సంబంధించిన విషయం కాదు. కానీ ఆ రకమైన వైరుధ్యాన్ని ముందుకు తెచ్చి విద్వేషాలను నింపజూస్తున్నది. అందుకనే ఉమ్మడిస్మృతికి హిందూ రాష్ట్ర భావనకు సంబంధం ఉన్నదని, వేల సంవత్సరాలుగా భిన్న అభిప్రాయాలతో సంస్కృతులతో జీవిస్తున్నాం.మరో వెయ్యియేళ్లు జీవిస్తాం.వందల వేల సంవత్సరాలుగా దేశంలోని దళితులు, ఆదివాసీలు ఆర్థిక దోపిడీకి, లైంగిక దోపిడీకి గురవుతున్నందున వారికోసం ఎన్నో ప్రత్యేక చట్టాలు వచ్చాయి. మరి ఈ ఉమ్మడి స్మృతితో అవన్నీ ఉంటాయా? లేదా ఆదివాసీల కు 1/70 చట్టం ఉంది.రక్షించబడుతుందా? రిజర్వేషన్లు ఉన్నాయి. వాటి సంగతేమిటి? మహిళల వివక్షపై దాడులపై ప్రత్యేక చట్టా లున్నాయి. రేపు కోడ్‌వస్తే! బీఫ్ ఆహార హక్కుగా ఉంటుందా లేదా! ఇలా ఎన్నో ప్రశ్నలకు సమాధానాలు చెప్పకుండా హడావిడి చేస్తే ఎలా? యూసీసీ లేకుండానే లింగ సమానత్వం సాధించ వచ్చని చెబుతున్నారు. ఏవైనా వివక్షతలుంటే పరిశీలించి ఆ చట్టాలను సవరించాలి. అంతేకానీ వైవిధ్యాలను, విభిన్నతలను వైరుధ్యంగా చేసే ప్రయత్నాలు సరికాదు. ●

# రాజకీయాల్లో వెనుకబడిన తరగతులు!

బుర్ర రవితేజ గౌడ్

తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక తొలి రెండు పర్యాయాలు తెలంగాణ సెంటిమెంట్ ముఖ్యపాత్ర పోషించింది. తదనంతరం తెలంగాణలో రాజకీయాలు అమాంతం మారిపోయాయి. కాంగ్రెస్, బిజెపి, టిఆర్ఎస్, ఎంఐఎంలతోపాటు కాన్షీరం స్థాపించిన బిఎస్పీ పార్టీ తెలంగాణలో మళ్లీ జవసత్వాలు కూడదీసుకునేందుకు యత్నిస్తుంది. టిడిపి, జనసేన పార్టీల ప్రభావం కూడా తెలంగాణలో లేకపోలేదు. సైద్ధాంతిక సారూప్యత కలిగిన వివిధ సంఘాల బలగం బిజెపి పార్టీకి బలం జాతీయవాదం, హిందుత్వవాదంతో తెలంగాణ ప్రజల్లోకి చొచ్చుకెళ్లాలి అనే బలమైన సంకల్పంతో వారి అధిష్టానం దృష్టి పెట్టినప్పటికీ నాయకుల లేమి పార్టీని వెంటాడుతోంది. దానికితోడు క్షేత్రస్థాయిలో సరైనసంఖ్యలో కార్యకర్తలు లేకపోవడం ప్రతికూల అంశం. ఇందుకు ప్రధానకారణం 2018 ముందు వరకు బిజెపి ఒంటరిగా పోటీ చేయకపోవడమే.కాంగ్రెస్ బలమైన సంప్రదాయ ఓటు బ్యాంకు, కార్యకర్తలు ఉన్నప్పటికీ రాష్ట్రస్థాయి నాయకులు మధ్య సయోధ్యలేకపోవడంతోపాటు, కొత్తగా అవతరించిన వైఎస్ ఆర్టిపి ధర్మసమాజ్ పార్టీ, ప్రజాశాంతి పార్టీలతోపాటు బిఎస్పీకూడా తీవ్రనష్టం కలిగించే ప్రమాదంఉంది. ఇది కాంగ్రెస్ పార్టీ సాంప్రదాయ ఓటు బ్యాంకుకు గండి కొడుతుందనడంలో సందేహం లేదు. ఇటీవల వైఎస్‌టిఆర్టిపి కాంగ్రెస్‌లో విలీనం అనే ఊహాగానాలు వస్తున్న నేపథ్యంలో ఈ కలయిక ఇరువురికి శ్రేయస్కారమే అని చెప్పవచ్చు. ఆర్ఎస్పీ రాకతో బిఎస్పీ జోరందుకున్నది అన్నమాట వాస్తవం.అత్యంత ధన ప్రభావంతో జరిగిన మునుగోడు ఉపఎన్నికల్లో బిఎస్పీ నాలుగువేల పైచిలుకు ఓట్లు సాధించడం సాధారణ విషయం కాదు. ఇక పాత బస్తీలో ఎంత కుస్తీపడ్డా కూడా ఎంఐఎం స్థానాలు చెక్కుచెదరడం కష్టమే. దాదాపు ప్రతి పార్టీకి ఏదో ఒక బలమైన సామాజిక వర్గం సంపూర్ణ మద్దతు తెలుపుతూ కావాల్సినన్ని విరాళాలు ఇస్తూ ప్రతిగా తమ ప్రభుత్వ ఏర్పాటు జరిగినప్పుడు ప్రతిఫలాలు పొందుతారు. కానీ బలహీన సామాజిక వర్గం మద్దతుతో విశారదన్ మహారాజ్ స్థాపించిన ధర్మసమాజ్ పార్టీ ఒక సామాజిక విప్లవానికి ఊపిరి ఊదింది. బలహీన, బలమైన సామాజిక వర్గాల ఓటర్లు అధికశాతం ముందే తమ నిర్ణయం ముందే తీసుకుంటారు. కానీ దాదాపు 50శాతం జనాభా కలిగిన వెనుకబడిన తరగతులకు చెందిన బిసీల ఓట్లే ఏ పార్టీకి పగ్గాల అప్పచెప్పాలో నిర్ణయిస్తాయి. ఇందుకు కారణాలులేకపోలేదు. తెలంగాణలో 144కులాలను బిసీలుగా గుర్తించారు. బిసీల కేంద్రంగా ఏ పార్టీ నిలదొక్కుకోలేకపోవడం ఒక కారణమైతే, బిసి కుల సంఘాల నాయకులు, రాజకీయ నాయకులు తలోక పార్టీకి వత్తాసు పలకడం మరో కారణం.చట్టసభల్లో జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు లేకపోవడం, వారి మధ్య ఐక్యత లేకపోవడంవల్ల రాజ్యాధికారంలో వాటా సంపాదించలేకపోయినప్పటికీ, నిర్ణయ అధికారం మాత్రం ఇప్పటికీ వీరి చేతుల్లోనే ఉంది. ఎన్టీఆర్ హయాంలో బిసిలు టిడిపికి వెన్నుముకగా నిలిచారు. ఆ హయాంలో బిసీలకు స్థానిక సంస్థలలో రిజర్వేషన్లు,సంక్షేమ పథకాల్లో సింహభాగం బిసిలకు దక్కేది.తెలంగాణ ఉద్యమంలో భాగంగా బిసిలు టిడిపి నుండి టిఆర్ఎవైస్ వైపు తిరిగారు.కానీ గత తొమ్మిదేళ్లలో బిసిలు పొందిన ప్రతిఫలం లేకపోగా స్థానికసంస్థల్లో రిజర్వేషన్లు 33శాతం నుండి 23శాతం తగ్గించారు. అంటే బిసిలకు రాజకీయ అవకాశాలు తగ్గినట్లే అని చెప్పాలి. బిసిలకు సంక్షేమ పథకాలు కూడా అంతంత మాత్రంగానే ఉండడంతో ఈ వర్గంలో బిఆర్ఎస్ అలియాస్ టిఆర్ఎస్‌పై వ్యతిరేకత ఏర్పడింది. అది గమనించిన ఆ పార్టీ ప్రధాన నాయకుడు ఎన్నికల ముందు బిసి బంధుపథకం తెరపైకి తెచ్చారు. అదేవిధంగా మొన్నటి వరకు బిజెపి కూడా బిసిలను ఆకర్షించే విధమైన హామీలు ఇవ్వడంతోపాటు సంస్థాగతంగా పార్టీ పదవులలో బిసిలకు పెద్దపీటవేశారు. కానీ మొన్న రాష్ట్ర అధ్యక్ష పదవి నుండి బండిసంజయ్ తప్పించడాన్ని బిజెపి పార్టీ బిసిలను అవమానపరిచారు అని కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ కూడా బిసి డిక్లరేషన్, బిసిల జనగణ చేస్తామంటూ 50 శాతం సీట్లు బిసిలకు కేటాయిస్తామని ప్రజల్లోకి వెళ్లబోతున్నారు. ఇందుకు కారణం లేకపోలేదు. కొన్ని పార్టీలవల్ల బలహీన సామాజికవర్గాల ప్రజల ఓట్లు చీలడం అనివార్యం.కాబట్టి 66శాతం ఓట్లు కలిగిన బిసి సామాజిక వర్గం కీలకపాత్ర పోషించనుందనడంలో సందేహం లేదు. కాబట్టి ఏ పార్టీ బిసి ప్రజల మన్ననలు పొందుతుందో ఆ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం. రాజకీయ చైతన్యంలేని సామాజిక వర్గాలు ఆర్థిక పురోగతి సాధించడం కష్ట సాధ్యమైన పని అని ప్రజలు గుర్తించాలి. ●

# మానవుని తప్పిదమే విపత్తులకు మూలం

డి.జె మోహనరావు

ప్రకృతి నుండి ఆశించాలే తప్ప దానిని శాసించకూడదనేది అక్షర సత్యం. న్యూటన్ శాస్త్రవేత్త చెప్పిన చర్యకి ప్రతిచర్య ఉంటుందనే సూత్రం పర్యావరణానికి కూడా వరిస్తుందేమో అన్న సందేహం నిన్నటి ఉత్తర భారత రాష్ట్రాలలో చూస్తున్న భారీ వర్షాల కారణంగా వచ్చిన వరదల విలయాన్ని చూశాకా కలుగకమానదు. విపత్తులు రావడానికి మానవుడు ఆవరణానికి చేస్తున్న ద్రోహమే అని నిర్మొహమాటంగా చెప్పొచ్చు. మొన్నటి నుండి హిమాచల్‌ప్రదేశ్, హరియానా, పంజాబ్, ఢిల్లీ, జమ్మూకాశ్మీర్‌లలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా నదులు పొంగిపొర్లుతున్నాయి. వరదలతోపాటుగా అక్కడక్కడ కొండ చరియలు విరిగిపడడం వలన ఉత్తరాది రాష్ట్రాలు అతలాకుతలమవుతున్నాయి. ఈ రాష్ట్రాలలో భారీ వర్షానికి కారణం రుతుపవనాలు, వీటికి తోడైన పశ్చిమ దిశ గాలులని భారతవాతావరణ శాఖ అధికారులు తెలిపారు. పశ్చిమ గాలులనేవి మధ్యధరా సముద్రంలో ఉద్భవించి మధ్య ఆసియా తూర్పు ప్రాంతంవైపు కదిలే అల్పపీడనం. దీని కారణంగా ఉత్తర భారతదేశ వాతావరణంలో మార్పులు వస్తాయి. జులైలో దేశం మొత్తం మీద కంటే 30 శాతం ఎక్కువ వాయువ్యంలో సాధారణం కంటే 52 శాతం ఎక్కువ వర్షపాతం నమోదైంది. హిమాచల్‌ప్రదేశ్‌లో సాధారణ వర్షపాతం 8 మిల్లీమీటర్లు. కానీ మొన్న 103.4 మిల్లీ మీటర్లు వర్షం పడింది. అదే రోజు రాత్రి ఎనిమిదిన్నర వరకు36 గంటల వ్యవధిలో ఢిల్లీలో రికార్డుస్థాయిలో 260 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. జులై నెల మొత్తం 195.8 మిల్లీమీటర్ల వర్షం కురియాల్సి ఉండగా రోజున్నరలోనే 30 శాతం ఎక్కువ నమోదయింది. 40 ఏళ్లలో జులై నెలలో ఒకే రోజు అత్యధిక వర్షం నమోదయిందని వాతావరణ శాఖ తెలిపింది. 1958 తరువాత జులై నెలలో ఇలా జరగడం ఇది మూడోసారి. హిమాచల్‌ప్రదేశ్‌లో ఈసారి సగటు వర్షపాతం కంటే 10 రెట్లు ఎక్కువ కురిసింది. గత యాభై యేళ్లలో తమ రాష్ట్రం ఇంత భారీ వర్షాలు చూడలేదని సాక్షాత్తు హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చెప్పడం అక్కడి ఘోర పరిస్థితికి నిలువుటద్దం. ఈ రాష్ట్రంలో చాలా వంతెనలు తెగిపడ్డాయి. కార్లు, జీపులు, లారీలు వరదల్లో కొట్టుకుపోయాయి. హిమాచల్‌ప్రదేశ్‌లో భుంతర్ వ్యాలీ వంతెన బియాస్‌నది



వరద ధాటికి కొట్టుకుపోయింది. ఎన్నో భవనాలు నేలమట్టమయ్యాయి. జలవిద్యుత్ కేంద్రాలు మూతపడ్డ కారణంగా కొన్ని గ్రామాలు చీకట్లో కొట్టుమిట్టాడుతున్నాయి. చాలా గ్రామాల ప్రజలకు తాగునీరు లేదు. ఆహారం లేదు. అత్యవసర రోగులకు వైద్యసదుపాయం లేదు. పదుల సంఖ్యలో ప్రాణాలు పోయాయి. వేల సంఖ్యలో ప్రజలు నిరాశ్రయులయ్యారు. కోట్ల విలువైన ఆస్తినష్టం జరిగింది. జనజీవనం అస్తవ్యస్తం అయింది. ఉత్తరాఖండ్‌లోని జుమ్మగడ్ నదిపై వంతెన కూలిపోవడం వలన చాలా గ్రామాలకు బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. గులార్ వద్ద కొండచరియలు విరిగిపడి గంగానదిలో జీపు పడి అందులో ప్రయాణిస్తున్న వారిలో ముగ్గురు చనిపోయారు. పోంచ్‌లో విధులు నిర్వర్తిస్తున్న ఇద్దరు ఆర్మీ జవానులు ఆకస్మిక వరదల్లో కొట్టుకుపోయారు. ఎంతో మంది వరదల్లో చిక్కుకున్నారు. జమ్మూ శ్రీనగర్ జాతీయరహదారిపై కొండచరియలు విరిగిపడడంతో ఎంతో మంది అమర్నాథ్ యాత్రికులు మార్గమధ్యంలో చిక్కుకున్నారు. ఢిల్లీలో రోడ్లన్నీ జలమయమయ్యాయి. యమునా, బియాస్ నదులతో చాలా నదులు పొంగిపొర్లుతున్నాయి. ప్రభుత్వ ఉద్యోగులు వీధుల నుండి నీటిని పారద్రోలేందుకు అనేక ప్రాంతాలలో పంపులను ఉపయోగించారు. నివాసితులు మోకాళ్లలోతు నీటిలో కొట్టుమిట్లాడుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో పాఠశాలలకు సెలవు నిచ్చారు. మనదేశ భూభాగంలో సుమారు 30 శాతం వరదలకు గురవుతుంది. దేశంలో వరద ముప్పున్న 50 మిలియన్ హెక్టార్ల భూమిలో 24.9 శాతం ఉత్తరప్రదేశ్, 15 శాతం బీహార్ రాష్ట్రాల్లోనే ఉంది. గంగా, బ్రహ్మపుత్ర, సింధు, ద్వీపకల్ప నదీ పరివాహక ప్రాంతాలలో ఎక్కువ వరదలు వస్తాయి. ఈ వరదల వలన ప్రతియేటా సుమారు 1464 మంది ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారు. 86,288పశువులు మరణిస్తున్నాయి. ఈ వరదలు రావడానికి వాతావరణ మార్పులు, అటవీ నిర్మూలన, పట్టణీకరణలలో భాగంగా లోతట్టు పంటభూములను నివాస స్థలాలుగా మార్చడం, మైనింగ్ మొదలగు మానవ కార్యకలాపాలు ముఖ్యభూమికను పోషిస్తాయి. ఇంకా రోడ్డు, కరకట్టలు, రైల్వే మార్గాలు, కాలువలు మొదలైనవి నదుల స్వేచ్ఛా ప్రవాహాన్ని అడ్డుకోవడం వరదలకు కారణమవుతున్నాయి. వీటిని నివారించడానికి పర్యావరణ కాలుష్యం లేకుండా చూసుకోవాలి. అడవులను కాపాడుకోవాలి. పట్టణాల్లో వర్షం నీరు సాఫీగా పోయేటట్లు ప్రణాళికలు రూపొందించాలి. ముందస్తు ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలి. పర్యావరణానికి హాని కలిగించరాదు. ●

13-07Pg6exHMNWJQE:Layout 1 7/13/23 12:16 AM Page 1



# సంక్షేమం సాధిస్తాం..

≫ తెలిపారు. ఇవి మహిళల జీవితాల్లో వారి కుటుంబల్లో పెనుమార్పులు తెస్తాయని అన్నారు.. ఆయా పథకాల అమలు ప్రభావాన్ని, ఫలితాలను వివరించారు. మహిళలకు ఇపుడు ప్రకటించిన పథకాలేకాకుండా ఇంకా ఏం చేయవచ్చు,, అనే విషయంలో కూడ ఆలోచనలు చేస్తున్నామని అన్నారు. దసరా రోజున పూర్తి మేనిఫెస్టో విడుదల చేస్తామని చంద్రబాబు తెలిపారు.

**సవాళ్లను అధిగమించి, సంపద సృష్టిస్తాం.. సంక్షేమం చేసాం**

వైఎస్సార్సీ ప్రభుత్వ విధ్వంసం కారణంగా టిడిపి అధికారం లోకి వచ్చిన తర్వాత అనేక సవాళ్లు ఉంటాయని, అయితే తనకున్న బ్రాండ్‌తో పాలసీ లతో వేగంగా సంపద సృష్టిచేస్తామని అన్నారు.. తద్వారా మెరుగ్గా సంక్షేమ పథకాలను అందిస్తామని అన్నారు. సోలార్ విద్యుత్‌ను సమర్ధవంతంగా వినియోగించుకుంటే విద్యుత్ చార్జీలన తగ్గించవచ్చని తాను గతంలో ప్రణాళికలు రచించి,వాటిని అమలు చేశానని అన్నారు. అందుకే గత ఐదేళ్ల పాలనలో తాము విద్యుత్ చార్జీలను పెంచలేదని అన్నారు. ఇపుడు 50వేల కోట్ల రూపాయల మేర విద్యుత్‌చార్జీల భారం పడటానికి కారణం జగన్ ప్రభుత్వ విధానాలు కాదా? అని ప్రశ్నించారు.. సోలార్ ఎనర్జీవిషయంలో అమెరికా వ్యాపారవత్తే ఎలాన్ మస్క్ సూచనలకు అనుగుణంగానే తాను సోలార్ విద్యుత్‌ను ప్రభుత్వ హయాంలో ప్రోత్సహించినట్టు తెలిపారు.

**కక్షపూరిత రాజకీయాలతో రాజధాని లేని రాష్ట్రం:** ఒక విజన్‌తోనాడు హైదరాబాద్‌ను అభివృఇద్ధ చేశామని, ఆ ఫలితాలు మన కళ్ల ముందు ఉన్నాయని అన్నారు. అలాంటి రాజదాని మనకు ఉండాలని ఉండాలని, పెట్టుబడులకు ఉద్యోగాల కల్పనకు కేంద్రం కావాలని తాను అమరావతిని తలపెట్టినట్టు చెప్పారు.అయితే జగన్ తన కక్షపూరిత రాజకీయాలతో రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారని అన్నారు. దీని వల్ల నష్టపోయింది ప్రజలు, రాష్ట్రం కాదా?అని ప్రశ్నించారు.. ప్రజల ఆస్తిని నాశనం చేసే హక్కు జగన్‌కు ఎవరు ఇచ్చారని ప్రశ్నించారు.. ఇపుడు రాజధాని కేసు డిసెంబర్‌కు వాయిదా పడిందని, అది ఎపుడు తేలుతుందో తెలీదు అని అన్నారు. ఈ కారణంగా 5 ఏళ్లపాటు రాజధాని లేకుండా చేసిన పాపం జగన్‌దే అని చంద్రబాబు అభిప్రాయం వ్యక్తం చేశారు. తెలంగాణలో మార్మూల ప్రాంతంలో కూడ ఎకరం అమ్మితే రూ.50లక్షలు వస్తుందని, కానీ నేడు ఎపిలో 10 ఎకరాలు అమ్మినా ఆ సొమ్ము వచ్చే పరిస్థితి లేదని అన్నారు. ఒక కియా పరిశ్రమ తెలస్తే అక్కడ భూముల రేట్లు పెరిగాయి, సంపద సృష్టి అంటే ఇదే కదా అని అన్నారు. ఒక మూర్ఖుడి నిర్ణయానికి తెలుగు జాతి బలి అవ్వాలా?, దీనిపై జనం మౌనంగా ఉండాలా? అని ప్రశ్నించారు.. తాను ఈ వ్యాఖ్యలు జగన్‌పై ఉక్రోషంతో చేయటం లేదని, జరుగుతున్న నష్టం వల్ల ఆవేదనతో ఉంటున్నానని చంద్రబాబు అన్నారు.

**పోలవరం పాపం.జగన్‌దే:** రాష్ట్రానికి జీవనాడి లాంటి పోలవరం ప్రాజెక్టును జగన్ తన అసమర్ధతతో నాశనం చేశారని చంద్ర బాబు అన్నారు.. పోలవరం పూర్తి అయ్యిఉంటే రాష్ట్రంలో అన్నిప్రాంతాలకు నీరు అందేదని అన్నారు. నదుల అనుసంధానంలో భాగంగా తాను ప్రతిపాదించిన ప్రణాళికను చేపట్టి ఉంటే నీటి కరువు అనేది ఉండేదికాదన్నారు. అన్ని ప్రాజెక్టులు పూర్తిచేసి, నీటిని నింపిఉంటే, వర్షాబవాన్ని సలభంగా అధిగమించవచ్చని అన్నారు. తెలంగాణ కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తిచేసుకుందని,ఎపిమాత్రం పోలవరంను పూర్తిచేయలేకపోయిందని అన్నారు.

**జగన్ తాజా దోపిడీ..అనంతపురం లేపాక్షి హబ్:** జగన్ దోపిడీకి హద్దేలేకుండా పోతోందని, ఇసుక,మద్యం, గనులు దోచుకుంటున్నా జగన్‌కు చాలలేదని అన్నారు. కృష్ణపట్నం, గంగవరం, దస్‌పల్లా భూములు ..ఇలా అన్నింటిలోనూ జగన్ అవినీతికి పాల్పడ్డారని అన్నారు.. ఇది చాలదు అన్నట్టు 8వేల ఎకరాల భూములను మింగేశారని అన్నారు. బెంగళూరు ఎయిర్‌పోర్టుకు దగ్గర్ల 8వేల ఎకరాలు అంటే కనీసం 10 నుంచి 20 వేల కోట్ల రూపాయల ఆస్తి అన్నారు.. ఈస్థాయి అవినీతికి పాల్పడ్డవారిని మీడియా కూడ గట్టిగా ప్రశ్నించాలని చంద్రబాబు అన్నారు.

**పెద్దనోట్లు రద్దుచేయాలి:** ఎన్నికల్లో నోట్ల పంపిణీకి, అక్రమాలకు చెక్ పెట్టాలంటే పెద్దనోట్ల రద్దు జరగాలని చంద్రబాబు డిమాండ్ చేశారు. రాజకీయ పార్టీలు ఎందుకు ఈవిషయంలో మౌనంగా ఉంటున్నాయని ప్రశ్నించారు. జగన్ లాంటి వాళ్లను అద్దుకోవాలంటే ఈ తరహా సంస్కరణలు రావాలి అని అన్నారు.

**నకిలీ ఓటర్లపై పోరాటం:** రాష్ట్రంలో దొంగ ఓట్ల వ్యవహారంపై పోరాటం తీవ్రతరం చేస్తామని అన్నారు. దొంగఓట్లపై కూడ వైఎస్సార్సీ ఎదురుదాడి చేస్తోందని, ఆ పార్టీకి అదిఒక్కటే తెలుసని చంద్రబాబునాయుడుఅన్నారు. ఈవిషయంలో ఢిల్లీలోని కేంద్ర ఎన్నికలసంఘాన్ని కూడ వదిలేది లేదన్నారు. ఓట్ల అక్రమాలను అడ్డుకోకపోతే కేంద్ర ఎన్నికల సంఘం కూడ తన నిబద్ధతను కోల్పోతుందని అన్నారు.

**వాలంటీర్లలో పొలిటికల్ పనులా?:** రాష్ట్రంలో వాలంటీర్ల వ్యవస్థ తప్పుడు పనులకు, రాజకీయ వ్యవహారాలకు పనిచేయటాన్ని చంద్రబాబు తప్పపట్టారు. వాలంటీర్లు అంటే ప్రభుత్వ సొమ్ముతో జీతం తీసుకుంటున్నారని, ప్రజలకు జవాబుదారీగా ఉండాలి కానీ, రాజకీయ పార్టీకి ఎలా పనిచేస్తారని ప్రశ్నించారు. ప్రజల వ్యక్తిగత సమాచారం వాలంటీర్లు ఎలా సేకరిస్తారని, దీన్ని సహించేది లేదని అన్నారు. ప్రతి వ్యక్తి వ్యక్తిగత సమాచారాన్ని వాలంటీర్లు సేకరించటం, దాన్ని రాజకీయ పక్షాలతో పంచుకోవటం అత్యంత ప్రమాదకరం అని అన్నారు.. వాలంటీర్ల సేవలను గౌరవిస్తామని, కానీ వాలంటీర్లు వైకాపా కార్యకర్తల్లా పనిచేస్తాం , ప్రజలపై నిఘా పెడతాం అంటే సహించబోమని అన్నారు.

**రాష్ట్రమే నాకు ఫస్ట్:** వచ్చే ఎన్నికల్లో బిజెపితో పొత్తు ఉంటుందా? అని చిట్‌చాట్‌లో మీడియా ప్రతినిధులు ప్రశ్నించారు.. తాను ఇపుడు పొత్తుల గురించి ఏమీ చెప్పలేనని, తనకు రాష్ట్రం, రాష్ట్ర ప్రయోజనాలే ఫస్ట్ అని చంద్రబాబు అన్నారు. జగన్ పాలనలో రాష్ట్రం సర్వనాశనం అయిన సమయంలోతాను తిరిఇ దాన్ని గాడిన పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. సీనియర్ పొలిటీషయన్‌గా అది తన బాధ్యత అని అన్నారు. ఒక వేళ ఆ పని తాను సమర్ధవంతంగా చేయలేకపోతే తర్వాత ఆ బాధ నాకు ఎప్పటికీ గుర్తుండిపోతుందని చంద్రబాబు అన్నారు.

**పద్మవిభూషణ్‌కు ఇచ్చేగౌరవం ఇదేనా?**

జగన్ తనను ప్రశ్నించినవారిపై దాడులుచేయటమే విధానంగా పెట్టుకున్నారని అన్నారు. పవన్‌కళ్యాణ్ ప్రశ్నిస్తే ఆయనపై వ్యక్తిగత వ్యాఖ్యలు చేసి దాడి చేస్తున్నారని, తాను అడిగితే కూడ అదే తీరున వ్యవహరించారని అన్నారు. తాను అడిగానని ప్రజావేదికను కూల్చివేశారని, తాను ఉంటున్నాను అని అద్దె ఇంటిపై అవినీతి ఆరోపణలు చేసి తనకు మరక అంటించే ప్రయత్నం చేశారని అన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను మీడియా సంస్థగా ప్రశ్నిస్తుందనే అక్కసుతోమార్గదర్శిపై కేసులు పెట్టారని అన్నారు.. మార్గదర్శి చందాదారులకు నోటీసులు ఇవ్వటం ఏంటని అన్నారు. అసలు వారిని ప్రశ్నించే హక్కు రాష్ట్ర ప్రభుత్వానికి లేదని అన్నారు. తన వేధింపులకు సహకరించాలని అధికారులపై జగన్‌ఒత్తిడి తెస్తున్నారని, ఇందులో భాగంగానే సిఐడి చీఫ్ సంజయ్ అనారోగ్యం పాలయ్యారని అన్నారు. అధికారులు భయంతో నిబంధనలకు విరుద్ధంగా జగన్ కోసం పనిచేస్తున్నారని అన్నారు.దాదాపు 2 గంటలపాటు సాగిన ఈ చిట్‌చాట్‌లో మీడియా అనేక ప్రశ్నలకు చంద్రబాబునాయుడు సమాధానాలు ఇచ్చారు. మీడియా కేసులకో, ఒత్తిళ్లకో భయపడితే , రాష్ట్రానికి నష్టం చేసిన వాళ్లు అవుతారని చంద్రబాబు అన్నారు.

## పరిశ్రమల్లో స్థానికులకే 75శాతం ఉద్యోగాలు: విజయసాయిరెడ్డి



**అమరావతి, జూలై 12, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని అన్ని రకాల పరిశ్రమల్లో 75శాతం ఉద్యోగాలు స్థానికులకే ఇవ్వాలని రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి సమావేశంలో సిఎం జగన్ పునరుద్ఘాటించారని రాజ్యసభ సభ్యుడు , వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. సోషల్‌మీడియా వేదికగా బుధవారం ఆయన పలు అంశాలు వెల్లడించారు. రూ.13,295 కోట్ల పెట్టుబడులతో ఏర్పాటు కానున్న వివిధరకాల పరిశ్రమల్లో 10,181 ఉద్యోగాల కల్పనకు ఎస్ఐపిబీ ఆమోదం తెలిపిందన్నారు. **2వేల గ్రామాల్లో ఆధునిక పద్ధతిలో భూముల రీ సర్వే పూర్తి:** ఆధునిక పద్ధతిలో భూముల రీసర్వే తొలిదశలో 2వేల గ్రామాల్లో రీసర్వే పూర్తయినట్టు తెలిపారు. దేశంలోనే ప్రప్రథమంగా ఆ గ్రామాలకు డిజిటల్ రికార్డులు చేసినట్టు తెలిపారు. అక్షాంశ, రేఖాంశాలతో సహా రైతుల భూములకు హద్దులు నిర్ధారించి అక్రమ పద్ధతుల్లో మార్చలేని విధంగా డిజిటల్ రికార్డులు తయారుచేసినట్టు తెలిపారు. **అందరికీ న్యాయం జరిగేలా చూస్తా:** ప్రతిపక్షంలో ఉన్నపుడు పార్టీ కోసం పనిచేసిన నాయకులు, కార్యకర్తలకు అధికారంలోకి వచ్చిన తర్వాత సిఎం జగన్‌మోహన్‌రెడ్డి పదవులు ఇచ్చి అవకాశాలు కల్పించారని విజయసాయిరెడ్డి అన్నారు. వివిధ నియోజకవర్గాల్లో పదవులు రాని ఒకరిద్దరి నాయకులకు కూడ న్యాయం జరిగేలా పార్టీ చర్యలు తీసుకుంటుందని అన్నారు. తాడేపల్లిలోని కేంద్ర పార్టీ కార్యాలయంలో బుధవారం ఎంపి అయోధ్య రామిరెడ్డి నేతృత్వంలో కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాలకు చెందిన నాయకులతోజరిగిన సమావేశంలో ఈ విషయం స్పష్టం చేశారు. అనంతరం వైకాపా కేంద్ర కార్యాలయంలో బుదవారం రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పార్టీ నాయకులు, ప్రజలను కలుసుకుని వారి నుంచి వినతులు స్వీకరించారు.

# జనసేనాని కార్యకర్తపై చేయి చేసుకున్న సిఐ

## శ్రీకాళహస్తిలో ఉద్రిక్తత



పోలీసు స్టేషన్‌లో కార్యకర్త చెంపపై కొడుతున్న దృశ్యం

**శ్రీకాళహస్తి,జూలై 12 ప్రభాతవార్త:** రాష్ట్రంలో జనసేనాని అధ్యక్షుడు పవన్ కళ్యాణ్‌పై సాగుతున్న విమర్శలు, ఆంక్షలు, ఆందోళనలతో జనసేనాని కార్యకర్తలు కూడా ఆందోళన కార్యక్రమాలను చేపడుతున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్‌చార్జి వినూత కోట సారథ్యంలో అందోళన కార్యక్రమాలు చేపట్టుటకు నిర్ణయించారు. ఈ నేపథ్యంలో బుధవారం ఉదయం పొద్దుపొడవక ముందు నుంచి పట్టణంలోని పెండ్లి మండపం సర్కిల్ వద్ద సిఐ అంజూ యాదవ్ సారథ్యంలో పోలీసులు మోహరించారు. జనసేన నాయకులు రావణాసురిడి ఆకారంలో 10తలల జగన్మోహన్‌రెడ్డిని రూపొందించుకున్నారు.

ఈ దిష్టిబొమ్మను దగ్ధం చేయాలని ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా వినూత మాట్లాడుతూ మంగళవారం జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మను రాష్ట్ర వ్యాప్తంగా వాలంటీర్ల ముసుగుదలో వైసిపి కార్యకర్తలు దగ్ధం చేయటానికి నిరసిస్తూ బుధవారం వైసిపి కార్యకర్తలు ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు.అయితే వాటిని పోలీసుల అడ్డుకోవటానికి సిద్ధమయ్యారు. అయితే నిరసన కార్యక్రమాలకు ఇంటి నుంచి బయలు దేరే ముందే నియోజకవర్గ ఇన్‌చార్జి వినూతనను హౌస్ అరెస్టు అంటూ అడ్డుకున్నారు.పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మను దగ్ధం చేయటానికి అనుమతించిన పోలీసులు తాము చేపట్టబోయే కార్యక్రమాలపై ఆంక్షలు ఎందుకు అని ప్రశ్నించారు.పోలీసుల చర్యలు ప్రతి పక్ష పార్టీలు ప్రజాస్వామ్యబద్దంగా నిరసనలు తెలుపుకునే అవకాశం కూడా లేకుండా చేస్తున్నారన్నారు. పోలీసులు పార్టీ కార్యకర్తల్లా ప్రతిపక్షాలపై కవ్వింపు చర్యలకు పాల్పడుతూ రెచ్చగొడుతూ కేసులు, నాన్ బెయిలబుల్ కేసులు బనాయిస్తున్నారని ప్రజా సమస్యలపై పోరాటలు చేస్తే నాన్‌బెయిల్‌బుల్ కేసులు నమోదుచేస్తూ ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తున్నారని వినూత ధ్వజ మెత్తారు.అయితే వినూతనను అరెస్టు చేయటంతో వారు తయారు చేసిన పది తలల రావాణాసురుడు జగన్ బొమ్మను దగ్ధం చేసారు.

**అక్రమ అరెస్టులు:చేయి చేసుకోవటం**

శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో గతంలో అధికార పార్టీలకు వ్యతిరేకంగా ఎన్నో అందోళనలు,ధర్నాలు, జరిగాయి కానీ ఎప్పుడూ పోలీసులు రెచ్చిపోయిన సంఘటనల్లేదు.

కానీ ప్రస్తుతం ముఖ్యంగా జన సేన నాయకులపై పోలీసులు కేసులు బనాయించటం బుధవారం శాంతియుతంగా ఆందోళనచేయటానికి వచ్చిన కార్యకర్తలను పోలీసులు బలవం తంగా పోలీసు స్టేషన్‌కు తీసుకెళ్ళటం అక్కడ కొట్టేసాయి ప్రసాద్‌ను పైశాచి కత్వంగా చెంపలపై కొట్టడంతో పట్టణంలో ఉద్రిక్తత చోటు చేసుకుంది.దాంతో ప్రతిపక్షాలు పోలీసుల చర్యలపై శివమెత్తారు.

# క్షేత్రస్థాయి ప్రణాళికలతోనే అభివృద్ధి

## ప్రత్యామ్నాయ నమూనాగా కేరళ
## ముఖాముఖీలో సిపిఎం కేంద్ర పొలిట్‌బ్యూరో సభ్యుడు ఎంఎ బేబి



ముఖాముఖిలో సీపీఎం కేంద్ర పొలిట్‌బ్యూరో సభ్యులు ఎంఎ బేబి

**అనంతపురం, జులై 12 ప్రభాతవార్త బ్యూరో:** ప్రజల భాగస్వామ్యంతో క్షేత్రస్థాయి నుంచి ప్రణాళికలు రూపొందించడం, వాటి అమలు చేయడంతోనే వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి సాధ్యమవుతుందని సిపిఎం కేంద్ర పొలిట్‌బ్యూరో సభ్యులు ఎ.బేబి పేర్కొన్నారు. అనంతపురం నగరంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలోని డిపిసి సమావేశం హాల్‌లో సిపిఎం ఆధ్వర్యంలో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కేరళ ప్రభుత్వ నమూనా అన్న అంశంపై ముఖాముః కార్యక్రమం జరిగింది. సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఓ.నల్లప్ప అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు మేధావులు, ప్రజా సంఘాల నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన కేరళలోని ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం ముందు నుంచి అనుసరిస్తున్న ప్రత్యామ్నాయ విధానాలను గురించి వివరించారు. భారతదేశం పెట్టుబడిదారి దేశంగా ఉందని చెప్పారు. ఆ పరిమితులకు లోబడే ప్రజలకు ఏ మేరకు ప్రత్యామ్నాయం విధానాలు అవలంభించడం ద్వారా ప్రజలకు మేలు చేకూర్చవచ్చునో ఆలోచించి అమలు చేస్తోందని చెప్పారు. అందులో భాగంగానే పున:పంపిణీని ప్రజలకు అందే విధంగా అవసరమైన చర్యలు చేపడుతోందన్నారు. అందుకే దేశంలో ఎక్కడా లేని విధంగా కార్మికుల వేతనాలు ఇక్కడ ఎక్కువగా ఉటున్నాయని గుర్తు చేశారు. అదే విధంగా సామాజిక భద్రత విషయంలోనూ చర్యలు చేపడుతోందన్నారు. కేరళ రాష్ట్రంలో 85 లక్షల కుటుంబాలుంటే 65 లక్షల కుటుంబాలకు సామాజిక పింఛను సౌకర్యం కల్పిస్తోందన్నారు. ఇక అభివృద్ధికి సంబంధించి కూడా క్షేత్రస్థాయి నుంచి అంటే పల్లె స్థాయిలోనే ప్రణాళికను రూపొందించడం జరుగుతోందన్నారు. పంచాయితీ పరిధిలోనే ఆ గ్రామానికి ఏమి కావాలో నిర్ణయించిపైకి పంపిస్తారన్నారు. అందుకు అనుగుణంగానిధుల కేటాయింపులు జరుగుతాయన్నారు. బిజెపి ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వచ్చాక ప్రణాళిక సంఘమే లేకుండా చేసిందని పేర్కొన్నారు. ఒక్క కేరళ రాష్ట్రంలో మాత్రం ప్రణాళిక మండళ్లు ఇప్పటికీ ఉన్నాయన్నారు. దానికి ఆర్థిక నిపుణులు వైస్ చైర్మన్‌గా ఉండి రాష్ట్రాభివృద్ధి ప్రణాళికలను అమలు చేయడం జరుగుతోందని వివరించారు. రాష్ట్ర బడ్జెట్‌లో 35 నుంచి 40 శాతం వరకు స్థానిక సంస్థలకే నేరుగా నిధులు కేటాయిస్తామని తెలిపారు. ప్రణాళికలన్నవిపై నుంచి జరగబోవన్నారు. దేశంలో విద్యకు సరైన ప్రాధాన్యత ఉండటం లేదని విమర్శించారు. దేశ రాజధాని ఢిల్లీ ఆనుకునివున్న హార్యానా రాష్ట్రంలో 25వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగానున్నాయని ఒక పత్రిక కథనమిచ్చిందని గుర్తు చేశారు. అదే కేరళలో ఈ కాలంలో కొత్తగా ఏడు లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో కొత్తగా చేరారని తెలిపారు. ఆంగ్ల విద్య కోసం ప్రత్యేకంగా ఆరు వేల మంది ఉపాధ్యాయులను భర్తీ చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వరంగ పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలైన పేపరు మిల్లు, విమానాశ్రయాలను ప్రైవేట్‌కు అప్పగించే ప్రయత్నం కేంద్రం చేస్తే, వాటిని రాష్ట్ర ప్రభుత్వం టేక్ ఓవర్ చేసి అభివృద్ధి బాటలో పయనింపచేస్తోందని గుర్తు చేశారు. కేరళ రాష్ట్రంలో ప్రజల భాగస్వామ్యం కూడా ఎక్కువనే చెప్పారు. ప్రధానంగా యువత కీలకంగా వ్యవహరిస్తుందన్నారు. కోవిడ్ సమయంలో వారు చేసిన సేవలు అమోఘమన్నారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి జరగాలంటే క్షేత్రస్థాయి నుంచి ప్రణాళికలు, విద్య, ఆరోగ్య తదితర అంశాలపై ప్రభుత్వాలు ప్రధానంగా దృష్టి సారించాల్సి ఉందన్నారు. భూ పంపిణీని చేపట్టాల్సి ఉందన్నారు. కేరళలో ముందు నుంచి వస్తున్న వామపక్ష ప్రభుత్వాలు వీటి అమలుకు అన్ని రకాల చర్యలు తీసుకుటూ ముందుకు పోతుండటంతోనే మానవాభివృద్ధి సూచికల్లోనూ కేరళ రాష్ట్రం అగ్రగామిగా నిలుస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బాలరంగయ్య, సావిత్రి, నగర కార్యదర్శి వి.రామిరెడ్డితో మానవ హక్కుల వేదిక నాయకులు చంద్రశేఖర్, ఎస్.ఎం.బాషా తదితరులు పురప్రముఖులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# రాష్ట్రంలో సైకో ప్రభుత్వానికి ముగింపు పలకాలి: లోకేష్



బహిరంగసభలో మాట్లాడుతున్న నారా లోకేష్

**కొండాపురం(నెల్లూరు), జులై 12 ప్రభాతవార్త:** రాష్ట్రంలో అరాచక పాలన సాగిస్తున్న సైకో జగన్ ప్రభుత్వానికి 2024 జరగనున్న ఎన్నికలలో ముగింపు పలకాలని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి నారా లోకేష్ ప్రజలకు పిలుపునిచ్చారు. శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గం కొండాపురం మండలం రామానుజాపురం నుండి కొమ్మి అగ్రహారం, పార్లపల్లి, కొండాపురం వరకు సుమారు 18 కిలోమీటర్లు నారా లోకేష్ యువగళం పాదయాత్ర కొనసాగింది. ఈ పాదయాత్రకు అడుగడుగునా ప్రజలు, టిడిపి నాయకులు, కార్యకర్తలు నీరాజనం పలికారు. పూలవర్షం కురిపిస్తూ లోకేష్‌కు స్వాగతం పలికారు. భారీ గజమాలలతో నారా లోకేష్‌ని సత్కరించి అభిమానాన్ని చాటుకున్నారు. నారా లోకేష్ దారి పొడువునా ప్రజల్ని పలకరిస్తూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. భోజనం అనంతరం కొండాపురంలో భారీ బహిరంగ సభ నిర్వహించారు. అశేష జనవాహినుద్దేశించి నారా లోకేష్ మాట్లాడారు. ఒక్కసారి అవకాశం ఇవ్వాలని గద్దెనెక్కిన జగన్‌రెడ్డి రాష్ట్రంలో అరాచక పాలన సాగిస్తున్నారని దుయ్యబట్టారు. జగన్‌రెడ్డి పాదయాత్ర చేసిన సమయంలో అమ్మఒడి, సంపూర్ణ మద్యపాన నిషేధం, ఆరోగ్యశ్రీ, జగనన్న పక్కా గృహాలు, చాలా సంక్షేమ పథకాలు చెప్పారన్నారు. అధికారం చేపట్టిన తర్వాత జగన్‌రెడ్డి ఇంటిలో ఒక పిల్లాడికే అమ్మఒడి వేస్తున్నారన్నారు. వీటిని ఇవ్వడానికి కూడా చాలా కారణాలు చెప్పి చాలా మంది విద్యార్థులకు ఈ పథకం రాకుండా చేశారన్నారు. అంగన్‌వాడీ టీచర్లు తమ సమస్యలను పరిష్కరించాలని కలెక్టరేట్ వద్ద ధర్నాలు చేస్తుంటే వారిని పోలీసుల చేత చితకబాదిస్తున్నాడన్నారు. నిరుద్యోగులకు ఒక్క ఉద్యోగం కూడా భర్తీ చేయలేదన్నారు. అమ్మకు అన్నం పెట్టని వాడు అంగన్‌వాడీ టీచర్లకు బంగారు గాజులు చేయిస్తానని వరాలు జల్లు కురిపిస్తున్నాడని ఎద్దేవ చేశారు. ప్రత్యేక విమానంలో ఢిల్లీకి ప్రధానమంత్రి మోడీని కలిసేందుకు నెలకు మూడు సార్లు వెళ్తాడన్నారు. ప్రతిసారి బాబాయ్ హత్యకేసులో చార్జ్‌షీట్‌లో భారతిరెడ్డి పేరు లేకుండా చేసుకునేందుకు, అవినాష్‌రెడ్డిని కాపాడుకునేందుకు ఇలా సొంత ప్రయోజనాల కోసమే ఢిల్లీకి వెళ్తున్నాడని విమర్శించారు. సంపూర్ణ మద్యపాన నిషేధం చేస్తానని చెప్పి స్వయంగా మద్యం తయారు చేసి అమ్ముకుంటున్నాడన్నారు. ప్రజలు అంతా గమనిస్తున్నారన్నారు. జగన్‌రెడ్డి ప్రభుత్వానికి బుద్దిచెప్పాలన్నారు. వచ్చేది మన ప్రభుత్వమేనని ప్రతి సమస్య పరిష్కరించేందుకు మన నాయకుడు చంద్రబాబునాయుడు చర్యలు తీసుకుంటారని హామీ ఇచ్చారు. చెల్లిని, తల్లిని బజారులో వదిలేసిన ఘనత ఈ జగన్‌రెడ్డికే దక్కిందన్నారు. జగన్‌రెడ్డి పాలనలో దళితులకు చాలా అన్యాయం జరుగుతుందన్నారు. ప్రజలు అన్యాయాలు చూస్తున్నారన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే ఇంటిలో చదివే ప్రతి పిల్లాడికి అమ్మకు వందనం పథకం ద్వారా 15 వేల రూపాయలు అందజేయడం జరుగుతుందన్నారు. అలాగే సంవత్సరానికి ఉచితంగా మూడు సిలిండర్లు అందిస్తామన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగి భృతి అందజేస్తామన్నారు. అనంతరం ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గ ప్రజలు తనని మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిపించారన్నారు. మూడు సంవత్సరాలలో మూడు సార్లు జగన్మోహన్‌రెడ్డి వద్దకు వెళితే నీకు సర్వేలు సక్రమంగా లేవని నీకు ఈసారి సీటు ఇవ్వనని చెప్పారన్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చనిపోయిన సమయంలో ఆ కుటుంబానికి వుండి జగన్మోహన్‌రెడ్డితో నడిస్తే చివరకు మమ్మల్ని ఈ విధంగా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.ఉదయగిరి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకట రామారావు తన హయాంలో జరిగిన అభివృద్ధిని వివరించారు.ఈ సభలో ఎమ్మెల్యేలు అనం రామనారాయణరెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, కావ్య కృష్ణారెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దగుమాటి కృష్ణారెడ్డి, టిడిపి నాయకులు చెంచలబాబు యాదవ్, కంభం విజయరామిరెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, టిడిపి జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సంక్షేమపథకాలే మా ప్రభుత్వానికి గొప్పవరం: మంత్రి దాడిశెట్టిరాజా

**తిరుమల,జులై 12ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అమలుచేస్తున్న సంక్షేమ పథకాలతో అన్ని వర్గాల ప్రజల సంతోషంగా ఉన్నారని రాష్ట్రరోడ్లుభవనాలశాఖమంత్రి దాడిశెట్టిరాజా తెలిపారు.రానున్న ఎన్నికల్లోనూ మళ్ళీ వైసిపి అధికారంలోకి వస్తుందని, ముఖ్యమంత్రిగా జగన్‌ను ప్రజలు ఆమోది స్తారని అన్నారు.బుధవారం ఉదయం కలియుగప్రత్యక్షదైవాన్ని దర్శించుకున్నారు. ఆలయం వద్దకు చేరుకున్న మంత్రి రాజాకు ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శనం ఏర్పాట్లుచేశారు.ఉదయం విఐపి బ్రేక్‌దర్శన సమయంలో ఆలయంలోనికి చేరుకుని శ్రీవారినిదర్శించుకున్నారు.టిటిడి అధికారులుస్వామివారితీర్థప్రసాదాలు అందజేశారు.

## మాజీ శాసన సభ్యుడు అల్లూరి మృతికి మంత్రి చెల్లుబోయిన విచారం

**విజయవాడ,జూలై12,ప్రభాతవార్తప్రతినిధి:** రాజోలు నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు అల్లూరి కృష్ణంరాజు మృతి పట్ల రాష్ట్ర సమాచార,పౌరసంబంధాలశాఖా మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణగోపాల్(వేణు) తీవ్ర విచారణ వ్యక్తం చేసారు.ఆయన మరణవార్త విని భావోద్వేగానికి గురయ్యారు.కృష్ణంరాజు తనకు రాజకీయ జీవన ప్రధాత అన్నారు.దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డికి తనను పరిచయం చేసింది,సన్నిహితుడును చేసిందన్నారు.నేటి రాత్రి ఆయన మీడియాతో మాట్లాడుతూ తల్లితండ్రులు తనకు జన్మనిస్తే,అల్లూరి తనకు రాజకీయ జీవితాన్ని అందించారన్నారు.సీఎం జగన్‌కు ఆయన అంటే ఎనలేని గౌరవ మన్నారు.అల్లూరి మరణంతో సీఎం జగన్ చలించిపోయారన్నారు. ప్రభుత్వ అధికార లాంఛనాలతో అల్లూరి అంత్యక్రియలు నిర్వహించాలని సీఎం జగన్ ఆదేశించారన్నారు.అల్లూరి మరణంతో పెద్ద దిక్కును కొల్పాయన్నారు.

## దుర్గమ్మకు ఆలయ సెక్యూరిటీ పవిత్ర సారె

**ఇంద్రకీలాద్రి, జులై 12, ప్రభాతవార్త :** ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో కొలువైన శ్రీ కనకదుర్గమ్మకు ఆలయ సెక్యూరిటీ ఎగిల్ సిబ్బంది ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబను సన్మానించి పవిత్రసారె సమర్పణకు స్వాగతించగా ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ పవిత్ర సారె సమర్పణ కార్యక్రమంలో పాల్గొని బుధవారం బ్రాహ్మణవీధి, జమ్మిదొడ్డి కార్యాలయమునకు వచ్చి వేదపండితుల మంత్రోచారణల నడుమ జమ్మిదొడ్డిలోని దేవతా మూర్తులకు



ఆశీర్వచన మండపంలో న్యాయమూర్తి కుటుంబమునకు అమ్మవారి చిత్రపటం అందిస్తున్న వేదార్చకులు

పూజలు నిర్వహించి, అనంతరం మంగళవాయిధ్యముల నడుమ ఊరేగింపుగా కనక దుర్గానగర్, మహామండపం మీదుగా మేళతాళాలు, కోలాటం తదితర సాంస్కృతిక కార్యక్రమాల నడుమ అంగరంగ వైభవముగా అమ్మవారి ఆలయమునకు చేరుకొని అమ్మవారికి పవిత్ర సారె సమర్పించి, పూజలునిర్వహించిన అనంతరం వీరికి వేదపండితులు వేదాశీర్వచనం చేయగా ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ ప్రసాదము, శేషవస్త్రము, చిత్రపటము అందచేశారు. ఆలయ ఎగిల్ సెక్యూరిటీ విభాగ సిబ్బంది, సీతారాంపురం నుండి సుభాషిణి బృందం 200 మంది, నరసారావుపేట నుండి దుర్గామల్లేశ్వరి బృందం 50 మంది, విజయవాడ నుండి పి.వసంతరావు బృందం 60మంది మరియు ఇతర బృందములు మొత్తం 700 మంది పైగా భక్తులు అమ్మవారి పవిత్ర సారె సమర్పించుటకు రాగా ఆలయాధికారులు వారిని ఆలయ మర్యాదలతో స్వాగతించి 6వ అంతస్థులో సారె సమర్పణ, పూజలు అనంతరం అమ్మవారి దర్శనం ఏర్పాటుచేసి, అనంతరం అందరికి వేదాశీర్వచనం అందచేయడమైనది.

**స్వామి అమ్మవార్లను దర్శించుకున్న ప్రముఖులు :** ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానమునకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు జస్టిస్ ఎవి రవీంద్రబాబు కుటుంబ సభ్యులతో సహా రాగా ఆలయాధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతించి, స్వామి అమ్మవార్ల దర్శనానంతరం వేద పండితుల ఆశీర్వచనం అందచేయగా, ప్రసాదము, శేషవస్త్రము, అమ్మవారి చిట్రపటము అందచేశారు.

**నిత్యాన్నదాన పథకమునకు విరాళం :** ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో నిత్యము నిర్వహించే అన్నదాన పథకమునకు తిరుమూరుకు చెందిన సిహెచ్ రాధాకృష్ణమూర్తి కుటుంబ సభ్యులతో కలసి రూ. 2,00,116/-లు అన్నదాన విరాళమును ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ, ట్రస్టు బోర్డు సభ్యులు బచ్చు మాదవీకృష్ణ, దేవిశెట్టి బాలకృష్ణలకు, తెలంగాణ, రంగారెడ్డి జిల్లా గచ్చిబౌలికి చెందిన బొడ్డపాటి రజనీ నాగలక్ష్మి కుటుంబ సభ్యులతో కలసి రూ.1,01,116/-లు అన్నదాన విరాళాన్ని ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబకు అందించగా దాతలకు శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనం కల్పించి, దర్శనానంతరం ప్రసాదము, శేషవస్త్రము, అమ్మవారి చిత్రపటము అందచేశారు.



ఊరేగింపుగా పవిత్ర సారె సమర్పణకు వస్తున్న సెక్యూరిటీ సిబ్బందితో ఆలయ ఇఒ

# జగ్గయ్యపేట మున్సిపల్ కౌన్సిల్ అస్తిత్వానికి విఘాతం

## కార్యాలయాన్ని ఆక్రమించినా అడ్డుకోలేని యంత్రాంగం

**జగ్గయ్యపేట, జూలై 12, ప్రభాతవార్త :** ఎవరేమనుకుంటే మాకేంటి మా మద్దతు దారులు చట్టవ్యతిరేకంగా వ్యవహరించినా, ప్రభుత్వ స్థలాలను దర్జాగా కబ్జాచేసినా వ్యతిరేకించం పైగా వారికి సహకరిస్తాం అన్నట్లుగా ప్రభుత్వ పాలకులు వ్యవహరిస్తున్న తీరుపై విమర్శలు, ఆరోపణలు వచ్చాయి. అయినా వేటిని ఖాతరు చేయం అనే రీతిలో మున్సిపల్ పాలకులు వ్యవహరిస్తున్న తీరుపై సిటిజనులు, నెటిజనులు విమర్శనాస్త్రాలు సంధిస్తున్నా స్పందన లేకపోయింది. ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ జరుగున్న ఆక్రమణల పర్వం అధికార వైఎస్ఆర్‌సిపికి మైలేజ్ ఇస్తాయని భావించటం ఆత్మహత్యాసదృశ్య మేనని విద్యావంతులు ముక్కుమీద వేలువేసుకుంటున్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో ఆక్రమించు అనుభవించు అనే నానుడి కొనసాగు తోంది. గతేడాది మున్సిపల్ కార్యాలయం ఎదుటగల ఐడిఎస్‌ఎంటి మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ దిగువ భాగంలో భవనానికి మార్జిన్‌గా వదిలిన ఖాళీ స్థలాన్ని ఆక్రమించి ఒక దుకాణాన్ని పక్కాగా సిమెంట్ కాంక్రీట్ నిర్మాణం చేసిన సందర్భంలో ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్లు వ్యతిరేకించి కౌన్సిల్‌లో డీసెంట్ సమర్పించినా ఆక్రమణను అధికారపార్టీ అడ్డుకోకుండా సమర్థిస్తూ నిర్మాణాన్ని పూర్తిచేయించి వ్యాపారం కొనసాగేందుకు సదరు షాపును ప్రారంభించిన విషయం తెలిసిందే. అంతే కాకుండా ఈఆక్రమణకు కౌన్సిల్ సమావేశంలో మద్దతునిచ్చి తమ స్వామి భక్తిని సైతం ప్రదర్శించారు. తదనంతరం పాత మున్సిపల్ కార్యాలయ భవనాన్ని అద్భుతమైన షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి ప్రతిపాదనలు చేస్తున్న అధికారపార్టీ నేతలు కార్యాలయ గోడను కూల్చి కార్యాలయ ప్రాంగణాన్ని ఆక్రమిస్తూ ఒక బడ్డీకొట్టు ఏర్పాటు చేసిన సంఘటనపై ప్రజావ్యతిరేకత, ప్రతిపక్షాల ఆరోపణల నేపథ్యంలో బడ్డీని తొలగించి దాన్ని మున్సిపల్ హెడ్‌వాటర్ వర్క్స్ యూనిట్‌కు తరలించారు. పోలీసులకు కూడా నాడు మున్సిపల్ యంత్రాంగం ఫిర్యాదుచేసింది. అయితే ప్రస్తుతం తిరిగి అదే బడ్డీకొట్టును తిరిగి యధావిధంగా ఆక్రమిత మున్సిపల్ కార్యాలయ భవనంలో మళ్ళీ ఏర్పాటుచేశారు. మున్సిపాల్టీ ఆధీనంలోవున్న బడ్డీని తిరిగి ఎవరు బయటకు తీసుకువచ్చారు, మళ్ళీ నిర్భయంగా ఆక్రమిత కార్యాలయ స్థలంలో ఎలా ఏర్పాటు చేశారనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మిగిలిపోయింది. మున్సిపల్ యంత్రాంగం దీనిపై విచారణ జరుపుతున్నట్లు చెపుతోంది. ఇదే పని ప్రతిపక్ష పార్టీలకు చెందిన అనుయాయులు ఎవరైనా చేస్తే చప్పుడు కాకుండా ఇప్పటిలా ఊరుకుంటారా అనే ప్రశ్నలకు అధికారపార్టీ నుండి ఎలాంటి స్పందన లేకుండా పోయింది. విశేషం ఏమిటంటే ఈదఫా ప్రతిపక్ష తెలుగుదేశంపార్టీ వారు కూడా ఈఆక్రమణపై పెదవి విప్పలేదు. వైద్యఆరోగ్యశాఖ మంత్రి విడదల రజని జగ్గయ్యపేటకు విచ్చేసి సభలో పాల్గొని ప్రసంగించిన విషయం తెలిసిందే. ఇదే సభకు కూతవేటు దూరంలో ఈఆక్రమణ జరుగటం గమనార్హం. ఈనేపథ్యంలో మున్సిపల్ పాలకపక్ష అస్థిత్వం ప్రశ్నార్ధకంగా మారిపోయింది. అధికారులు మాత్రం చేదునిజాన్ని మింగలేని, కక్కలేని పరిస్థితిలో మల్లగుల్లాలు పడుతున్నారు మరి !



మున్సిపల్ పాత కార్యాలయంలోకి చొచ్చుకుపోయి మరీ రెండో విడత ఆక్రమించి బడ్డీకొట్టు

## ఏటికొప్పాకలో జగనన్న సురక్ష కార్యక్రమం




యలమంచిలి, జూలై 12, ప్రభాతవార్త

యలమంచిలి మునిసిపాలిటీ పరిధిలోని తులసి నగర్ సచివాలయంలో మండలం ఏటికొప్పాక గ్రామం సచివాలయం బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు డిసిసిబి మాజీ చైర్మన్ సుకుమార్ వర్మ, మున్సిపల్ వైస్‌చైర్మన్ రమకుమారి, ఎంపీపీ గోవింద పాల్గొన్నారు. జగనన్న సురక్ష ద్వారా త్వరితగతిన పూర్తయిన సర్టిఫికెట్లను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే యువి రమణ మూర్తి రాజు మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన 14 రకాల సేవలను జగనన్న సురక్ష ద్వారా సకాలంలో పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు. తహశీల్దార్ రాణి అమ్మాజీ, జెడ్పీటీసి సేనాపతి సంధ్యారాణి మున్సిపల్ వైస్ చైర్మన్లు బెజవాడ నాగేశ్వరరావు, గుప్త, కమిషనర్ వీరయ్య,ఎలమంచిలి పట్టణ వైసిపి అధ్యక్షుడు ఏర్రయ్య దొర, మండల పార్టీ అధ్యక్షుడు కొల్లి త్రినాథ్, ఎంపిడీవో అప్పలనాయుడు, మల్ల కొండబాబు, సర్పంచులు, మున్సిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

## ప్రపంచ బ్యాడ్మింటన్ పోటీల కోచ్‌గా పోలిరెడ్డి

యలమంచిలి, జూలై 12, ప్రభాతవార్త



స్థానిక శ్రీ గురజాడ అప్పారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ (వ్యాయామ అధ్యాపకుడు) డా.పోలిరెడ్డి భారత దేశ విశ్వవిద్యాలయాల బ్యాడ్మింటన్ జట్టుకు (శిక్షకుడు) కోచ్‌గా ఎంపికయ్యారు. ఈ మేరకు కెఐటి డీమ్డ్ యూనివర్సిటీ స్పోర్ట్స్ డైరెక్టర్ జనరల్ నుంచి తమకు సమాచారం అందిందని కళాశాల ప్రిన్సిపాల్ డా.పి.చంద్రశేఖర్ తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న వివిధ దేశాల విశ్వవిద్యాలయాల స్థాయి ఆటల పోటీలు ఈనెల 28 నుంచి ఆగస్టు 8వ తారీఖు వరకు చైనా దేశంలోని చెంగ్డునగరంలో జరగనున్నాయి. ఈ పోటీలకు ప్రపంచంలోని వివిధ దేశాల విశ్వవిద్యాలయాల జట్లు పాల్గొంటాయి. మన దేశం నుంచి పోటీలలో పాల్గొనే క్రీడాకారులను అఖిలభారత విశ్వవిద్యాలయాల పరిధిలోని విద్యార్థులను ఎంపిక చేసి పంపుతున్నారు. ఇలా పంపుతున్న జట్లలో భారతదేశ బ్యాడ్మింటన్ జట్టుకు కోచ్‌గా కళాశాలకు చెందిన డాక్టర్ పోలిరెడ్డి ఎంపికయ్యారు. దేశంలోని ఎంతోమంది వ్యాయామ అధ్యాపకుల నుంచి డాక్టర్ పోలిరెడ్డిని (శిక్షకునిగా) కోచ్‌గా ఎంపిక చేయడం పట్ల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.చంద్రశేఖర్ హర్షం వ్యక్తం చేశారు. దేశానికి కోచ్‌గా తనకు ప్రాతినిధ్యం లభించడం పట్ల డా.పోలిరెడ్డి సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు డాక్టర్ పోలిరెడ్డిని అభినందించారు.

## గణేష్ నగర్ తదితర ప్రాంతాల్లో రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

పీఎం పాలెం, జూలై 12, ప్రభాతవార్త

14న శుక్రవారం ఉదయం 9 గం. నుండి మధ్యాహ్నం 3గం. వరకు మధురవాడ సబ్ స్టేషన్ నందు గల 11కెవి నగరంపాలెం ఫీడర్లపై మరమ్మత్తుల నిమిత్తం గణేష్ నగర్, పోర్ట్ కోలనీ, కళ నగర్, బొట్లవానిపాలెం, స్వతంత్రనగర్, డాక్ యార్డ్ కోలనీ, వాంబే కోలనీ, శ్రీనివాస్ నగర్, అయోధ్య నగర్, ఆర్‌టిసి కాలనీ, మానం ఆంజనేయ కోలనీ, మల్లయ్య పాలెం, సాక్షి పేపర్, నగరం పాలెం తదితర ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేయవలెనని పోలాకి శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, ఆపరేషన్ జోన్-3 విశాఖపట్నం తెలిపారు.

## శిష్టకరణాలను ఓబీసీ జాబితాలో చేర్చేందుకు కృషి చేస్తున్న రాజ్యసభ సభ్యులు జీవీఎల్‌కు కృతజ్ఞతలు



పీఎం పాలెం, జూలై 12, ప్రభాతవార్త

శిష్టకరణాలను ఓబీసీ జాబితాలో చేర్చే విధంగా ప్రక్రియ వేగవంతం కావడానికి ప్రత్యేక శ్రద్ధతీసుకున్న రాజ్యసభ సభ్యులు జీ.వి.ఎల్. నరసింహారావుకి అఖిల భారత శిష్టకరణ సంఘం అధ్యక్షులు వెంకటేశ్వర బెహరా కృతజ్ఞతలు తెలిపారు. తాను చేస్తున్న కృషిని వివరిస్తూ జీ.వి.ఎల్. నరసింహారావు తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బెహరా మాట్లాడారు. 2009లో రాష్ట్రంలో బీసీ సాధించినప్పటికీ కేంద్ర స్థాయిలో ఓబీసీ లేకపోవడం వలన తమ కులానికి చెందిన విద్యార్థులకు, ఉద్యోగులకు, సభ్యులకు జరుగుతున్న నష్టాన్ని వివరించారు. దాదాపు పోటీ పరీక్షలు అన్నీ కేంద్ర స్థాయిలోనే జరుగుతుండటంతో ఓబీసీ లేకపోవడం వలన సీట్లు పొందడం కష్ట మవుతోందన్నారు. ఇప్పటికే ఓబీసీ విషయంపై కేంద్ర సామాజిక న్యాయం, సాధికారిత మంత్రికి, కేంద్ర జాతీయ వెనుకబడిన తరగతుల సంఘానికి జీ.వి.ఎల్.ఎన్ లేఖ రాయడం, ఎన్సీబీసీ చైర్మన్‌తో మాట్లాడటం పట్ల బెహరా ధన్యవాదములు తెలిపారు.

## ఎంజేపీ స్కూల్ ప్రిన్సిపాల్‌కు సత్కారం

నర్సీపట్నం, జూలై 12, ప్రభాతవార్త



నర్సీపట్నం ఎంజేపీ ఏపీ బీసీ డబ్ల్యూ రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపల్ వెంకటలక్ష్మిని బుధవారం ఉపవాస దేవస్థాన ప్రధాన అర్చకులు గొట్టుముక్కల ప్రసాదాచార్యులు దుశ్శాలువతో సత్కరించారు. ఎంజేపీ గురుకులంలో చదువుతున్న పిల్లలకు ఎన్నో సదుపాయాలు కల్పించి, స్కూల్ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని ప్రసాదాచార్యులు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా స్వామి వారి చిత్రపటాన్ని బహూకరించారు. సీనియర్ గురు భవానీ దవరసింగి రాంబాబు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలోనే నర్సీపట్నం ఎంజేపీ స్కూల్ ఎంతో గుర్తింపు పొందుతుందని అభిప్రాయపడ్డారు. పిల్లలకు మంచి విద్య, పౌష్టికాహారం అందజేయడంలో ఎంజేపీ స్కూళ్ళు అగ్రగామిగా నిలుస్తున్నాయన్నారు. ఈ సందర్భంగా ఉపమాక దుర్గా భవానీ పీఠం తరఫున అమ్మవారి చిత్రపటాన్ని, శేష వస్త్రాన్ని బహూకరించారు.

## చిన్నారులకు వైద్య పరీక్షలు



నక్కపల్లి, జూలై 12, ప్రభాతవార్త

నక్కపల్లి మండలం పెదబోదిగల్లం హైస్కూల్‌లో బుధవారం హెచ్.ఎమ్.సి.హెచ్.సత్యనారాయణ ఆధ్వర్యంలో మెడికల్ సిబ్బంది, ఎస్.కిరణ్ ప్రసాద్, త్రినాథరావు, సంధ్యలు చిన్నారులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. ముందుగా రక్తహీనత, జ్వరం, వాంతులు, సీజనల్ వ్యాధులపై ప్రశ్నిస్తూ సారించి పరీక్షలు నిర్వహించారు. 81 మంది విద్యార్థులకు బుధవారం నిర్వహించారు. ఎవరైనా ఎటువంటి అనారోగ్యం నకు గురైఅయినా వెంటనే సంబంధిత ఫ్యామిలీ డాక్టర్ అందుబాటులో ఉంటారని ఒక ఫోన్ కాల్ ద్వారా వచ్చి వైద్యం అందిస్తామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎన్.వి.ఎస్. ఆచార్యులు, ఫల్గుణరావు, కుమారి, చిన్నారావు రమేష్ బాబు పాల్గొన్నారు.


## ఎక్కడ రూ.3వేల పెన్షన్ జగనన్న.. ప్రశ్నించిన పివిజి

మాడుగుల, జూలై 11, ప్రభాతవార్త



నాయన జయంతి వెళ్లి నాలుగు రోజులైంది రూ.3వేల పెన్షన్ ఎక్కడ జగనన్న అంటూ మాడుగుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి పివిజి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని ప్రశ్నించారు. బుధవారం మాడుగుల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో కుమార్ మాట్లాడుతూ ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తన తండ్రి పుట్టిన రోజు నాడు 2023 జూలై 8 నుండి పెన్షన్ రూ.3వేలు ఇస్తాను అని చెప్పాడు. ఈరోజు 2023 జూలై 12 అయినా సరే రూ.3వేలు ఎక్కడ ఇచ్చారనీ రాష్ట్ర ముఖ్యమంత్రిని ప్రశ్నించారు. మాట తప్పి మడం తిప్పి ఈ రాష్ట్ర ప్రజలందరినీ మోసం చేశాడు అన్నారు. ఎన్నికల ప్రచార సమయంలో ప్రభుత్వం రాగానే పింఛను రూ.3వేలు చేస్తానని చెప్పి సంవత్సరానికి 250 పెంచుకుంటూ వచ్చి ప్రజలందరినీ మోసం చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని అన్నారు. దీని వలన ఈ రాష్ట్ర ప్రజలందరూ చాలా వరకూ నష్టపోయారన్నారు. రేపు ఆగస్టు 1 నుండి అయినా సరే రూ.3వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదే చంద్రబాబు నాయుడుని గెలిపించుకొని ఉంటే మొదటి నెల నుండి రూ.3వేలు పింఛను ఈ రాష్ట్ర ప్రజలందరూ తీసుకునేవారన్నారు. ఈ రాష్ట్ర ప్రజలందరూ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అరాచకాలు అన్ని గ్రహించారు కాబట్టి వచ్చే ఎన్నికల్లో జగన్ మోహన్ రెడ్డిని ఇంటికి పంపడం ఖాయమని అన్నారు. మాడుగుల నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జెండాను ఎగురవేసి నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేసుకోవడం ఖాయం అని చెప్పారు.

## స్కేటింగ్ రింగ్‌ను అభివృద్ధి చేయాలి



నర్సీపట్నం, జూలై 12, ప్రభాతవార్త

నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి ఎదురుగా నిర్మించిన స్కేటింగ్ రింగ్‌ను అభివృద్ధి చేయాలని అర్జున స్కేటింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధి వెలగా నారాయణ రావు మాట్లాడుతూ స్కేటింగ్ రింగ్ అనేక మరమ్మత్తులకు గురైందన్నారు. స్కేటింగ్ పార్కు చుట్టు ఉన్న ప్రహారీ గోడ గత సంవత్సరం వర్షాలకు చాలా వరకు పడిపోయిందని, దీని వలన పందులు, ఆవులు లోపలికి ప్రవేశించి పాడు చేస్తున్నాయన్నారు. రింకు కూడా రక్షణ లేకుండా పోయిందన్నారు. రింక్ పక్కన కట్టిన పునాదులపై షెడ్ వేయలేదని, దీని వలన పిల్లలకు వర్షం వస్తే చాలా ఇబ్బంది అవుతుందన్నారు. రింక్ మధ్యలో కూడా రిపేర్లు ఉండటం వలన పిల్లలకు దెబ్బలు తగులుతున్నాయని, ఈ స్కేటింగ్ పార్కుకు స్కేటింగ్ పిల్లలే కాకుండా వయోజనులు వాకింగ్ చేయుటకు, అడుకునే పిల్లలు కూడా వస్తు ఉండటం వల్ల నిత్యం సందడిగా ఉంటుందన్నారు. నర్సీపట్నంకు ఇది ఒక తలమానికమైన పార్కు కావున దీనిని అభివృద్ధి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అర్జున స్కేటింగ్ పేరెంట్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## భూమి సమస్యలను జగనన్న సురక్ష కార్యక్రమంలో ఉపయోగించుకోండి



### జడ్‌పిటిసి బాలయ్య, ఎంపిపి అనూషాదేవి

చింతపల్లి, జూలై 13, ప్రభాతవార్త

ఎన్నో ఏళ్ల నుంచి పరిస్కారంకాని సమస్యల పరిష్కారమే జగనన్న సురక్ష కార్యక్రమం అని, జెడ్పిటిసి, పోతురాజు బాలయ్య, ఎంపిపి అనూషాదేవి అన్నారు. మండలంలోని కిటుముల పంచాయితీ కేంద్రంలోని సచివాలయంలో బుధవారం ట్రైకార్ చైర్మన్ సుర్ల లోవరాజు అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ రకాల సమస్యలతో కూడిన 700 దరఖాస్తులు రాగా వాటిలో 400 దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించి వివిధ ధృవపత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పథకాలు, వివిధ ధృవపత్రాలకు సంబంధించిన సమస్యల పరిష్కారం కోసం ప్రతీ ఇంటింటికి సర్వే చేస్తున్న ప్రభుత్వం తమదేనన్నారు. ధృవపత్రాలు, మీ సమస్యలను పరిష్కరించడానికే ప్రభుత్వం ప్రతీ సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం ప్రజలకు ఎంతో ఉపయోగక రంగా ఉందన్నారు. మునుపెన్నడూ లేని విధంగా అన్ని శాఖల అధికారులు మన వద్దకే వచ్చి మన సమస్యల పరిష్కారానికి పనిచేస్తున్నారన్నారు. రోజులు తరబడి ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పని లేకుండా ఏ రాష్ట్రంలో లేని విధంగా మన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రజల వద్దకే ప్రభుత్వ అధికారులను తీసుకువచ్చారన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. తమ పాఠశాల భవనం రేకులు మరమ్మత్తులకు గురై వర్షాకాలంలో చాలా ఇబ్బందిగా ఉందని గ్రామస్తులు ఎంపిపి అనుషాదేవి దృష్టికి తీసుకురాగా నాడు-నేడు కార్యక్రమంలో పాఠశాల సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని అలాకాని పక్షంలో తన నిధుల నుంచి మరమ్మత్తులు చేయిస్తానని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కిటుముల, తాజంగి సర్పంచ్‌లు గెమ్మెలి రమణమ్మ, మహేశ్వరి, ఎంపిటిసి వనుము పద్మ, ఎంపిడిఓ ఆశా జ్యోతి, డిడి రాజ్ కుమార్, జగనన్న సురక్ష, సచివాలయ కన్వీనర్లు గణబాబు, సన్యాసిరావు, పలువురు అధికారులు, పాల్గొన్నారు.

## గుండెపోటుతో ప్రముఖ విలేఖరి బండి రామకృష్ణ మృతి



### -పార్టీలకు అతీతంగా నేతల నివాళి

వి.ఆర్.పురం, జూలై 12, ప్రభాతవార్త

మండల కేంద్రం వి.ఆర్.పురం అంబేద్కర్ సెంటర్‌కు చెందిన ప్రముఖ విలేఖరి బండి రామకృష్ణ (45) బుధవారం గుండెపోటుతో మృతి చెందారు. బాధితుడు రామకృష్ణ తెల్లవారుజామున అస్వస్తతకు గురవ్వటంతో కుటుంబ సభ్యులు బాధితుడిని స్థానిక ఒక ప్రవేటు వైద్యుని వద్దకు తీసుకొని వెళ్ళి చికిత్స ఇప్పించారు. అయినప్పటికి పరిస్థితిలో మార్పు రాకపోవటంతో, సదరు వైద్యుడి సలహా మేరకు బాధితుడిని కూనవరం మండలం కోతులగుట్టలోని ఏరియా ఆసుపత్రికి తరలించారు. బాధితుడికి ఏరియా ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్న క్రమంలోనే మృత్యువాత పడ్డాడు. మృతుడు రామకృష్ణకు భార్య పున్నమ్మ, అభినవ్, లహారిక అనే అబ్బాయి, అమ్మాయి ఉన్నారు.

**విలేఖరి రామకృష్ణ మృతిపట్ల పార్టీలకు అతీతంగా నివాళి...**

ప్రముఖ విలేఖరి బండి రామకృష్ణ హఠాన్మరణం పట్ల రాజకీయ పార్టీల నాయకులు పార్టీలకు అతీతంగా, రామకృష్ణ పార్థివ దేహాన్ని సందర్శించి నివాళి అర్పించారు. నివాళి అర్పించిన వారిలో వైసిపి నాయకులు మాచర్ల గంగయ్య, రెడ్డిమళ్ళ శ్రీనివాస్ రావు, మాచర్ల వెంగళరావు, చీమల కాంతారావు, టిడిపి నాయకులు ఆచంట శ్రీనివాస్ రావు, బురకా కన్నారావు, గొంది చంద్రయ్య, బొర్రా నరేష్, సిపిఎం నాయకులు సోయం చిన్నబాబు, పూనెం సత్యనారాయణ, పులి సంతోష్ కుమార్, పూనెం ప్రతీఫ్ కుమార్, జనసేనా నాయకులు ములకాల సాయికుమార్ తదితరులు ఉన్నారు.

**డివిజన్ పాత్రికేయుల నివాళి, ఆర్థిక చేయూత...**

బండి రామకృష్ణ హఠన్మరణం పట్ల చింతూరు డివిజన్ పత్రికా, ఎలక్ట్రానికి మీడియా ప్రతినిధులు ద్రిగ్భాంతిని వ్యక్తం చేశారు. రామకృష్ణ పార్ధివ దేహాన్ని సందర్శించి నివాళి అర్పించారు. నివాళి అర్పించిన వారిలో ఇబ్రహీం(వార్త), ముత్యాలరావు (చిట్టిబాబు) ఆంధ్రజ్యోతి, బావి నాగేశ్వరావు (విశాలాంధ్ర), కూనవరం మండల విలేఖరులు దికొండ రమణ (వార్త), సీతారామయ్య సూర్య తదితరులున్నారు. ఇదిలా ఉండగా రామకృష్ణ హఠాన్మరణం పట్ల చలించిపోయిన చింతూరు డివిజన్ విలేఖరులు చంటి (ఆంధ్రప్రభ), జాని (వార్త), వల్లాల సత్యనారాయణ (ఎబిఎన్), బాషా (మనం), శివ (సాక్షి), మల్లికార్జున్, శ్రీనివాస్ రావు తదితరులు మృతుడు రామకృష్ణ కుటుంబానికి సుమారు రూ.40వేలు ఆర్దిక చేయూతను అందించి, సాటి విలేఖరిపై తమకున్న మమకారాన్ని, తమలోని మానవత్వాన్ని చాటుకున్నారు.

## చింతపల్లి ప్రభుత్వ ఆర్ఐటిఐ రెండవ విడత దరఖాస్తులు స్వీకరణ : ప్రిన్సిపాల్ రాజరావు

చింతపల్లి, జూలై 12, ప్రభాతవార్త



చింతపల్లి ప్రభుత్వ ఆర్ఐటిఐలో మిగిలిన ట్రేడ్‌ల సీట్లకు 2వ విడత దరఖాస్తులు స్వీకరిస్తున్నామని ఐటిఐ ప్రిన్సిపాల్ కె.రాజరావు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు ఆన్ లైన్ ఏపీ.జిఓవి.ఇన్ నందు ఈ నెల 31 లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. చింతపల్లి ఐటిఐ పని దినాలలో అసలైన ధృవ పత్రాలు తీసుకోని నిర్ధారణ చేయించుకోవాలన్నారు. అటువంటి వారికి వచ్చే నెల 1న ప్రతిభ ఆధారంగా అర్హత జాబితా తయారు చేసి 3న చింతపల్లి ఐటిఐలో కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. కౌన్సిలింగ్‌కు హజరయ్యే అభ్యర్థులు వారి యొక్క అసలైన ధృవపత్రాలు తీసుకురావాలని ఆయన ఆ ప్రకటనలో కోరారు. మరిన్ని వివరాలకు 9866108607, 9494377833 నంబర్లకు సంప్రదించాలన్నారు.

## ఇనాం భూములు సాగు చేసుకుంటున్న వారికి పట్టాలు ఇవ్వాలని జనసేన ఆందోళన



నర్సీపట్నం, జూలై 12,ప్రభాతవార్త

మూడు తరాల నుండి ఇనాం భూములు సాగు చేసి వ్యవసాయం చేసుకుంటూ బతుకుతున్న సుమారు 500 కుటుంబాలకు పట్టాలు ఇవ్వాలని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజాన వీరసూర్య చంద్ర డిమాండ్ చేశారు. బుధవారం నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయం వద్ద భారీ ఎత్తున ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డుపై బైటాయించి నినాదాలు చేశారు. అనంతరం ఆర్డీవో కార్యాలయ పరిపాలనాధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సూర్య చంద్ర మాట్లాడుతూ గొలుగొండ మండలం కొత్తఎల్లవరం గ్రామ పంచాయితీకి చెందిన సుమారు 1400 ఎకరాల భూమిని ఎల్లవరం రాజుపేట గ్రామాలకు చెందిన 500 మంది రైతులు సుమారు 75సం. నుండి వ్యవసాయానికి అనుకూలంగా సాగు చేసుకొని బతుకుతున్నారన్నారు. భూమి లేనందున వీరికి పట్టా పాసు పుస్తకాలు మొదలగు రికార్డులు ఇవ్వడం లేదన్నారు. దీని వలన వ్యవసాయ పెట్టు బడులు, ఇతర అవసరాలకు బ్యాంకు రుణాలు పొందలేకపోతున్నారన్నారు. అంతేకాకుండా ప్రభుత్వం నుంచి ఇతర రైతులు పొందే ఏ విధమైన సౌకర్యాలు పొందలేకపోతున్నారన్నారు. కావున ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు. అలాగే గొలుగొండ మండలం గొలుగొండ గ్రామ పంచాయతీకి చెందిన అణగారిన రెల్లి జాతికి చెందిన వారు 1989లో ప్రభుత్వం 42 మందికి ఒక్కొక్కరికి ఒక ఎకరం భూమి చొప్పున ఇచ్చారని, అప్పటి నుండి సుమారు 34 సంవత్సరాల నుండి ఆ భూమి మీదనే ఆధారపడి సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తూ పిల్లలను పోషించుకుంటున్నారన్నారు. కానీ 2019-20 సంవత్సరం నుండి సాగులో ఉన్న భూములను తహశీల్దార్ వారు జగనన్న గృహాలకు కేటాయించారన్నారు. కావున భూమిని సాగు చేసుకున్నప్పటికీ రెవెన్యూశాఖ వారు పట్టాలు చెట్టు పట్టాలు, ప్రభుత్వం నుండి వచ్చే రాయితీలు రావాంటున్నారన్నారు. దీని వలన వ్యవసాయ పెట్టుబడులు, ఇతర అవసరాలకు బ్యాంకు రుణాలు పొంద లేకపోతున్నారన్నారు. అంతేకాకుండా ప్రభుత్వం నుండి ఇతర రైతులు పొందే ఏ విధమైన సౌకర్యాలు పొందలేకపోతున్నారన్నారు. కావున పట్టా పాసు పుస్తకాలు మంజూరు చేసి ప్రభుత్వం తరపున వచ్చే అన్ని సౌకర్యాలను వచ్చేలా చూసి వీరికి న్యాయం చేయాలని సూర్యచంద్ర విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గొలుగొండ మండల అధ్యక్షులు గండం దొరబాబు, సీనియర్ నాయకులు రేగుబల్ల శివ, ఎస్సీ సెల్ అధ్యక్షులు బోయిన చిరంజీవి, నర్సీపట్నం టౌన్ అధ్యక్షులు అద్దేపల్లి గణేష్, డాక్టర్ నారాయణ రావు, లోకవరపు అప్పారావు, లోవ, బోయిన చిరంజీవి, వాసం వెంకటేష్, టౌన్ నాయకులు మారిశెట్టి రాజా, ప్రొగ్రాం కమిటీ మెంబర్ కొత్తకోట రామశేఖర్, నాతవరం మండల అధ్యక్షులు వెలగల వెంకటరమణ, కర్రి సంతోష్ నమ్మి కొండలరావు, బంగారు నాయుడు, జనసైనికులు పాల్గొన్నారు.

## దారకొండలో జగనన్న సురక్ష కార్యక్రమం

### ప్రభుత్వం చేపట్టిన 11 ఉచిత సర్వీసులు ప్రజలకు ఎంతో ప్రయోజనం -ప్రభుత్వం అందించిన ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి : సర్పంచ్ నడిగట్ల రాజు

గూడెంకొత్తవీధి, జూలై 12, ప్రభాతవార్త




మండలంలో దారకొండ పంచాయితీ కేంద్రంగా సచివాలయం-1 పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఎంపీపీ బోయిన కుమారి, స్థానిక సర్పంచ్ నడిగట్ల రాజు అధ్యక్షతన ఎంపీడీవో ఉమా మహేశ్వరరావు ఆధ్వర్యంలో లాంఛనంగా ప్రారంభించారు. సచివాలయాల-1 పరిధిలో వివిధ అర్హతలకు 561 దరఖాస్తులు చేసుకోగా సోమవారం నాటికి 100 ధృవీకార పత్రాలను సచివాలయం-2 పరిధిలో 426 మంది వివిధ అర్హతలకు దరఖాస్తు చేసుకోగా 152 మందికి ధృవీకర పత్రాలు జారీ చేయడం జరిగిందని మిగతా ధృవీకరణ పత్రాలు పరిశీలన అనంతరం జారీ చేయడం జరుగుతుందని ఎంపీడీవో ఉమామహేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ నడిగట్ల రాజు, ఎంపీపీ బోయిన కుమారి మాట్లాడుతూ ప్రజలు ఆఫీసుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా అన్ని అర్హత పత్రాలు ఆధారంగా సర్టిఫికెట్లు జారీ చేయడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన జగనన్న సురక్ష ప్రజలకు ఎంతో మేలు చేకూరుస్తుందని నిర్దిష్టమైన ఆలోచనలతో ప్రజలకు అన్ని అందుబాటులో అందిం చాలని సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు. అర్హత కలిగిన ఏ లబ్ధిదారుడికి అన్యాయం జరగకుండా అన్ని సంక్షేమ పథకాలు అందే విధంగా నూతనంగా ఈ ప్రణాళిక రూపొందిం చడం అభినందనీయమని కొనియాడారు. ప్రభుత్వ అందిస్తున్న 11 ఉచిత సర్వీసుల అవకాశాన్ని ప్రజలం దరూ సద్వినియోగం చేసుకొని ప్రభుత్వమందిస్తున్న అన్ని సంక్షేమ పథకాలకు అర్హత సాధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్లూరి జిల్లా ఎస్టీసెల్ అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్ జెడ్పిటిసి వైస్ ఎంపీపీలు సప్పగడ్డ ఆనంద్, లోత దేముడు, ఉపసర్పంచ్ రామన్న, బీసీ సెల్ అధ్యక్షులు పిల్లా బుజ్జి, సచివాలయ సిబ్బంది గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రహిత పర్యావరణ కోసం రవీంద్రభారతి విద్యార్థుల అవగాహన ర్యాలీ




నర్సీపట్నం, జూలై 12, ప్రభాతవార్త

ప్లాస్టిక్ బాగ్స్, ప్లాస్టిక్ కవర్లు వాడకం పూర్తిగా నిషేధించాలని, పేపర్ బాగ్స్ వాడాలని ప్రకృతిని పరిరక్షించాలని ప్రజలకు తెలియజేయాలనే మహోత్తర సంకల్పంతో నర్సీపట్నం శారదానగర్లోని రవీంధ్రభారతి స్కూల్ యాజమాన్యం, విద్యార్థులు బుధవారం ర్యాలీ నిర్వహించారు. ఈ మేరకు స్కూల్ నుంచి ఆర్టీసి కాంప్లెక్స్ వరకు పిల్లలందరూ ప్లాస్టిక్ నిషేధించండి అంటూ నినాదాలు చేస్తూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రవీంద్ర భారతి జోనల్ ఇన్‌చార్జ్ వెంకటేష్, జిఎం రమ్య, ఏజిఎం జివిఎస్ఎస్ఎన్.మూర్తి, డిఐ సిహెచ్.గోవింద్, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## భారతదేశ చరిత్ర, సంస్కృతి పరిరక్షణకు పోరాటాలే మార్గం

### సిపిఐ సీనియర్ నేత సోమసుందరం

నర్సీపట్నం, జూలై 12, ప్రభాతవార్త



భారతదేశ చరిత్ర, సంస్కృతి పరిరక్షణకు పోరాటాలే మార్గమని సీనియర్ కమ్యూనిస్టు నాయకులు, జర్నలిస్టు ఉద్యమ నేత డి.సోమ సుందరం అన్నారు. విభిన్న సంస్కృతులు, జాతుల పరిరక్షణ కోసం నిరంతరం ప్రజల ఉద్యమిస్తూనే ఉన్నారని చెప్పారు. నర్సీపట్నంలో జరుగుతున్న సిపిఐ పార్టీ పైదాంతిక, రాజకీయ శిక్షణ తరగతులకు సోమసుందరం ముఖ్య అతిధిగా హాజరయ్యారు. సమావేశానికి విచ్చేసిన సిపిఐ కార్యకర్తలకు, నాయకులకు, భారతదేశచరిత్ర, సంస్కృతి అనే అంశంపై అయిన ప్రత్యేకం తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశం విభిన్న సంస్కృతులు కమ్యూనిస్టు పార్టీ భావజాలంపై ప్రసంగించారు. కార్మిక, కర్షక మనోభావాలను రెపరెపలాడించే పార్టీ కమ్యూనిస్టు పార్టీ అన్నారు. పేదవాడి కలల కోసం నిరంతరం కమ్యూనిస్టు భావజాలం పోరాడుతూనే ఉంటుందని ఆయనన్నారు. విభిన్న సంస్కృతులు, భిన్న వర్ణాలు, దేశ సంస్కృతిలో అంతర్లీనమైనప్పటికీ, సైదాంతిక పరమైన ఆశయ సాధన కోసం, సిపిఐ పార్టీ నిరంతర విప్లవం కొనసాగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జె.వి.సత్యనారాయణమూర్తి, జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ, శిక్షణ తరగతుల మాస్టర్ సన్యాసిరావు. పెద్ద సంఖ్యలో సిపిఐ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## అర్హత గల ప్రతి ఇంటా సంక్షేమ ఫలాలు : నర్సీపట్నం ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్



నర్సీపట్నం, జూలై 12, ప్రభాతవార్త

అర్హత గల ప్రతీ ఇంటా సంక్షేమ ఫలాలు అందజేస్తున్నామని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అన్నారు. సర్సీపట్నం మున్సిపాలిటీ 3వ వార్డు ఎస్సీ కాలనీలో బుధవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. వార్డు కౌన్సిలర్ చెక్కా బాలమ్మ, వార్డు నాయకులు మామిడి అరుణ, మామిడి శ్రీనుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం లభించింది. మహిళలు హారతులు పూల వర్షం కురిపించారు. అనంతరం ఎమ్మెల్యే ప్రతి గడపగడపకు వెళ్లి సంక్షేమ పథకాలపై ఆరా తీస్తూ లబ్ధిదారులకు చేకూరిన లబ్దిని తెలిపే బుక్ లెట్లను అందజేశారు. అనంతరం వార్డులోని పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మున్సిపాలిటీ అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఎనిమిది సచివాలయాల్లో పరిధిలో మౌలిక సదుపాయాల కల్పనకు రూ.1.50కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందన్నారు. ప్రతి ఇంటిలోనూ రూ.2 నుంచి రూ.3 లక్షల వరకు వివిధ సంక్షేమ పథకాల రూపంలో ప్రభుత్వం నేరుగా వారి అకౌంట్లోకి డబ్బులు జమ చేసిందని పేర్కొన్నారు. సంక్షేమ పథకాలు పొందుతున్న వారంతా వైసీస్ ప్రభుత్వానికి అండగా ఉండాలన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ సుబ్బలక్ష్మి, వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ, మాజీ వైస్ చైర్మన్ గొలుసు నరసింహమూర్తి, కౌన్సిలర్లు వీరమాచినేని జగదీశ్వరి, వైసిపి మున్సిపాలిటీ- అధ్యక్షులు ఏకా శివ, జగనన్న సచివాలయాల కన్వీనర్ తమరాన శ్రీను, నాయకులు, మున్సిపల్ కమిషనర్ కనకారావు, తహశీల్దార్ అన్నారావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం

నర్సీపట్నం, జూలై 12,ప్రభాతవార్త



వైసిపి ముసుగులో వలంటీర్లను రెచ్చగొట్టి జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర అన్నారు. బుధవారం నర్సీపట్నంలో సూర్యచంద్ర ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ ప్రజల వ్యక్తిగత సమాచారాన్ని వలంటీర్లకి ఇవ్వాల్సిన అవసరం ఏంటి అని, సంక్షేమ పథకాలకి మన వ్యక్తిగత సమాచారం ఏ రకంగా ఉపయోగపడుతుందని ప్రశ్నించారు. మొత్తం మన కుటుంబాలకు సంబంధించిన సమాచారాన్ని రాజ్యాంగబద్ధంగా ఎటువంటి నియంత్రణ, అలాగే ఎటువంటి ప్రభుత్వ అజమాయిషీ లేని వలంటరీ వ్యవస్థకి అందజేస్తే భవిష్యత్తులో ఎదురయ్యే దుష్పరిమాణాలుకు ఎవరు బాధ్యత వహిస్తారన్నారు. ఇదే విషయాన్ని పవన్ కళ్యాణ్ ప్రశ్నిస్తే అతనిపై నిందలు వేసి మాట్లాడటం సబబు కాదన్నారు. ఈ విషయాన్ని వలంటీర్లు గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం టౌన్ అధ్యక్షులు అద్దేపల్లి గణేష్, గొలుగొండ మండల అధ్యక్షులు గండం దొరబాబు, సీనియర్ నాయకులు రేగుబళ్ల శివ, డాక్టర్ నారాయణరావు, లోకవరపు అప్పారావు, లోవ, బోయిన చిరంజీవి, వాసం వెంకటేష్, టౌన్ నాయకులు మారిశెట్టి రాజా, ప్రోగ్రాం కమిటీ మెంబర్ కొత్తకోట రామశేఖర్, నాతవరం మండల అధ్యక్షులు వెలగల వెంకటరమణ, కర్రి సంతోష్ పాల్గొన్నారు.

## మన్యపు ఉరట్లలో ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వారు వైసీపీ నుంచి 200 మంది టిడిపిలో చేరిక

నర్సీపట్నం,జూలై 12, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా నర్సీపట్నం నియోజవర్గం నాతవరం మండలం మన్యపు ఉరట్ల గ్రామంలో మాజీ మంత్రి అయ్యన్న ఆధ్వర్యంలో 150 మంది ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వైసీపీ వాళ్ళు టీడీపీలో చేరారు. అయ్యన్న మాట్లాడుతూ ఈ వైసిపి ప్రభుత్వంపై విరక్తి చెంది మన్యపురట్ల గ్రామంలో ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన మొత్తం కాలనీలోని 200 మంది తెలుగుదేశం పార్టీలో జాయిన్ అవ్వడం జరిగిందని వారందరికీ కృతజ్ఞతలు భవిష్యత్తులో వారు అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తామని అన్నారు. వీరందరూ ఈ సైకో ప్రభుత్వం పోవాలని తెలుగుదేశం పార్టీ రావాలని దానికి మీరందరూ కృషి చేయాలని అన్నారు. మండల పార్టీ ప్రెసిడెంట్ వెంకట రమణ, మాజీ జెడ్పీటీసీ కరక సత్య నారాయణ, ఎంబి పట్నం గ్రామ టి.డి.పి పార్టీ అధ్యక్షుడు కిల్లాడ నూకరాజు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నీలవరం, కొత్తగూడెం చెక్ డ్యామ్‌కు రంధ్రం-పట్టించుకోని అధికార యంత్రాంగం

### ఇంటింటికి నగదు జమా చేసి సొంత నిధులతో జెసిబి సహాయంతో మరమ్మత్తులు చేసుకున్న గ్రామస్తులు

గూడెంకొత్తవీధి, జూలై 12, ప్రభాతవార్త



మండలంలో నీలవరం కొత్తగూడెం గ్రామాల రైతుల సుమారు 300 ఎకరాల పంట పొలాలకు నిరంతరం నీరందించే చెక్‌డ్యామ్‌కు గండిపడి నీరంతా వృధాగా పోతుండడంతో చెక్ డ్యామ్ మరమ్మత్తులు చేయాలని గ్రామస్తులు పలుమార్లు అధికారులకు తెలిపారు. ఎన్ని సార్లు అధికారులకు సంప్రదించిన నిమ్మకు నీరెత్తన్నట్లు వ్యవహరిస్తూ మరమ్మత్తుల నిర్మాణానికి చొరవ చూపకపోవడంతో నిరాశ చెందిన గ్రామస్తులు ఇంటింటికి చందాలు వేసుకుని సొంత నిధులతో గండి పూడ్చుటకు చెయ్యి చెయ్యి కలిపారు. చందాలు వేసుకున్న సొంత నిధులతో జెసిబి సహాయంతో మరమ్మతులకు శ్రీకారం చుట్టారు. 300 ఎకరాల పంట పొలాలకు ఆధారమైన చెక్ డ్యామ్ మరమత్తులకు అధికారులు పట్టించుకోకపోవడంతో అసహనం వ్యక్తం చేస్తూ రైతులు బాధలు అధికారులకు పట్టవా అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగుదేశం ప్రభుత్వ హాయంలో 7 లక్షల రూపాయలకు నిధులతో నిర్మించిన చెక్ డ్యామ్ మరమ్మతులకు గురైతే ప్రస్తుతం పట్టించుకునే నాధుడే లేడా అంటూ తెలుగుదేశం పార్టీ మాజీ మండల అధ్యక్షులు ప్రభుత్వంపై మండిపడ్డారు. ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ప్రజా అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వాలు పనిచేయాలని లేకుంటే రైతులకు తీవ్ర నష్టం జరిగే అవకాశముందని అన్నారు.

## 49వ వార్డులో వున్న సచివాలయంలో జగనన్న సురక్ష

### పాల్గొన్న జి.వి.ఎం.సి.డిప్యూటీ ఫ్లోర్ లీడర్, 49వ వార్డు కార్పొరేటర్ అల్లు శంకర రావు



మాధవధార, జూలై 12, ప్రభాతవార్త

49వ వార్డులో వున్న సచివాలయాలో ప్రారంభించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా 280,285, సచివాలయాల పరిధిలో గల ఏరియా కార్యక్రమాలలో జి.వి.ఎం.సి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ 49వ వార్డు కార్పొరేటర్ అల్లు శంకర రావు పాల్గొన్నారు. వార్డు కార్పొరేటర్ అల్లు శంకరరావు మాట్లాడుతూ జగన్నన సురక్ష కార్యక్రమం 49వ వార్డులో 9న అల్లూరి సీతా రామరాజు నగర్ ఏరియాలో అధికారుల సమక్షంలో అర్హులై పరిష్కార యోగ్యమైనా సమస్యలను సత్వరమే పరిష్కరించే దిశగా ముందుగానే తమ సచివాలయ పరిధిలో గల కన్వీనర్లు, గృహసారధులు, వాలెంటీర్లు ప్రతి ఒక్క బెనిఫిషియర్ ఇంటికి వెళ్ళి వారు అర్హత కలిగి సంక్షేమ పథకాలు పొందలేక పోవడానికి, సంబంధించిన పత్రాలను జగన్న సురక్ష కార్యక్రమం ద్వారా గుర్తించి ఈ రోజు వారికి సంబంధిత వాలెంటీర్ లాగిన్ ద్వారా టోకెన్ యిచ్చి వారిని వార్డులో జరగబోయే జగన్న సరక్ష కార్యక్రమానికి హాజరు పరిచి తద్వారా సమస్యను పరిష్కరించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశామని తెలిపారు. రాష్ట్ర భట్టరాజుల దెవలప్‌మెంట్ డైరక్టర్ ఎన్.రవికూమార్, వ్యవసాయ మార్కెట్ కమిటి డైరక్టర్ ఐ.రవి కూమార్, అడిమిన్ గిరిష్, వెల్ఫేర్ సెక్రటరీ మహేష్, సిటి ప్లానింగ్ సెక్రటరీ స్వామి, సచివాలయ కన్వీనర్ వెంకట రావు, నాయకులు ఎర్నిబాబు, గృహసారధులు, ఆర్.వరలక్ష్మి, ఎస్.సంతోషి, ఎన్.వెంకట లక్ష్మి, కె.ఉషారాణి, బి.గౌరి, ఎం.వెంకట లక్ష్మి, వాలెంటర్లు చైతన్య, ప్రవళిక, తదితరులు పాల్గొన్నారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
గురువారం, 13 జూలై 2023




# పరిశ్రమల్లో స్థానికులకే 75 శాతం ఉద్యోగాలు

విశాఖపట్నం, జూలై 12, ప్రభాతవార్త

రాష్ట్రంలోని అన్ని రకాల పరిశ్రమల్లో 75 శాతం ఉద్యోగాలు స్థానికులకే ఇవ్వాలని రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి సమావేశంలో సీఎం జగన్మోహన్‌రెడ్డి పురరుద్ఘాటించారని రాజ్యసభ సభ్యులు వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. సోషల్ మీడియా వేదికగా బుధవారం ఆయన పలు అంశాలు వెల్లడించారు స్థానిక యువతకు పరిశ్రమల్లో ఉద్యోగాలు కల్పించే లక్ష్యంతో తీసుకున్న ఈ నిర్ణయం ప్రైవేట్ సమా అన్నిరకాల పరిశ్రమల్లో సమర్ధంగా అలము కావలని సీఎం ఆదేశించారు అన్నారు. అలాగే కలెక్టర్లు ఈ అంశాన్ని పర్యవేక్షిస్తూ 6 నెలలకు ఒకసారి నివేదికివ్వాలని ఆయన అదేశించారని, అన్నారు. రూ. 13,295 కోట్ల పెట్టుబడులతో ఏర్పాటు కానున్న వివిధ రకాల పరిశ్రమల్లో 10,181 ఉద్యోగాల కల్పనకు ఎస్ఐపీబీ ఆమోదం తెలిపిందని అన్నారు.

**2వేల గ్రామాల్లో ఆధునిక పద్ధతిలో భూముల రీసర్వే పూర్తి:**

ఆధునిక పద్ధతిలో భూముల రీసర్వే తొలి దశలో 2,000 గ్రామాల్లో రీసర్వే పూర్తియినట్లు విజయసాయిరెడ్డి తెలిపారు. దేశంలోనే ప్రప్రధమంగా ఆ గ్రామాలకు డిజిటల్ రికార్డులు చేసినట్లు తెలిపారు. అక్షాంశ రేఖాంశాలతో సహా రైతుల భూములకు హద్దులు నిర్ధారించి అక్రమ పద్ధతిల్లోమార్చలేని విధంగా డిజిటల్ రికార్డులు తయారు చేసినట్లు చెప్పారు.

**అందరికీ న్యాయం జరిగేలా చూస్తా...**

ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పార్టీ కోసం మిగతా 11లో

## వాల్తేరు డివిజనల్ రైల్వే హాస్పిటల్‌లో మాడ్యులర్ ఆపరేషన్ థియేటర్ కాంప్లెక్స్ ప్రారంభం



జగదాంబ, జూలై 12, ప్రభాతవార్త

విశాఖపట్నంలోని డివిజనల్ రైల్వే హాస్పిటల్‌లో మాడ్యులర్ ఆపరేషన్ థియేటర్ (ఒటి) కాంప్లెక్స్‌ను వాల్తేరు రైల్వే డిఆర్ఎం అనూప్ సత్పతి బుధవారం ప్రారంభించారు. ఈ మాడ్యులర్ ఒటికాంప్లెక్స్ ఏర్పాటు రైల్వేరోగులు, వ్యవస్థాకృత సంఘాలు, సిబ్బంది, సుపత్రిలోని వైద్యుల మిగతా 11లో

# సమస్యల పరిష్కారానికి జగనన్న సురక్ష





గాజువాక, జూలై 12, ప్రభాతవార్త

జీవీఎంసీ 87వ వార్డు పరిధిలో అన్ని సచివాలయాలకు సంభందించి తెలుకుల వీధి గ్రౌండ్‌లో జీవీఎంసీ ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, సీడీఎంఏ అడ్మినిస్ట్రేషన్ కోటేశ్వరరావు, గాజువాక వైసీపీ ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి, జీవీఎంసీ కమిషనర్ శ్రీసాయికాంత్ వర్మ, స్పెషల్ ఆఫీసర్ అక్షాన్‌రెడ్డి, గాజువాక జెడ్సీ సింహాచలం, ఎమ్మార్వో పాల్‌కిరణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గం మెత్తం 6172మంది వివిధ రకాల సర్టిఫికేట్లు కోసం దరఖాస్తు చేయగా అందులో 4348 మందికి సర్టిఫికేట్లు అందజేశామన్నారు. జగనన్న సంక్షేమ పథకాలు అర్హులైన వారికి, లబ్దిదారులకు, ప్రతీ ఇంటికి, ప్రతీ ఒక్కరికీ ఇంటి దగ్గరకే వచ్చేలా చూస్తున్న జగనన్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు తిప్పల వంశీరెడ్డి, పల్లా చినతల్లి, మిగతా 11లో

## జగనన్న పాలన ఓ నూతన అధ్యాయానికి శ్రీకారం అంటున్న మాజీ మంత్రి ముత్తంశెట్టి

విశాఖపట్నం, జూలై 12, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలతో మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో భీమిలి నియోజకవర్గంలో పలు ప్రాంతాల్లో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముత్తంశెట్టి శ్రీనివాసరావు జగనన్న సురక్ష కార్యక్రమం ఉద్దేశ్యం ప్రజలకు వివరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మంచి చేయాలని పాదయాత్రలో ఇచ్చిన మాటకు కట్టుబడి గెలిచాక నవరత్నాలతో పాటు చాలా సంక్షేమ పథకాలు పెట్టి వాటిని ఎలాంటి సంక్షేమ పథకాలు పెట్టి వాటిని ఎలాంటి మధ్య వర్తిత్వం లేకుండా ప్రజలకు నేరుగా అందించి పేదలు కళ్ళలో ఆనందం చూసి పాలనలో నూతన విప్లవానికి మార్పు తీసుకువచ్చిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని అందించిన ఆ పాలనతో ఇంకా సంతృప్తి చెందక నేడు జగనన్న సురక్ష అనే కార్యమ్రంకి రూపకల్పన చేసి అర్హత ఉన్న ఆ ఒక్క శాతం లబ్ధిదారు కూడా పథకాలు అందకుండా ఉండకూడదని ఈ జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా వాలంటీర్లు అధికారులను సచివాలయం సిబ్బంది ని నేరుగా మీ వద్దకే పంపి మీ సమస్యలను గుర్తించి 11 రకాల సర్టిఫికేట్‌లు అందివ్వడం జరుగుతుంది ఇలాంటి మంచి పాలన మీకు మరల అందించాలన్నదే జగనన్న ఆలోచన మీకు తెలుసు గత పాలనకు జగనన్న పాలనకు మద్య ఎంత తేడా ఉందో అని మీకు అన్నం పెట్టే జగనన్న కావాలి గాని సున్నం పెట్టే గత పాలకులు లాంటి వారు కాదు కనుక పేదలు సంతోషంగా బ్రతకాలి అంటే మళ్ళీ మీరంతా అభిమానాన్ని వైసీపీ పార్టీ పై చూపి 2024లో జగనన్నని ముఖ్యమంత్రి చేయాలని



పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆనందపురం మండలం కసుమాం పంచాయితీలో 182మంది లబ్ధిదారులకు పలు రకాల సర్టిఫికేట్లు అవంతి శ్రీనివాసరావు చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు ఆనందపురం మండలం వైసీపీ శ్రేణులు ఆయా పదవుల్లో ఉన్న వారు సచివాలయం కన్వీనర్లు, గృహ సారధులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో పరుగులు పెడుతున్న పారిశ్రామిక అభివృద్ధి

### రాజ్యసభ సభ్యులు వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి



విశాఖపట్నం, జూలై 12, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సారధ్యంలో రాష్ట్రంలో పారిశ్రామిక రంగం అభివృద్ధి దిశగా పరుగులు తీస్తోందని రాజ్యసభ సభ్యులు వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. సోషల్ మీడియా వేదికగా మంగళవారం ఆయన పలు అంశాలు వెల్లడించారు కొప్పర్తి మెగా ఇండస్ట్రియల్ పార్క్ కేంద్రంగా పారిశ్రామిక అభివృద్ధి పరగులు పెడుతోందని అన్నారు. టెక్నోడోం, (టీవీయూనిట్) వర్చువల్ ఇమేజ్ సంస్థలకు శంకుస్థాపన టెక్నోడోం (వాషింగ్ మెషీన్ యూనిట్) ఛానల్ పే సంస్థలతో ఎంఓయూల కొప్పర్తిలో ఆల్ డిక్సన్ నూతన యూనిట్ ప్రారంభం వంటివి రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధికి పరుగులు తీస్తోందనడానికి సాక్ష్యాలని ఆయన అన్నారు.

**సీఎం అధ్యక్షతన స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు సమావేశం**

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అధ్యక్షతన మంగళవారం స్టేట్ మిగతా 11లో

# విశాఖలో సిఐల బదిలీలు

### ఉత్తర్వులు జారీ చేసిన సిపి త్రివిక్రమ వర్మ



(విశాఖ క్రైమ్-ప్రభాతవార్త)

విశాఖ నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఏడుగురు సిఐలను బదిలీ చేస్తూ పోలీసు కమిషనర్ త్రివిక్రమవర్మ బుధవారం ఆదేశాలు జారీచేశారు. నార్త్ ట్రాఫిక్ సర్కిల్‌లో ఉన్న ఎన్.సాయిని కంచరపాలెం లా అండ్ ఆరడ్ట్కుఉ, అక్కడ ఉన్న ఎస్.విజయకుమార్‌ను సిటివిఆర్‌కు, నార్త్‌సబ్ డివిజన్ క్రైమ్‌లో ఉన్న డి.రమేష్‌ను భీమిలి లా అండ్ ఆర్డర్‌కు, అక్కడ ఉన్న కె.లక్ష్మణమూర్తిని రేంజ్ విఆర్‌కు సరెండర్ చేశారు. సిటి విఆర్‌లో ఉన్న డిసిపి-2కు అటాచ్ చేయబడిన జిడి బాబును మల్కాపురం లా అండ్ ఆర్డర్‌కు బదిలీ చేశారు. వెస్ట్ డివిజన్ క్రైమ్‌లో ఉన్న కె.దుర్గాప్రసాద్‌ను సిటి స్పెషల్ బ్రాంచ్-2కు పెందుర్తి లా అండ్ ఆర్డర్‌కు అటాచ్ చేయబడిన జి.అప్పారావునున రేంజ్ విఆర్‌కు సరెండర్‌చేస్తూ సిపి త్రివిక్రమవర్మ ఉత్తర్వులు జారీ చేశారు.

# ఏజెన్సీ ముఖద్వారం చిలకలగెడ్డ వద్ద 'టోల్ ప్లాజా'(గేట్) ఏర్పాటుకు ఐటిడిఏ సన్నాహాలు

**- యుద్ధప్రాతిపదికపై జరుగుతున్న టోల్‌గేట్ పనులు - ముందుగా చిలకలగెడ్డ తర్వాత పాడేరు, లంబసింగి ప్రాంతాల్లో టోల్ గేట్లు ఏర్పాట్లకు చర్యలు - వచ్చే ఆదాయంతో గిరిజన నిరుద్యోగులకు ఉపాధి, పర్యాటక ప్రాంతాల అభివృద్ధి**






# అసాంఘిక శక్తులపై కొరడా

**-27 మందిపై టౌన్ న్యూసెన్స్ కేసులు - మాదక ద్రవ్యాల దుష్పరిణామాలపై అవగాహనా కార్యక్రమాలు - ఎంవి నిబంధనలు ఉల్లంఘించి 2058 మందిపై కేసుల నమోదు**






## శ్రీరంగనాథ స్వామి దేవస్థానం భూమి స్వాధీనం



విశాఖపట్నం, జూలై 12, ప్రభాతవార్త

ఆనందపురం మండలం గుడిలోవ గ్రామంలో వేంచేసియున్న శ్రీ రంగస్వామి దేవస్థానం హక్కు భుక్తంలో యున్న కుసిలివాడ గ్రామంలో యున్న సర్వే నెంబర్ 275/1,2,3లలో మిగతా 11లో

# భయపెడుతున్నారా? భయపడుతున్నారా?

విశాఖపట్నం, జూలై 12, ప్రభాతవార్త

ఎవరి మనుషులు ఏ పార్టీ వారు అన్న సంగతి పక్కన పెడితే వాలంటీర్లు వ్యవస్థ మాత్రం అద్భుతమైన క్రియేషన్ అందులో సందేహం లేదు వాలంటీర్లు గ్రామ సచివాలయాలు ఇవన్నీ కలసి ప్రభుత్వాన్ని ప్రజలకు చేరువ చేసాయన్నాది వాస్తవం గ్రామీణ జనాలు మండల కేంద్రాల చుట్టూ తిరగాల్సిన పని సగానికి సగం తగ్గిపోయింది. ఇప్పుడు ఈ వ్యవస్థను చంపేసే ప్రయత్నం చేస్తోంది. ప్రధాన ప్రతిపక్షం అయిన తెలుగుదేశం అయితే అది నేరుగా చేయకుండా జనసేన భుజం మీద తుపాకి వుంచి కాల్చే ప్రయత్నం చేస్తోంది. గత ప్రభుత్వం హాయంలో జన్మభూమి కమిటీలు అంటూ పెట్టారు. అవి ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకువచ్చాయి. తప్ప మంచి పేరు కాదు ప్రజలు ఈ కమిటీలతో విసిగిపోయారు తెలుగుదేశం పార్టీ ఓటమిలో కొంత శాతం వాటా ఈ జన్మభూమి కమిటీలదే కానీ ఇప్పుడు పరిస్థితి రివర్స్‌లో వుంది. వాలంటీర్లు వ్యవస్థ ప్రజలను ఆకట్టుకుంది చిన్నచిన్న సమస్యలు వుండచ్చో కొంతమంది బ్యాడ్ బాయిస్ వుంటే వుండొచ్చు కానీ అంత మాత్రం చేత వాలంటీర్లు వ్యవస్థ ను పక్కన పెట్టేయాడానికి లేదు ఇప్పుడు ప్రదాన ప్రతిపక్షానికి రెండు సమస్యలు ఒకటి, అదృష్టం బాగుండి తాము అధికారంలోకి వస్తే ఈ వ్యవస్థను ఎలా రద్దు చేయాలా? అన్నది రెండవరి ఈ వ్యవస్థ వల్ల వైకాపాకు ఎన్నికల్లో ప్రయోజనం వుంటుందేమో అన్న భయం రెండోది ఈ రెండు పరిష్కారం కావాలి అంటే ఏదో ఒకటి చేయాలి అదే చేస్తున్నారు. తెలుగుదేశం పార్టీకి కానీ దాని మూలాల్లో దాగిన సామాజిక వర్గానికి కానీ వచ్చిన విద్య ఒక్కటే బురద వేసాం. మీరు కడుక్కోండి అనే విద్య భాగా వచ్చు జగన్‌మీద కావచ్చు జలయజ్ఞం మీద కావుచ్చు లేటెస్ట్‌గా వాలంటీర్లు మీద కావచ్చు అడ్డగోలుగా బురద వేసేయడం సైలంట్ అయిపోవడం తాము ఇంజెక్ట చేయాలనుకున్న విషం జనాల్లోకి పంపేయడం తమకే పాపం తెలియదన్నట్లు ఊరుకోవడం. జనాలకు పనికి వస్తున్న వాలంటీర్ల వ్యవస్థను తాము టార్గెట్ చేస్తే సమస్య అవుతుందని తెలుగుదేశం పార్టీకి తెలుసు. అందుకే ఈ పనిని పవన్ కళ్యాణ్‌కు అప్పగించినట్లు తెలుస్తోంది ఈస్ట్ వెస్ట్ జిల్లాల్లో వైకాపా ను పక్కకు తప్పించే బాద్యత వెళ్లిన ప్రతి చోట రెడ్డి సమాజిక వర్గాన్ని టెర్గెట్ చేసే అసైన్ మెంట్ ఎలా అప్పగించారో అలాగే వలంటీర్ల మీద బురదేసే బాధ్యత కూడా పవన్‌కళ్యాణ్‌కి అప్పటించినట్లు కనిపిస్తోంది దాంతో పాటు దీనిని కొనసాగించే బాధ్యత తెలుగుదేశం పార్టీ అనుకూల మీడియా కూడా తీసుకున్నట్లుంది. జనాల్లోకి ఓ అనుమానం పంపించేసారు మీ సంగతులు అన్నీ వాలంటీర్ల ద్వారా క్రిమినల్స్‌కు చేరిపోతున్నాయి. అనే అనుమానాన్ని పవన్ పంపించారు జనాల మనస్సులో ఓ భయాన్ని నాటాలి, అమాయక జనం భయపడాలి. ఆ విధంగా వాలంటీర్ల వ్యవస్థ వల్ల వైకాపా ఏదో జరుగుతుందని అనేది వుంటే కాస్త న్యూట్రల్ కావాలి. అదే స్కీము. కానీ పవన్ కు అయినా తేదేపాకు అయినా తెలియని సంగతి గమనించని సంగతి ఏమిటంటే ప్రతి యాభై ఇళ్లకు ఓ వలంటీర్ వున్నారు. ఈ వలంటీర్ ఎక్కడి నుంచో వచ్చిన వలంటీర్ కాదు వాళ్ళ ఇళ్ల మద్య వున్నావాళ్లనే ఎంపిక చేసారు. మావయ్యా, బావా.. అన్నా.. అక్కా అనే వాళ్ళే అందువల్ల వీళ్ల గురించి వాళ్లకీ తెలుసు. వాళ్ల గురించి వీళ్లకు తెలుసు అందువల్ల ఈ విషబీజాలు అంత సులువుగా నాటుకోవు. కానీ దీనివల్ల తెలుస్తోంది ఏమిటంటే మిగతా 11లో

## పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన మేయర్



ఆరిలోవ, జూలై 12, ప్రభాతవార్త

జీవీయంసీ 11వ వార్డు పరిధిలోగల గాంధీనగర్, శ్రీహరినగర్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి హాజరయ్యారు. అనంతరం ఆమె చేతులు మీదుగా పూజ కార్యక్రమాలతో బీటీ రోడ్డు, డ్రైన్లులకు శంకుస్థాపన నిర్వహించారు. గాంధీనగర్‌లో బీటీ రోడ్డుగానూ 23 లక్షలు, శ్రీహరినగర్‌లో 30 లక్షల మిగతా 11లో

## 75వ వార్డులో యువగళం పాదయాత్రకు సంఘీభావంగా బైకు ర్యాలీ



గాజువాక, జులై12, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువ నాయకులు నారా లోకేష్ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన యువగళం పాదయాత్ర 2వేల కిలో మీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంలో మిగతా యాత్ర కూడా దిగ్విజయంగా పూర్తి కావాలని కోరుకుంటూ ఆయన యాత్రకు మద్దతుగా 75వ వార్డు కార్పొరేటర్ పులి లక్ష్మీభాయి వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో వార్డులో బైకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె ఆమట్లాడుతూ ప్రజల సమస్యలను తెలుసుకుంటూ భాదితులకు భరోసా ఇస్తూ సాగుతున్న యువగళం పాదయాత్ర 2024లో తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకు వచ్చే దిశగా సాగుతుందని తెలుగుదేశం పార్టీ ప్రతీ కార్యకర్త ఇప్పుడు కాకపోతే యరెప్పుడు అనే నినాదంతో పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రిగా చేసే వరుకు అలుపు లేకుండా కష్టపడాలి అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో విశాఖ పార్లమెంటరీ టీడీపీ ఉపాధ్యక్షులు పులి వెంకటరమణారెడ్డి, నాయకులు గోక్యాడ ముత్యాలు, పెద్దాడ సోమునాయుడు, శ్రీముసిరి శ్రీనివాసరావు, నమ్మి అప్పారావు, దొమ్మేటి పెరుమాళ్, బస అప్పలరెడ్డి, నంబారు పైడయ్య తదితరులు పాల్గొన్నారు.

## రవీంద్ర భారతి పాఠశాల ఆధ్వర్యంలో వరల్డ్ పేపర్ బ్యాగ్ డే

గాజువాక, జులై12, ప్రభాతవార్త



గాజువాక చైతన్యనగర్ నందు ఉన్న రవీంద్ర భారతి స్కూల్ ఆధ్వర్యంలో వరల్డ్ పేపర్ బ్యాగ్ డే ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులంతా పర్యావరణాన్ని రక్షించాలంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ చేశారు. ప్లాస్టిక్ వాడకాన్ని మాని పేపర్ బ్యాగ్‌లను ఉపయోగించాలంటూ ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వెంకటేశ్, జగదీష్, జీఎం రమ్య, ఏజీఎం వంశీ, డీజీఎం మాధవి పాత్రో, సుధలత, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సెంట్రల్ స్టోర్సు కాంట్రాక్టు కార్మికుల సమావేశం



గాజువాక, జులై12, ప్రభాతవార్త

స్టీల్ వైఎస్ఆర్ టీయూసీ ఆధ్వర్యంలో సెంట్రల్ స్టోర్సు కాంట్రాక్టు కార్మికుల సమావేశంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి వై.మస్తానప్ప మాట్లాడుతూ ఎన్నో పోరాటాలుతో సాధించుకున్న ఎస్ఎంఏ, ఏఎస్ఎంఏ, ఐఆర్ 2400 రుపాయలు 2008 సంవత్సరం నుండి ఇప్పటి వరుకు ఇస్తున్న స్పెషల్ ఎలవెన్సులు ఈ 2400 రూపాయలపై ఈఎస్ఐ, పీఎఫ్ డబ్బులు కట్టాలని కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వడంతో వెంటనే ఎస్ఎంఏ, ఏఎస్ఎంఏ, ఐఆర్‌ను ఆపేయడం దుర్మార్గం అని అన్నారు. కాంట్రాక్టు కార్మికులకు చెందిన ఎస్ఎంఏ, ఏఎస్ఎంఏ, ఐఆర్ తొలగించిన నోటీసు పే బోనస్ వెంటనే పునరుద్దించాలని అన్నారు. రేపు జరిగే ఈడీ వర్కు బిల్డింగ్ ముట్టడికి కాంట్రాక్టు కార్మికులందరూ జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మార్టుపూడి పరదేశి, పిట్టారెడ్డి, బోరా శశిభూషణ్‌రావు, బీవీ రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం

గాజువాక, జులై12, ప్రభాతవార్త



లోకేష్‌బాబు పాదయాత్రతో రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం వస్తుందని సీబీఎన్ మిత్రమండలి అధ్యక్షులు పాండ్రంగి జయరాజ్ నాయుడు పేర్కొన్నారు. బుధవారం గాజువాకలో జరిగిన సీబీఎన్ మిత్రమండలి సమావేశంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు ప్రజా సమస్యలు తెలుసుకోవడం కోసం చేస్తున్న పాదయాత్ర 2వేల కిలోమీటర్లు పూర్తయిన సందర్భంగా సీబీఎన్ మిత్రమండలి కార్యాలయంలో జరిగిన సమావేశంలో జయరాజ్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ప్రయోజనాల కోసం వాళ్ల సమస్యలు తెలుసుకొనుటకు జగన్మోహన్‌రెడ్డి పరిపాలన ప్రజల జీవన విధానం చిన్న భిన్నం అయిందని ప్రజలే చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రానున్న రోజుల్లో ప్రజలు టీడీపీకే పట్టం కట్టనున్నారన్నారు. కార్యక్రమంలో అండిబోయిన గురుమూర్తి, దేవులపల్లి సీతారాం, నెల్లి శ్రీనివాస్, ధనరాజ్, కర్రి ఈశ్వరరావు, పసుపులేటి శ్రీనివాస్, పూడి శాంతి అధిక సంఖ్యలో కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## వాలంటీర్లను రెచ్చగొట్టి వీధుల్లోకి లాగుతున్న వైసీపీ




చోడవరం, జూలై 12, ప్రభాతవార్త

వైసీపీ ప్రభుత్వం తీసుకువచ్చిన వాలంటీర్ వ్యవస్థ పనితీరుపై అందులో వున్న లోటుపాట్లపై స్పందించిన జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ పట్ల వైసీపీ రెచ్చగొట్టే విధంగా వాలంటీర్లను వీధుల్లోకి తీసుకువచ్చి కల్యాణపై అనుచిత వ్యాఖ్యల్ని చేయించడాన్ని చోడవరం నియోజకవర్గం జనసేన ఇన్‌చార్జి పీవీఎస్ఎన్‌రాజు ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. ప్రజల వ్యక్తిగత సమాచారాన్ని వాలంటీర్లకు ఇవ్వాల్సిన అవసరం ఏమిటని సంక్షేమ పథకాలకు మన వ్యక్తిగత సమాచారం ఏ రకంగా ఉపయోగపడుతుందని ప్రశ్నించారు. మొత్తం మన కుటుంబాలకు సంబంధించిన సమాచారాన్ని రాజ్యాంగ బద్ధంగా ఎటువంటి నియంత్రణ అలాగే ఎటువంటి ప్రభుత్వ అజమాయిషీ లేని వాలంటీర్ వ్యవస్థకు అడజేస్తే భవిష్యత్‌లో ఎదురయ్యే దుష్పరిణామాలకు ఎవరు బాధ్యత వహిస్తారని ఈ వాలంటీర్ వ్యవస్థని ప్రభుత్వం తయారుచేసే కొన్ని లక్షల మంది యువకులను శాశ్వతంగా నిరుద్యోగులుగా మార్చి కేవలం వారికి అయిదు వేలరూపాయలు ఇస్తూ పార్టీ స్వప్రయోజనాలకు వాడుకుంటున్న వైసీపీ పార్టీ దీనిపై సమాధానం చెప్పి తీరాలని డిమాండ్ చేశారు. సంక్షేమ పథకాలకు ఉపయోగపడతారని ముసుగులో ఈ వ్యవస్థను సృష్టించి దీన్ని వారి రాజకీయ ప్రయోజనాలకు అనుకూలంగా తిప్పిడి ఎవరు మన ఓటర్లు ఎవరు ఇతర పార్టీ ఓటర్లు అని గుర్తించి ఇతర పార్టీలకు సంబంధించిన ఓటర్లను సామాజికపరంగా ఇబ్బందులపాలు చేస్తూ వారికి సంక్షేమ పథకాలను ఆపేస్తూ వైసీపీ నాయకులు వారిని బెదిరిస్తూ వస్తున్నారు. అలాగే వారి యొక్క వ్యక్తుల వైసీపీ కార్యక్రమాల్లో ప్రజలను తరలించడానికి వాడుకోవడం చాలా దుర్మార్గం. ఈ సందర్భంగా వాలంటీర్ సోదరిమణులకు జనసేన పార్టీ తరఫున మేము తెలియజేయునది ఏమనగా మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మీలో అర్హత కలిగిన ప్రతి ఒక్క వ్యక్తికి స్వయం ఉపాధి కాని లేదా ఇతర రంగాలలో ఉపాధి కల్పించే విధంగా పూర్తిస్థాయిలో అమలు చేస్తామని తెలియజేస్తూ కేవలం నామమాత్రమైన ఈ జీతానికి మీ అమూల్యమైన జీవితాన్ని వదువను నాశనం చేసుకోవద్దని కోరుతున్నామన్నారు. అలాగే ప్రస్తుత రాజకీయాల్లో పవన్ కళ్యాణ్ నీతి నిజాయితీలతో యువతకు సంబంధించి ఏదో చేయాలని తపనతో రాజకీయాల్లో వున్నారు. కాని జగన్ రాజకీయాల్లో అడుగుపెట్టకుని అక్రమంగా లక్షల కోట్లు పెంచుకోవడం కోసం లేదన్న విషయాన్ని వాలంటీర్లు తెలుసుకోని పవన్ కళ్యాణ్ మాట్లాడిన మాటల్ని పూర్తిగా అర్థం చేసుకుని వారు కూడా వచ్చే ఎన్నికల్లో జనసేన పార్టీకి పూర్తి మద్దతు ఇస్తే మీ జీవితాల్లో మార్పు తెచ్చే బాధ్యతను జనసేన పార్టీ తీసుకుంటుందని రాజు తెలియజేశారు.

## యు.చీడిపాలెం 'ఆశ్రమ'లో విద్యార్థులకు వైద్యపరీక్షలు


కొయ్యూరు, జూలై 12, ప్రభాతవార్త



మండలంలోని మారుమూల యు.చీడిపాలెం గిరిజనసంక్షేమ ఆశ్రమపాఠశాల విద్యార్థులకు బుధవారం హిమోగ్లోబిన్, మలేరియాపరీక్షలు నిర్వహించారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యాధికారి ఆదేశాలమేరకు వైద్యసిబ్బంది ఆశ్రమ పాఠశాలలోని 130మంది విద్యార్థులకు కూడా ప్రధానోపాధ్యాయుడు మిరియాల రాజుబాబు సమక్షంలో ఈ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మంచి ఆహారపు అలవాట్లతోనే ఆరోగ్యంగా ఉంటామని తెలిపారు. పౌష్టికాహారాన్ని, ముఖ్యంగా ఆకుకూరలను తీసుకోవడం వలన రక్తంలో హిమోగ్లోబిన్ శాతం పెరుగుతుందని సూచించారు. ముఖ్యంగా మలేరియా వల్ల అప్రమత్తంగా ఉండాలని, మలేరియావ్యాప్తికి కారణమైన దోమలను నివారించడానికి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు వైద్యసిబ్బంది, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామవాలంటీర్ల భర్తీకై ఇంటర్వ్యూలు

కొయ్యూరు, జులై12, ప్రభాతవార్త



మండలంలోని వివిధ గ్రామసచివాలయపరిధిలోగల ఏడు గ్రామవాలంటీర్ల భర్తీకిగాను బుధవారం మండలపరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ లాలంసీతయ్య ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఏడుఖాళీలకుగాను 11మంది దరఖాస్తుచేసుకోగా 10మంది ఇంటర్వ్యూకు హాజరవగా, ఒకరు గైర్హాజరైనట్లు ఎంపిడిఓ లాలంసీతయ్య వివరించారు. కార్యక్రమంలో పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

## 'పవన్' వ్యాఖ్యల్లో వాస్తవం కనండి, వక్రీకరించకండి


### ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి ఆరోపణలపై జనసేన నేతల సెటైర్



కొయ్యూరు, జూలై 12, ప్రభాతవార్త

జనసేన అధినేత పవన్ కళ్యాణ వ్యాఖ్యల్లో వాస్తవాన్ని గ్రహించాలి తప్పా, రాజకీయ ప్రయోజనం కోసం వక్రీకరించవద్దంటూ పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మిని ఉద్ధేశించి మండల జనసేననేతలు సెటైర్ వేశారు. బుధవారం మండల జనసేననేతలు సాగినబుజ్జిబాబు, గూడెం లక్ష్మణ్, జుర్రాసూర్యప్రకాష్, గోకిరిశ్రీను, వాసంసాయి, సిహెచ్.సిద్ధూ, పుర్రారాజేష్, ఈరోజు బుజ్జిబాబు, నత్తూరు శ్రీనుబాబు తదితరులు విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో పౌరుల వ్యక్తిగతడేటా దుర్వినియోగమవుందని, అందుకే ఆంధ్రప్రదేశ్‌లో హ్యూమన్ ట్రాఫికింగ్ హెచ్చు మీరుతుందంటూ భారతఅత్యున్నత నేరపరిశోధనాసంస్థ హెచ్చరించిన నేపధ్యంలోనే పవన్‌కళ్యాణ్ ఈ విషయమై వ్యాఖ్యానించారని, వాలంటీర్లు సేకరించిన పౌరులవ్యక్తిగత డేటా ప్రభుత్వానికి చేరేముందే థర్డ్‌పార్టీ ఆ డేటాను కొట్టేసి దుర్వినియోగం చేస్తుందనేదే పవన్ అభిప్రాయంతప్పా, పవన్ ఎక్కడా వాలంటీర్లను కించపర్చలేదన్నారు. దీనిని కొన్నిమీడియాఛానల్స్ వక్రీకరించి చెబితే కనీసవిశ్లేషణ చేసుకోలేని పాడేరు ఎమ్మెల్యేభాగ్యలక్ష్మి తమనేత పవన్‌కళ్యాణ్‌పై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. అంత స్పందించేగుణమున్న గిరిజన ప్రజాప్రతినిధులు అసెంబ్లీలో బోయవాల్మీకిలను ఎస్టీజాబితాలో చేర్చుతూ తీర్మానంచేసినప్పుడె ఎందుకు వ్యతిరేకించలేదన్నారు. గిరిజనడేటా వక్రీకరించబడుతుందని అడిగితే ఎదురుదాడిచేయడం వైసిపినేతలకు ఇదేమి కొత్తకాదన్నారు. వారాహియాత్ర ప్రారంభమైననాటినుండి వైసిపినేతలకు కంటిమీదకునుకులేదని, యాత్రపై అసత్యప్రచారాలు చేస్తూనే ఉన్నారన్నారు. వారాహియాత్రకు వస్తున్న ప్రజాదరణచూసి ఓర్వలేక ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి అభద్రతాభావంతో ఉన్నమాట గిరిజనులకందరికి తెలుసునన్నారు. పవన్ వాఖ్యల్లో ఆంతర్యం తెలిసినవాళ్లు ఆలోచనలో పడ్డారని, తప్పుచేసినవాళ్లు వణికిపోతున్నారన్నారు. వైసిపికార్యకర్తలవంటివారు మాత్రం రోడ్లపైకివచ్చి ఆందోళనలు చేస్తున్నారన్నారు. పవన్ సమావేశాలను ప్రచారంచేయని మీడియా, అతను అన్నదానిని వక్రీకరించిమాత్రం పదిసార్లు చూపిస్తున్నారన్నారు. మొత్తంమీద జనసేనను ప్రచారం చేస్తున్నందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని ఎద్దేవాచేసారు.

## చీడిపాలెం సచివాలయంలో 'గడప గడపకు మనప్రభుత్వం'



### ఇంటింటికి వెళ్లిన పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, వైసిపి నేతలు

కొయ్యూరు, జూలై12, ప్రభాతవార్త

బుధవారం మండలంలోని చీడిపాలెం గ్రామ సచివాలయపరిధిలోని కాకరపాడు, ఐటిడిఎకోలని, శింగవరం గ్రామాల్లో గడపగడపకూ మనప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిధిగా పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, సచివాలయ సిబ్బంది, గ్రామవాలంటీర్లతో కలిసి ఇంటింటికి వెళ్లిప్రజాసమస్యలను అడిగితెలుసుకున్నారు. అంతేగాక వైసిపిప్రభుత్వం అధికారంలోనికి వచ్చాక సిఎం జగన్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమపథకాలను ప్రజలకు వివరించారు. ఒక్కో కుటుంబానికి ఏఏ పథకాల ద్వారా ఎంతెంత లబ్ధి చేకూరిందో? గణాంకాలతో సహా వివరించారు. ప్రజాశ్రేయస్సుకోసం పరితపించే ప్రభుత్వం వైసిపిప్రభుత్వమన్నారు. ఇంతపెద్దఎత్తున సంక్షేమ పథకాలు అమలుచేస్తున్న మరోప్రభుత్వం దేశంలోలేదన్నారు. దేశంలో ఎన్నో రాష్ట్రప్రభుత్వాలు రాష్ట్రంలోని పాలనను ఆదర్శంగా తీసుకుంటున్నాయన్నారు. కార్యక్రమంలో ఎంపిపి బడుగురమేష్, జెడ్పీటిసి వారా నూకరాజు, స్థానికసర్పంచ్ నత్తూరుసోమన్నదొర, ఎంపిటిసి పిల్లాభవాని, వైసిపి మండలాధ్యక్షుడు జల్లిబాబులు, మండలకన్వీనర్ బండిసుధాకర్, చింతపల్లి ఎఎంసిచైర్మన్ జైతిరాజులమ్మ, బిసిరాష్ట్రడైరెక్టర్ గాడినాగమణి, నేతలు సావిత్రి, పాటిచంద్రశేఖర్, బల్లాప్రసాద్, పి.మహేష్, తిరుపతి తదితరులు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## నిరాధార ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోం

### 'ఉనికి' కోల్పోతామన్నభయంలో 'అజ్ఞాన' విపక్షాలు

### ఎం.మాకవరం 'జగనన్న సురక్ష'లో పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి




కొయ్యూరు, జూలై12, ప్రభాతవార్త

సంక్షేమ, అభివృద్ధి పథకాలతో వైసిపి రోజురోజుకూ ప్రజలకు మరింత చేరువవుతుంటే ఓర్వలేక ఉనికికోల్పోతామన్న భయంతో అజ్ఞానులైన టిడిపి, జనసేననేతలు ప్రభుత్వంపైనా, వాలంటీర్ వ్యవస్థపైనా నిరాధార ఆరోపణలుచేస్తున్నారని, ఇకపై చూస్తూ ఊరుకోమని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి హెచ్చరించారు. బుధవారం మండలంలోని ఎం.మాకవరం గ్రామ సచివాలయపరిధిలో జగనన్నసురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా 1090 మందికి టోకెన్లు అందించగా, 568 వివిధరకాల దృవపత్రాలు అందించారు. ఈ సంధర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మాట్లాడుతూ స్థానిక సర్పంచ్ కోడాచినతల్లి లేవనెత్తిన స్థానిక సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానన్నారు. లుబ్బర్తి జలాశయ ఆక్రమణలు తొలగించే ప్రక్రియ ప్రారంభమవుతుందని, ఎం,మాకవరం పాఠశాల అదనంగా సిఆర్‌టిని నియమిస్తామన్నారు. జగన్ పాలనను రాష్ట్రప్రజలు మెచ్చుకుంటుంటే టిడిపి, జనసేననేతలకు ఏంచేయాలో మింగుడుపడటంలేదన్నారు. అభివృద్ధి ఏదో, సంక్షేమం అంటే ఏమిటో తెలియని అజ్ఞానులు టిడిపి,వైసిపినేతలని ఆమె దుయ్యబట్టారు. రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని చూడలేని గుడ్డివారని, సంక్షేమాన్ని వినలేని చెవిటివారని విపక్షాలను విమర్శించారు. సంక్షేమం కూడా అభివృద్ధేనని, సంక్షేమపథకాలు అందుకున్న ప్రతీకుటుంబం ఆర్థికంగా రోజురోజుకూ అభివృద్ధిచెందుతుండటం విపక్షాలకు కనబడలేదా? అని ప్రశ్నించారు. ఇప్పటికే నవరత్నాలుపేరిట సంక్షేమపథకాలను అమలుచేస్తున్న సిఎంజగన్, గడపగడపకు మనప్రభుత్వం, జగనన్నసురక్ష కార్యక్రమాలతో ప్రజలతో మరింతమమేకమయ్యారన్నారు. నాడు నేడు పేరుతో జరుగుతున్న పనులు అభివృద్ధికాదా?అన్నారు. పద్నాలుగేళ్లు పాలించిన చంద్రబాబు రాష్ట్రానికి ఏమీచేయలేకపోయారని, పార్టీపెట్టి తొమ్మిదేళ్లయినా పవన్ అధికారంలోనికి రాలేకపోయారన్నారు. ఇటువంటివారు వైసిపిని విమర్శించడమేమిటన్నారు. వాలంటీర్ వ్యవస్థ సృష్టికర్త సిఎంజగన్‌ననీ, వాలంటీర్లను గుర్తించింది సిఎంజగన్‌అనీ ఎమ్మెల్యే అన్నారు. రాష్ట్రంలో ఉన్న వాలంటీర్ వ్యవస్థను దేశమంతా ఆదర్శంగా తీసుకుంటుందన్నారు. అంతకుముందు ఎంపిపి బడుగురమేష్ ప్రసంగిస్తూ బురదజల్లడమే విపక్షాలపని అనీ, అధికారంలోనికి వస్తే ప్రస్తుత సంక్షేమపథకాలను ఆపేస్తామని విపక్షనేతలు చెప్పగలరా? అని ప్రశ్నించారు. 600 హామీలిచ్చిన చంద్రబాబు ఏఒక్కటీ అమలుచేయలేదన్నారు. జెడ్పీటిసి వారా నూకరాజు మాట్లాడుతూ పవన్‌కళ్యాణ్ సినిమాల్లో చేసిన డ్యాన్సులు, ఫైటింగులు జనాలపై చేయడం మానాలని, లేదంటే జనంగుణపాఠం చెబుతారన్నారు. రేసుగుర్రంలాంటి జగన్‌తో ముసిలిగుర్రం చంద్రబాబు పరిగెట్టగలరా? అని ఎద్దేవాచేశారు. ఎఎంసి చైర్మన్ రాజులమ్మ మాట్లాడుతూ వైసిపిప్రభుత్వ ఫలాలను పొందిన కొంతమంది వైసిపినే విమర్శిస్తున్నారన్నారు. ఎన్నికలొస్తున్నాయని, గ్రామాల్లోనివచ్చే పచ్చదొంగలను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ఇంకా కార్యక్రమంలో పలువురు ప్రసంగించారు. కార్యక్రమంలో వైసిపి మండలాధ్యక్షుడు జల్లిబాబులు, ఇఒపిఆర్డీ ఆర్‌పినాయుడు, రాష్ట్రబిసిడైరెక్టర్ నాగమణి, మండలకన్వీనర్ బండిసుధాకర్, సర్పంచ్‌లు సెగ్గెరమాదేవి, కోడచినతల్లి, నత్తూరు సోమన్నదొర, ఎంపిటిసి పొడుగురత్నం, నేతలు గజ్జయదొర, వనంబాబు, పాటిచంద్రశేఖర్, దూపంశ్రీను, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు. మండలంలోని అంతాడగ్రామ సచివాలయంలో బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించగా ఇందులో సర్పంచ్ సుర్లచంద్రరావు, డౌనూరుఎంపిటిసి బిడిజన అప్పారావు, ఎస్టీసెల్ మండలాధ్యక్షుడు రీమెల గంగాధర్ పాల్గొని సురక్ష ప్రయోజనాన్ని ప్రజలకు వివరించారు.



## ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పనకే పాడేరులో రోడ్డు విస్తరణ

### పాడేరు పట్టణాన్ని సుందరీకరణ, రోడ్డు విస్తరణకు రూ 57 కోట్లతో పనులు: పెదకిల్తారి,పెదగరువు వద్ద టోల్‌గేట్లు ఏర్పాటు చేస్తాం: పాడేరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్



పాడేరు, జూలై 12,ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరు పట్టణాన్ని సుందరంగా తీర్చి దిద్ది ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడానికి ప్రధాన రహదారిని విస్తరణ చేయడం జరిగిందని పాడేరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ వెల్లడించారు. మంగళవారం రాత్రి పాడేరు పట్టణ ప్రధాన రహదారిలో అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా పిఒ అభిషేక్ విలేకరులతో మాట్లాడుతూ ప్రయాణికులకు నడక దారి పార్కింగ్ సౌకర్యాలు ఏర్పాటు చేయడమే రోడ్డు ఆక్రమణల తొలగింపు ప్రధాన ఉద్దేశ్యమని పిఒ స్పష్టం చేసారు. ఉపాధి హామీ పథకంలో రూ/- 57 కోట్లతో రోడ్డు విస్తరణ పనులు చేస్తామని పిఒ వెల్లడించారు. ప్రధాన రహదారికి ఇరువైపులా మట్టి రోడ్డులో టైల్స్ వేసి ఆధునీకరిస్తామని పిఒ తెలిపారు. పట్టణ ప్రధాన రహదారిలో వర్షం నీరు నిల్వ లేకుండా రోడ్డు నిర్మాణం చేస్తామన్నారు. ఆర్‌అండ్‌బి, విద్యుత్ శాఖ అధికారులతో కలిసి పరిశీలిస్తున్నామన్నారు. ఉపాధి హామీ పథకంలో మెటీరియల్ కాంపోనెంట్ కింద రోడ్డు విస్తరణ చేస్తున్నామని పిఒ అభిషేక్ తెలిపారు. దుకాణ యజమానులకు,ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఆధునీకరణ పనులు చేస్తామని పిఒ స్పష్టం చేసారు. రోడ్డులో నడిచి వెళ్లే వారికి ఎటువంటి ఇబ్బందులు ఉండకూడదన్నారు. రోడ్డు మధ్యలో డివైడర్ ఏర్పాటు చేయడానికి రోడ్డు ఇంకా వెడల్పుగా ఉండాలన్నారు. జాతీయ రహదారి ఎక్కడా ఊరు మధ్యలో నుండి వెళ్లదన్నారు. హుకుంపేట, అరకువేలీ, పాడేరుకు బైపాస్ రోడ్డు వేస్తామన్నారు. జిల్లా కేంద్రంలో ఉన్న దుకాణదారులకు సౌకర్యవంతంగా ఉండేలా రోడ్డు విస్తరణ చేస్తామన్నారు. జిల్లా కేంద్రంలో జాతీయ రహదారి వెళ్లదన్నారు. జి.మాడుగుల మండలం పెదకిల్తారి, హుకుంపేట మండలం పెదగరువు వద్ద టోల్ గేట్లు నిర్మిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌అండ్‌బి పాడేరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బాలసుందరబాబు, ట్రాన్స్‌కో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌ఈసీఎస్ పాలిటెక్నిక్ కళాశాలల ప్రతిభ

కశింకోట, జూలై 12, ప్రభాతవార్త



స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ వారు మే/జూన్ నెలలో నిర్వహించిన సెమిస్టర్ పరీక్షలలో స్థానిక రాజీవ్ గాంధీ ఆర్.ఈ.సీ.ఎస్‌పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించారని కళాశాల ప్రిన్సిపల్ శివ తెలియజేశారు. మెదటి సంవత్సరంలో ఎలాక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ బ్రాంచి లో పి.తులసి 95.8% మార్కులతో మొదటి స్థానంలో, ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ బ్రాంజిలో కే.మురళి 90.6% మార్కులతో మొదటి స్థానంలో, మెకానికల్ ఇంజనీరింగ్ బ్రాంచి లో జి.యోగి నాగేంద్ర 85.8% మార్కులతో మొదటి స్థానంలో, సివిల్ ఇంజనీరింగ్ బ్రాంచి లో టి.రోహిత్ 85.1% మార్కులతో మొదటి స్థానంలో నిలిచారు. అలాగే 4వ సెమిస్టర్ లో ఎలక్ట్రానిక్స్(ఈ.సీ.ఈ) బ్రాంచ్ నుండి బి.వందన 95.9%, ఎల క్ట్రానిక్స్(ఈఈఈ) బ్రాంచ్ నుండి డి.హేమంత్ 93.9% సివిల్ బ్రాంచ్ నుంచి టీ.కావ్య 91.8% సివిల్ బ్రాంచ్ నుంచి ఎస్.మోహన్ 87.6% మార్కులతో మొదటి స్థానంలో నిలిచారు. 5వ సెమిస్టర్‌లో ఎలాక్ట్రానిక్స్(ఈ.సీ.ఈ)లో బ్రాంచ్ నుంచి ఎం.నాగతేజశ్వరి 95.7%, ఎలాక్ట్రానిక్స్ (ఈ.ఈ.ఈ) బ్రాంచ్ నుండి ఎం.ఝాన్సీ 93.9%, మెకానికల్ బ్రాంచ్ నుండి శ్రీదేవి అర్జున్ 92.7%, సివిల్ బ్రాంచ్ నుండి పీ.రమ్య నాగేశ్వరి 88.5% మార్కులతో మొదటి స్థానంలో నిలిచారు. అలాగే టెక్నికల్ ఎడ్యుకేషన్ వారు నిర్వహించిన ఈసెట్ పరిక్షలలో మెకానికల్ బ్రాంచ్‌లో ఎస్ హరిష్ (49) ర్యాంక్ ,పి.సాయికుమార్ (72) ర్యాంక్ ఎలాక్ట్రానిక్స్ బ్రాంచిలో ఎం.శ్రీనివాస్ (137) ర్యాంక్ ఎలక్ట్రానిక్స్ బ్రాంచ్ లో జి.సందీప్ (141) ర్యాంకులు సాధించారు. కళాశాల ప్రిన్సిపల్ కే.శివ ప్రతిభ చూపించిన విద్యార్థులకు అభినందించి షీల్డ్ లను అందజేశారు. క్రార్యక్రమంలో విభాగాధిపతులు గణేష్, రమనకుమార్ శివరాం మరియు పాలిటెక్నిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## జగనన్న సురక్షతో మరిన్ని ఉచిత సేవలు



గొలుగొండ జూలై 12, ప్రభాతవార్త

పాలనను ప్రజలకు మరిత సేరువ చేసేందుకే జగనన్న సురక్ష కార్యక్రమం మఖ్యమంత్రి వైస్ జగన్‌మెహనరెడ్డి ప్రవేశపెట్టారని మార్కెట్ కమిటీ చైర్మెన్ చిటికెల బాస్కరనాయుడు అన్నారు. లింగంపేట, గుండుపాలలో సర్పంచ్‌లు తోకల సంతోష్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ ప్రజల ముగిట పరిపాలనే ప్రభుత్వ లక్ష్యంగా చెప్పారు. కుటుంబ అవసారాలకు అనువైన పత్రాల కోసం కార్యాలయాల చుట్ట ప్రదక్షనలు చేయాల్సి వచ్చేదన్నారు. నేడు అలా కాకుండా నేరుగా ఇంటికే అధికారులు వచ్చి సర్వే నిర్వహించి అవసరమైన పత్రాలు తయారు చేసి మరలా ఇంటికే చేరవేస్తున్నారని తెలిపారు. సంక్షేమ పథకాల్లో బేదాలు లేకుండా అర్హత ఉంటే పథకాలు పోందేలా ప్రభుత్వం చూస్తుదన్నారు. ప్రజలు గమనించి ప్రభుత్వం అందిచే సంక్షేమం, అబివృద్ధి గుర్తించి ప్రభుత్వానికి మద్దత్తుగా నిలవాలని కోరారు. ఉచితంగా 11రకాలైన సేవలు అందిస్తున్నారని ఇటువటంటి సేవలు గత ప్రభుత్వం ఏన్నడు చేయలేదన్నారు. అనతరం గుర్తించిన అవసరాలకు అనువైన పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గజ్జలపు మణికుమారి, పార్టీ అధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ, జిల్లా ఎస్‌సిసెల్ అధ్యక్షురాలు లోచుల సుజాత, వైస్ ఎంపిపి సుర్ల అదినారాయణ, ఎంపిడిఓ తాహాశీల్దార్ జి అనందరావు, ఇఓపిఆర్‌డి రఘురాం, సచివాలయ, కార్యదర్సి అప్పారావు, పరవాడ కఫిలేశ్వరరావు, ఎంపిటీసి గొంతిన మహలక్ష్మీ, సిబ్బంది, సచివాలయం సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, ప్రజలు పాల్గోన్నారు.

## 15న చింతూరులో పోలవరం గ్రామసభ

చింతూరు జూలై12 ప్రభాతవార్త

ఈనెల 15 చింతూరులో పోలవరం గ్రామ సభ నిర్వహిస్తున్నట్టు తహాశీల్దార్ చింతూరు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటర్ రాజమండ్రి ఆదేశాల మేరకు ప్రయారిటి హ్యాబిటేషన్ నందుగల చింతూరులో సంతపాక గ్రౌండ్‌లో గ్రామ సభ నిర్వహించి నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ కాలని నిర్మాణం, నిర్వాసితులతో చర్చించనున్నట్టు తెలిపారు.

## స్పందనలో సమస్యలు పరిష్కరించాలని 53 అర్జీలు



చింతూరు జూలై 12 ప్రభాతవార్త

చింతూరు ఐటిడిఏలో బుధవారం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సూరజ్‌గనోరే ఆధ్వర్యంలో నిర్వహించిన స్పందన కార్యక్రమములో తమ సమస్యలు పరిష్కరించాలని ప్రజలు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారికి విన్నవించారు. వాటిలో భూసమస్యపై 2, ఆర్‌అండ్‌ఆర్ గురించి 13, జీవనోపాధి గురించి 4, అడ్మిషన్లు ఇప్పించాలని 7, ఆర్థిక సహాయం అందించాలని 2, ఆర్వోయఫ్ఆర్ 3, ఇతరులు 22 మొత్తం 53 అర్జీలు స్వీకరించిన పివో సకాలంలో వాటిని పర్కిరించటానికి తగు చర్యలు తీసుకోవాలని యూనిట్ అధికారులను ఆదేశించారు.

## ప్రజల వద్దకు వెళ్ళి ధ్రువపత్రాలు ఇచ్చే కార్యక్రమమే జగనన్న సురక్ష


### ఎంపిపి గోము వెంకటలక్ష్మి



రాజవొమ్మంగి, జూలై 12, ప్రభాతవార్త

ప్రజలు సమస్యలు పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరుగకుండా ఏవిధమైన ఫీజు లేకుండా అర్జీ చేసుకున్న వాటి ధ్రువపత్రాలను వారి వద్దకే వెళ్ళి ఇవ్వడమే జగన్నన సురక్ష కార్యక్రమ లక్ష్యమని యంపిపి గోము వెంకటలక్ష్మి అన్నారు. బుధవారం రాజవొమ్మంగి. 2 సచివాలయం వద్ద యంపిడిఓ యల్ యాదగిరేశ్వరరావు ఆద్వర్యంలో సర్పంచ్ గొల్లపూడి రమణి అద్యక్షతన జగన్నన సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా 595 అర్జీలకు 61 ధ్రువపత్రాలను యంపిపి, సర్పంచ్, అధికారులు పంపిణీ చేసారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ గొల్లపూడి రమణి, యంపిపి గోము వెంకటలక్ష్మి, యంపిడిఓ యల్. యాదగిరేశ్వరరావు, ప్రత్యేకాధికారిణి యల్.దేవమణి, డిప్యూటీ తహాశీల్దారు అల్లి సత్యనారామణ, ఏఓ రమేష్‌నాయుడు, వైసిపి జిల్లా కార్యదర్శి దాట్ల వెంకటేష్‌రాజు, చీడిపల్లి అప్పారావు, నాగులపల్లి కుశరాజు, కనిగిరి వీరబాబు, బొడ్డు వెంకటరమణ, పంచాయతీ కార్యదర్శి మల్లేశ్వరరావు. విఆర్వో గొర్లె సూర్యాకాంతం, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు, గృహసారధులు పాల్గొన్నారు.

### జగన్నన సురక్షలో సేవలను వినియోగించుకోవాలి : మండల వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ



జగన్నన సురక్ష కార్యక్రమంలో 11 రకాల ప్రభుత్వ ఉచిత సేవలను ప్రతీ ఒక్కరూ వినియోగించుకోవాలని మండల వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ అన్నారు. బుధవారం వాతంగి సచివాలయం వద్ద మండల తహాశీల్దారు వై.వి. సుబ్రమణ్యాచారి ఆద్వర్యంలో సర్పంచ్ భీమిరెడ్డి సుబ్బలక్ష్మి అద్యక్షతన జగన్నన సురక్ష కార్యక్రమం జరిగింది. అర్హులకు ప్రభుత్వ పథకం అందలేదనే సమస్య రాకూడదని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి జగన్నన సురక్ష కార్యక్రమాన్ని ప్రారంబించారని మండల సచివాలయ కన్వీనర్ కొంగర మురళీకృష్ణ అన్నారు. ఈకార్యక్రమంలో జెడ్‌పిటిసి వడుగుల జ్యోతి, వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ, వైస్ యంపిపి జుర్రా రాజేశ్వరి, వాతంగి ఉపసర్పంచ్ రాళ్ళగడ్డ అర్జున్, మండల సచివాలయాల కన్వీనర్ కొంగర మురళీకృష్ణ, తహాశీల్ధారు వై.వి.సుబ్రమణ్యాచారి, పంచాయతీ కార్యదర్శి సూరిబాబు, విఆర్వో చదల వెంకటరెడ్డి, వైసిపి నాయకులు అంకం రవికుమార్, జుర్రా జాన్‌బాబు, జుర్రా పుష్పలత, మాడెం నాగేశ్వరరావు, కుడుముల రాణియ్యమ్మ, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

## పవన్ వలంటీర్ల సేవలు తెలియకుండా అనుచిత వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలి : ఎంపిపి

### రాజవొమ్మంగిలో వలంటీర్లు భారీ ర్యాలీ : మానవహారం



రాజవొమ్మంగి, జూలై 12, ప్రభాతవార్త

కరోనా లాంటి విపత్కర సమయంలో సేవలను అందించిన వలంటీర్లుపై పట్ల పవన్‌కళ్యాణ్ అనుచిత వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని రాజవొమ్మంగి యంపిపి గోము వెంకటలక్ష్మి అన్నారు. బుధవారం రాజవొమ్మంగి మండలకేంద్రంలో వలంటీర్లు నిరసన కార్యక్రమంచేసారు. అంబేద్కర్ జంక్షన్ నుండి అల్లూరి జంక్షన్ వరకూ ఆరు సచివాలయాలకు చెందిన వలంటీర్లు భారీ ర్యాలీ నిర్వహించారు. అల్లూరి జంక్షన్ వద్ద మానవహారాన్ని చేసారు. ఈసందర్భంగా జిల్లా వైసిపి కార్యదర్శి వెంకటేష్‌రాజు మాట్లాడుతూ జనసేనలో పార్టీ మోసేనాయకులు లేరని పవన్ కళ్యాణ్ ఒప్పుకున్నారన్నారు. వలంటీర్లు చేస్తున్న సేవలను ప్రజాక్షేత్రంలోకి వచ్చి చూస్తే తెలుస్తుందన్నారు. వలంటీర్లుపై చేసిన వ్యాఖ్యలను క్షమాపణలు చెప్పాలని వలంటీర్లు నినాదాలు చేసారు. రాజవొమ్మంగి, జెడ్డంగి ఎస్ఐలు తొర్లపాటి గోపి నరేంద్రప్రసాద్, కె.షరీఫ్‌లు ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## వైభవంగా శ్రీ జగన్నాథస్వామి వారి దేవస్థానం ధర్మకర్తల మండలి పదవి ప్రమాణ స్వీకారం



విశాఖపట్నం, జూలై 12, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దేవాదాయ ధర్మాదాయ శాఖ, ఆంధ్రప్రదేశ్ ధార్మిక పరిషత్ వారి ఉత్తర్వుల అనుసరించి విశాఖపట్నం టైన్ కొత్తరోడ్‌లో వేంచేసియున్న శ్రీ జగన్నాథ స్వామి దేవస్థానం నూతన ధర్మకర్తల మండలిని విశాఖ దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వాసుపల్లి గణేష్‌కుమార్ ఆధ్వర్యంలో ఆలయ కార్యనిర్వహణాధికారి టి.రాజగోపాల్‌రెడ్డి ధర్మకర్తల మండలి సభ్యులుగా మారోజు శ్రీనివాస్, కొండా జ్యోతి కంచర్ల రవి, కంటుముచ్చు సాగర్, కందుబోయిన ఉదయ బస్వంతి ధనాల రామబాబు సూరిని రాము, శీల శివప్రసాద్ వాకాడ రావు, ఎక్స్ అఫిషియో సభ్యులైన ఆలయ ప్రధాన అర్చకులు పి.జగన్నాథ ఆచార్యులు ప్రమాణస్వీకారం చేశారు. ధర్మకర్తల మండలి చైర్మన్‌గా మారోజు శ్రీనివాస్‌ని సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎమ్మెల్యే సభ్యులందరిని అభినందిస్తూ నూతన ధర్మకర్తల పరిరక్షిస్తూ దేవాలయ అభివృద్ధికి తోడ్పడుతూ ఆలయ పరిరక్షణకై శ్రమిస్తూ భక్తుల మన్ననలు పొందేలాగా ప్రభుత్వమునకు దేవాలయానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షిస్తూ శుభాభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 36వ వార్డు ప్రెసిడెంట్ మసిపోగు రాజు, 35వ వార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కర్‌రావు, 30వ వార్డు కార్పొరేటర్ ఎలక్షణం, శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం చైర్మన్ కొల్లి సింహాచలం ఇతర రాజకీయ ప్రముఖులు ధర్మకర్తల మండలి బంధువులు మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## 16 నుంచి 18 వరకు కేరళ ఆయుర్వేద శిబిరం



విశాఖపట్నం, జూలై 12, ప్రభాతవార్త

దీర్ఘకాల రోగాలకు ఆయుర్వేద పంచకర్మ విధానం ద్వారా చికిత్స అందించేందుకు జూలై 16, 17, 18 తేదీల్లో కేరళకు చెందిన ప్రసిద్ధ వైద్యులచే ప్రత్యేక శిబిరం నిర్వహిస్తున్నట్లు కేరళ ఆయుర్వేద కేంద్రం వైద్యరాజ్ ఔషధాలయ మేనేజర్ దినేష్ తెలిపారు. ప్రముఖ ఆయుర్వేద వైద్యులు డాక్టర్ కెఎం ఉన్నికృష్ణన్ రెండు రోజుల పాటు ఈ కేంద్రంలో అందుబాటులో ఉంటారని తెలిపారు. హైపర్ టెన్షన్ ఆర్థరైటిస్ పక్షవాతం, నడుంనొప్పి, స్పాండిలైటిస్, మానసికఒత్తిడి నిద్రలేమి రుమాటిజం వంటి సమస్యలతో బాధపడే వారికి ప్రత్యేక వైద్య శిబిరంలో డాక్టర్ అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. అపాయింట్మెంట్ సంప్రదించాలనుకునే వారు మురళీనగర్ శ్రీదేవి పార్క్ సమీపంలో గల తమ కేంద్రంలో సంప్రదించవచ్చునన్నారు. అపాయింట్మెంట్ కొరకు 9030568264 నెంబర్లో అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు.

## దొంగతనాల కేసుల్లో ముద్దాయికి మూడేళ్ళ జైలు

(విశాఖ క్రైమ్-ప్రభాతవార్త)



పలు దొంగతనాల కేసుల్లో ముద్దాయికి 8వ ఏసిసిఎం కోర్టు జడ్జి వై.శ్రీలక్ష్మి మూడు సంవత్సరాల జైలుశిక్షతో పాటుగా రూ. వెయ్యి జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు. దువ్వాడ క్రైమ్ పోలీస్ స్టేషన్ క్రైమ్ సెంటర్ 546/21, సెక్షన్ 457,380 ఐపిసి సెల్ఫోన్ షాప్‌లో సెల్‌ఫోన్స్, ఇంటి దొంగతనం కేసులో ముద్దాయి షేక్ గౌస్‌కి రెండు సంవత్సరాలు జైలుశిక్ష రూ. 500లు జరిమానా విధించారు. అలాగే మరొక కేసులో ఒక సంవత్సరం జైలుశిక్ష రూ. 500ల జరిమానా విధిస్తూ జడ్జి తీర్పు ఇచ్చారు. ఈ కేసులో కన్విక్షన్ పడుటలో ప్రతిభ కనబరిచిన గాజువాక సిఐ క్రైమ్ పి.సూర్యనారాయణ, దువ్వాడ క్రైమ్ ఎస్ఐ డి.కాళిదాసు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.వాణి, కానిస్టేబుల్ నాయుడు, కోర్టు కానిస్టేబుల్ హారీష్, కోర్టు ట్రైల్స్ నందు విశేష సేవలు అందించినందుకు నగర పోలీస్ కమిషనర్ డా. సియం. త్రివిక్రమ వర్మ అభినందించారు. డిజిపి ఆదేశాలను అనుసరించి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొన్న ప్రయారిటీ కేసులనందు కోర్టులో ట్రయిల్‌కు వచ్చి కన్విక్షన్ పడేంతవరకూ ఉన్నతాధికారులు ప్రతీ కేసును కన్విక్షన్ పడే వరకూ పూర్తి మోనటరింగ్ చేయాలని, ప్రతీ ఉన్నతాధికారి 5 కేసులు మోనటరింగ్ చేసేవిధంగా ఆదేశాలు ఇచ్చామని కేసుల విషయంలో క్రమం తప్పకుండా స్టేషన్ ఇన్స్పెక్టర్లతో మాట్లాడుతూ ఉండాలని, ఎక్కువ కేసులు గల రౌడీ షీటర్స్, సస్పెక్ట్ షీటర్స్‌పై నిరంతరం దృష్టి పెట్టాలని ఈ సందర్భంగా సీపీ పేర్కొన్నారు. ప్రతీనెలా కన్విక్షన్ పడుతున్న కేసుల సంఖ్య మునుపటి నెలతో పోల్చినప్పుడు పెరుగుదల కనిపించాలని తెలిపారు.

## డాక్టర్ గుళ్ళపల్లి ఎన్.రావుకు అరుదైన గౌరవం



ఆరిలోవ, జూలై 12, ప్రభాతవార్త

యు.కె ఆక్స్‌ఫర్డ్ 2023 సంవత్సరానికి గాను నిర్వహించిన 106వ ఆక్స్‌ఫర్డ్ ఆప్తాల్మాజికల్ కాంగ్రెస్ నందు ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ స్థాపనాధ్యకులు డాక్టర్ గుళ్ళపల్లి ఎన్ రావుకు అరుదైన గౌరవం దక్కింది. డాక్టర్ రాబర్ట్ డోయ్నె మొట్ట మొదటి ఆధ్యయన నేత్రవిభాగమయిన ఆక్స్‌ఫర్డ్ ఐ హాస్పటల్ స్థాపకులు, ఆయన ఆక్స్‌ఫర్డ్ మొదటి రీడర్. ఆయన మరణానతరం 1917 సంవత్సరం నుంచి ఆయన గుర్తుగా యు.కెలోని ఆక్స్‌ఫర్డ్‌లో సెమినార్ నిర్వహిస్తున్నారు. 106 సంవత్సరాల చరిత్రలో ఈ సదస్సులో ఉపన్యసించిన మొట్టమొదటి భారతీయ ఆప్థల్మాలజిస్ట్ డాక్టర్ గుళ్ళపల్లి ఎన్ రావు. తన ప్రసంగంలో ప్రపంచంలో అత్యధిక కార్నియా అంధత్వభారం భారతదేశంలోనే ఉన్నదని, కార్నియా అంధత్వ నిర్మూలనకు కార్నియా మార్పిడి ఒక్కటే సరియైన చికిత్స అని, ఎల్వీ ప్రసాద్ నందు కార్ని విభాగం ను ఎంత సమర్ధవంతంగా ఏర్పాటు చేసి నిర్వహిస్తుందని ప్రసంగంలో వివరించారు. ఎల్వీ ప్రసాద్ ఆసుపత్రి తరపున 106 వ ఆక్స్‌ఫర్డ్ ఆస్తాల్మాజికల్ కాంగ్రెస్ సదస్సులో పాల్గొని అపుర్వమైన గౌరవం దక్కించుకున్న డాక్టర్ గుళ్ళపల్లి ఎన్ రావుకు పలువురు ప్రశంసించారు.

## విశాఖ ఉత్తర నియోజకవర్గం 46వ వార్డులో జగనన్న సురక్ష క్యాంప్

### ప్రజలవద్దకే పరిపాలన కె కె రాజు

విశాఖపట్నం, జూలై 12, ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా జగన్న సురక్ష క్యాంపు కార్యక్రమంలో భాగంగా బుధవారం విశాఖ ఉత్తర నియోజకవర్గం 46వ వార్డు శాంతినగర సచిఆలయం వద్ద జగనన్న సురక్ష క్యాంపు జరిగింది. ఈ కార్యక్రమంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు పాల్గొని లబ్ధిదారులకు సంబంధిత సర్టిఫికేట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, కోఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు, జోనల్ కమిషనర్ ఆర్ జి వి క్రిష్ణ తహసీలాధ్ర్ జయ, ఏపిడి పద్మావతి, శైలజ, సీనియర్ నాయకులు బలిరెడ్డి గోవింద్, చిన్నా అప్పారువు ఈశ్వరరావు, దుర్గభవాని, లావణ్య, ఇతర ప్రభుత్వ అధికారులు సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మానవ హక్కుల కౌన్సిల్ 24వ వార్షికోత్సవ వేడుకలు

జగదాంబ, జూలై 12, ప్రభాతవార్త




మానవ హక్కులను పరిరక్షించడమే తమ ప్రదమ కర్తవ్యమని హ్యూమన్ రైట్స్‌కౌన్సిల్ రాష్ట్రకార్యదర్శి మంత్రి శ్యాంప్రసాద్ తెలిపారు. నగరంలోని డాబాగార్డెన్స్‌లో గల అల్లూరి సీతా రామరాజు విజ్ఞానకేంద్రంలో హ్యూమన్ రైట్స్‌కౌన్సిల్ 24వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిధిగా దామోదర సంజీవయ్య లా కాలేజి మాజీ ఉపకులపతి ఆచార్య వై.సత్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్బంగా ఆచార్య వై.సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజల్లో వారికి గల హక్కులపై అవగాహన పెంపొందించేందుకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఇప్పటికీ ప్రజల్లో తమకు గల హక్కులపై సరైన అవగాహన లేకపోవడంతోనే అన్యాయానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల్లో హక్కులపై సంపూర్ణ అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని శ్యాంప్రసాద్ స్పష్టం చేశారు. అనంతరంగౌరవ అతిధిగా విచ్చేసిన దామోదర సంజీవయ్య లా కాలేజి ఉపకులపతి ఆచార్య డాక్టర్ సుధ మాట్లాడుతూ ఇప్పటికీ మహిళలు, చిన్నారులపై లైంగిక వేధింపులు,దాడులు అధికం కావడంపట్ల విచారం వ్యక్తం చేసారు. దాడులకు పాల్పడే వారిపైజాప్యం చేయకుండా త్వరితగిన కఠినమైన శిక్షలు పడేలా ప్రభుత్వాలు ప్రభుత్వాలు చొరవ చూపాలని సుధ డిమాండ్ చేశారు. అనంతరం విశిష్ట అతిధిగా పాల్గొన్న ఆంధ్రా యూనివర్శిటీ డాక్టర్ అంబేద్కర్ లా కళాశాల ఆచార్య వి.విజయలక్ష్మి మాట్లాడుతు ప్రతిపౌరుడు చట్టాల పట్ల అవగాహన కల్గి ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు జి.జగన్మోహనరావు, రిటైర్డ్ పోలీస్ అధికారి ఎస్వీ రమణ తదితరులు పాల్గొన్నారు.

## విశాఖపట్నం పోర్టు అధారిటీ హెచ్పీసీఎల్ మధ్య ఎంఓయు

విశాఖపట్నం, జూలై 12, ప్రభాతవార్త



విశాఖపట్నం పోర్టు ఆధారిటీ హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ మధ్య ఎంవోయూ కురదిరింది. విశాఖపట్నం పోర్టు అధారిటీ చైర్మన్ డాక్టర్ ఎం అంగముత్తు ఐఏఎస్ సింగుపల్లి హరిప్రసాద్ సిజిఎం రిటైల్ హెచ్పీసీఎల్ ఈ ఒప్పంద పత్రాలపైన పోర్టు కార్యనిర్వాహక కార్యాలయంలో బుధవారం సంతకం చేశారు. ఓఎస్‌టిటిలో రెండు అదనపు బ్రెస్టింగ డాల్ఫిన్స్ నిర్మాణం కోసం ఒప్పందం జరిగింది. ఇందుకోసం 13.36 కోట్ల రూపాయలను ఖర్చు చేయనున్నారు. మధ్యస్థ నౌకలను హ్యాండిల్ చేసేందుకు అనువుగా ఈ బెర్తు సామర్థ్యాన్ని 8.3 ఎం ఎం టి పి ఏ నుంచి 15ఎంఎం టిపిఏ వరకు ఈ ఒప్పందంలో భాగంగా పెంచనున్నారు. పనులు అప్పగించినప్పటి నుంచి 18 నెలల కాలంలో ఇది అందుబాటులోకి రానుంది. ఈ కార్యక్రమంలో విశాఖ పోర్టు అధారిటీ హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్‌కు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.విశాఖ పోర్టు అధారిటీ కార్యదర్శి టి వేణుగోపాల్ ఈ అంశాన్ని అధికారికంగా ధృవీకరించారు.

## ఇండియన్ బ్యాంక్ వారి 48వ శాఖ ప్రారంభం



విశాఖపట్నం, జూలై 12, ప్రభాతవార్త

ఇండియన్ బ్యాంక్ విశాఖ జోన్ బుధవారం కాకలమెట్ట లక్ష్మిపురం (కెఎల్‌పురం) విజయనగరం వద్ద తమ 48వ శాఖను ప్రారంభించారు. నూతన శాఖను గణేశరామన్ ఎ.ఫీల్డ్ జనరల్ మేనేజర్ హైదరాబాద్ ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం నందు వెంకటరమణరావు సిహెచ్, జోనల్ మేనేజర్ విజయనగరం స్థానిక మేనేజర్లు సిబ్బంది, బ్యాంక్ విశ్రాంత ఉద్యోగులు విలువైన ఖాతాదారులు పాల్గొన్నారు. నూతన శాఖ ఆవిష్కరణ సందర్భంగా ఫీల్డ్ జనరల్ మేనేజర్ ఏ.గణేష్‌రామన్ మాట్లాడుతూ ఇండియన్ బ్యాంక్ మొత్తం వ్యాపారం 10.00 లక్షల కోట్లు దాటినట్లు తెలిపారు బ్యాంకింగ్ అన్ని ప్రామాణికతలలో ఎఫ్ఎంజి హైదరాబాద్ నెం.1 స్థానంలో ఉందని పేర్కొన్నారు. కాకలమెట్ట లక్ష్మిపురం శాఖ ప్రారంభోత్సవ సందర్భంగా ఇండియన్ బ్యాంక్ ఎంఎస్ఎంఈ రిటైల్స్ రంగాలలోని ఉత్తమ ఖాతాదారులను డిపాజిటర్లను ఇండియన్ బ్యాంక్ విశాఖ జోన్ సన్మానించారు. గృహ రుణాలు ఎంఎస్ఎంఈ మంజూరులను ఖాతాదారులకు అందచేశారు. ఈ సందర్భంగా జోనల్ మేనేజర్ సిహెచ్ వెంకటరమణరావు మాట్లాడుతూ ఇండియన్ బ్యాంక్ విశాఖ పరిధిలోనికి ఆరు జిల్లాలు అనకాపల్లి అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం మొత్తం ఆరు జిల్లాలలో బ్యాంక్ 48 శాఖలను కలిగి ఉందని సుమారు రూ. 7500 కోట్లు వ్యాపారం నిర్వహించామని ఆయన అన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసిక కాలంలో ఇండియన్ బ్యాంక్ విశాఖ జోన్ ఎంఎస్ఎంఈ కింద రూ. 50 కోట్లు వ్యవసారయ ఆభరణాలు రుణాలు రూ. 82 కోట్ల వృద్ధికి పైబడి ఎస్‌హెచ్‌జిలు సుమారు రూ. 30 కోట్లు వ్యాపర నిర్వహణ జరిగినట్లు వివరించారు. చివరిగా కాకలమెట్ట లక్ష్మిపురం శాఖ బ్రాంచి మేనేజర్ సిహెచ్ జగదీష్ కుమార్ ధన్యవాదాలు తెలియజేశారు.

## విశాఖ ఉత్తర నియోజకవర్గం 26వ వార్డు జగనన్న సురక్ష క్యాంపు



### ప్రజల వద్దకే పరిపాలన కె కె రాజు

విశాఖపట్నం, జూలై 12 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా జగనన్న సురక్ష క్యాంపు కార్యక్రమంలో భాగంగా బుధవారం విశాఖ ఉత్తర నియోజకవర్గం 26వ వార్డు శాంతిపురం లాల్ బహుధుర్ శాస్త్రి పార్కు వద్ద జగనన్న సురక్ష క్యాంపు జరిగింది. ఈకార్యక్రమంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు పాల్గొని లబ్ధిదారులకు సంబంధిత సర్టిఫికేట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో 26వ వార్డు ఇంచార్జి పీలా వెంకటలక్ష్మీ, మాజీ కార్పొరేటర్ పోతు సత్యనారాయణ, బులుసు జగదీష్, డైరెక్టర్ పాండవ శ్రీను, డిప్యూటీ తసీల్దార్ త్రినాధరావు సీనియర్ నాయకులు శేషు నవాబ్, అమ్మాజీ, బాబ్ జూన్ గౌస్య సుశీల, రామాదేవి, పాల్ ప్రకాష్, రోయ్ జి లక్ష్మీ, లలిత ఫరూక్ విజయలక్ష్మి, సంతోష ఇతర ప్రభుత్వ అధికారులు సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బాబ్జీకి ఐరావతం జాతీయ పురస్కారం

### హైదరాబాద్‌కు చెందిన ఆదర్శ కళానిలయం నిర్వహణ



విశాఖపట్నం, జూలై 12, ప్రభాతవార్త

డాక్టర్ బాబ్జీకి ఐరావతం జాతీయ పురస్కారం దక్కింది. హైదరాబాద్‌కు చెందిన ఆదర్శ కళానిలయం వారు నిర్వహించిన అవార్డుల కార్యక్రమంలో విశాఖపట్నంకు చెందిన నటుడు, రచయిత, సామాజిక సేవా రంగాలలో చేసిన కృషికి గుర్తింపుగా ఏవిఎన్ డైట్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ బాబ్జి జాతీయ పురష్కారం ప్రశంసా పత్రం లభించాయి. ఈ కార్యక్రమంలో ఆదర్శ కళానిలయం వ్యవస్థాపకులు చేరాల ప్రకాష్, ముఖ్యఅతిధి మూవీ ఆర్టిష్టు అసోసియేషన్ ఈ సి మెంబర్ డా. ఆర్ మాణిక్, సీనియర్ సినీ, టివి నటులు అశోక్ కుమార్, సినీ టివి నటీమణులు దివ్యవాణి, మలక్స్‌ట శైలజ, సీని నిర్మాత ఆర్ రామసత్యనారాయణ దైవజ్ఞ శర్మ, ఇతర ప్రముఖులు ఆయన్ను ఘనంగా సత్కరించారు. డా. బాబ్జీ కి ఈ అవార్డు రావడం పట్ల స్టేట్ మీడియా అధ్యక్షులు సన్ మూర్తి ఫిల్మ్ సొసైటీ కార్యదర్శి నరవ ప్రకాశరావు, చిన్నారావు, వివిధ సాహితీ సాంస్కృతిక సేవ రంగ సంస్థల ప్రముఖులు, ప్రతినిధులు ఆయనకు అభినందనలు తెలిపారు.

## పశ్చిమ నియోజకవర్గంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం

### 100 రోజులు పూర్తయిన సందర్భంగా సంబరాలు నిర్వహణ



విశాఖపట్నం, జూలై 12, ప్రభాతవార్త

విశాఖ పశ్చిమ నియోజక వర్గంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టి 100 రోజులు పూర్తియిన సందర్భంగా సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఉదయం 10 గంటల నుంచి విశాఖ పశ్చిమ నియోజకవర్గం పార్టీ కార్యాలయం మర్రిపాలెం వుడా లేఅవుట్ నందు ఆడారి ఆనంద్‌కుమార్ విశాఖ పశ్చిమ నియోజకవర్గం నందు గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో కార్పొరేటర్లు, అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆడారి ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ సమన్వయకర్తగా బాధ్యతలు చేపట్టి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నమ్మకాన్ని నిలబెడుతూ పార్టీ అభివృద్ధి కొరకు గడపగడపకు ప్రభుత్వం కార్యక్రమం చేపట్టి ప్రతి గడపను సందర్శించి వారి సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారం దిశగా చర్యలు చేట్టడం జరిగింది. సాంకేతిక కారనాల వలన ప్రభుత్వ పెన్షన్లు మంజూరు చేయడం జరుగుతుందని అని తెలిపారు అని అన్నారు. పశ్చిమ నియోజకవర్గం పరిశీలకులు ఎస్ఏ రెహమాన్ మాట్లాడుతూ ఆనంద్ గెలుపునకు ప్రతిఒక్కరు కృషిచేసి తద్వారా మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మనపై ఉంచిన నమ్మకాన్ని నిజం చేయాలని అందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గం పరిశీలకులు ఎస్ఏ రెహమాన్ ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కలిదిండి బద్రీనాధ్ నియోజకవర్గంలోని కార్పొరేటర్లు అధ్యక్షులు ఇన్‌చార్జిలు వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## విశాఖ ఉక్కు భద్రత అధిపతి దువ్వాడ రాంప్రసాద్‌కు ఘనంగా పౌర సన్మానం



అగనంపూడి, జూలై 12, ప్రభాతవార్త

అగనంపూడి సిడబ్ల్యు సిలో ఆగనంపూడి అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో అగనంపూడి నివాసి దువ్వాడ రామప్రసాద్‌కి విశాఖ పట్నం, స్టీల్‌ప్లాంట్ వర్క్ ప్రాజెక్ట్ రోడ్ సేఫ్టీ మైన్సు మొత్తం సేఫ్టీ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్‌కి హెచ్చెడిగా నియమించినందుకు పౌర సన్మానం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా దువ్వాడ రామప్రసాద్ మాట్లాడుతూ విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో 1988లో మానేజ్మెంట్ ట్రైనీగా జాయిన్ అయ్యి అంచెలంచెలుగా ఎదిగి 2015లోనే జనరల్ మేనేజర్ గాప్రమోట్ అయ్యి ఒక ప్రాజెక్ట్ డివిజన్ సేఫ్టీ హెడ్‌గా ఉంటూ ఈనాడు విశాఖ స్టీల్‌లో ఉన్న మొత్తం అన్ని డివిజన్ లకు సేఫ్టీ అధిపతిగా జనరల్ మేనేజర్ సేఫ్టీ, హెడ్ ఆఫ్ సేఫ్టీ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్‌గా పదవీ బాధ్యతలు తీసుకున్న డిపార్ట్మెంట్ వ్యవస్థలో చొరవ తీసుకొని మొత్తం కర్మాగారం భద్రత కోసం తీసుకోవలసిన మార్పు చేర్పులకు నాంది పలికి డిపార్ట్మెంట్ సహ ఉద్యోగుల సమిష్ట సహకారంతో కర్మాగారంలో చేస్తున్న కార్మికులు కాంట్రాక్ట్ కార్మికుల భద్రత నిబంధనల అమలు చేస్తూ కర్మాగార పురోభవృద్ధికి సహకరించాలని పిలుపునిచ్చారు. ఏడిసి చైర్మన్ బలరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ దువ్వాడ రామప్రసాద్ అందరి మనిషిగా గత అగనంపూడి కమ్యూనిటి వెల్ఫేర్ ప్రెసిడెంట్‌గా ఉంటూ కూడా అగనంపూడి ఎంప్లాయిస్ వెల్ఫేర్ కార్యక్రమాలతో ఎనలేని కృషి చేశారు. 2006వ సంవత్సరంలో ఎలక్ట్రికల్‌లో డాక్టరేట్‌గా 2020లో సర్టిఫైడ్ ఇండిపెండెంట్ డైరెక్టర్ ప్రసంగాలు పొందారు ఆయన విధి నిర్వహణలో మరిన్ని విజయాలు సాధించాలని శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని అన్నారు. అనంతరం ఫి నైన్ ఎనర్జీ యువన్షిని ఎంటర్ప్రైజస్ విశాఖ ప్రొప్రైటర్ జి.వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో సోలార్ పవర్ వినియోగం సబ్సిడీ లోన్స్ విధానంపై ప్రసంగించారు. అగనంపూడి సి డబ్ల్యు సి కార్యదర్శి కరణం పైడ్రాజు సభా అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ నాయకులు తమ్మిన చైతన్య టిడిపి నాయకులు అలమండ శ్రీనివాసరావు జనసేన పార్టీ నాయకులు మోటూరి వెంకటరమణ ఉక్కు ఏఐటియుసి నాయకులు సాయిన సన్యాసిరావు ఐఎన్టియుసి నాయకులు విందుల నారాయనరావు సీఐటీయూ నాయకులు ఆడారి వెంకటకృష్ణ ఈపీఎస కన్వీనర్ విందుల వరహాలు లైన్స్ క్లబ్ ప్రతినిధి ఎం మస్తానరెడ్డి సిడబ్ల్యు సి ప్రతినిధి జనపరెడ్డి నర్సింగరావు శ్రీ సత్యసాయి భజన మండలి ప్రతినిధులు బివి సుబ్బారావు జాజుల మోహన్‌రావు సోలార్ ప్యానల్ ప్రతినిధి బి రాము ప్రజా సంఘల నాయకులు విందుల మోహన్రావు దొడ్డి దేముడు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హెచ్పీసీఎల్ ప్రమాదంలో మృతి చెందిన శ్రీధర్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఆడారి

విశాఖపట్నం జూలై 12, ప్రభాతవార్త



కొద్ది రోజుల కిందట హెచ్పిసిఎల్‌లో జరిగిన ప్రమాదంలో మృతి చెందిన పల్ల శ్రీధర్ కుటుంబ సభ్యులను పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్ కుమార్ పరామర్శించారు. గతంలో అండగా నిలుస్తానని హామీ ఇచ్చి మేరకు రూ. 2 లక్షల రూపాయల చెక్కుని బుధవారం తన భార్య అయిన పల్ల అషరనికి వాళ్ల స్వగృహమునకు వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా వాళ్ళ కుటుంబ పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్తులో ఏకష్టం వచ్చినా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బద్రీనాధ్ బల్ల లక్ష్మణరావు నరేష్, సీఈఓ మహదేవ్, అంగ రాంప్రసాద్ మల్ల ధనలత, పిలక వెంకటలక్ష్మి, ఉమేశ్వరి, వార్డు వైఎస్ఆర్సీపీ నాయకులు అభిమానులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.


ఫారం నెం-14 (రెగ్యులేషన్-33(2) చూడుము)

భారత ప్రభుత్వం - ఆర్థిక మంత్రిత్వ శాఖ - ఫైనాన్సియల్ సర్వీసెస్ శాఖ
**డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ రికవరీ ఆఫీసర్-II వారి కార్యాలయం**
31-31-21, నారాయణ భవనము, సాయిబాబా వీధి, దాబాగార్డెన్స్, విశాఖపట్నం-530 020

(అప్పులు & దివాలా చట్టం 1993 యొక్క రికవరీ సెక్షన్ 25 నుండి 28 వరకు నోటీసు మరియు ఆదాయపు పన్ను చట్టు 1961లోని రెండవ షెడ్యూల్‌లోని రూల్ 2)

ఆర్‌సి/134/2022 తేది:12-06-2023

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SARB, విశాఖపట్నం
వర్సస్
మెస్సర్స్ విశ్వ స్ఫూర్తి మైన్స్ & మినరల్స్ మరియు ఇతరులు

టు
(సిడి-1) మెస్సర్స్ విశ్వస్ఫూర్తి మైన్స్ & మినరల్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న యజమానురాలు: శ్రీమతి కంబాల లక్ష్మీ భాయి, భర్త : శ్రీ కంబాల కృష్ణారావు, ఫ్లాట్ నెం.401, 4వ ఫ్లోర్, శ్రీనివాసం అపార్ట్‌మెంట్, బాలాజీ నగర్, ఎల్ఐసి లే అవుట్, సింహాచలం, విశాఖపట్నం - 530028.
(సిడి-2) శ్రీమతి కంబాల లక్ష్మీ భాయి, భర్త : శ్రీ కంబాల కృష్ణారావు, ఫ్లాట్ నెం.401, 4వ ఫ్లోర్, శ్రీనివాసం అపార్ట్‌మెంట్, బాలాజీ నగర్, ఎల్ఐసి లే అవుట్, సింహాచలం, విశాఖపట్నం - 530028.
(సిడి-3) శ్రీ కంబాల కృష్ణారావు, తండ్రి : వెంకటేశ్వరరావు, ఫ్లాట్ నెం.401, 4వ ఫ్లోర్, శ్రీనివాసం అపార్ట్‌మెంట్, బాలాజీ నగర్, ఎల్ఐసి లే అవుట్, సింహాచలం, విశాఖపట్నం - 530028.

ప్రిసైడింగ్ అధికారి, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం వారు ఓ.ఎ.నెం.787/2015లో ఆమోదించిన ఉత్తర్వుల ప్రకారం జారీ చేసిన రికవరీ సర్టిఫికెట్ ప్రకారం బకాయి రూ.73,16,688/- అనగా టెర్మ్‌లోన్ రూ.56,33,418/- వార్షిక వడ్డీ @ 15.60% మరియు సిసి లోన్ రూ.16,83,270/- వార్షిక వడ్డీ @ 14.70% చొప్పున తేది:09-11-2015 నుండి నెలవారీ వడ్డీలు మరియు ఖర్చులు మీరు చెల్లించవలెను. (ఉమ్మడిగా మరియు విడిగా/పూర్తిగా/కొంతమేర)
నోటీసు అందిన 15 రోజులలోపు పై మొత్తాన్ని చెల్లించవలసిందిగా మీరు ఇందుమూలంగా నిర్దేశించబడ్డారు, లేని పక్షంలో బ్యాంకులు మరియు ఆర్థిక సంస్థల చట్టం 1993 మరియు దాని క్రింద వున్న నిబంధనల ప్రకారం ఋణాల రికవరీని రికవరీ చేయాలి.
తదుపరి విచారణ తేదీలో లేదా ముందు మీ ఆస్తుల వివరాలను అఫిడవిట్‌పై ప్రకటించవలసిందిగా మీరు ఇందుమూలంగా ఆదేశించబడ్డారు
తదుపరి విచారణల కోసం దిగువ సంతకం చేసిన వారి ముందు తేదీ: 21-08-2023 ఉదయం 10.30 గం॥లకు హాజరు కావాలని మిమ్మల్ని ఇందుమూలంగా ఆదేశించాము.
పైన పేర్కొన్న మొత్తానికి అదనంగా మీరు చెల్లించవలసి వుంటుంది.
ఎ) అమలు ప్రక్రియ యొక్క ఈ నోటీసు తర్వాత వెంటనే ప్రారంభమయ్యే కాలానికి చెల్లించాల్సిన వడ్డీ;
బి) ఈ నోటీసు యొక్క సేవకు సంబంధించి అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు ఖర్చులు మరియు సర్టిఫికెట్ మొత్తాన్ని రికవరీ చేయడానికి తీసుకోవలసిన ఇతర ప్రక్రియ.

(నా స్వహస్తంతో మరియు ట్రిబ్యునల్ ముద్రికతో 12వ రోజు జూన్ 2023న జారీచేయబడినది).

(బి.ఎన్.ఎస్.వి.ఎస్.కె.బంగార్రాజు)
రికవరీ ఆఫీసర్



ఫారం నెం-14 (రెగ్యులేషన్-33(2) చూడుము)

భారత ప్రభుత్వం - ఆర్థిక మంత్రిత్వ శాఖ - ఫైనాన్సియల్ సర్వీసెస్ శాఖ
**డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ రికవరీ ఆఫీసర్-II వారి కార్యాలయం**
31-31-21, నారాయణ భవనము, సాయిబాబా వీధి, దాబాగార్డెన్స్, విశాఖపట్నం-530 020

(అప్పులు & దివాలా చట్టం 1993 యొక్క రికవరీ సెక్షన్ 25 నుండి 28 వరకు నోటీసు మరియు ఆదాయపు పన్ను చట్టు 1961లోని రెండవ షెడ్యూల్‌లోని రూల్ 2)

ఆర్‌సి/133/2022 తేది:12-06-2023

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SARB, విశాఖపట్నం
వర్సస్
మెస్సర్స్ ఓమ్ స్ఫూర్తి ట్రాన్స్‌పోర్ట్స్ మరియు ఇతరులు

టు
(సిడి-1) మెస్సర్స్ ఓమ్ స్ఫూర్తి ట్రాన్స్‌పోర్ట్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్ : శ్రీ కంబాల రమణ, తండ్రి : వెంకటేశ్వరరావు, పొన్నమండ పోస్ట్ & గ్రామం, లూథరన్ చర్చ్ దగ్గర, రాజోలు మండలం, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 533248.
(సిడి-2) శ్రీ కంబాల రమణ, తండ్రి : వెంకటేశ్వరరావు, పొన్నమండ పోస్ట్ & గ్రామం, లూథరన్ చర్చ్ దగ్గర, రాజోలు మండలం, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 533248.
(సిడి-3) శ్రీ కంబాల కృష్ణారావు, తండ్రి : వెంకటేశ్వరరావు, ఫ్లాట్ నెం.401, 4వ ఫ్లోర్, శ్రీనివాసం అపార్ట్‌మెంట్, బాలాజీ నగర్, ఎస్ఐసి లే అవుట్, సింహాచలం, విశాఖపట్నం - 530028.

ప్రిసైడింగ్ అధికారి, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం వారు ఓ.ఎ.నెం.788/2015లో ఆమోదించిన ఉత్తర్వుల ప్రకారం జారీ చేసిన రికవరీ సర్టిఫికెట్ ప్రకారం బకాయి రూ.97,51,185/- అనగా టెర్మ్‌లోన్ రూ.80,49,152/- వార్షిక వడ్డీ @ 15.60% మరియు సిసి లోన్ రూ.17,02,033/- వార్షిక వడ్డీ @ 14.70% చొప్పున తేది:09-11-2015 నుండి నెలవారీ వడ్డీలు మరియు ఖర్చులు మీరు చెల్లించవలెను. (ఉమ్మడిగా మరియు విడిగా/పూర్తిగా/కొంతమేర)
నోటీసు అందిన 15 రోజులలోపు పై మొత్తాన్ని చెల్లించవలసిందిగా మీరు ఇందుమూలంగా నిర్దేశించబడ్డారు, లేని పక్షంలో బ్యాంకులు మరియు ఆర్థిక సంస్థల చట్టం 1993 మరియు దాని క్రింద వున్న నిబంధనల ప్రకారం ఋణాల రికవరీని రికవరీ చేయాలి.
తదుపరి విచారణ తేదీలో లేదా ముందు మీ ఆస్తుల వివరాలను అఫిడవిట్‌పై ప్రకటించవలసిందిగా మీరు ఇందుమూలంగా ఆదేశించబడ్డారు
తదుపరి విచారణల కోసం దిగువ సంతకం చేసిన వారి ముందు తేదీ: 21-08-2023 ఉదయం 10.30 గం॥లకు హాజరు కావాలని మిమ్మల్ని ఇందుమూలంగా ఆదేశించాము.
పైన పేర్కొన్న మొత్తానికి అదనంగా మీరు చెల్లించవలసి వుంటుంది.
ఎ) అమలు ప్రక్రియ యొక్క ఈ నోటీసు తర్వాత వెంటనే ప్రారంభమయ్యే కాలానికి చెల్లించాల్సిన వడ్డీ;
బి) ఈ నోటీసు యొక్క సేవకు సంబంధించి అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు ఖర్చులు మరియు సర్టిఫికెట్ మొత్తాన్ని రికవరీ చేయడానికి తీసుకోవలసిన ఇతర ప్రక్రియ.

(నా స్వహస్తంతో మరియు ట్రిబ్యునల్ ముద్రికతో 12వ రోజు జూన్ 2023న జారీచేయబడినది).

(బి.ఎన్.ఎస్.వి.ఎస్.కె.బంగార్రాజు)
రికవరీ ఆఫీసర్



ఫారం నెం-14 (రెగ్యులేషన్-33(2) చూడుము)

భారత ప్రభుత్వం - ఆర్థిక మంత్రిత్వ శాఖ - ఫైనాన్సియల్ సర్వీసెస్ శాఖ
**డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ రికవరీ ఆఫీసర్-II వారి కార్యాలయం**
31-31-21, నారాయణ భవనము, సాయిబాబా వీధి, దాబాగార్డెన్స్, విశాఖపట్నం-530 020

(అప్పులు & దివాలా చట్టం 1993 యొక్క రికవరీ సెక్షన్ 25 నుండి 28 వరకు నోటీసు మరియు ఆదాయపు పన్ను చట్టు 1961లోని రెండవ షెడ్యూల్‌లోని రూల్ 2)

ఆర్‌సి/131/2022 తేది:12-06-2023

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SARB, విశాఖపట్నం
వర్సస్
మెస్సర్స్ ప్రణవి ఎర్త్ మూవర్స్ మరియు ఇతరులు

టు
(సిడి-1) మెస్సర్స్ ప్రణవి ఎర్త్ మూవర్స్ అదే విధంగా ప్రణవి ఎంటర్ ప్రైజెస్, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్ : శ్రీమతి బొజ్జ నీలిమ, భర్త : బి. లక్ష్మీ రాజు, డి.నెం.10-27-2/5, ఎఫ్ఎఫ్-204, లక్ష్మీ అపార్ట్‌మెంట్, ఫాకర్ లే అవుట్, వాల్తేర్ అప్‌ల్యాండ్స్, విశాఖపట్నం - 530003.
(సిడి-2) శ్రీమతి బొజ్జ నీలిమ, భర్త : బి. లక్ష్మీ రాజు, ఫ్లాట్ నెం.401, 4వ ఫ్లోర్, శ్రీనివాసం అపార్ట్‌మెంట్, బాలాజీ నగర్, ఎల్ఐసి లే అవుట్, సింహాచలం, విశాఖపట్నం - 530028.
(సిడి-3) శ్రీ బొజ్జ లక్ష్మీపతి, తండ్రి : దక్షిణ మూర్తి, డి.నెం.10-27-2/5, ఎఫ్ఎఫ్-204, లక్ష్మీ అపార్ట్‌మెంట్, ఫాకర్ లే అవుట్, వాల్తేర్ అప్‌ల్యాండ్స్, విశాఖపట్నం - 530003.
(సిడి-4) శ్రీ కంబాల కృష్ణారావు, తండ్రి : వెంకటేశ్వరరావు, ఫ్లాట్ నెం.401, 4వ ఫ్లోర్, శ్రీనివాసం అపార్ట్‌మెంట్, బాలాజీ నగర్, ఎల్ఐసి లే అవుట్, సింహాచలం, విశాఖపట్నం - 530028.

ప్రిసైడింగ్ అధికారి, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం వారు ఓ.ఎ.నెం.789/2015లో ఆమోదించిన ఉత్తర్వుల ప్రకారం జారీ చేసిన రికవరీ సర్టిఫికెట్ ప్రకారం బకాయి రూ.54,22,164/- అనగా టెర్మ్‌లోన్ రూ.33,67,233/- వార్షిక వడ్డీ @ 15.60% మరియు సిసి లోన్ రూ.20,54,931/- వార్షిక వడ్డీ @ 14.70% చొప్పున తేది:09-11-2015 నుండి నెలవారీ వడ్డీలు మరియు ఖర్చులు మీరు చెల్లించవలెను. (ఉమ్మడిగా మరియు విడిగా/పూర్తిగా/కొంతమేర)
నోటీసు అందిన 15 రోజులలోపు పై మొత్తాన్ని చెల్లించవలసిందిగా మీరు ఇందుమూలంగా నిర్దేశించబడ్డారు, లేని పక్షంలో బ్యాంకులు మరియు ఆర్థిక సంస్థల చట్టం 1993 మరియు దాని క్రింద వున్న నిబంధనల ప్రకారం ఋణాల రికవరీని రికవరీ చేయాలి.
తదుపరి విచారణ తేదీలో లేదా ముందు మీ ఆస్తుల వివరాలను అఫిడవిట్‌పై ప్రకటించవలసిందిగా మీరు ఇందుమూలంగా ఆదేశించబడ్డారు
తదుపరి విచారణల కోసం దిగువ సంతకం చేసిన వారి ముందు తేదీ: 21-08-2023 ఉదయం 10.30 గం॥లకు హాజరు కావాలని మిమ్మల్ని ఇందుమూలంగా ఆదేశించాము.
పైన పేర్కొన్న మొత్తానికి అదనంగా మీరు చెల్లించవలసి వుంటుంది.
ఎ) అమలు ప్రక్రియ యొక్క ఈ నోటీసు తర్వాత వెంటనే ప్రారంభమయ్యే కాలానికి చెల్లించాల్సిన వడ్డీ;
బి) ఈ నోటీసు యొక్క సేవకు సంబంధించి అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు ఖర్చులు మరియు సర్టిఫికెట్ మొత్తాన్ని రికవరీ చేయడానికి తీసుకోవలసిన ఇతర ప్రక్రియ.

(నా స్వహస్తంతో మరియు ట్రిబ్యునల్ ముద్రికతో 12వ రోజు జూన్ 2023న జారీచేయబడినది).

(బి.ఎన్.ఎస్.వి.ఎస్.కె.బంగార్రాజు)
రికవరీ ఆఫీసర్

# విద్యా ప్రమాణాలు మెరుగుకు కృషి చేయాలి

## బడిఈడు పిల్లలందరూ పాఠశాలకు వెళ్లేలా చూడాలి -వాలంటీర్లు అధికారులు

## ఇంటింటి సర్వే నిర్వహించాలి -పాఠశాల మానివేసిన వారిని తిరిగి చేర్పించాలి -విద్య ప్రాధాన్యతపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలి : జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి



గొలుగొండ, జూలై 12, ప్రభాతవార్త

జిల్లాలో విద్యా ప్రమాణాలు మరింత మెరుగ్గా ఉండేలా అందరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి వాలంటీర్లు, అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన గొలుగొండ మండలంలో కొత్త ఎల్లవరం గ్రామాన్ని సందర్శించారు. ముందుగా ఉన్నత పాఠశాలకు వెళ్లి 3 తరగతి నుండి 10వ తరగతి వరకు క్లాస్ రూమ్‌లోకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. బాగా చదువుకొని మంచి స్థాయికి వెళ్లాలని, మన గ్రామం జిల్లా రాష్ట్రం దేశం అభివృద్ధిలో భాగస్వాములు కావాలని చెప్పారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారులు, వాలంటీర్లతో సహా జిల్లాలోని ప్రతి ఒక్కరూ విద్యాభివృద్ధికి కృషి చేయాలన్నారు. పాఠశాలల్లో నమోదుకాని, మధ్యలో మానివేసిన వారిని తిరిగి పాఠశాల, కాలేజీలలో చేర్పించడం, పాఠశాల, కళాశాలల్లో ఉన్నవారి తమ పేర్లు స్టూడెంట్ ఇన్ఫోపోర్టల్‌లో నమోదు చేసుకున్నదీ లేనిదీ క్షుణ్ణంగా తనిఖీ చేయాలన్నారు. 10వ తరగతి ఉత్తీర్ణులు ఇంటర్లో జాయిన్ అయ్యారా లేదా వివిధ కారణాలతో ఇంటి వద్దనే ఉండిపోయిన వారిని తిరిగి చదువులకు ప్రోత్సహించాలన్నారు. విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ పథకాలను తెలియజేసి వారు చదువు కొనసాగించేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ విషయంలో వాలంటీర్లు అధికారులు ఎటువంటి అలసత్వం ప్రదర్శించరాదన్నారు. అనంతరం నాడు-నేడు, రైతు భరోసా కేంద్రాలు, హెల్త్‌క్లినిక్‌లు, అంగన్వాడీ కేంద్రాల నిర్మాణంపై చర్చించారు. ఈ సమావేశంలో ఆర్డీఓ జయరాం, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకట లక్ష్మమ్మ, ఎంఈఓ, పంచాయతీ రాజ్, ఐసిడిఎస్, గృహ నిర్మాణ, ఎన్ఆర్ఈజీఎస్ మొదలైన శాఖల మండల అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీతంలో సేల్స్‌ఫోర్స్‌పై ఒకరోజు కార్యశాల



మధురవాడ, జూలై 12, ప్రభాతవార్త

స్థానిక గాజులరేగ పరిధిలోగల సీతం ఇంజనీరింగ్ కళాశాలలో ట్రైల్ హెడ్ నైపుణ్యంతో సేల్స్‌ఫోర్స్‌పై ఒకరోజు కార్యశాల నిర్వహించారు. ఈ కార్యశాలకు, కాలిఫోర్నియాకు చెందిన సేల్స్ ఫోర్స్ డాట్ కామ్ టెక్నికల్ ఆర్కిటెక్ట్ డైరెక్టర్ శ్యామ్ కొండల ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఆయన విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ సమయపాలన ప్రాముఖ్యతను వివరించారు. సమయపాలన అనేది సేల్స్‌ఫోర్స్‌కు ప్రయోజన కారిగా ఉంటూ వ్యాపార అభివృద్ధికి ఉత్తమ మార్గాలలో ఒకటి అని అతను పేర్కొన్నారు. మెరుగైన ఫలితాల కోసం, ప్రాంప్ట్‌లను సమర్థవంతంగా సృష్టించడానికి, అనుకూలమైన సాంకేతికతలు, వ్యూహాలను కూడా వివరించారు. అతను సాధారణ ఖాతా ప్రణాళిక, సేల్స్ ఫోర్స్ ఉపయోగించి నమ్మకమైన రిపోర్టింగ్ జోడించారు. నిజ-జీవిత అనువర్తనాలను పరిశీలించడం, మెరుగుపరచడం, సేల్స్‌ఫోర్స్ సాంకేతికతను ఉపయోగించడం ద్వారా ఆదాయాన్ని పెంచడం మొదలైనవి ఈ కార్యశాలలో ప్రధాన అంశాలన్నారు. ఈ కార్యశాలలో కళాశాల డైరెక్టర్ డా.ఎం.శశిభూషణ్ రావు, కళాశాల ప్రిన్సిపాల్ డా.డి.వి.రామమూర్తి, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలకు ఇచ్చిన మాట తప్పిన సిఎం : టీడీపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు



భీమునిపట్నం, జూలై 12, ప్రభాతవార్త

పేదల పక్షాన ఆలోచన చేసి, ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ, అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగేవిధంగా పాలన సాగించే ప్రభుత్వాలను చూశాము కానీ ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ప్రజలను వంచించే ప్రభుత్వంగా చరిత్రలో నిలిచిపోయే ప్రభుత్వాన్ని నేడు రాష్ట్రంలో చూస్తున్నామని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, పెందుర్తి నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీలు చేస్తున్న న్యాయమైన పోరాటానికి గంటా నూకరాజు సంఘీభావం తెలియజేశారు.ఆయనమాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర సందర్భంగా వివిధ వర్గ ప్రజలకు అనేక హామీలు ఇచ్చారని, వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలం అయ్యారని అన్నారు. జగన్ రెడ్డి సర్కార్ ఇచ్చిన హామీల్లో మోసపోయిన వారిలో అంగన్వాడీలు కూడా ఉన్నారని వైకాపా అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు దాటుతున్నా అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేదని మాట తప్పను-మడమ తిప్పను అనే పదానికి అర్థం ఇదేనా ముఖ్యమంత్రి గారూ అని ప్రశ్నించారు. అధికారంలోకి వస్తే జీతా లు పెంచుతామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని చెప్పిన సిఎం నేడు ఎందుకు మౌనం వహిస్తున్నారని నిలదీశారు. రాష్ట్ర వ్యాప్తంగా వేలాదిమంది మహిళా అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు రోడ్డు ఎక్కి 36గం.లపాటు నిర్విరామంగా వారి హక్కుల కోసం పోరాటం చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం ఏమి చేస్తుం దని అన్నారు. వారు చేస్తున్న పోరాటం న్యాయబద్దం అని మీకు తెలియదా? అని అడిగారు. పక్క రాష్ట్రం తెలంగాణ కంటే వేతనం వెయ్యి రూపాయలు అయినా అదనంగా ఇస్తానని పాదయాత్ర సందర్భంగా హామీ ఇచ్చారని కానీ నేడు తెలంగాణ కంటే రెండువేలు తక్కువ ఇస్తున్న సంగతి మీకు తెలుసా? అని అన్నారు. చాలీచాలని వేతనాలు ఇచ్చి రకరకాల యాప్‌లతో, పర్యవేక్షణ పేరుతో వేధింపులకు గురిచేయడం తగదని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులుగా నిర్ధారించి ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలు నిలిపివేసిందని అన్నారు. వారు ప్రభుత్వ ఉద్యోగులు అయితే గ్రాట్యుటీ, రిటైర్మెంట్ బెనిఫిట్, ఈఎస్ఐ సదుపాయం ఎందుకు కల్పించడం లేదని అడిగారు. అంగన్వాడీలకు ఇచ్చిన హామీ మేరకు వారికి కనీసవేతనం రూ.26వేలు ఇవ్వాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరిని విడనాడి అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను అమలు చేయాలని గంటా నూకరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# నేడు కనకమహాలక్ష్మి అమ్మవారి పండుగ : ఆలయ ధర్మకర్త సనపల కీర్తి



మధురవాడ, జూలై 12, ప్రభాతవార్త

మధురవాడ గ్రామదేవతలైన సీతాల గార్డెన్స్‌లో వెలసిన శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి పండుగ గురువారం అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త సనపల కీర్తి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అందరూ అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు. విద్యుత్ అలంకరణ చేసినట్లూ, భక్తులకు కావాల్సిన అన్ని సౌకర్యాలను అందిస్తున్నట్లు సనపల కీర్తి తెలిపారు. సాయంత్రం గరుడ అవతారాలు, స్టేజ్ షో- పౌరాణిక నాటక ప్రదర్శన జరుగుసున్నట్లు తెలిపారు. గ్రామ పూజారులైన కీర్తిశేషులు కంచరాన చంద్రయ్య, సూర్యనారాయణ కుమారులు కంచరాన వరదరాజులు, కంచరాన జగదీష్, కంచరాన ప్రసాద్ గ్రామ పూజారులుగా వ్యవహరిస్తున్నారు. అమ్మవారి పండుగల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని ఆలయ ధర్మకర్త సనపల కీర్తి కోరారు.

# అరకు రహదారుల అభివృద్ధి పాలకులకు పట్టదా?

## నీటి గుంతల్లో వరి నాట్లు నాటిన మాజీ ఎంపీ కొత్తపల్లి గీత



అరకులోయ, జూలై 12, ప్రభాతవార్త

ప్రపంచవ్యాప్తంగా పేరుగాంచిన అందాల అరకు రహదారుల అభివృద్ధి పాలకులకు, ఉన్నతాధికారులకు పట్టదా అని భారతీయ జనతా పార్టీ అరకు పార్లమెంట్ ఇన్‌ఛార్జి, మాజీ ఎంపీ కొత్తపల్లి గీత ప్రశ్నించారు. అరకులోయకు విచ్చేసిన ఆమె బుధవారం ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు పాంగి రాజారావు బృందంతో కలిసి అధ్వాన్నంగా మారిన స్థానిక కాంప్లెక్స్ రోడ్డును పరిశీలించారు. అనంతరం రహదారి లో నీటితో నిండిపోయిన గుంతల్లో వారు నాట్లు నాటి తమ నిరసనను తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యాటక కేంద్రమైన అరకులోయ రహదారులు గోతుల మయంగా అధ్వాన్నంగా మారడం పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆమె చెప్పారు. నిత్యం పాలకులు, ఉన్నతాధికారులు ప్రయాణించే కాంప్లెక్స్ రహదారి గోతుల మయంగా మారడం దురదృష్టకరమన్నారు. పర్యాటక కేంద్రమైన అరకులోయలోనే ఈ పరిస్థితి ఉంటే మారుమూల గ్రామాల అభివృద్ధి మాట ఏమిటని ప్రశ్నించారు. గిరిజన అభివృద్ధి కొరకు కేటాయిస్తున్న సబ్ ప్లాన్ నిధులు ఏమవుతున్నాయన్నారు. అనంతరం మండలంలోని పద్మాపురం మేజర్ పంచాయితీ పరిధిలో ఉన్న ఓ ప్రైవేట్ అతిథి గృహంలో అల్లూరి జిల్లా పరిధిలో ఉన్న అరకు పార్లమెంట్, అసెంబ్లీ పరిధిలో ఉన్న బిజెపి పంచాయితీ బూత్ అధ్యక్షులు, బూత్ కమిటీ సభ్యులతో ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొన్నారు. బిజెపి అరకు కన్వీనర్ బిసాయి ధర్మరాజు, పాడేరు కన్వీనర్ కూడా కృష్ణారావు, కిసాన్ మోర్చా అధ్యక్షులు దేవదాసు, ఎస్టీ మోర్చా జివిఎస్ కిల్లో ఆనంద్, మహిళా మోర్చా అధ్యక్షులు టి.సత్యవతి, మండల అధ్యక్షులు రామ చందర్ పాల్గొన్నారు.

# అమనంలో పశుగ్రాస వారోత్సవాలు



భీమునిపట్నం, జూలై 12, ప్రభాతవార్త

పశుగ్రాస వారోత్సవాల సందర్భంగా అమనం గ్రామంలో దాకమర్రి పశు వైద్యాధికారి డా.జి.కాంతి కిరణ్ నిర్వహించిన పశుగ్రాస అవగాహన సదస్సుకు విశాఖపట్టం డిప్యూటీ డైరెక్టర్ డా.ఎ.ఓ.కరుణాకర్ రావు, భీమిలి సహాయ సంచాలకులు వెంకటరమణ, జిల్లా స్పెషల్ ఫ్యాకల్టీ డా.మదీనా ప్రసాద్, అమనం సర్పంచ్ ఉమాదేవి, వైస్ సర్పంచ్ దిబ్బిబాబు హాజరు అయ్యారు. సదస్సులు పశుగ్రాస పెంపకం, వాటి తాలూకా పోష్టిక విలువలు గురించి సంపూర్ణంగా రైతులకి అవగాహన కల్పించారు. అదేవిధంగా వివిధ రకాల పప్పు జాతి పశుగ్రాసం, ధాన్యపు జాతి పశుగ్రాసం గురించి వివరించారు. హెచ్ లోసర్న్ అనగా దశరథ గడ్డి పెంచుకోవడం వల్ల ఆవులు గేదెలు మేపుకే కాక గొర్రెలు మేకలు మేపుకు కూడా బాగా ఉపయోగపడుతుందని వివరించారు. సదస్సులో ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ రకాల పథకాలు గురించి సంపూర్ణ అవగాహన కల్పించారు. అందరూ పశు బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని వివరించారు. రాయితీలో 12000కి గడ్డి కోసే యంత్రం లభిస్తుందని కూడా చెప్పారు.

# బిజెపి విజయమే లక్ష్యంగా పనిచేయండి : అరకు పార్లమెంట్ ఇన్‌చార్జి కొత్తపల్లి గీత



అరకులోయ, జూలై 12, ప్రభాతవార్త

రానున్న ఎన్నికలలో విజయమే లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని ఆ పార్టీ అరకు పార్లమెంట్ ఇన్‌చార్జి, మాజీ ఎంపీ కొత్తపల్లి గీత పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని పద్మాపురం మేజర్ పంచాయితీ పరిధిలో ఉన్న ఓ ప్రైవేట్ అతిథిగృహంలో బిజెపి అల్లూరి జిల్లా అధ్యక్షులు పాంగి రాజారావు అధ్యక్షతన అరకు అసెంబ్లీ పోలింగ్ బూత్ అధ్యక్షులు మరియు శక్తి కేంద్ర ప్రముఖుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి విజయానికి ప్రతి ఒకరు కృషి చేయాలని అన్నారు. దేశంలో భారతీయ జనతా పార్టీ అఖండ విజయం సాధించి తిరిగి నరేంద్ర మోడీ ప్రధానమంత్రి కావాలని ఆమె ఆకాంక్షించారు. భారతీయ జనతా పార్టీలో కష్టపడిన ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుందని చెప్పారు. గిరిజన ప్రాంతం అభివృద్ధి బిజెపి తోనే సాధ్యమన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ నిత్యం గిరిజన అభివృద్ధి కోసమే ఆలోచిస్తారని, వారి సంక్షేమమే ప్రధానికి ముఖ్యమని తెలియజేశారు. వచ్చే ఎన్నికలలో బిజెపికి ప్రజల ఓటు వేసేలా పార్టీ నాయకులు కార్యకర్తలు పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర కార్యవర్గ సభ్యులు కేవివి సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే భారతీయ జనతా పార్టీ లక్ష్యమని చెప్పారు. దేశంలో అన్ని వర్గాల ప్రజలు అన్ని రంగాల్లో ముందుండాలన్నదే దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఆలోచనని అన్నారు. గిరిజన ప్రాంతంలో సమస్యల పరిష్కారం కావాల్సి ఉందన్నారు. పార్టీ నాయకులు కార్యకర్తలు బిజెపి గెలుపుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఎస్టీ మోర్చా అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వరరావు, అరకు కన్వీనర్ బిసాయి ధర్మరాజు, పాడేరు కన్వీనర్ కూడా కృష్ణారావు, కిషాన్ మోర్చా అధ్యక్షులు దేవదాసు, ఎస్టీ మోర్చా జివిఎస్ కిల్లో ఆనంద్, మండల అధ్యక్షులు రామ చందర్, మహిళా మోర్చా అధ్యక్షులు టి.సత్యవతి, వివిధ మండలాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# హైస్కూల్‌ను తనిఖీ చేసిన ఎంపీడీవో, ఎంఈవో



నక్కపల్లి, జూలై 12, ప్రభాతవార్త

మండలంలోని చినదొడ్డిగల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలలో పిల్లలకు పెడుతున్న మధ్యాహ్న భోజనం నాణ్యతను బుధవారం మధ్యాహ్నం ఎంపీడీవో డి.సీతారామరాజు, ఎం ఈవో కె.నరేష్ తనిఖీ చేశారు. ముందుగా ఈ పాఠశాలను తనిఖీ చేసి, పిల్లల హాజరు, డ్రాప్ అవుట్స్‌పై ఆరా తీశారు. బడికి హాజరుకాని విద్యార్థులెవరైనా వుంటే అటువంటి వారిని గుర్తించి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వాలని సూచించారు. మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు.

# వ్యాన్‌ను ఢీకొన్న కారు.. ఏడుగురికి గాయాలు





నక్కపల్లి, జూలై 12, ప్రభాతవార్త

మండలంలోని దేవవరం హైవే వద్ద బుధవారం ఉదయం ఆగి వున్న వ్యాన్ను కారు ఢీకొట్టిన సంఘటనలో ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలివి. ఆనందపురం మండలం వేములవలసకు చెందిన పట్నాల ప్రసాద్ తమ తల్లిదండ్రులు విజయలక్ష్మి, నర్సింగరావు అనారోగ్యంతో వుండడంతో ఆయుర్వేద వైద్యం కోసం కుటుంబంతో కలిసి భద్రాచలం వెళ్లారు. వారు తిరిగి వస్తుండగా బుధవారం ఉదయం వీరు ప్రయాణి స్తున్న కారు దేవవరం హైవే వద్ద ఆగివున్న వ్యాన్‌ను ఢీకొట్టడంతో కారులో వున్న ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. డ్రైవర్ దినేష్ నిద్రమత్తు కారణంగా ప్రమాదం జరిగినట్టు పోలీసులు చెప్పారు. వీరిలో డ్రైవర్ దినేష్ సహా ప్రసాద్, అతని కుటుంబసభ్యులు రమాదేవి, పిల్లలు సాయి భార్గవి, నిఖిల్ ప్రసాద్ తల్లిదండ్రులు విజయలక్ష్మి, నర్సింగరావు తీవ్రంగా గాయపడ్డారు. వీరిని తుని ఏరియా ఆస్పత్రికి తరలించారు. ఇందులో డ్రైవర్ పరిస్థితి విషమంగా వుండడంతో కాకినాడ ఆస్పత్రికి తరలించినట్టు పోలీసులు చెప్పారు.



# ఆధార్ కేంద్రం తెరిచారు.....

చింతపల్లి, జూలై 12, ప్రభాతవార్త

ఆధార్ కేంద్రంలో ఎటువంటి అవకతవకలు లేకుండా ప్రభుత్వం నిర్ణయించిన రుసుమును మాత్రమే వసూలు చేయాలని, ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఆధార్ సేవలు అందించాలని ఎంపిడిఓ ఆశాజ్యోతి ఎన్‌రోల్‌మెంట్ ఆపరేటర్‌ను హెచ్చరించారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయ సముదాయంలో ఉన్న శాశ్వత ఆధార్ కేంద్రంలో ప్రభుత్వం వివిధ ధృవపత్రాలకు నిర్ణయించిన రుసుము కంటే అధిక మొత్తంలో వసూలు చేస్తున్నారనే ఫిర్యాదు మేరకు గత 10 రోజుల క్రితం జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశాల మేరకు ఆధార్ కేంద్రాన్ని సీజ్ చేశారు. ప్రజల సౌకర్యార్థం జిల్లా కలెక్టర్ సుమంత్ కుమార్ ఆదేశాల మేరకు తహశీల్దార్ లచ్చాపాత్రుడు సూచనలతో ఎంపిడిఓ ఆశాజ్యోతి బుధవారం తెరిపించారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్ డి.శ్రీనివాస్, ఆధార్ ఆపరేటర్ రమణ తదితరులు పాల్గొన్నారు.

# ధృవపత్రాలు మంజూరు 12883, పంపిణీ 4,955 : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

పాడేరు, జూలై12, ప్రభాతవార్త

బుధవారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో 4,955 ధృవపత్రాలు పంపిణీ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా 11 మండలాల పరిధిలోని 17 సచివాలయాల్లో జగనన్న సురక్ష ప్రత్యేక శిబిరాలు నిర్వహించారు. 12,883 గృహాల నుంచి వాలంటీర్ల యాప్‌లో వివిధ సర్టిఫికెట్ల కోసం 4,955 వినతులు రాగా, 15722 టోకెన్లు నమోదు చేయడం జరిగింది. 12,883 దరఖాస్తులను ఆన్‌లైన్ చేయడం జరిగిందని, అందులో 4,955 సర్టిఫికెట్లు పంపిణీ చేశామని, 13 దరఖాస్తులు తిరస్కరణకు గురి కాగా మిగిలిన 7,915 సర్టిఫికెట్లు పంపిణీ చేయటం జరుగుతుందని కలక్టర్ వివరించారు.

# జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌పై పాడేరు పోలీస్‌స్టేషన్‌లో వాలంటీర్లు ఫిర్యాదు

## గ్రామ వార్డు వాలంటీర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొమ్ము సురేష్ బాబు, అల్లూరి జిల్లా అధ్యక్షులు రాంబాబు



పాడేరు, జూలై12, ప్రభాతవార్త

ఆదివారం ఏలూరు మీటింగ్‌లో వాలంటీర్ల ద్వారా ఒంటరి మహిళల సమాచారం సేకరించి వైసీపీ నాయకులకు ఇస్తే, ఆడవాళ్లను వైసీపీ పెద్ద నాయకులు ఇతర దేశాలకు అమ్మేస్తున్నారని, నాతో కేంద్ర నిఘా వర్గాలు చెప్పాయని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చేసిన ఆరోపణలను వెనక్కి తీసుకోవాలని అల్లూరి జిల్లా కేంద్రం పాడేరులో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కొమ్ము సురేష్‌బాబు, అల్లూరి జిల్లా అధ్యక్షులు రాంబాబు డిమాండ్ చేస్తూ మహా ధర్నా నిర్వహించారు. అసలు కేంద్ర నిఘా వర్గాలు ప్రధాని మోడీకి, లేదా కేంద్ర హెూమ్ మంత్రి అమిత్‌షాకి, రాష్ట్రాల డీజీపీలకు సమాచారం ఇస్తాయి. కానీ ఏ హెూదా లేని పవన్‌కి సమాచారం ఎవరు ఇచ్చారో చెప్పాలని వాలంటీర్లు సంఘం సభ్యులు ప్రశ్నిస్తున్నారు. ఒక వేల కేంద్ర నిఘా సంస్థలు కేవలం నీకే చెప్పి ఉంటె కోర్ట్‌లో కేసు వేసి నీ దగ్గర వున్న ఆధారాలతో నిరూపించాలే తప్ప మా మనోభావాలు దెబ్బ తినే విధంగా గాలి మాటలు మాట్లాడటం సరికాదని ఇది రాజ్యాంగ విరుద్ధం అని హెచ్చరించారు. కేవలం 5వేల గౌరవవేతనంతో వాలంటీర్లు సమాజ సేవ చేస్తున్నారు. ఉదయాన్నే నిద్ర లేపి పెన్షన్ ఇచ్చేది వలంటీర్లు కరోనా సమయంలో దగ్గరి బంధువులు సైతం రాకపోతే సేవలు చేసింది వలంటీర్లు దీనిపై మాట్లాడలేని తప్ప ప్రజల ప్రాణాలకు వారధిగా వున్న వాలంటీర్లుపై రాజకీయ లబ్దికోసం ఆరోపణలు సరికాదని అన్నారు. మాపై చేసిన ఆరోపణలను వెనక్కి తీసుకుని వాలంటీర్స్‌కి క్షమాపణ చెప్పకపోతే రాష్ట్ర వ్యాప్తంగా మీపై మహిళా వాలంటీర్స్ క్రిమినల్ కేసులు పెట్టడానికి సిద్ధపడి వున్నారని, మీరు చెప్పిన 17 వేల మంది అమ్మాయిలు ఇంటికి రాకపోవడానికి కారణం ఎవరో మీకు ఆంధ్రపదేశ్ ప్రజానీకానికి చెప్పమని చెప్పిన వారు ఎవరో చెప్పాలని రాష్ట్ర వాలంటీర్స్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ డిమాండ్ చేసింది. అంతకు ముందు వాలంటీర్లు భారీ ర్యాలీ చేసి పాడేరు స్టేషన్‌లో పవన్ కళ్యాణ్‌పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బర్లు కొండబాబు, పాడేరు మండలా అధ్యక్షులు గబ్బడా, మహేష్, ముంచంగిపుట్టు మండల అధ్యక్షులు గొల్లోరి దేవా, చిట్టిబాబు, పాడి, గిరి, శోభన్ కొండమ్మ, చిన్నయ్య, హను, అన్ని మండలాల వాలంటీర్స్ పాల్గొన్నారు.



విజయవాడలో ఉన్న టిడిపి జాతీయ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి, జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడును మర్యాదపూర్వకంగా ఛాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు నాయకులు కలిసిన దృశ్యం. ఈ మేరకు మాజీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ రాష్ట్ర నాయకులు, ఎంపీపీ సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షులు వేజర్ల వినోద్ రాజు చంద్రబాబు నాయుడును కలిశారు. నక్కపల్లి, ప్రభాతవార్త

# గంజాయి సరఫరా చేసి డబ్బులకు బదులుగా పల్సర్ బైకులు తీసుకున్న ఓ ప్రబుద్ధున్ని అరెస్ట్

## దొంగలింపబడిన వివిధ జిల్లాలకు చెందిన 12 బైక్‌లు స్వాధీనం





పాడేరు, జూలై12, ప్రభాతవార్త

గంజాయి సరఫరా చేసి డబ్బులకు బదులుగా పల్సర్ బైకులు తీసుకున్న ఓ ప్రబుద్ధుల్ని అరెస్ట్ చేసి దొంగలింపబడిన వివిధ జిల్లాలకు చెందిన 12 బైక్‌లు స్వాధీనం చేసుకున్నామని అల్లూరి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా జి.మాడుగుల పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గంజాయి ముఠాకు ద్విచక్ర వాహనాల దొంగల ముఠా బంధాన్ని వివరించారు. 2022 మార్చ్ 27న ప్రముఖ పర్యాటక ప్రాంతమైన కొత్తపల్లి జలపాతం వద్ద గంజాయి రవాణా గురించి జి.మాడుగుల పోలీసులకు అందిన సమాచారం మేరకు జలపాతం వద్దకు వెళ్ళి అక్కడ నుండి నలుగురు వ్యక్తులను పోలీస్ స్టేషనుకు తీసుకొని వచ్చి విచారించగా, వారు నెల్లూరు, గుడివాడ చుట్టుప్రక్క ప్రాంతాల వద్ద పల్సర్ వాహనాలును దొంగతనం చేసి వాటిని విశాఖపట్నం ఏజెన్సీ ప్రాంతానికి తీసుకువచ్చి, ఇక్కడ అన్నవరం ప్రాంతానికి చెందిన వంశీ ఏ తాంబలి శివ, చినబంధవీధి ప్రాంతానికి చెందిన చంటి అనే వ్యక్తులుకు ఇచ్చి వారి వద్ద నుండి గంజాయిని తీసుకొని వెళ్ళి, నెల్లూరు, గుడివాడ చుట్టుప్రక్క ప్రాంతాలలో చిన్న, చిన్న ప్యాకెట్లుగా చేసి అమ్మకాలు జరిపేవారని తెలిపారు. 2022 జూలై 21వ చినబంధ వీధి గ్రామానికి చెందిన చంటి అనే వ్యక్తిని జి.మాడుగుల పోలీస్ వారు ఈ కేసులో అరెస్ట్ చేసి విశాఖపట్నం సెంట్రల్ జైల్‌కి పంపినారు. అప్పటి నుండి పరారీలో ఉన్న తాంబేలి శివ అలియాస్ వంశీని జి.మాడుగుల ఎంఆర్వో ఆఫీసు జంక్షన్ వద్ద అరెస్ట్ చేశామని, అతను చెప్పిన దాని ప్రకారం గత సం.రంలో కొత్తపల్లి జలపాతం వద్ద నెల్లూరు, గుడివాడ చుట్టుప్రక్క ప్రాంతాలకు చెందిన ఎస్‌కె బాజ్జీ, బత్తుల సాయికిరణ్‌లతో పరిచయం ఏర్పడి వారికి గంజాయి అమ్మేవాడినని చెప్పాడని ఆదే విధంగా వారి వద్ద నుండి డబ్బులుకు బదులుగా వారు దొంగలించిన బైక్‌లను తీసుకునే వాడిని అని చెప్పాడు. వాటికి సరైన రికార్డులు లేకపోవటం వలన ఎవరికి అమ్మలేక, అన్నవరం చుట్టూ ప్రక్క ప్రాం తాల కొం డల్లో వాటిని దాచిపెట్టి వాటిని ఒకసారిగా ఏదైనా పెద్ద వాహనంలో తీసుకువెళ్ళి ఒరిస్సాలో సిమిలి గూడలోని స్క్రాప్ షాప్ నందు ఎక్కవ రేటుకు అమ్ముకుందామనుకోని నెల్లూరు మరియు గుడివాడ చుట్టుప్రక్క ప్రాంతాలకు చెందిన ఇద్దరు వ్యక్తులు వద్ద నుండి మొత్తం పన్నెండు బైక్ లును గంజాయికి అమ్మి, వాటిని ఏజెన్సీ అన్నవరం చుట్టూ ప్రక్కల దాచిపెట్టాడని, పోలీసులకు పట్టుబడటంతో 12 పల్సర్ బైకులను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ తుహిన్ సిన్హా తెలిపారు. కాగా ముద్దాయి వద్ద నుండి స్వాధీనం చేసుకున్న బైక్‌ల వివరాలు ఈవిధంగా ఉన్నాయి. ఏపీ 39 సీఎం 3991 నెంబరు గల ఎన్ఎస్-160 పల్సర్ బైక్, కాకినాడ జిల్లా, తుని రూరల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయ్యి ఉందని ఏపీ 39 సీఎం 9995 నెంబరు గల పల్సర్-150, పచ్చిమ గోదావరి జిల్లా, గణపవరం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు కాబడి ఉందని ఏపీ 39 ఈవి 5127 నెంబరు గల పల్సర్-150 బైక్ ఏలూరు జిల్లా, భీమ డోలు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదుకాబడి ఉందని ఏపీ 39 ఎఫ్‌పి 8997 నెంబరు గల ఒక పల్సర్-150 బైక్ కృష్ణ జిల్లా, వుయ్యూరు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదుకాబడి ఉందని ఏపి 39 డిఎక్స్ 7667 నెంబరు గల యమహా ఎఫ్‌జెడ్ఎస్ బైక్ కాకినాడ జిల్లా, అన్నవరం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదుకాబడి ఉందని ఏపీ 16 ఎఫ్ఎఫ్ 8225 నెంబరు గల పల్సర్-220 బైక్ కాకినాడ జిల్లా, గన్నవరం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదుకాబడి ఉందని ఏపీ 39 డిజి 3991 నెంబరు గల పల్సర్ 125 బైక్ పచ్చిమ గోదావరి జిల్లా, భీమవరం వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు కాబడి ఉందని ఏపి 39 డిఎయు 7942 నెంబరు గల పల్సర్-150 బైక్ ప్రకాశం జిల్లా, ఒంగోలే టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు కాబడి ఉందని ఏపి 39 కెఎల్ 1999 నెంబరు గల ఒక పల్సర్-220 బైక్ పచ్చిమ గోదావరి జిల్లా, పాలకొల్లు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు కాబడి ఉందని ఏపి 39 హెచ్ఈ 9916 నెంబరు గల పల్సర్-150 బైక్ పచ్చిమ గోదావరి జిల్లా, ఆకివీడు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు కాబడి ఉందని మరో రెండు ద్విచక్రవాహనాలకు సంబంధించి ఎక్కడా ఫిర్యాదు చేయబడలేదని ఏపి 39 ఎఫ్ఎం 8436 నెంబరు గల పల్సర్-220 బైక్, ఏపీ 05 డిఎం 8741 నెంబరు గల పల్సర్- 220 బైక్ కాగా ఈ కేసులో ప్రతిభ కనబరిచిన సిఐ సత్యనారాయణ, ఎస్ఐ శ్రీనివాసరావు, టీమ్ సభ్యులను ఎస్పీ తుహిన్ సిన్హా అభినందించారు.

# జగనన్న సురక్ష - పేదల పాలిట సుభిక్ష : మాజీ మంత్రి అవంతి



భీమునిపట్నం, జూలై 13, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని చేపడుతున్న జగనన్న సురక్ష కార్యక్రమం ముఖ్యమంత్రి ఆదేశాలతో మాజీ మంత్రి భీమిలి నియోజక వర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాస రావు ఆధ్వర్యంలో భీమిలి మండలం మజ్జిపేట-మూలకుద్దు పంచాయితీలో ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా అవంతి మాట్లాడుతూ జగనన్న 4ఏళ్ళు వాలంటీర్ వ్యవస్థ ద్వారా నేరుగా మీకు నేరుగా మీకు సంక్షేమ పథకాలు 99 శాతం అమలు చేసిన ఇంకా సంతృప్తి చెందని జగనన్న పలు కారణాలు చేత ఒక శాతం అందని మిగతా వారికి అందాలని జగనన్న సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, దీని వలన తక్షణమే సమస్యలు పరిష్కారం అవ్వడం జరుగుతుందని, దీని వలన చాలా మంది చాలా సంతోషంగా ఉన్నామని చెబుతుంటే మా వైసిపి ప్రభుత్వం అందిస్తున్న పాలనపై మాకు గర్వంగా ఉందని వాలంటీర్ కు గృహ సారథులు సచివాలయం కన్వీనర్‌లు నాయకులు మరింత బాధ్యతతో పని చేసి ప్రభుత్వంకి మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. అనంతరం అర్హత కలిగిన లబ్ధిదారులకు అవంతి చేతులు మీదుగా సర్టిఫికెట్‌లు అందివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు మండల తహశీల్దార్ వేణుగోపాల్, మండలం వైసిపి నాయకులు జడ్పీటీసీ గాడు వెంకటప్పడు, ఎ.ఎం.సి.ఛైర్మెన్ ఎల్లమంచిలి సూర్యనారాయణ, గాడు వెంకటనారాయణ, కోటిరెడ్డి, సమ్మిడి శ్రీనివాసరావు, సిరిగిడి ఈశ్వరరావు, వాలంటీర్లు, గృహ సారథులు పాల్గొన్నారు.



# మెనూ సక్రమంగా అందించాలి

## స్పెషల్ ఆఫీసర్ కోటేశ్వరరావు

భీమునిపట్నం, జూలై 12, ప్రభాతవార్త

కోటేశ్వరరావు స్పెషల్ ఆఫీసర్ భీమిలి ప్రభుత్వ సాంఘిక సంక్షేమ కళాశాల బాలికల వసతి గృహం, వెనుక బడిన తరగతుల వసతి గృహం విజిట్ చేసి, రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న మెనూ సక్రమంగా అందుతున్నాయా అని పిల్లలతో అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్, బిసి వెల్ఫేర్ అధికారులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌కు గురై గేదె మృతి



పాయకరావుపేట, జూలై 12, ప్రభాతవార్త

విద్యుత్ షాక్‌కు గురై ఒక గేదె మృతి చెందిన సంఘటన మండలంలోని నామవరం వద్ద బుధవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. గొర్ల రాజు తన గేదెను పొలంలో మేపేందుకు తీసుకెళ్లగా పక్కనే ట్రాన్స్‌ఫార్మర్ ఉండడం తో ఆ చుట్టూ మేస్తుండగా ఒక్కసారిగా విద్యుత్ షాక్ తగలడంతో గేదెక్కడికక్కడే మృతి చెందింది.

# గడ్డి విత్తనాల పంపిణీ చేసిన పంచాయితీ కార్యదర్శి పి.గోపి



మాడుగుల, జూలై 12, ప్రభాతవార్త

చీడికాడ మండలం జైతవరం గ్రామంలో పాడి రైతులకు పశువుల దానాకు ఉపయోగపటానికి రైతు భరోసా కేంద్రం ద్వారా గడ్డి విత్తనాలను పంచాయితీ కార్యదర్శి గోపి పంపిణీ చేశారు. పాడి పశువులకు బస్సు మేత కింద బాగా ఉపయోగపడుతుందని పాలు దిగుబడి పెరుగుతుందని అధిక లవణాలతో కూడిన మిశ్రమాలు గడ్డి జాతిలో దాగి ఉన్నాయన్నారు పాడి రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసు కోవాలన్నారు రైతు భరోసా కేంద్రంలో, మొక్కజొన్న కాకి జోన్న, అలసంద, గడ్డి విత్తనాలు అందు బాటులో ఉన్నాయన్నారు. పాడిరైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. విఆర్వో కే.గౌరీ శంకర్, పశు సంవర్ధక సహాయకులు ఎం.శ్రీనివాసరావు, ఉద్యానవన శాఖ సహాయకులు ఎ.రమణ, మంచాల మోడల్ స్కూల్ కమిటీ చైర్మన్‌కు రచా రామకృష్ణ పాడు రైతులు సచివాలయ సిబ్బంది వాలంటీర్లు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి జగనన్న సురక్ష...

## దేశంలోనే ఇది ఒక కొత్త ప్రయోగం... జగనన్నకే సాధ్యం : ఎమ్మెల్యే బాబూరావు



నక్కపల్లి, జూలై 12, ప్రభాతవార్త

మండలంలోని చినదొడ్డిగల్లు, జానకయ్యపేట గ్రామాల్లో బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమాలు జరిగాయి. చినదొడ్డిగల్లులో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే ఎస్సీ ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ గొల్ల బాబూరావు హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ జగనన్న సురక్ష భారతదేశంలోని చరిత్ర కలిగిన కార్యక్రమాన్ని అన్నారు. అది ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే చెల్లిందని ఈ కార్యక్రమంలో ప్రజల్లో సంతోషం వెల్లువెత్తుతుందని అన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం గురించి ఆయన వివరించారు. ముందుగా ఎండిఓ దెందుకూరు సీతారామరాజు, ఉప తహశీల్దార్ నీరజల ఆధ్వర్యంలో పంచాయితీ కార్యదర్శి పివిపి. రాజశేఖర్ వివిధ సర్టిఫికెట్లకు అర్హులైన వారి వివరాలు సభలో తెలియజేశారు. ఈ మేరకు ఎమ్మెల్యే గొల్ల బాబురావు చేతుల మీదుగా సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్, పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ ప్రభుత్వ శాఖ డైరెక్టర్ వీసం రామకృష్ణ, ఎంపీడీవో సీతారామరాజు, ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, జడ్పీటీసీ సభ్యురాలు గోసల కాసులమ్మ, వైస్ ఎంపీపీ వెలగా ఈశ్వరరావు, డీటీ నీరజ, వైసీపీ నేతలు పొడగట్ల పాపారావు, అయినంపూడి మణిరాజు, సర్పంచ్ జి.చంద్రరావు ఎంపిటిసి తోటమని సత్తిబాబు పాల్గొనగా, మండల స్థాయి అధికారులు ఉన్నారు. జానకయ్యపేట గ్రామంలో తహశీల్దార్ అంబేద్కర్, ఈవోపీఆర్డి వెంకట్ నారాయణల ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. పలు ధృవపత్రాలను అందజేశారు. మాజీ జెడ్పిటిసి కురందాసు నూకరాజు, రాజబాబు, సత్తిబాబు, పంపన బోయిన నూకరాజు, మామిడి బాబ్జి, గింజల నాగేశ్వరరావు, పంచాయితీ కార్యదర్శి సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి జగనన్న సురక్ష

7వ పేజీ తరువాయి

కోమటి శ్రీనివాస్, ప్రగడ వేణుబాబు, దుగ్గపు దానప్పలు, బొడ్డ గోవింద్, బొండా గోవిందరాజులు, ప్రగడ శ్రీనివాస్, దాక సత్తిబాబు, బడ్డ తాత, సచివాలయం సిబ్బంది, వాలంటీర్, పోలీస్ సిబ్బంది, జీవీఎంసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పరిశ్రమల్లో స్థానికులకే 75 శాతం ఉద్యోగాలు

7వ పేజీ తరువాయి

పనిచేసిన నాయకులు, కార్యకర్తలకు అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పదవులు ఇచ్చి అవకాశాలు కల్పించారని రాజ్యసభ సభ్యులు పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ విజయసాయిరెడ్డి అన్నారు. వివిధ నియోజకవర్గాలలో పదవులు రాని ఒకరిద్దరి నాయకులకు కూడా న్యాయం జరిగేలా పార్టీ చర్యలు తీసుకుంటుందని ఆయన భరోసా ఇచ్చారు. తాడేపల్లి కేంద్ర పార్టీ కారా ్యలయంలో బుధవారం ఎంపి ఆళ్ల ఆయోధ్య రామిరెడ్డి నేతృత్వంలో కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాలకు చెందిన నాయకులతో జరిగిన సమావేశంలో ఈ విషయం స్పష్టం చేశారు. అనంతరం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో బుధవారం రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పార్టీనాయకులు, ప్రజలను కలుసుకుని వారి నుంచి వినతులు స్వీకరించారు.

## వాల్తేరు డివిజనల్ రైల్వే హాస్పిటల్‌లో మాడ్యులర్ ఆపరేషన్ థియేటర్ కాంప్లెక్స్ ప్రారంభం

7వ పేజీ తరువాయి

నుంచి చాలాకాలంగా ఉన్న డిమాండ్‌ను నెరవేరుస్తుంది. మాడ్యులర్ ఒటి కాంప్లెక్స్‌లో మొత్తం మోకాలిమార్పిడి, వెన్నెముక శస్త్రచికిత్సవంటి శస్త్రచికిత్స వంటి శస్త్రచికిత్సల కోసం ఒక ప్రధాన మాడ్యులర్ ఒటి, అలాగేసాధారణ శస్త్రచికిత్స, ఇఎన్‌టి, గైనకాలజీ ఇతరప్రక్రియల కోసం సెమీ మాడ్యులర్ ఒటిలు ఉంటాయి. అదనంగా, కాంప్లెక్స్‌లో కంటి శస్త్రచికిత్సల కోసం ప్రత్యేక థియేటర్‌ను నిర్మించారు. ఈ సదుపాయంలో ఎండోస్కోపిల కోసం ఒక గది మరియు సోకిన కేసులపై శస్త్ర చికిత్సలపు చేయడానికి సెప్టిక్ ఒటి కూడా ఉన్నాయి. ఈ ప్రాజెక్టుకు నిధులు పూర్తిగా డివిజన్ స్థాయి నిధుల ద్వారా అందించబడ్డాయి. మాడ్యులర్ ఒటి ఎనస్తీసియా పెండెంట్లు, సర్జరీ పెండెంట్లు, ఆపరేషన్ థియేటర్ లైట్లతో సహా అధిక నాణ్యత పరికరాలతో అమర్చబడి ఉంటుంది. ఇది ఇన్‌ఫెక్షన్‌ల ప్రమాదాన్ని తగ్గించడానికి లామినార్ ఫ్లో, హెపాటిక్‌ఫిల్టర్‌లను కలిగి ఉంటుంది. కాంప్లెక్స్ నిర్మాణం సుమారు ఒకటిన్నర సవంత్సరాలుపట్టింది. ఒటిలో ఉపయోగించిన యంత్రాలు జర్మన్ తయారు చేయబడ్డాయి. ఈ మాడ్యులర్ ఒటి కాంప్లెక్స్ స్థాపనతో, డివిజనల్ రైల్వే హాస్పిటల్ టాప్ కార్పొరేట్ ఆసుపత్రులు, ప్రధాన ప్రభుత్వ వైద్యసంస్థలతో సహా అధునాతన ఆసుపత్రుల ఎలైట్‌క్లబ్‌లో చేరింది. ఈస్ట్‌కోస్ట్ రైల్వే జోన్‌లో ఇటువంటి మాడ్యులర్ ఒటిని కలిగి ఉన్న మొదటి డివిజనల్ రైల్వేఆసుపత్రి ఇది. భారతీయ రైల్వే వ్యవస్థలో ఇలాంటి సౌకర్యాలు పరిమితంగా ఉన్నాయి. డివిజనల్ రైల్వే మేనేజర్ డివిజన్ పరిధిలో ఉన్న వనరులను ఉపయోగించుకుని అవసరమైన నిధులను ఏర్పాటుచేశారు. ఈ మాడ్యులర్ ఒటి పిచయం నిస్సందేహంగా రోగుల సంరక్షణను మెరుగుపరుస్తుంది. ఆధునిక వైద్య సేవలను కూడా అందిస్తుంది.

## రాష్ట్రంలో పరుగులు పెడుతున్న పారిశ్రామిక అభివృద్ధి

7వ పేజీ తరువాయి

ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు సమావేశం జరిగిందని అన్నారు. జీఐఎస్ (గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్) లో చేసుకున్న ఎంఓయూల గ్రౌండింగ్ దిశగా చర్చ జరిగిందని ఇప్పటికే 59 భారీ ప్రాజెక్టులకు ఆమోదం లభించగా రూ. 3, 39,959 కోట్లు పెట్టుబడులు వాస్తవరూపంలోకి వచ్చాయని అన్నారు. అదేవిధంగా మరిన్ని ప్రాజక్టులకు గ్రీన్ సిగ్నల్ లభించిందని అన్నారు.

**ఓబెరాయ్ హోటల్స్ శంకుస్థాపనతో టూరిజం అభివృద్ధి**

7స్టార్ రేటింగ్ గల ప్రఖ్యాత ఒబెరాయ్ గ్రూప్ హోటల్లు విశాఖ తిరుపతి, గండికోటలో నిర్మాణం కానుండడంతో రాష్ట్రంలో పర్యాటక రంగం మరింతగా అభివృద్ధి చెందుతుందని విజయసాయిరెడ్డి అన్నారు. ఈమేరకు నిర్మాణ పనులకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిచే శంకుస్థాపన జరిపించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. వేల సంఖ్యలోని స్థానికులకు ఉద్యోగాలు లభించడంతో పాటు టూరిజం అభివృద్ధి చెందుతుందని అన్నారు.

**వరదల్లో మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి:**

ఉత్తరభారతదేశంలో ఏడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా ఏర్పడ్డ వరదలకు 61 మంది ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తున్నానని విజయాసాయిరెడ్డి అన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో మొత్తం 39 ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలు సమాయక చర్యల్లో నిమగ్నమై ఉన్నాయని అన్నారు. ఇటువంటి ప్రకృతి వైపరీత్యాల ఏర్పడటానికి ప్రధాన కారణాలను అన్వేషించి వాటికి పరిష్కార మార్గాలు వెతకాలని విజయసాయిరెడ్డి అన్నారు.

## శ్రీరంగనాథ స్వామి దేవస్థానం భూమి స్వాధీనం

7వ పేజీ తరువాయి

యున్న ఎ 7.76 సెంట్లు మెట్టు భూమిని ఓఏ ఆర్డర్ నెంబర్ 211/2019 ప్రకారం బుదవారం జూలై 12వ తారీఖు ఉదయం 10 గంటలకు జిల్లా ఎండోమెంట్ అధికారిణి కె శిరీష, దేవాదాయ శాఖ తణికీదారు దేవస్థానం చైర్మన్ కోరాడ గిరిరాజు, రెవెన్యు, పోలీసు, దేవాలయ సిబ్బంది సహకారంతో సదరు భూమిని స్వాధీనం చేసుకొని హెచ్చరిక బోర్డులు పెట్టడమైనది, తేదీ ఈనెల 26వ తారీఖు ఉదయం 10 గంటలకు సదరు భూమిని బహిరంగ వేలం వేయబడునని తెలియజేయడమైనది అని ఒక ప్రకటనలో ఎస్ నానాజీబాబు ఒక ప్రకటనలో తెలిపారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన మేయర్

7వ పేజీ తరువాయి

జీవీయంసీ నిధులతో బీటీ రోడ్డు, డ్రైనేజీలు ప్రారంభించనున్నట్లు మేయర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జీవీయంసీ ఎఈ వెంకటరావు, వార్డు బీసీ సెల్ అధ్యక్షులు బోని శ్రీను తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు

## భయపెడుతున్నారా? భయపడుతున్నారా?

7వ పేజీ తరువాయి

వాలంటీర్ల గురించి భయపడేలా చెప్పే ప్రయత్నం చేస్తున్న పవన్ తేడేపా వర్గాల మనసుల్లో పున్న భయం రెట్టింపు అవుతుందని, పవన చంద్రబాబు ప్రభుత్వం వస్తే తమకు సమస్య అవుతుందని వాలంటీర్లకు క్లారిటీ వచ్చేసింది. ఇకవాలంటే తొంభైశాతం మంది వీరికి ఓట్లు వేయడానికి కావచ్చు ఓట్లు వేయించడానికి కావచ్చు ఓట్లు వేయించడానికి కావచ్చు జంకుతారు. పైగా జగన్ కూడా దీనిని అడ్వాంటేజ్ తీసుకుని తాము అధికారంలోకి వస్తే వాలంటీర్లకు ఉండే ప్రాధాన్యత ఏమిటో చెప్పే ప్రయత్నం చేస్తాడు. ఇప్పుడు వాలంటీర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా మారుస్తామని వరం ఇచ్చారంటేకొండి అంతే ఇక ప్రతిపాద సీన్ సితారే.

## పురుగుల మందు తాగిన గిరిజనుడు వైద్యసేవలు పొందుతూ మృతి

రాజవొమ్మంగి, జూలై 12, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం కొండపల్లి గ్రామానికి చెందిన పరికి పరిక్షిత్తు(35) అనే గిరిజనుడు పురుగుల మందు త్రాగి కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యసేవలు పొందుతూ 12 తేదీ మధ్యాహ్నం మరణించినట్లు రాజవొమ్మంగి అడిషనల్ ఎస్ఐ జానకిరామ్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కొండపల్లి గ్రామానికి చెందిన పరిక్షిత్తు ఈనెల 6తేదీన అదే గ్రామానికి చెందిన బీబీతోటలో పురుగుల మందు త్రాగి అపస్మారక స్థితిలో ఉండగా తల్లి గౌరమ్మ రాజవొమ్మంగి సిహెచ్‌సికి తీసుకుని వచ్చారు. ప్రాథమిక చికిత్స చేసి ఏలేశ్వరం సిహెచ్‌సి రిఫర్ చేసారు. అక్కడ నుండి కాకినాడ తరలించగా వైద్యసేవలు పొందుతూ మరణించినట్లు తెలిపారు. పరిక్షిత్తుకు వివాహం కాలేదన్నారు. పోస్ట్‌మార్టమ్ అనంతరం మృతదేహాన్ని కుటుంబీకులకు అప్పగించామన్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు అడిషనల్ ఎస్ఐ జానకిరామ్ వెల్లడించారు.

## సేవాసంస్థ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

### రోటరీ గవర్నర్ ఆర్వీ సుబ్బారావు

జగదాంబ, జూలై 12, ప్రభాతవార్త



రోటరీ క్లబ్ విశాఖ పోర్టుసిటీ నూతన కార్యవర్గప్రమాణ స్వీకారం ఘనంగా జరిగింది. 2023-24 సంవత్సరానికి గాను అధ్యక్షునిగా ఆర్ రామ కృష్ణారావు, కార్యదర్శిగా ఎస్‌ఎస్‌ఎన్ రాజు, కోశాధికారిగా కెవి.రమణ ప్రమాణ స్వీకారం చేసారు. వీరిచేత అసిస్టెంట్ గవర్నర్ డి.విశ్వేశ్వరరావు ప్రమాణస్వీకారం చేసారు. వీరిచేత అసిస్టెంట్ గవర్నర్ డి.విశ్వేశ్వరరావు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా విచ్చేసిన రోటరీ గవర్నర్ ఆర్వీ సుబ్బారావు సభ్యులను ఉద్దేశించి ప్రసంగిస్తూ రోటరీ విశాఖ పోర్టుసిటీ సేవా సంస్థ అభివృద్ధికి సభ్యులంతా కలిసి కృషిచేయాలన్నారు. చక్కని సేవా కార్యక్రమాలు నిర్వహించి సంస్థని ప్రతిభవంతంగా నడిపించాలని కోరారు. గత కమిటీ సభ్యులు నిర్వహించిన సేవా కార్యక్రమాలను ప్రశంసించారు. ప్రత్యేక ఆహ్వానితులుగా పూర్వ గవర్నర్ డి.విశ్వనాథ్ నూతన కార్యవర్గాన్ని అభినందనలు తెలిపారు. రోటరీ విశాఖపోర్టుసిటీ పూర్వాధ్యక్షులు ఎస్‌ఆర్కు, పూర్వ కార్యదర్శి సుధీర్‌వర్మ, పూర్వ కోశాధికారి కాళ్ళరాజు తదితరులు పాల్గొని ప్రసంగించారు. వారి హయాంలో సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవి. రాజశేఖర్, రోటరీ విశాఖ పోర్టు సిటీక్లబ్ సభ్యులు నగరానికిచెందిన ప్రముఖులు పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్ష,కార్యదర్శులు వారి స్పందన తెలియచేస్తూ మీ అందరి సహకారంతో సంస్థ అభివృద్ధికి, విజయానికి కృషి చేస్తామని తెలిపారు.పర్యావరణపరిరక్షణకు కోరుతూ సభ్యులు మొక్కలు నాటి రక్తదానం చేసారు. అనంతరం నిరుపేద విద్యార్థులకు ఆర్థికసహకారం అందించారు.

## ఏజెన్సీ ముఖద్వారం చిలకలగెడ్డ వద్ద 'టోల్ ప్లాజా'(గేట్) ఏర్పాటుకు ఐటిడిఏ సన్నాహాలు

పాడేరు/అరకులోయ, జూలై 12,ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా ఏజెన్సీ ముఖద్వారం అనంతగిరి మండలం చిలకలగెడ్డ వద్ద పాడేరు ఐటిడిఏ ఆధ్వర్యంలో టోల్ ప్లాజా(గేట్) ఏర్పాటు చేసేందుకు యుద్ధప్రాతిపదికన పనులు జరుగుతున్నాయి. ముందుగా చిలకగెడ్డ వద్ద టోల్ గేట్‌ను ప్రారంభించి తర్వాత పాడేరు ముఖద్వారం వద్ద, లంబసింగి ముఖద్వారం వద్ద టోల్ ప్లాజా గేట్లను ఏర్పాట్లు చేయడానికి అధికారులు నిర్ణయించినట్టు తెలిసింది. 2021 డిసెంబర్ 12వ తేదీన జరిగిన పాడేరు ఐటిడిఏ పాలకవర్గ సమావేశంలో అదనపు ఎజెండా తీర్మాణం నెం 99 ప్రకారం పాడేరు ఏజెన్సీ ప్రాంత ముఖద్వారమైన చిలకలగెడ్డ వద్ద ఐటిడిఏ టోల్ గేట్ ఏర్పాటు చేసి ఏజెన్సీ పర్యాటక ప్రాంతాలకు వచ్చే పర్యాటకుల నుంచి వచ్చే నామమాత్రపు రుసుము వసూలు చేసి టోల్ గేట్‌పై వచ్చిన ఆధాయం నుండి కొంతమంది గిరిజన నిరుద్యోగులకు, ఉపాధి కల్పించుటకు గాను అలాగే ఐటిడిఏ పరిధిలో ఉన్న మరికొన్ని పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి కోసం వినియోగించాలని ఐటిడిఏ చైర్మన్, జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగిన పాలక వర్గ సమావేశంలో చర్చించి చేసిన అదనపు ఎజెండా తీర్మాణం నెం 99 ప్రకారం చిలకలగెడ్డ వద్ద టోల్‌గేట్‌ను ఏర్పాటు చేయడానికి ఐటిడిఏ టోల్ గేట్ ఏర్పాటు పనులను చేపట్టింది. అల్లూరి జిల్లా ఏజెన్సీ ప్రాంతానికి వచ్చే వాహనాలకు నామమాత్రపు రుసుమును అధికారులు నిర్ణయించి టోల్‌గేట్ ప్రదేశం వద్ద బోర్డును ఏర్పాటు చేశారు.

**టోల్‌గేటు వద్ద ఏఏ వాహనాలకు ఎంత రుసుము వసూలు**

ఏజెన్సీ ముఖద్వారం చిలకలగెడ్డ వద్ద ఏర్పాటు చేయనున్న టోల్ గేట్ వద్ద ఏఏ వాహనానికి టోల్ గేట్ వద్ద రుసుము చెల్లించాల్సిన వాటి వివరాలు ఈ విధంగా ఉన్నాయి. కారుకు రూ/- 40 రూపాయలు, మినీ బస్‌కు రూ/- 60 రూపాయలు, ప్రైవేటు బస్సుకు, భారీ వాహనాలకు ఆల్ ట్రక్స్‌కు, ఆల్ లారీలకు రూ/-100 చొప్పును రుసుము వసూలు చేయడానికి అధికారులు నిర్ణయించారు. ఈ టోల్ గేట్ వద్ద ద్విచక్రవాహనాలకు, ఆటోలకు, ఎపిఎస్‌ఆర్టీసి బస్సులకు, వాహనాలకు, ప్రభుత్వ అధికారుల వాహనాలకు, ప్రభుత్వ వాహనాలకు, ప్రజా ప్రతినిధుల వాహనాలకు టోల్ గేట్ వద్ద మినహాంపులు ఇచ్చారు. ఈ వాహనాలకు వద్ద టోల్ గేట్ నిర్వాహకులు రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని బోర్డులను అధికారులు ఏర్పాటు చేశారు. చిలకలగెడ్డ టోల్ గేట్ నిర్మాణ పనులు పూర్తయిన వెంటనే టోల్ గేట్ ప్రారంభించడానికి ఐటిడిఏ అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. చిలకలగెడ్డ టోల్‌గేట్ ప్రారంభం అనంతరం పాడేరు, లంబసింగి ముఖద్వారాల్లో కూడా టోల్ గేట్లను ఏర్పాటు చేయడానికి అధికారులు చర్యలు తీసుకోనున్నారు. ఈ పర్యాటక సీజన్‌లోనే టోల్ గేట్‌ను ప్రారంభించి దానిపై వచ్చే ఆదాయాన్ని గిరిజన నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలతో పాటు ఈ ప్రాంత పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

# అసాంఘిక శక్తులపై కొరడా

(విశాఖ క్రైమ్-ప్రభాతవార్త)

విశాఖ నగరంలో అసాంఘిక, సంఘ విద్రోహ శక్తులపై పోలీసులు కొరడా ఝుళిపించారు. నగర పోలీస్ కమిషనర్ డా.సిఎం త్రివిక్రమవర్మ ఆదేశాలతో నగర పోలీసు అధికారులు, సిబ్బంది బుధవారం ఇసుక, మద్యం, ఎన్డిపిఎస్ కేసులు, పేకాట వంటి గేమింగ్లు, టౌన్ న్యూసెన్స్ కేసులు, బహిరంగ మద్యపానం వంటి అసాంఘిక కార్యకలాపాలపై దాడులు నిర్వహించి కేసులు నమోదు చేశారు. నగరంలో పలు ప్రాంతాల్లో 27 మందిపై టౌన్ న్యూసెన్స్ కేసులు నమోదు చేశారు. పోలీసులు, సెబ్ అధికారులు గంజాయి, డ్రగ్స్, ఇతర మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై అవగాహన తరగతులు నిర్వహించారు. అనుమానిత ప్రదేశాలను, పార్సెల గొడౌన్లను, షాపులను తనిఖీ చేశారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి, ప్రజా శాంతికి భంగం కలిగించిన 53 మందిపై కేసులు నమోదు చేశారు. నగరంలో డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 51 కేసులు నమోదు చేశారు. ఎంవి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై 2058 కేసులు నమోదు చేశారు. ఆర్టీసిబస్ వైలేషన్ కేసులు 29, ఆటో వయోలేషన్ కేసులు 213 నమోదు చేశారు. నగర సిపి త్రివిక్రమవర్మ ప్రత్యేక ఆదేశాలతో నగరంలోని మహిళలకు, విద్యార్థినులకు, ప్రజలకు దిశా యాప్‌పట్ల అవగాహన కల్పిస్తూ 503 మందితో దిశ యాప్ డౌన్లోడ్ చేయించారు. నగర పోలీసులు వాహ తనిఖీలు, ఎన్‌ఫోర్స్‌మెంట్ కేసులు నమోదు చేయడం, విజిబుల్ పోలీసింగ్ నిర్వహించడం, దిశా పెట్రోలింగ్, బీచ్ సాండ్ బందోబస్తు నిర్వహిస్తూ ట్రాఫిక్ భద్రతా నియమాల పట్ల అవగాహన కల్పించారు. మహిళా పోలీసులు తమ పరిధిలోని సైబర్ క్రైమ్స్‌లోన్ యాప్స్, ఓటిపి ఫ్రాడ్స్, తక్కువ వడ్డీకి సులభతరమైన లోన్లు ఇస్తామనిచెప్పి జరిగే మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. నగరంలో పెదగంట్యాడ, గంగవరం పోర్టు నిర్వాసిత కార్మికులు, వారి సమస్యలకై పోర్టుయాజమాన్యంకు వ్యతిరేకంగా ఆందోళనలు సామరస్యపూర్వక వాతావరణంలో జరిగేవిధంగా పటిష్ట బందోబస్తు చర్యలు ఏర్పాటు చేశారు. సిపి ఆదేశాలతో నిర్విరామంగా పనిచేసే రెండు చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి పూర్తిస్థాయి సిబ్బందితో మూడు సిఫ్టులుగా నిర్వహిస్తునా ్నరు. నగరంలోని తగరపువలస, అగనంపూడి సమీపంలో ఏర్పాటు చేసిన ఈ చెక్‌పోస్టులు నిరంతరం వాహనతనిఖీలు చేస్తూ ఎటువంటి అక్రమ రవాణా జరగకుండా నగర భద్రతను మరింత పటిష్టం చేశారు.

## విజయవంతంగా 'జగనన్న సురక్ష'

ఆరిలోవ, జూలై 12, ప్రభాతవార్త



స్థానిక 10వ వార్డు పరిధిలోగల వివేకానందనగర్‌లో వార్డు ఇంచార్జు, మాజీ కార్పొరేటర్ జగుపిల్ల అప్పలరాజు ఆధ్వర్యంలో ' జగనన్న సురక్ష ' కార్యక్రమం బుధవారం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త అక్కరమాని విజయ నిర్మల హాజరయ్యారు. అనంతరం ఆమె చేతుల మీదుగా 1131 మంది అర్హులకు వివిధ సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగనన్న పాలనలో పేద ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఎన్నో సంక్షేమ పథకాలు అందజేస్తున్నరని, అదేవిధంగా అభివృద్ధి .. సంక్షేమమే ధేయ్యంగా తండ్రికి తగ్గ తనయుడిగా అందరికీ అండగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఉంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి, పార్టీ నాయకులు వైదా నారాయణ రావు, కంట్రెడ్డి కన్నబాబు, కంటుబోతు తులసీరామ్ తదితర ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

## చేతి వృత్తుల కళాకారులకు ప్రజలు చేయూతనివ్వాలి



జగదాంబ, జూలై 12, ప్రభాతవార్త

చేతివృత్తి, చేనేత ప్రదర్శన ద్వారా రూ.60 లక్షల ఆదాయం రావడంపట్ల ప్రభుత్వసంస్థ నాబార్డు అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు. కళాకారులకు ప్రజలు చేయూత ఇవ్వాలని వారు కోరారు. ఈమేరకు నగరంలోని ఒక షాపింగ్‌మాల్‌లో నాబార్డు సహకారంతో నేస్తం సంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న నేస్తం చేతి వృత్తుల, చేనేతలు ప్రదర్శన బుధవారం ముగిసింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రదర్శన, అమ్మకాలు మూడు నెలలపాటు జరిగాయని తెలిపారు. ప్రజలు పర్యాటకులు ఈ ప్రదర్శన విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. గత మూడు నెలలుగా జరుగుతున్న ఈ ప్రదర ్శనలో రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు చెందిన చేతివృత్తి,చేనేత కళాకారులు స్టాల్స్ ద్వారా విక్రయాలు చేశారు. ఈ కార్యక్రమంలో నాబార్డు డిప్యూటీ జనరల్ మేనేజర్ మురారీ, డిడిఎం సమంతకుమార్, ఆర్‌బిఐ ఫీల్డ్ ఆఫీసర్ పూర్ణిమ, నేస్తం అధినేత సురేష్, డాక్టర్ శృతి, జోగినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## హిమాలయ క్రీమ్ క్లెన్సింగ్ బేబీ బార్

విశాఖపట్నం, జూలై 12, ప్రభాతవార్త

భారతదేశంలోని ప్రముఖ వెల్‌నెస్ బ్రాండ్‌లో ఒకటైన హిమాలయ వెల్‌నెస్ కంపెనీ తమ బేబీ కేర్ రేంజ్ క్రీమ్ క్లెన్సింగ్ బేబీ బార్‌కి పిహెచ్ 5.5తో కొబ్బరిపాలు ప్రోటీన్ ఇతర సహజ పదార్థాల మిశ్రమం పోషకాలతో సుసంపన్నమైన కొత్త జోడింపుతో విడుదల చేశామని ప్రకటించింది. విడుదల సందర్భంగా హిమాలయా వెల్నెస్ కంపెనీ బేబీకేర్ విభాగం డైరెక్టర్ చక్రవర్తి మాట్లాడుతూ పిల్లల పట్ల గాఢమైన ప్రేమతో బేబీ పర్సనల్ కేర్ ఉత్పత్తుల శ్రేణికి సరికొత్త జోడింపు. మా త్పుత్తులన్నీ శిశువుల నిర్దిష్ట అవసరాలను దృష్టిలో ఉంచుకుని వారి సురక్షతకు పెద్ద పీట వేస్తూ జాగ్రత్తగా తయారు చేస్తాము పొడిబారడానికి అవకాశం ఉన్న పిల్లలను సున్నితంగా శుభ్రపరచుందకు అనువైనది కొబ్బరి పాల ప్రోటీన్, మహువా వెన్న, కొబ్బరి నూనె అలోవెరా వాటి తేమ మృదుత్వంపోషణ లక్షణాలకు ప్రసిద్ధి చెందిన టైమ్ టెస్టెడ్ సహాజ పదార్థాలు శిశువుల సున్నితమైనచర ్మంపై రోజువారి ఉయోగంవెల్నెస్ కంపెనీలో ఆర్‌డి విభాగంలో ఆయుర్వేద నిపుణురాలు డా.ప్రతిభా బాబ్ షెట్ తెలిపారు. భారతదేశం వ్యాప్తంగా జనరల్ ట్రేడ్ ఔట్‌లెట్లు అలాగే ఇకామర్స్ ఫ్లాట్‌ఫారమ్‌లలో హిమాలయ రిటైల్ స్టోర్‌లలో అధికారిక హిమాలయ వెబ్‌సైట్‌లో లభిస్తాయి.

## ప్రో ఫైనాన్స్ ప్రారంభించిన అర్జూ

ఆరిలోవ, జూలై 12, ప్రభాతవార్త

బీటూబీ రిటైల్ టెక్ ప్లాట్ఫారమ్ అయినటువంటి అర్జూ ఇండియా తన ఫిన్టిక్ సర్వీసు ప్రో ఫైనాన్స్‌ను ప్రారంభించినట్లు ప్రకటించిందని మీడియా ప్రతినిధి తెలిపారు. ఈ సందర్భంగా అర్జూ సీఈఓ ఖుష్ నుద్‌ఖాన్ మాట్లాడుతూ ఆఫ్లైన్ రిటైల్ కోసం అత్యాధునిక చెక్‌అవుట్ సొల్యూషన్ను తీసుకొచ్చినందుకు మాకు ఎంతగానో సంతోషంగా ఉందని వివిధ పద్ధతుల ద్వారా ఫైనాన్స్ అందించడానికి వీలు కల్పిస్తుందని, రిటైలర్లకు సాధికారత కల్పిస్తూనే ఆర్జూ ప్రో ఫైనాన్స్ నుండి క్రెడిట్ షాపర్లకు కూడా అందించడం జరుగుతుందని తద్వారా వారి జీవనశైలిని మెరుగుపరచడానికి మెరుగైన ఆర్థిక ప్రాప్యత కోసం వారికి అవకాశాలను అందిస్తుందన్నారు. ఆర్జూ ప్రో ఫైనాన్స్ వినియోగదారుని మన్నికైన ఫైనాన్సింగ్, చెల్లింపులతో అధిక విలువ కలిగిన రిటైల్ రంగానికి తగినంత శక్తిని ఇస్తుందని, క్రెడిట్ కార్డులు, డెబిట్ కార్డు, నెట్ బ్యాంకింగ్, యూపీఐ మొదలైన చెక్ అవుట్ సొల్యూషన్‌లను అందిస్తుందన్నారు.

## జీవీఎంసీ 85వ వార్డు పరిధి ఫార్మాసిటీ కాలనీలో హైమాస్ట్ లైట్లు ప్రారంభం

### గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి

విశాఖపట్నం, జూలై 12, ప్రభాతవార్త



జీవీఎంసీ 85వ వార్డు పరిధి ఫార్మాసిటీ కాలనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి హైమాస్ట లైట్లు ప్రారంభించారు. వార్డు పరిధిలో ముఖ్యమైన కూడలి దేవాలయ సముదాయాలు కమ్యూనిటీ హాల్ వంటి ప్రదేశాలలో హైమాస్ట లైట్లు త్వరితగతిన ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఇప్పటికే పలు ప్రదేశాల్లో ఏర్పాటు చేసినే లైట్లునున త్వరలోనే ప్రారంభించడం జరుగుతుంది అని అన్నారు. మరో రెండు నెలల్లో నియోజకవర్గం లో పూర్తి స్థాయి విద్యుత్ దీపాలను అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని తెలిపారు. వార్డు కార్పొరేటర్ స్టాండింగ్ కమిటీ మెంబర్ ఇల్లపు వరలక్ష్మీ మాట్లాడుతూ వార్డు పరిధిలో విద్యుత్ దీపాల సమస్య పరిష్కరానికి చొరవ చూపిస్తున్న ఎమ్మెల్యే నాగిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు ఇంకా ఈకార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గాజువాక నియోజకవర్గం ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి, రాష్ట్ర సేవాదళ్ ప్రధాన కార్యదర్శి ఇల్లపు ప్రసాద్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి యలమంచిలి అప్పారావు, పార్టీ సీనియర్ నాయకులు, బోర సోమునాయుడు గొల్లవిల్లి పైడిరాజు, శంకర్, వాసు అప్పలరావు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి స్థలం కోసం దరఖాస్తు చేసుకున్న వారికి 90 రోజుల్లోగా పట్టా మంజూరు చేస్తాం

### అనకాపల్లి మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు గొర్లి



అనకాపల్లి, జూలై 12, ప్రభాతవార్త

అనకాపల్లి మండలం రాబాక గ్రామ సచివాలయం పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు గొర్లి సూరిబాబు హాజరై టోకెనుల జనరేట్ చేసుకున్న సర్టిఫికెట్లు అందజేశారు. ఇళ్ల స్థలం లేకపోతే జగనన్న సురక్ష లో దరఖాస్తు చేసుకున్న వారికి 90రోజుల్లోగా ఇంటి పట్టా అందిస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినయోగం చేసుకోవాలని చెప్పారు ఈకార్యక్రమంలో ఎంపీడీవో కేవి నరసింహారావు మార్టూరు సర్పంచ్ సన్యాసమ్మ, మార్టూరు లక్ష్మణ్ ఎంపీటీసీ మంత్రి సంతోషం మంత్రి సత్యనారాయణ వార్డు మెంబర్లు సచివాలయం కన్వీనర్లు గృహసారథులు వాలంటీర్లు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద సంస్థలో ఉచిత మెగా కంటి వైద్యశిబిరం

జగదాంబ, జూలై 12, ప్రభాతవార్త



శంకర్ ఫౌండేషన్ కంటిఆసుపత్రి సహకారంతో శ్రీస్వామి వివేకానంద స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో ఆంధ్రరాష్ట్రంలో అంధత్వ నివారణ లక్ష్యంగా రాష్ట్రప్రజలందరికి ఉచిత కంటి శస్త్ర చికిత్స శిబిరంను నిర్వహించారు. ఈ వైద్యశిబిరానికి సంస్థ గౌరవాధ్యక్షులు డా.జహీర్‌అహ్మద్ మాట్లాడుతూ పేషెంట్లకు ఉచిత వైద్యం చేసి మందులను అందచేసారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరంలో సూరు 200 మంది వైద్య పరీక్షలు చేయంచుకోగా,20 మందికి కంటి ఆపరేషన్లకు ఎంపికయ్యారు. వివేకానంద సంస్థవారే దగ్గరుండి శంకర్‌ఫౌండేషన్ కంటి ఆసుపత్రి ద్వారా ఆపరేషన్ చేయించడం జరుగుతుంది. రోగులకు వివేకానంద సంస్థ వారు భోజనాలను ఏర్పాటుచేసారు. ఈ కార్యక్రమంలో రౌండ్ టేబుల్ సంస్థ సభ్లుఉ ముక్సుద్ అహ్మద్, వివేకానంద సంస్థ అధ్యక్షులు సూరాడ అప్పారావు, డి.సత్తిబాబు, సిహెచ్.ముత్యాలరావు, పి.అప్పలకొండ, పైడ్రాజు, మహిళా సభ్యులు, శంకర్‌ఫౌండేషన్ వైద్య సిబ్బంది అరుణ్‌కుమార్, సత్యవతి, అశ్వినికుమార్, ఎస్.నగేష్,సత్యా, తన్విలు పాల్గొన్నారు.

## 30న జరగనున్న కళాకారుల సంఘం ఎన్నికలు ప్రశాంతంగా జరగాలి

### -అల్లూరి విజ్ఞానకేంద్రంలో ఎన్నికలు -ఎన్నికల అధికారిగా రాజేంద్రప్రసాద్ -అడ్‌హాక్ కమిటి తీర్మాణం



జగదాంబ, జూలై 12, ప్రభాతవార్త

ఈనెల 30న జరగనున్న విశాఖసంగీతకళాకారుల సంఘం సీక్రెట్ బ్యాలెట్ ఎని ్నకల కార్యాచరణ ప్రణాళికపై బుధవారంసాయంత్రం నగరలో ఏర్పాటయిన అడ్‌హాక్ కమిటి సమావేశంలో కొన్ని తీర్మాణాలు చేసారు. జూన్ 14న జరిగిన తొలిసమావేశం తర్వాత పాడడం మొదలెట్టినా, కొత్తసంస్థప్రారంభమైనా వారికి ఓటు,పోటీ చేసే హక్కు లేదన్నారు. కొత్తగా సభ్యత్వం పొందడంకోసం ఎలక్షన్ ఫీజ్ రూ.200 లుచెల్లించాలన్నారు. బైలా ప్రకారం అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, క్యాదరిశ, సహాయ కార్యదర్శి,కోశాధికారి ఇలా ఐదు పదవులకు వేర్వేరుగా 25వ తేదీన నామినేషన్లు వేయాలని,సంస్థల అధినేతలు, గాయనీ గాయకులు మాత్రమే అర్హులుగా తెలిపారు.ఈనెల 30వ తేదీ ఉదయం 9 గంటల నుండి 1 గంట వరకు అల్లూరి విజ్ఞానకేంద్రంలో సీక్రెట్ బ్యాలెట్ పద్దతిన ఎన్నికలు జరుగుతాయి. అనంతరం ఓట్ల లెక్కింపు జరుగుతాయి. ఎన్నికల అధికారిగా ప్రముఖ వ్యాఖ్యాత పి.రాజేంద్రప్రసాద్ వ్యవహరిస్తారని కమిటి నిర్ణయించింది.మరిన్నివివరాల కోసం 8179605267 సెల్‌లో సంప్రదించాలన్నారు.ఈ సమావేశంలో అడ్‌హాక్‌కమిటి కన్వీనర్ చెన్నా తిరుమలరావు,సభ్యులు కొణతాలరాజు, మహమ్మద్‌ఖాన్, కందర్పరాధ,జెఎంఆర్ నెహ్రూ,ఎం.త్రినాధరావు తదితరులు పాల్గొన్నారు.

## పందెం రాయుళ్ళు అరెస్టు

ఆరిలోవ, జూలై 12, ప్రభాతవార్త



ఆరిలోవ పోలీసు స్టేషన్ పరిధిలో కోడి పందాలు నిర్వహిస్తున్న ఆరుగురిని పోలీసులు అదుపులో తీసుకొని రిమాండ్‌కు తరలించారు. ఆరిలోవ శాంతి భద్రతల ఎస్.ఐ. సూర్యనారాయణ తెలిపిన వివరాలు మేరకు స్థానిక 10వ వార్డు ఆదర్శనగర్ స్మశనం పోదల్లో గుట్టుచప్పుడు కాకుండా కోడి పందాలు సాగిస్తున్నారని సమాచారం అందడంతో ఎస్.ఐ. అనిల్‌కుమార్ తన సిబ్బందితో కలిసి అక్కడికి చేరుకొని ఆరుగురుని అదుపులో తీసుకున్నారు. వారి వద్ద నుండి 9 కోడి పుంజులు, 8,920 రూపాయిలు నగదును స్వాధీనం చేసుకున్నారు. కడిమి రాజేష్, కడిమి తిరుపతి, ఎండీ సాహెబ్, ఎస్.కె. సన్ని సాహెబ్, గందము రాజు, కోడూరు బాబ్జిను అదుపులో తీసుకొని రిమాండ్‌కు తరలించారు. ఈ కేసును సీఐ సోమశేఖర్ ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి ఎస్.ఐ.సూర్యనారాయణ ధర్యాప్తు చేస్తున్నారు.

## మణిపూర్ మారణకాండకు నిరసనగా నేడు ధర్నా, నిరసన

### క్రిస్టియన్ మైనార్టీ సెక్రటరీ ఉరుకూటి డేవిడ్

జగదాంబ, జూలై 12, ప్రభాతవార్త

విశాఖ పార్లమెంట్ పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో ఈనెల 13వ తేదీ సాయంత్రం 4 గంటలకు శాంతియుతంగా ధర్నా, కొవ్వొత్తుల నిరసన కార్యక్రమాన్ని జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద నిర్వహించనున్నట్టు టిడిపి సెక్రటరీ ఉరుకూటి డేవిడ్ తెలిపారు.భీమిలి నియోజకవర్గం క్రిస్టియన్ మైనార్టీ అధ్యక్షుడు ప్రభాకర్ ఆహ్వానం మేరకు మణిపూర్‌లో జరుగుతున్న దౌర్జన్య మారణకాండకు నిరసనగా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్టు తెలిపారు. దీనిలో 7 నియోజకవర్గాలు, పార్లమెంట్, స్టేట్‌కమిటినాయకులు,అందరూ తప్పనిసరిగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఉరుకూటి డేవిడ్ విజ్ఞప్తి చేసారు.

## సారా బట్టీపై దాడి : 1000 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం

రాజవొమ్మంగి, జూలై 12, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం లోదొడ్డి అటవీప్రాంతంలో బుధవారం జెడ్డంగి ఎస్ఐ కె.షరీప్ ఆధ్వర్యంలో సారా బట్టీపై పోలీసులు దాడులు చేసారు. 1000 లీటర్ల బెల్లం ఊటద్వంసం చేసి పాత్రలను స్వాదీనం చేసుకున్నారు. ఈకార్యక్రమంలో ఎస్ఐ షరీప్, కానిస్టేబుల్‌లు ప్రసాద్‌రెడ్డి, సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.



## పొలం పనుల్లో రైతన్నలు బిజీ బిజీ

గుమ్మలక్ష్మీపురం, జూలై 12 ప్రభాతవార్త

మండలంలోని గిరిజన రైతన్నలు గత కొద్దిరోజుల నుంచి పొలం పనుల్లో నిమగ్నమై ఉన్నారు. ఈ ఏడాది ఖరీఫ్ వరి పంటలకు సంబంధించి ఇప్పటికే పంట పొలాలను దుక్కులు దున్ని సిద్ధం చేసుకున్నారు. ప్రస్తుతం రైతన్నలు వరి విత్తులు జల్లే పనుల్లో బిజీబిజీగా ఉన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఈ ఏడాది అనుకున్నంత వర్షాభావ పరిస్థితులు ఇప్పటికీ అనుకూలించనప్పటికీ అడపాదడపా కురిసిన వర్షాలకు విత్తులు జల్లేందుకు గిరిజన రైతన్నలు పొలం పనుల్లో ఉన్నారు. ఈ ఏడాది ఖరీఫ్ వరి సంబంధించి మండలంలోని ఆరు వేల హెక్టార్లులో వరి సాగుకు రైతన్నలు సన్నద్ధం కాక చిరుధాన్యాల పంటలకు మరో ఆరు వేల ఎకరాల్లో సాగు చేసేందుకు రైతన్నలు సిద్ధంగా ఉన్నారని వ్యవసాయాధికారి ప్రసాద్ తెలిపారు. ఇప్పటికే రైతన్నలకు ప్రభుత్వం రాయితీపై విత్తనాలను పంపిణీ చేయడం జరిగిందని ఏవో తెలిపారు.

## విత్తనశుద్ధితో తెగుళ్ళు నియంత్రణ

రామభద్రపురం, జూలై 12 ప్రభాతవార్త



మండలంలోని మిర్తివలస గ్రామంలో సామూహికంగా బీజామృతంతో వరి విత్తనాలు విత్తనశుద్ధి చేయడం జరిగిది. బీజామృతంతో విత్తనాలు శుద్ధి వల్ల విత్తనాలు నుంచి, భూమి నుంచి వచ్చే వ్యాధులు రాకుండా అరికడుతుంది. అలాగే బీజామృతంతో నారుశుద్ధికి ఉపయోగపడుందని ప్రకృతి వ్యవసాయం సిబ్బంది తెలిపారు. కూరగాయలు విత్తనాలు నారు శుద్ధి, అరిటి, చెరుకు, కనుపులుగా బీజామృతంతో శుద్ధి చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్‌ఛార్జి ఆర .రమణ, ఐసిఆర్‌పి కె.ఉమా, గ్రామ సర్పంచ్ మజ్జి రాంబాబు, రైతులు, మహిళలు పాల్గొన్నారు.

## గరివిడిలో వాలంటీర్లు నిరసన ర్యాలీ



గరివిడి, జూలై 12 ప్రభాతవార్త

వలంటీర్ల వ్యవస్థపై జనసేన అధినేత పవన్ కల్యాణ్ వ్యాఖ్యలకు గరివిడి మండల వాలంటీర్లు నిరసన వ్యక్తం చేశారు. మండలపరిషత్ కార్యాలయం నుంచి గరివిడి సినిమాహాలు ప్రాంతం వరకు నిరసన ర్యాలీ నిర్వహించిన వలంటీర్లు పవన్‌కల్యాణ్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పవన్‌పై చర్యలు కోరుతూ గరివిడి ఎస్.ఐ ఎల్ దామోదర్‌కి వినతి పత్రాన్ని అందించారు. ర్యాలీలో పవన్ కల్యాణ్‌పై వ్యతిరేక నినాదాలు చేసి తమ వ్యతిరేకతను వెళ్లగక్కారు. కాగా వలంటీర్ల నిరసన ర్యాలీకి వైకాపా నాయకులు సంఘీభావం తెలిపారు. ర్యాలీలో పాల్గొని పవన్‌పై చర్యలకు డిమాండ్ చేశారు. ఎ.ఎం.సి మాజీ అధ్యక్షుడు మీసాల విశ్వేశ్వరరావు, జడ్పీటీసీ సభ్యుడు వాకాడ శ్రీనివాసరావు, ఆ పార్టీ నాయకులు కొణిశి కృష్ణంనాయుడు, వలిరెడ్డి లక్ష్మణ, పి.కుమార్, పొన్నాడ కుమార్,బొంపల్లి వెంకటరావు నిరసన ర్యాలీకి మద్దతు పలికి పవన్‌పై విరుచుకుపడ్డారు.

## టీడీపీ హయాంలో భవిష్యత్‌కు గ్యారంటీ బస్సుయాత్ర

గరుగుబిల్లి, జూలై 12 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ చేపట్టిన భవిష్యత్‌కు గ్యారంటీ బస్సుయాత్రకు కురుపాం నియోజకవర్గం పరిధిలోని గురుగుబిల్లి మండలం ఉల్లిభద్ర తోటపల్లి ప్రాజెక్టు కుడి ప్రదాన కాలువ నుంచి ప్రారంభమైంది. ఈ సందర భంగా తోటపల్లి ప్రాజెక్టు కుడి ప్రదాన కాలువ హెడ్స్‌స్లూయిస్ వద్ద ఉన్న మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు విగ్రహం కురుపాం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్చి తోయక జగదీశ్వరితో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు అక్కేన మధుసూధనరావు, మరడాన తవిటి నాయుడు మర్రాపు పురుషోత్తం నాయుడు, ద్వారపురెడ్డి సత్యనారాయణ, దత్తి లక్ష్మణరావు, అంబటి తవిటినాయు, కోట భరత్‌కుమార్, దేవకోటి వెంకటనాయుడు, నంగిరెడ్డి మధుసూధనరావు, దొంకాడ రామకృష్ణ, కోలా రంజిత్‌కుమార్, ముదిలి బాబు, విజయవాంకునం తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా పూర్తిస్థాయిలో సాగునీరు అందించని జంఝావతి కాలువ వద్ద తోటపల్లి పాత రెగ్యులేటర్ పరిధిలో ఎడమ కాలువ వద్ద మాజీ ఎమ్మెల్సీ ద్వారపు రెడ్డి జగదీష్, నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జి తోయక జగదీశ్వరి, మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు, నియోజకవర్గం పరిశీకులు ఆరేటి మహేష్ తదితరులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం తోటపల్లి వద్ద జరిగిన బహిరంగ సభలో మాజీ ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్ మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలన పోయి చంద్రబాబు నాయుడు అధికారంలోకి వస్తే ప్రజలకు సుఖశాంతులని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పార్టీ నాయకులు పి.రాంబాబు, పాడి సుదర్శనరావు, కె.వి. కొండయ్య, వావిలపల్లి దివాకర్, పెద్దింటి పూర్ణచంద్రరావు, పాల్గొన్నారు.

## వరిలో నారుమడి యాజమాన్య పద్దతులు

గజపతినగరం, జూలై 12 ప్రభాతవార్త



మండలంలోని శ్రీరంగరాజపురం గ్రామంలో బుధవారం మండల వ్యవసాయ అధికారిణి సి.హెచ్.ధనలక్ష్మి సందర్శించారు. ఈ సందర భంగా రైతులకు వరిలో నారుమడి యాజమాన్య పద్దతులపై అవగాహన కల్పించారు. యాజమాన్య పద్దతులతో ఏవో ధనలక్ష్మి చేసేన సూచనలు ఇలా ఉన్నాయి. నారుమడిని మూడుసార్లు దమ్ము చేసి చదును చేసి, నీరు పెట్టుకుని, తీసుకోవటానికి వీలుగా కాలువలు చేసుకోవాలన్నారు. నారు మండి ఐదు సెంట్లు ఉండలన్నారు. రెండు కిలోలు నత్రజని ఒక కిలో బాస్వరం, ఒక కిలో పోటాష్ వేసుకోవాలన్నారు. విత్తనాన్ని శిలీంద్ర నాశినితో శుద్ధి చేసి చల్లుకోవాలన్నారు. జింకు లోపాన్ని గమనిస్తే రెండు గ్రామాల జింకు సల్ఫేట్‌ని పిచికారి చేయాలన్నారు. విత్తిన పది రోజులకు కార్జోపూరాన గుళికలు 160 గ్రామల, నారు తీయటానికి ఏడు రోజులు ముందు 160 గ్రాముల కార్బొఊర్యాన్ గుళికలు మళ్ళీ ఇసుకలో కలిపి చల్లాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు విన్స్, రైతులు పాల్గొన్నారు.

## పవన్ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన వాలంటీర్‌లు

మెంటాడ, జూలై 12 ప్రభాతవార్త



జనసేన అధినేత పవన్‌కల్యాన్ వాలంటీర్లపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిసనగా బుధవారం మెంటాడ కేంద్రంలో వైసీపీ నాయకులతో కలిసి వివిధ సచివాలయ వాలంటీర్లు పవన్ కల్యాణ్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర భంగా వాలంటీర్లు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారిధిగా ఉంటున్న మమ్ములను తన వ్యాఖ్యలతో అవమానించినందుకు పవన్ కల్యాణ్ క్షమాపణలు చెప్పాలని కోరారు. పవన్ కల్యాన్ డౌన్ డౌన్ అంటూ నిరసన కార్యక్రమాలు చేపట్టారు.

## వాలంటీర్‌లను విమర్శించడం నేతలకు తగదు



### నగర పంచాయితీ వైస్ చైర్మన్ రామారావు

నెల్లిమర్ల, జూలై 12 ప్రభాతవార్త

తక్కువ వేతనంతో నిస్వార ్ధంగా , అంకిత భావంతో రాత్రి,పగలు తేడా లేకుండా ప్రజలకు సేవలు అందిస్తున్న వలంటీర్‌లను కించపరిచే విధంగా అనుచిత వ్యాఖ్యలు చేయడం ప్రతిపక్ష నాయకులకు తగదని సీనియర్ వైసిపి నాయకుడు, నగర పంచాయితీ వైస్‌చైర్మన్ సముద్రపు రామారావు అన్నారు. నెల్లిమర్లలో ఆయన బుధవారం విలేకర్లతో మాట్లాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను పేదలకు అందిస్తున్న సామాజిక సైనికులు వలంటీర్లు అని రామారావు పేర్కొన్నారు. అలాంటి వలంటీర్లపై అనుచిత వ్యాఖ్యలు చేయడం, కించపరచడం సమంజసం కాదని ఆయన పేర్కొన్నారు. రాజకీయ రంగంలో ఉన్న నాయకులు హుందాగా వ్యవహరించాలని అన్నారు. వలంటీర్ వ్యవస్థ వల్లనే సంక్షేమ ఫలాలు లబ్దిదారుడి ఇంటి వద్దనే అందుతున్నాయని ఆయన వివరించారు. ప్రపంచంలోనే ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఎలాంటి దళారీ వ్యవస్థ లేకుండా అందజేయగలిగే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఘనత సిఎం జగన్మోహనరెడ్డిదేనని అన్నారు. వలంటీర్లు అందిస్తున్న సేవలు నిరుపమానమైనవని అన్నారు. విమర్శలుచేసిన నాయకులు వాస్తవాలను తెలుసుకోవాలని ఆయన హితవు పలికారు. రాజకీయ ప్రయోజనాల కోసం వారి వ్యక్తిత్వాన్ని కించపరచడం అనైతికమని అన్నారు. అనుచిత వ్యాఖ్యలు చేసిన నాయకులు వలంటీర్లకు బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని రామారావు డిమాండ్ చేశారు

## బీసీలంతా ఐక్యం కావాలి

విజయనగరం టౌన్, జూలై 12 ప్రభాతవార్త



రాజ్యాధికారాన్ని సాధించేందుకు బీసీలాంతా ఐక్యం కావాలని రాష్ట్ర బీసీ సంఘ నాయకుడు బోడె రామచంద్ర యాదవ్ పిలుపునిచ్చారు. బీసీల రాజ్యాధికారం లక్ష్యంతో ఆయన నిర్వహిస్తున్న రాష్ట్రవ్యాప్త పర్యటనలో భాగంగా విజయనగరంలో స్థానిక బీసీ నాయకుడు ఇశరపు శఖర్‌యాదవ్ ఆధ్వర్యంలో ఆయనకు ఘనస్వాగతం లభించింది. స్థానిక మెసానిక టెంపుల్లో జరిగిన బీసీ సింహగర్జన సభలో బీసీలను ఉద్దేశించి రామచంద్రయాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో 85 శాతం ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీల ట్లతో అగ్రకులాలు దశాబ్దాలుగా పరిపాలన సాగిస్తున్నాయని, వీరిని ఓటు బ్యాంకుగా వినియోగించుకుంటున్న అగ్రకులాలు వారి సంక్షేమానికి మాత్రం కృషి చేయడం లేదని తీవ్రంగా విమర్శించారు. రైతులు ప్రభుత్వ ప్రోత్సహం కరువై కుదేలవుతున్నారని, పరిశ్రమల స్థాపన లేక ఉన్న పరిశ్రమలు ప్రోత్సహం కరువై పక్క రాష్ట్రాలకు వెళ్ళిపోతుండటంతో రాష్ట్రంలో నిరుద్యోగ యువత నానా అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇసుక దోపిడీ యథేచ్చగా జరుగుతుండటంతో పనులు లేక భవన నిర్మాణ కార్మికులు ఆకలి మంటలతో అలమటిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హిందూ దేవాలయాలు కూల్చివేతలకు గురై అర్చక పురోహితులు రోడ్డున పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. నిలదీసన దళితులపై దాడులు చేసి విచ్చలవిడిగా చంపుతుండటంతో నిలువ నీడ కరువై దళితులు అల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితి మారాలంటే బీసీల నాయకత్వంలో రాజ్యాధికారి రావాలని పిలుపునిచ్చారు. బీసీ నాయకుడే ముఖ్యమంత్రి కావాలని సూచించారు. ఈ పరిస్థితుల్లో కొత్త పార్టీ ఆవిర్భవించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ నెల 23న కొత్తపార్టీ ఆవిర్భావ సభకు ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఇసరపు శేఖర్ యాదవ్ అధ్యఓతన జరిగిన ఈ బహిరంగ సభలో ఈసీ నాయకులు జాగరపు ఈశ్వర ప్రసాద్, మన్యాల కృష్ణ, దువ్వు చిన్నయ్య, గదుల వెంకటరావు, గోపాలరావు, రమణ, తుమ్మి లక్ష్మీరాజ్యం, ముల్లు వెంకటరమణ, విజయాడ కార్పొరేటర్ మల్లికార్జునరావు, బండి సత్యంనాయుడు, ఇప్పిలి రాములప్పడు, తదితరులు పాల్గొని ప్రసంగించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి బీసీ నాయకులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## జనసేన పార్టీలో తోటపల్లి గ్రామస్తులు

భోగాపురం, జూలై 12 ప్రభాతవార్త



మండలంలోని రామచంద్రపేట పంచాయతీలోని తోటపల్లి గ్రామంలో లోకం మాధవి ఆధ్వర్యంలో బుధవారం గడపగడపకు జనసేన కార్యక్రమం నిర్వహించారు. మాధవి ప్రతి గడపకి పర్యటిస్తూ ఈ దుష్టపాలన పోవాలంటే పవన్ కల్యాణ్ వచ్చే ఎన్నికల్లో మద్దతు తెలియజేయాలని ప్రజలను కోరారు. ముఖ్యంగా తోటపల్లి గ్రామంలో పారిశుద్యం ఎంతో దయనీయస్థితిలో ఉంది. గ్రామ ప్రజలు నాయకులపై విసిగెత్తిపోయి జనసేను వైపు మొగ్గు చూపుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో తోటపల్లి గ్రామంలోని 9వ వారుర్డ మెంర్, 20 కుటుంబాలను నియోజకవర్గ నాయకురాలు లోకం మాధవి, భోగాపురం మండల అధ్యక్షులు వందనాల రమణ కుండువా కప్పి పార్టీలో ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో దుక్క రాము, నమ్మి రాము, నోడగల రాము, నీలాది బాలకృష్ణ, వెంకటేష్, తదితరు జనసైనికులు పాల్గొన్నారు.

## సృష్టిలో ప్రాణకోటి మనుగడకు ఆధారభూతడు శ్రీకృష్ణుడే

విజయనగరం టౌన్, జూలై 12 ప్రభాతవార్త



సృష్టిలో ప్రాణకోటి మనుగడకు ఆదారభూతుడు శ్రీకృష్ణ పరమాత్మేనని విశాఖ ఇస్కాన్ టెంపుల్ నిర్దైశ్వని మాతాజీ ఉద్బోందిం చారు. బుధవారం పట్టణంలోని ఒక ప్రైవేటు హోటల్‌లో రోటరీ క్లబ్ నూతన కార్యవర్గానికి ఆశీర్వచనం అందించారు. ఈ సందర భంగా మాతాజీ మాట్లాడుతూ సకల చరాచర జగత్తు ఆ శ్రీకృష్ణ పరమాత్మ సృష్టిలో బాగమేనని ఈ ప్రాణకోటి మనుగడంతా ఆయన మీద ఆదారపడి ఉందని భావించినప్పుడు ఆహంకారానికి, రాగద్వేషాలకు తావుండదని ప్రవచించారు. తాము ఏ విధమైన సహాయం వచేస్తే దానికి పదింతల సహాయం తిరిగి మానవుడు పొందగలుగుతాడని శ్రీకృష్ణుడు ప్రబోదించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కె.కృష్ణశాంతి, రోటర క్లబ్ అధ్యక్షురాలిగా నీతా విజా ్వనీ కార్యదర్శిగా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం జరిగిది. రోటరీ పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఆర్కేజైన్ వీరితో ప్రమాణస్వీకారం చేశారు. మొదటి సేవా కార్యక్రమంగా పేద మహిళకు కుట్టు మిషన్ ఉచితంగా అందజేశారు. లక్ష 11 వేల రూపాయలు నగదు పోలియో నిర్మూలన నిధికి అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ కె.కృష్ణశాంతి, నీతా విజ్వాని, గవర్నర్ ఎలెక్టర డాక్టర్ వెంకటేశ్వరరావు, డాక్టర్ కె.తిరుమల ప్రసాద్, మండా రవి, రోటరీ సభ్యులు పాల్గొన్నారు.


## పెరిగి విద్యుత్ చార్జీలు తగ్గించాలి



దత్తిరాజేరు, జూలై 12 ప్రభాతవార్త

మండలంలో పెరిగిన విద్యుత్ చార్జీలు మూడుంతులు పెరిగాయని దీనివల్ల నిత్యావసర సరుకులు ధరలపై ప్రభావం పడే అవకాశం ఉందని మండల టీడీపీ ప్రదాన కార్యదర్శి మిత్తిరెడ్డి ఈశ్వరరావు అన్నారు. ఈ సందర్భంగా స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ విద్యుత్ చార్జీల పెంచి పేద మధ్యతరగతి కుటుంబం వారు బిల్లులు కట్టలేక ఇబ్బందులు పడుతున్నారని స్మార్ట్ మీటర్లు, ట్రూ ఆప్ చార్జీల పేరుతో బిల్లులు బాదుతున్నారని పాదయాత్ర సమయంలో 200 యూనిట్లు ఉచిత విద్యుత్ ఇస్తానని హామీ ఇచ్చి మాట తప్పారని ముందు చూపు లేకుండా సోలార్ ప్రాజెక్టుకు అమ్మేసి కమిషన్‌కు కక్కుర్తి పడి అధిక చార్జీలు మోపుతున్నారని గత టీడీపీ ప్రభుత్వం చాలా సమర్థతతో పేదవాడిపై బిల్లులు భారం లేకుండా 24 గంటల విద్యుత్ అందించారని ఎస్సీ, ఎస్టీ వర్గాలకు గత ప్రభుత్వం ఇచ్చిన రాయితీ విద్యుత్ కూడా అందించలేకపోతుందని స్లాబ్ పద్ధతిని కూడా ఇష్టాను సారం పెంచేశారని ఇప్పటికైనా ఈ ప్రభుత్వం తక్షణమే విద్యుత్ చార్జీలు తగ్గించాలని అధికంగా వచ్చిన బిల్లులను వాయిదా పద్ధతి రూపంలో కట్టేందుకు అవకాశం ఇవ్వాలని కోరారు.

## జగనన్న సురక్ష ద్వారా 11 రకాల సేవలు



### ఎపి టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ రేగాన

నెల్లిమర్ల, జూలై 12 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ఒకే సారి 11 రకాల సేవలు అందజేయనున్నట్లు రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని సీతారామునిపేట గ్రామంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సురక్ష కార్యక్రమం సీతారామునిపేట సచివాలయ పరిధిలో ఈ నెల 20న నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు. సచివాలయ పరిధిలోని సీతారామునిపేటతో పాటు గొర్లెపేట, కొత్తపేట గ్రామాల వలంటీర్లు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇంటింటికి వెళ్లి ప్రజల అవసరాలను తెలుసుకుని వారికి ఆరోజుకు ధృవపత్రాలు అందే విధంగా చర్యలుచేపట్టాలని రేగాన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మిరప శాంతకుమారి, కొత్తపేట సర్పంచ్ అట్టాడ శ్రీనివాసరావు, సీతారామునిపేట మాజీ సర్పంచ్‌లు రాంబార్కి రామారావు, బూర్లె సత్యం, పార్టీ నాయకులు నడుపూరు పరిశినాయుడు, కళ్యాణపు పైడినాయుడు, పిన్నింటి శ్రీను, సచివాలయ సిబ్బంది, రెవెన్యూసిబ్బంది పాల్గొన్నారు

## అధునాతన టెక్నాలజీని సద్వినియోగం చేసుకోవాలి

### జెడ్‌పిటిసి గదల సన్యాసినాయుడు

నెల్లిమర్ల, జూలై 12 ప్రభాతవార్త



ప్రభుత్వం విద్యారంగంలో అమలు చేస్తున్న అధునాతన టెక్నాలజీని ఉపాధ్యాయులు, విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలని జెడ్‌పిటిసి గదల సన్యాసినాయుడు అన్నారు. మండలంలోని కొండవెలగాడ ఉన్నత పాఠశాలలో 3,4,5 తరగతులకు ప్రభుత ్వం తాజాగా మంజూరుచేసిన డిజిటల్ సామగ్రిని సన్యాసినాయుడు బుధవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో విద్యారంగంలో వినూత్న మార్పులు తీసుకువచ్చారని అన్నారు. నాడు-నేడు ద్వారా కోట్లాది రూపాయిలు ఖర్చుచేసి పాఠశాల భవనాల రూపు రేఖలు మార్చారని అన్నారు. విద్యా రంగ అభివృద్ధికి గతంలో ఏ ప్రభుత్వం ఇంతటి ప్రాధాన్యం ఇవ్వలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం జ్ఞాన శంకర్, విద్యాకమిటి చైర్మన్ బాలి శ్రీను, వైసిపి నాయకులు మొయిద అక్కోజి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పార్వతీపురం మన్యం విజయనగరం వార్త

25 Glorious years

## ట్రాఫిక్‌లో చిక్కుకుపోయిన 108 వాహనం



గరివిడి, జూలై 12 ప్రభాతవార్త

గరివిడి రైల్వే వంతెన దిగువ, గర్భాం రోడ్డు నుంచి విజయనగరం వైపు వెళ్లే రహదారి నిత్యం ట్రాఫిక్ సమస్యతో సతమతమవుతోంది. ఇరుకైన రహదారి ఆపై నిత్యం వాహన రాకపోకలు సాగడంతో ఆ ప్రాంతం ట్రాఫిక్‌తో నిండిపోయింది. ప్రజానీకం, ప్రయాణీకులు, వాహన చోదకులు ట్రాఫిక్ సమస్యతో అవస్థలను అనుభవిస్తున్నారు. బుధవారం గర్భాం ప్రాంతం నుంచి విజయనగరం వెళ్ళే 108 అంబులెన్స్ వాహనం ట్రాఫిక్‌లో చిక్కుకు పోయింది. వాహనాలతో ఆ ప్రాంతం నిండిపోవడంతో 108 వాహనం నిలిచిపోయే స్థితి ఏర్పడింది. ఇటీవల అగ్నిమాపక శకటం ట్రాఫిక్‌లో నిలిచిపోగా, 108 వాహనం ట్రాఫిక్‌లో చిక్కుకు పోయింది. సంబంధిత అధికారులు ట్రాఫిక్ సమస్య నిరోదానికి తక్షణ చర్యలు చేపట్టాలని వాహన చోదకులు కోరుతున్నారు. ట్రాఫిక్‌లో చిక్కుకు పోయిన వాహనానికి స్థానికులు ఆ ప్రాంతం కుండా ప్రయాణించే పరిశ్రమ ప్రతినిధులు దారి ఇచ్చే ప్రయత్నం చేసి, వాహనాన్ని విజయనగరం వైపు వెళ్లేందుకు మార్గం సుగమం చేశారు.

## ఇంటింటికి సంక్షేమ పథకాలు

కురుపాం, జూలై 12 ప్రభాతవార్త



కురుపాం మండలం జి.సివడ పంచాయతీలో బుధవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి పాల్గొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఇంటింటికి వెళ్ళి వివరించారు. వారి సమస్యలను తెలుసుకుని వెంటనే అక్కడ ఉన్న అధికారులచే పరిష్కారం చేశారు. వినతి పత్రాలను అందుకున్నారు.ఆమె వెంట ఎంపిపి శెట్టిపద్మావతి, జడ్పీటీసీ గొర్లె సుజాత, వైస్ ఎంపిపి అన్నాజీ, మాజీ ఎంపిపి ఇందిరా కుమారి, మాజీ జడ్పీటీసీ అంధవరపు కొటేశ్వరరావు, పార్టీ మండల కన్వీనర్ గౌరీ శంకరరావు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంపిడిఓ కార్యాలయం వద్ద గ్రీన్ అంబాసిడర్ల ధర్నా



లక్కవరపుకోట, జూలై 12 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యలయం వద్ద బుధవారం సిఐటియు నాయకులు ఆధ్వర్యంలో క్లప్ మిత్రులు పిలువబడుతున్న గ్రీన్ అంబాసిడర్ల సమస్యల పరిష్కరించాలని దర్నా చేపట్టడం నిర్వహించారు. ఈ దర్నాను ఉద్దేశించి సిఐటియు జిల్లా కార్యదర్శి మద్దిల రమణ మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుద్య పనులు చేస్తున్న గ్రీన్ అంబాసిడర్లకు బకాయి జీతాలు చెల్లించాలని అక్రమ తొలగింపులు ఆపాలని అధికారులు రాజకీయ నాయకులు వేదింపులు ఆపి ప్రభుత్వం ఇస్తామన్న జీవో నెంర్ 680 ప్రకారం పదివేల రూపాయలు జీతం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా కార్మికులకు పిఎఫ్ ఈ ఎస్ఐ ప్రమాద ఈమా సౌకర్యం కల్పించి కార్మికులందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని విధి నిర్వహణలో ప్రమాదం జరిగి చనిపోతే కార్మికుల కుటుంబాని పది లక్షలు చెల్లించాలని అన్నారు. అలాగే ఆ కుటుంంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లాలోని గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుతూ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతున్న గ్రీన్ అంబాసిడర్లకు రెండు నెలలు నుంచి 14 నెలల వరకు జీతాలు కాయిలున్నాయని వీరికి సకాలంలో జీతాలు చెల్లించకుండా వీరితో ప్రభుత్వం వెట్టి చాకిరీ చేయిస్తుందని ఈ కార్మికులను ఏన్నాళ్ల పస్తులతో పని చేయమంటారని ప్రభుత్వాన్ని సిఐటియు ప్రశ్నిస్తున్నామన్నారు. కార్మికులందరికీ భద్రతా పరికరాలు ఇవ్వాలన్నారు. వీరంతా దళితులు పేదవారు వీరికి సకాలంలో జీతాలు చెల్లించకపోతే కుటుంబాన్ని ఎలా పోషిస్తారని ప్రభుత్వాన్ని అడుతున్నాం ఆయ్యా పాలకులారా మీలో ఎవరైనా సరే ఒక నెల జీతం లేకుండా విధి నిర్వహణలో ఉన్నారా అని అడుగుతున్నా ఇప్పటికైనా ప్రభుత్వం మా ఆర్థిక ఇబ్బందులను అర్థం చేసుకుని బకాయిలు జీతాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా కార్మికులకు బకాయి జీతాలపై తెలిపన సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నాం లేని పక్షంలో ఆగస్టు మొదటి వారం నుంచి జిల్లా వ్యాప్తంగా సమ్మెలోకి వెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు గాడి అప్పారావు, చల్ల జగన్, తరణి వెంకటరమణ, గ్రీన్ అంబాసిడర్ల సంఘం అద్యక్షుడు కార్యదర్శులు సి.హెచ్ .అప్పారావు, గొల్ల కామేశ్వర సోములు తదితరర కార్మికులు పాల్గొన్నారు.

## టిడిపితోనే అభివృద్ధి, సంక్షేమం

### పార్టీ నియోజక వర్గ ఇన్‌చార్జ్ బంగార్రాజు

నెల్లిమర్ల, జూలై 12 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని టిడిపి రాష్ట్ర కార్యదర్శి, నెల్లిమర్ల నియోజక వర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజు అన్నారు. మండలంలోని పెదబూరాడపేట గ్రామంలో మంగళవారం రాత్రి పార్టీ మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆ గ్రామానికి చెందిన 20 కుటుంబాల వారు వైసిపి వీడి టిడిపిలోనికి చేరారు. వీరందరికీ పార్టీ నాయకులతో కలిసి పార్టీ కండువాలను వేశారు. ఈ సందర్భంగా బంగార్రాజు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి పాలన అధ్వాన్నంగా ఉందని, ప్రజలు తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారని అన్నారు. రాష్ట్రంలోని అన్ని మూలల వైసిపి నుంచి టిడిపికి వలసలు ప్రారంభమయ్యాయని అన్నారు. టిడిపి పార్టీకి ఇది శుభ పరిణామమని అన్నారు. కార్యకర్తలకు, అభిమానులకు పార్ ్ట నాయకత్వం అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బంగార్రాజుతో పాటు పార్టీ మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్, పార్ ్ట సీనియర్ నాయకులు సువ్వాడ రవిశేఖర్, పతివాడ తమ్మినాయుడు, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు,జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు,ఎస్‌సి సెల్ రాష ్ట్ర అధికార ప్రతినిధి పోతల రాజప్పన్న, నగర పంచాయితీ కమిటి ప్రధాన కార్యదర్శి అవనాపు సత్యనారాయణ, మండల కమిటి ప్రధాన కార్యదర్శి గురాన చక్రధర్, మహిళా విభాగం జిల్లా అధికార ప్రతినిధి కింతాడ కళావతి, మండల మహిళా అధ్యక్షురాలు ఎడ్ల లక్ష్మి, బెల్లాన రాజినాయుడు, కోట్ల శ్రీను, లోగిశ శ్రీను, బెల్లాన శ్రీను, మక్కువ రాజారావు,మక్కువ అప్పలనాయుడు, సన్యాసప్పడు తదితరులు పాల్గొన్నారు.

### వైసిపి నుంచి టిడిపిలోనికి వచ్చినవారు వీరే ..

చింతపల్లి రామకృష్ణారావు,మక్కువ వెంకటరావు,చిట్టి రమణ, దన్నాన రామునాయుడు,మక్కువ రామునాయుడు, అంబళ్ల వెంకటరావు,దన్నాన సూరప్పడు,కోళ్ల పాపారావు తదితరులతో పాటు 20 కుటుంబాల వారు వైసిపి నుంచి టిడిపిలోనికి చేరారు.

## మరడాంలో ఉచిత కంటివైద్య శిబిరం

దత్తిరాజేరు, జూలై 12 ప్రభాతవార్త

మండలంలోని మరడాం సచివాలయం కేంద్రంలో శంకర్ పౌండేషన్ వైద్యులు డాక్టర్ అలేఖ్య జోగారావు సతీష్ ద్వారా 200 మంది రోగులకు ఉచిత కంటి వైద్య పరీక్షలు చికిత్సలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. గ్రామ సర్పంచ్ పోతల రామలక్ష్మి శంకరరావు ఆద్వర్యంలో ప్రజలకు మేలు చేయాలని సంకల్పంతో ఈ కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దీనిలో భాగంగా 56 మందికి కంటి ఆపరేషన్ పడతాయని డాక్టర్లు చెప్పడం జరిగింది. వీరిని విశాఖ శంకర్ పౌండేషన్ ఆసుపత్రికి తీసుకెళ్ళి ఆపరేషన్లు ఉచితంగా చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

**పబ్లిక్ నోటీసు**

**ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్**

(ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సంస్థ యొక్క అనుబంధ సంస్థ)

రి.నెం. ABC – CS/006/2015

HO : ABCCS, Endowments Commissionerate Campus, Gollapudi, Vijayawada-521225, Phone: 0866-6650307.
BO: ABCCS, 8-25-9, Sainagar, Thotapalem, Vizianagaram-535002, 08922-228822.

పై ప్రకటనలోని వారి తాలుకు ఈ దిగువ ఉదహరించిన స్థిరాస్థిపై సొసైటీ నందు తనఖా పెట్టి సొసైటీ నుంచి అప్పు పొందుటకు దరఖాస్తు చేసియున్నారు. సదరు స్థిరాస్థి తనఖాపై సొసైటీ వారు మంజూరు చేయబోవు అప్పు విషయమై ఎవరికైనను ఎట్టి అభ్యంతరములు ఉన్నఎడల ఈ ప్రకటన తేదీ నుండి 7 రోజులలోపుగా లిఖిత పూర్వకముగా అభ్యంతరములను రిజిస్టర్ పోస్ట్ విత్ ఎకనాలెడ్జిమెంట్ ద్వారా మా బ్యాంకుకు తెలియపరచవలసినదిగా కోరుచున్నాము.

| # | Applicant Name & Address | Description of the Property |
|---|---|---|
| 1 | Sri Rayavarapu Kanti Kusuma, GI no : 81428 w/o R Brahmmalingeswara Swamy, #1-211/1, Saptagiri Nagar, Near Hashmi Nagar, Chinamushidiwada, Pendurthi Mandal, Visakhapatnam-531173 Ph No: 630301893 / 9885478529 | The property an extent-of 180 Sq.yards of site with RCC roofed Construction therein, in R.S No: 442, Assessment No: 6135. D.No.180/2, Block NO: 1, situated at Brahmin Street, Srungavarapukota (V,GP & M), Vizianagaiam District. Value: Rs. 31.18 Lakhs. |

VIZIANAGARAM
Date: 12.07.2023

Branch Manager
M.V.N.MURTY Cell : 9281029462 / 8555833588

## అగ్నిబాధితులకు బాసటగా నిలిచిన బంగార్రాజు

### చెరో పది వేల వంతున ఆర్థిక సాయం అందజేత



భోగాపురం, జూలై 12 ప్రభాతవార్త

మండలంలోని రెడ్డికంచేరు గ్రామంలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదం కారణంగా నిరాశ్రయులైన ఇద్దరు బాధితులకు టిడిపి రాష్ట్ర కార్యదర్శి, నెల్లిమర్ల నియోజక వర్గ ఇన్చార్జ్ కర్రోతు బంగార్రాజు బాసటగా నిలిచారు. ప్రమాదంలో మైలపల్లి లక్ష్మికి చెందిన పాన్షాపు,పొట్నూరు అప్పలనరసయ్యకు చెందిన సెలూన్ షాపులు దగ్ధమయ్యాయి. ఆ బాధితులిద్దరికి బంగార్రాజు బుధవారం తన స్వగృహం వద్ద చెరో 20 వేల రూపాయిల వంతున, మొత్తం 40 వేల రూపాయిలను ఆర్థిక సాయంగా అందించారు. అలాగే బాధితులిద్దరికి పార్టీ సీనియర్ నాయకుడు నీలాపు అప్పలరామిరెడ్డి ఒక్కొక్కరికి ఐదు వేల రూపాయిల వంతున మొత్తం పది వేల రూపాయిలను ఆర్థిక సాయంగా అందించారు. ఈ కార్యక్రమంలో అప్పలరామిరెడ్డితో పాటు మండల కార్యదర్శి బైరెడ్డి రామకృష్ణారెడ్డి, నగిరెడ్ల దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు

## డిప్యూటీ స్పీకర్ కోలగట్లను కలిసిన రజక సంఘం జిల్లా నాయకులు

విజయనగరం, జూలై 12 ప్రభాతవార్త



రాష్ట్ర డిప్యూటీ సీ ్పకర్, విజయనగరం ఎంఎల్ఎ కోలగట్ల వీరభద్రస్వామిని జిల్లా రజక సంఘం నూతన కార్యవర్గం బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ప్రధానంగా జిల్లాలోని చినరేవు చెరువుల వద్ద రజకులకు దోబీఖానాలు నిర్మించాలని విజ్ఞప్తిచేశారు. ఈ కార్యక్రమం లో సంఘం జిల్లా అధ్యక్షుడు తంగేటి భాస్కరరావు,కార్యదర్శి జంపా చిన్న,సంఘం సలహాదారు చల్లారా, గోవింద్,దేవుడు బాబు,సంయుక్త కార్యదర్శి రాజారావు, సింహాచలం, చిట్టిబాబు, సంఘం ఉపాధ్యక్షుడు రమణ, తాతారావు, తాళాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## వాలంటీర్లకు పవన్ కల్యాణ్ క్షమాపణలు చెప్పాలి



పాచిపెంట, జూలై 12 ప్రభాతవార్త

పాచిపెంట గ్రామంలో గ్రామంలో గ్రామ వాలంటీర్లపై అనుచిత వ్యాఖ్యలు చేసిన జనసేన అధినేత పవన్ కల్యాణ్ దిష్టిబొమ్మను వైఎస్సార్ పార్టీ నాయకులు, ఎంపిపి బి.ప్రమీల, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి, సీనియర్ నాయకుడు డోల బాబ్జి దగ్ధం చేశారు. ఈ సందర ్భంగా బాబ్జి నినాదాలు చేశారు. వాలంటీర్లు వలన మహిళలకు రక్షణ లేదని కించపరిచే విధంగా మాట్లాడటం సమంజసం కాదని ఆయన ఆ విధంగా మాట్లాడినందుకు వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. 50 ఇళ్లకు ఒక వాలంటీరు ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి జగన్ ఆశయాలు నిలబెట్టి ఒకటవ తేదీ తెల్లవారక ముందే పింఛన్ అందిస్తున్న, మంచి సేవలందిస్తున్న వారిని ఈ విధంగా కించపరచడం సమంజసం కాదన్నారు. ఇలాంటి తప్పుడు వాఖ్యానాలు చేసిన వ్యక్తి రాష్ట్రాన్ని పాలించగలడా... అని పలువురు ప్రశ్నిస్తున్నారు. వెంటనే అరెస్టు చేయాలని ఎంపిపి ప్రమీల డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాచిపెంట శ్రీను, కొత్తమామిడి రామకృష్ణ, మజిజ వెంకటరావు, మీసాల ఆదినారాయణ, శనపతి కిశోర్, ఎర్రయ్య, సాగర్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## శంబర పిహెచ్సిలో ఉద్యోగినిల పట్ల వివక్ష

మక్కువ, జూలై 12 ప్రభాతవార్త

మండలంలో శంర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహిళా ఉద్యోగులు పట్ల వివక్ష చూపిస్తున్నారని పలు ఆరోపనలు వినిపిస్తున్నాయి. వైద్యాధికారులకు నచ్చిన వారిని ఒక రీతిగా నచ్చని వారిని మరోక రీతిగా చూస్తూ విధి నిర్వహణలో వేదింపులకు గురి చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఇటీవల శంబర గ్రామానికి చెందిన ఎఎన్ఎం తనను లైంగిక వైదింపులకు గురి చేస్తున్నట్లు స్పందనలో ఫిర్యాదు చేశారు. అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు చూపించి ఓ ఉద్యోగిని పార్వతీపురంలో జిల్లా కేంద్రంలో పరిచయించుకోవడంపై కూడా అధికారులు అధికారులు వ్యవహరిస్తున్న తీరును ఇప్పటికైనా అధికారులు శంబర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో గిరిజనలుకు ఇతర ప్రజలకు అందాల్సిన వైద్య సౌకర్యాలు సిబ ందితో సక్రమంగా అందేలా చర్యలు చేపట్టాలని ఉద్యోగినిల పట్ల వివక్ష లేకుండా ఉద్యోగినిల అందరినీ ఒకేరీతిలో విధులు నిర్వర్తించేలా చూడాలని కోరుతున్నారు.

## గొల్లాం గ్రామంలో మురుగునీటి సమస్యపై బిఎస్పి పార్టీ ఫిర్యాదు

లక్కవరపుకోట, జూలై 12 ప్రభాతవార్త



మండలంలోని గొల్లాం గ్రామంలో మురుగునీరు పారుదల సమస్యలపై అధికారులు ప్రజాప్రతినిధులు దృష్టి సారించాలని బహుజన సమాజ్పార్టీ ఎస్.కోట నియోజకవర్గం ఉపాధ్యక్షులు గాలి చైతన్యకుమార్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. బుధవారం గొల్లాం గ్రామంలో పర్యటించిన ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గ్రామంలో ముఖ్యంగా బలహీన వర్గాల ప్రజలు నివసించే కాలనీలో కనీస సదుపాయాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో గల ప్రదాన మురికి నీటి కాలువపై ఎస్సీ కాలనీలో కల్వర్టు నిర్మాణం లేకపోవడం వల్ల మురుగునీరు ముందుకు సవ్యంగా వెళ్లకపోవడం వల్ల నివాస ప్రాంతాలు మధ్య ఉన్నటువంటి ఈ భారీ కాలువలో మురికి నీరు ఇనల్వ ఉండి చెత్తాచెదారం పేరకుపోవడంతో వాటివల్ల దోమలు విపరీతంగా పెరిగి ప్రజలు అనారోగ్య పాలవుతున్నారని అలాగే భరించలేని దుర్గంతో ప్రజలు తీవ్ర అస్వస్థతకు పాలవుతున్నారని ఇది వర్షాకాలం కావడంతో సమస్య తీవ్ర జటిలం అయి వాటి వల్ల ప్రజలు ఆరోగ్య ప్రమాదంలో పడే అవకాశం ఉన్నా సరే అధికారులు, ప్రజాప్రతినిధులు కనీసం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి విద్యార్థి విభాగ నాయకులు కంటుభుక్త మూర్తి రమేష్, కె.అమ్మలక్ష్మి, ఎం.అప్పారావు, బి.కృష్ణ, బి.సత్యవతి, బి.రవికుమార్ తదితర ఎస్సీ, బి.సి కాలనీ మహిళలు పాల్గొన్నారు.

## కదం తొక్కిన తెలుగు తమ్ముళ్లు

### -కోలాహలంగా చైతన్య రథయాత్ర -టీడీపీ శ్రేణుల్లో ఉత్తేజం

వీరఘట్టం, జూలై 12 ప్రభాతవార్త



చాలా రోజులు... కాదు కాదు ఏళ్ల తర్వాత ఈ ప్రాంతంలో తెలుగుదేశం పార్టీ పెద్ద కార్యక్రమాన్ని నిర్వహించింది తెలుగుదేశం పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్తేజాన్ని నింపారు. బుధవారం మండలంలోని విక్రమపురం గ్రామం నుంచి భవిష్యత్తు గ్యారెంటీ పేరిట చైతన్య రథయాత్రను నిర్వహించడంతో వీరఘట్టం మండలం కోలాహలంగా మారిపోయింది. వీరఘట్టం మండలంలోని కొట్టుగుమ్మడ, సీతంపేట, భామిని మండలాల నుంచి కార్యకర్తలు తరలి వచ్చారు. విక్రమపురం నుంచి బయలుదేరిన బస్ వెనుక కార్యకర్తలు, అభిమానులు కార్లు, ద్విచక్ర వాహనాలతో దారి పొడవునా ర్యాలీగా వెళ్లి చిన్నబుజ్జిగుడ్డ వెంటే తామంతా తెలుగు తమ్ముళ్లు కదం తొక్కారు. వైకాపా పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ముందుకు సాగారు.

### వైకాపా పార్టీని బంగాళాఖాతంలో కలిపేయాలి

వైకాపా పార్టీని బంగాళాఖాతంలో కలిపేయాలని, రాక్షస పాలనతో ప్రజలు విసుగు చెందారని మాజీ మంత్రి, సీనియర్ టీడీపీ నాయకులు కళా వెంకటరావు విమర్శించారు. మండల కేంద్రం వీరఘట్టం అంబేద్కర్ జంక్షన్లో కొద్దిసేపు మాట్లాడారు. ప్రస్తుత రాష్ట్రంలో సైకో పాలన నడుస్తున్నారు. పిచ్చోడి పాలన పోవాలని, సైకిల్ రావాలని అన్నారు. రాబోయేది తెలుగుదేశం ప్రభుత్వమేనని రాజులెన్ని ప్రజలకు మంచి రోజులేనని అన్నారు. వీరఘట్టం మండలం అభివృద్ధికి ఆమడదూరంలో ఉందన్నారు. ఇందుకు నిలువెత్తు నిదర్శనం వీరఘట్టం మెయిన్రోడ్డు దుస్థితేనని అన్నారు. రహదారి విస్తరణలో భాగంగా ఇళ్లు, షాపులు కోల్పోయిన బాధితులకు తెలుగుదేశం ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. వారికి అన్ని విధాలా న్యాయం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. మండల ప్రజలందరూ తెలుగుదేశం పార్టీకి అండగా ఉండాలని అన్నారు. ఈ సమావేశం ముగియగానే ఎంపీ సోమ్ సెంటర్లో జెండా ఊపి బస్ యాత్రను ప్రారంభించారు. ఆ సమయంలో ఖండాపు వెంకటరమణ, కార్యకర్తల మధ్య చిన్న తోపులాట సంభవించింది. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ నిమ్మక జయకృష్ణ, మాజీ మంత్రి శావాలి ప్రతిభా భారతి, మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు, తెలుగుదేశం పార్టీ నాయకులు గెడ్డి ఈశ్వర, పొదిలాపు కృష్ణమూర్తినాయుడు, కర్నేన అప్పలనాయుడు, వి.ఉదయ భాస్కర్, జామి లక్ష్మీనారాయణ, మాద్ర అనిల్కుమార్, పారిశర్ల వెంకటరమణ, గండిరాయినాయుడు, బిడ్డిక దమయంతినాయుడు, నిమ్మక పాండురంగ, బల్ల హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన అధ్యక్షుడు పవన్కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం

రాజాం, జూలై 12 ప్రభాతవార్త



జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చిత్రపటానికి వాలంటీర్లు తగలబెట్టడాన్ని నిరసిస్తూ రాజాం నియోజకవర్గ యుదాపు (యుపిరాజు) ఆధ్వర్యంలో అంబేద్కర్ జంక్షన్ వద్ద నిరసన తెలియజేస్తూ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పవన్కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా యూపీ రాజు మాట్లాడుతూ అభివృద్ధి మీద ఎటువంటి చిత్తశుద్ధి లేకుండా అవినీతి లక్ష్యంగా నైపుణ్యం కలిగిన యువతను కేవలం 5వేల రూపాయలు ఇచ్చి వెట్టిచాకిరి చేయిస్తూ యువతను వైసీపీ కార్యకర్తలుగా మార్చే ప్రయత్నం చేస్తున్నారు. ఉద్యోగ ప్రకటన లేదు, ఉపాధి అవకాశాలు లేవు, అభివృద్ధి లేదు ఇలా ఏ ఒక్క సిద్ధాంతం మాట్లాడలేని వైసీపీ నాయకులు మా అధినాయకులు పవన్కళ్యాణ్ను విమర్శించడం తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. రాజాం నుంచి పాలకొండ వెళ్లే రహదారి గుంతలు కావడంతో ప్రయాణికులు, వాహన చోదకులు, నానా ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తుందని తెలిపారు. హలో ఏపీ బైబై వైసీపీ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో గొర్లె గోవిందరావు, సామంతుల రమేష్, సత్యం, మీసాల లక్ష్మీనాయుడు, నాగరాజు, శ్రీనివాస్, ఈశ్వర్, రాంబాబు, వెంకటేష్, శంకర్ శ్యామ్, జనసేన నాయకులు, వీర మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నెలలు నిండని పసిబిడ్డకు పునర్జన్మనిచ్చిన డాక్టర్ రవిప్రసాద్



రాజాం, జూలై 12 ప్రభాతవార్త

రాజాం మండల కేంద్రంలో అమృత హాస్పిటల్లో అరుదైన సంఘటన వెలుగు చూసింది. సంతకవిటి మండలం అక్కిరాపల్లికి చెందిన కరగాన వసంత మే నెల 29న చికిత్స కోసం స్థానిక అమృత హాస్పిటల్లో చేరింది. అప్పటికే ఆమె 7వ నెల గర్భిణీ. పరిస్థితి చేయి జారుతుందని భావించి ప్రసూతి వైద్య నిపుణురాలు డాక్టర్ గారి శైలజ సిజేరియన్ డెలివరీ చేసి 800 గ్రాముల బరువుతో కూడిన ఆడబిడ్డకు ప్రాణం పోసింది. బిడ్డ ప్రమాదకర పరిస్థితిని గమనించిన హాస్పిటల్ ఎండి గార రవిప్రసాద్ చిన్నపిల్లల వైద్యనిపుణులు వావులపల్లి అప్పలనాయుడు పర్యవేక్షణలో 44 రోజుల పాటు బిడ్డకు చికిత్సను అందించారు. బిడ్డ కేజిన్నర బరువు కలిగి ఆరోగ్యంగా ఇంటికి సాగనంపిన వైద్యబృందానికి, ఆసుపత్రి సిబ్బందికి బిడ్డ తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు.

## నలుగురు పేకాట రాయుళ్ల అరెస్ట్

రేగిడి, జూలై 12 ప్రభాతవార్త



మండలం ఉంగరాడ గ్రామంలో ఇంటి ముందే పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు స్థానిక ఎస్సై శ్రీనివాస్ తెలిపారు. పేకాట ఆడుతున్నట్లుగా సమాచారం రావడంతో గ్రామానికి చేరుకుని పేకాట ఆడుతున్న ఇంటి ముందు నలుగురు వ్యక్తులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి 1450 రూపాయలు నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఎస్సై శ్రీనివాస్తో పాటు కానిస్టేబుల్ శివ ఉన్నారు.



## ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటాలి!

విజయనగరం, జూలై 12 ప్రభాతవార్త

ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటాలని అది పెరిగి పెద్దదయ్యేదాక పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి పిలుపునిచ్చారు. మూడు సంవత్సరాల పాటు ఒక మొక్కను పర్యవేక్షిస్తే ఆ తరువాత పర్యవరణాన్ని ఎన్నో ప్రయోజనాలు ఒనగురుతాయని అన్నారు. ఆజాదికా అమృత్ మహోత్సవ్లో భాగంగా విశాఖ-రాయపూర్ హరిత జాతీయ రహదారిలో కొర్లాం, కంటకాపల్లి సెక్షన్ పరిధిలో జామి వద్ద బుధవారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొని చిన్నారులతో కలిసి ఆమె మొక్కలు నాటారు. ఆమెతో పాటు పాల్గొన్న విజయనగరం ఆర్డీఓ ఎం.సూర్యకళ, ఎన్హెచ్ఎఐ ప్రాజెక్టు డైరెక్టర్ రోహిత్కుమార్ కూడా మొక్కలు నాటారు. ఈ సందర ్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని అందుకు గాను ఒక్కొక్కరు ఒక్కో మొక్కను నాటి మూడేళ్ళ పాటు సంరక్షించాలని సూచించారు. జాతీయ రహదారుల్లో పచ్చదనం కోసం ఆహ్లాదకర వాతావరణం కోసం కేంద్ర ప్రభుత్వం తల పెట్టిన ఈ కార్యక్రమాన్ని అందరూ స్ఫూర్తిగా తీసుకుని ఇళ్ల వద్ద బడులు వద్ద కార్యాలయాల వద్ద మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎన్హెచ్ఎఐ ప్రాజెక్టు డైరెక్టర్ రోహితకుమార్ మాట్లాడుతూ కేంద్ర మంత్రి నితిన్గడ్కరీ పిలుపు మేరకు అన్ని జాతీయ రహదారుల పరిధిలో ప్రత్యేకంగా ప్లాంటేషన్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని దానిలో భాగంగా కొర్లాం, కంటకాపల్లి సెక్షన్ పరిధిలో 24 కిలోమీటర్ల మేర ప్రతి మూడు మీటర్ల దూరానికి గాను సుమారు మూడు లక్షల మొక్కలు నాటుతున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో విజయనగరం ఆర్డీఓ ఎం.సూర్యకళ, ఎన్హెచ్ఎఐ ప్రాజెక్టు డిప్యూటీ మేనేజర్ కిరణ్కుమార్, సైట్ ఇంజనీర్లు, ఇతర అధికారులు విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు మంత్రి బొత్స సత్యనారాయణ జిల్లాకు రాక

విజయనగరం, జూలై 12 ప్రభాతవార్త

రాష్ట్ర విద్యాశాఖమంత్రి బొత్స సత్యనారాయణ జూలై 13వ తేదీ గురువారం జిల్లాకు వస్తున్నారు. మంత్రి ఆరోజు ఉదయం నగరంలోని తన నివాసానికి చేరుకుంటారు. 14న ఉదయం 9.30 గంటలకు శ్రీకాకుళం యలుదేరి వెళ్లనున్నారు. 15న ఉదయం 10.30 గంటలకు విజయనగరం కలెక్టర కార్యాలయంలో నెల్లిమర్ల నియోజకవర్గ అభివృద్ధి పనులపై నెల్లిమర్ల ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ ఇతర జిల్లా అధికారులతో సమీక్షిస్తారు.

## సత్తా చాటుతున్న జనసేనపార్టీ

శృంగవరపుకోట, జూలై 12 ప్రభాతవార్త



ఎస్.కోట నియోజకవర్గంలో జనసేన పార్టీ తమ సత్తా నిరూపించుకుంటుంది. గత ఏడాది నియోజకవర్గంలో పార్టీ సీనియర్ నాయకులు ఒబ్బిన సత్యనారాయణ, ఒబ్బిన సన్యాసినాయుడు ఆధ్వర్యంలో నియోజకవర్గంలో పార్టీ పటిష్టత కోసం అనేక కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా నియోజకవర్గంలో వేలాది మందిని పార్టీలోకి ఆహ్వానిస్తూ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఇకప వైసిపి ప్రభుత్వ అవినీతి, అక్రమాలను ప్రజల్లోకి తీసుకెళుతూ అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నారు. వైసిపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, పరిపాలనపై అఖిలపక్షం పార్టీలు నిర్వహిస్తున్న ర్యాలీ, దర్నా కార్యక్రమాల్లో పాల్గొంటూ జనసేన పార్టీ స్వతహాగా తగిన గుర్తింపు సాధించుకుంటున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికైనా నియోజకవర్గంలో గ్రామీణ ప్రాంతాలలో పాటు పట్టణాల్లో కూడా జనసేన పార్టీ జనసైనికులు బారీగా ఉన్నట్టు సమాచారం. అయితే తరువాత పొత్తులు పరిణామాలు ఏలా ఉన్నా మొత్తం మీద నియోజకవర్గ పార్టీ సీనియర్ నాయకులు ఒబ్బి సత్యనారాయణ, ఒబ్బిన సన్యాసినాయుడు ఆధ్వర్యంలో ఎస్.కోట నియోజకవర్గంలో జనసేన పార్టీ సత్తా చాటుతున్నట్లు తెలుస్తోంది.

## నేడు ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి జన్మదిన వేడుకలు



కొత్తవలస, జూలై 12 ప్రభాతవార్త

ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు గురువారం ఎస్.కోట ఎంట్రెన్స్ గల శిరికి రిసార్ట్స్లో ఉదయం 8 గంటల నుంచి 11 గంటలవరకు ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అందుబాటులో ఉంటారని ఎస్.కోట ఎమ్మెల్యే వారి కార్యాలయం సిబ్బంది తెలిపారు. ఎస్.కోట నియోజకవర్గంలో ఉన్న ఐదు మండలాల పరిధిలో నాయకులు, కార్యకర్తలు,అభిమానులు అధికారులు ఎస్.కోట శిరికి రిసార్ట్కి చేరుకోవాలని తెలిపారు.

## బదిలీపై ఉపాధ్యాయునికి సన్మానం

బలిజిపేట, జూలై 12 ప్రభాతవార్త



మండలంలో పలగర గ్రామానికి ఆనుకుని ఉన్న గుడివాడ కాలనీలో ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయునిగా పని చేస్తున్న డి.రామకృష్ణకు ప్రధానోపాధ్యాయులు రోజారమణి, పాఠశాల చైర్మన్ త్రినాద నాయుడు, ఎపిటిఎఫ్ ధనుంజయరావు బుధవారం నాడు శాలువతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రామకృష్ణ చేసిన సేవలను కొనియాడారు.

## తెదేపాతోనే గిరిజనాభివృద్ధి

### విజయవంతమైన భవిష్యత్తుకు భరోసా బస్సుయాత్ర ...పార్టీ శ్రేణుల్లో నూతనుత్తేజం

సీతంపేట, మార్చి 12 ప్రభాతవార్త



గిరిజన ప్రాంతాలు అభివృద్ధి జరగాలంటే అది ఒక్క తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని మాజీ మంత్రి,పోలిట్బ్యూరో సభ్యులు కిమిడి కళావెంకట్రావు అన్నారు.బుధవారం మండలంలో భవిష యత్తు భరోసా చైతన్య రథయాత్ర కార్యక్రమం నిర్వహించారు.మండల కేంద్రం సీతంపేటలోని ముఖద్వారమైన శ్రీ వేంకటేశ్వర దేవాలయం నుండి తెదేపా నాయకులు,కార్యకర్తలు బైక్ర్యాలీ నిర్వహించారు.అనంతరం గత టిడిపి ప్రభుత వ్హయాంలో మంజూరైన ఏరియా ఆసుపత్రి అదనపు భవణ నిర్మాణాల వద్ద నిలుబడి వైకాపా ప్రభుత్వానికి సెల్ఫీఛాలెంజ్ విజరారు.ఈ సందర్భంగా కళా వెంకట్రావు మాట్లాడుతు తమ ప్రభుత్వ హయాంలో అప్పట్లోనే ఏరియా ఆసుపత్రి అప్గ్రేడేషన్కు నిధులు కేటాయించినప్పటికి పనులు ఇంత వరకు ఈ ప్రభుత్వహయాంతో పూర్తికాకపోవడం శోచనీయమన్నారు. అనంతరం పాలకొండ తెదేపా ఇన్చార్జ్ నిమ్మక జయక్రిష్ణ మాట్లాడుతు వైకాపా ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండి నేటి వరకు గిరిజన ప్రాంతాల్లో ఒక్క రహదారి అయినా వేసారా అని ప్రశ్నించారు.గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి చెందాయంటే గతంలోని తెదేపా ప్రభుత్వ హయాంలోనే అని అన్నారు.గిరిజనులకు కనీస మౌలిక సౌకర్యాలు కల్పించలేని అసమర్ధ ప్రభుత్వం ఏదైనా ఉందా అంటే అది వైకాపా ఏనని విమర్శించారు.గిరిజనులంటే రాష్ట్ర ముఖ్యమంత్రికి చిన్నచూపని అన్నారు.గిరిజన ప్రాంతాల్లో నివసిస్తున్న గిరిజనులకు కనీసం తాగునీరు,మెరుగైన విద్య,వైద్యం వంటి కనీస సౌకర్యాలు కల్పించడంలో జగన్మోహన్రెడ్డి ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.రానున్న ఎన్నికల్లో వైకాపా ప్రభుత్వానికి బుద్ధిచెప్పేందుకు గిరిజనులు సిద్ధంగా ఉన్నారని అన్నారు.అనంతరం తెదేపా ప్రభుత్వం హయాంలో నిర్మించిన ఎన్టిఆర్ అడ్వంచర్ పార్క్ వద్ద నాయకులతో కలిసి సెల్ఫీ దిగారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు కలమట సాగర్,తెదేపా నాయకులు కర్నేన అప్పలనాయుడు,మండల పార్టీ కన్వీనర్ సవరతోట మొఖలింగం, కాశీంనాయుడు,చంద్రావు,వెన్నపు శ్రీనివాసరావు,నాగేశ్వరరావు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పది సచివాలయాల్లో జగనన్న ఇళ్ల పట్టాలు పంపిణీ



సాలూరు, జూలై 12 ప్రభాతవార్త

సాలూరు పట్టణ మున్సిపల్ పరిధిలో ఉన్న తెలగావీధి పదవ సచివాలయంలో జిసిఎస్ కన్వీనర్ గిరి.రఘు ఆధ్వర్యంలో బుధవారం ఉదయం అర్హులైన పేదలకు జగనన్న ఇల్లు పట్టాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి ఇల్లు లేని పేదవాళ్లకు సొంత ఇంటి కల నెరవేర్చేందుకు ఈ పథకం ద్వారా వారి కల నిజం చేశారన్నారు. అంతేకాకుండా రాబోవు కాలంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తారని భరోసా కల్పించారు. అనంతరం అర్హులైన వారికి జగనన్న ఇళ్ల ఇళ్ల పట్టాలు పంపినీ చేశారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ డైరెక్టర్ రామకృష్ణ, 21 వార్డు ఇన్చార్జి పిట్టా వాసుదేవరావు, సచివాలయం సిబ ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పుస్తెలతాడు చోరీ..మహిళ పై హత్యాయత్నం

సీతంపేట, మార్చి 12 ప్రభాతవార్త

మన్యం ప్రాంతంలో పట్టపగలే మహిళ మెడలోని పుస్తెలతాడు చోరి జరిగింది.వివరాల్లోకి వెళ్తే మండలంలోని హడ్డుబంగి గ్రామంలో వైశ్యరాజు శోభారాణి అనే మహిళ ఇంట్లో చొరబడి పుస్తెలతాడు చోరి ఓ దుండగుడు పాల్పడ్డాడు.బుధవారం జరిగిన ఈ ఘటనతో ఏజెన్సీ ప్రాంతం ఒక్కసారిగా ఉలిక్కిపడింది.ఈ ప్రాంతంలో ఇంత వరకు ఇటువంటి సంఘటన జరగడం ఇదే తొలిసారి.హడ్డుబంగి గ్రామానికి చెందిన వైశ్యరాజు గోపాలరాజు చిన్న దుకాణం నడుపుతున్నాడు.అయితే బుధవారం మధ్యాహ్నం సమయంలో భర్త వైశ్యరాజు గోపాలరాజు లేని సమయంలో అతని భార్య శోభారాణి ఒంటరిగా ఉండడం గమనించిన దుండగుడు ఇంట్లో చొరబడి ఆమె పుస్తెలతాడును లాగేందుకు ప్రయత్నించాడు.ఇది గమనించిన శోభారాణి దుండగుడితో పెనుగులాడింది.దీంతో అక్కడే ఉన్న రాయి,కత్తితో ఆమె పై విచక్షణారహితంగా దుండగుడు దాడిచేసారు.ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన శోభారాణి కేకలు వేయడంతో చుట్టుపక్కల వాళ్లు వచ్చేసరికే దుండగుడు ఆమె మెడలోని ఏడుతులాల విలువ గల పుస్తెలతాడును తెంపి పరారయ్యాడు.రక్తపుమడుగులో పడి ఉన్న శోభారాణిని గ్రామస్థులు సీతంపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు.అక్కడ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం శ్రీకాకుళం రిమ్స్ ఆసుపత్రికి తరలించారు.ఈ సంఘటన తెలుసుకున్న పాలకొండ డిఎస్పీ జివి క్రిష్ణారావు గ్రామాన్ని సందర్శించారు.ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శోభారాణి నుండి వివరాలను సేకరించారు.దీనికి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని డిఎస్పీ విలేఖరులకు తెలిపారు.డిఎస్పీతో పాటు సిఐ మురళీధర్ ఉన్నారు.

## ఓటర్ల జాబితాలో తప్పుడు దొర్లకూడదు :పీవో కల్పనకుమారి

సీతంపేట, మార్చి 12 ప్రభాతవార్త



ఓటర్ల జాబితాలో ఎటువంటి తప్పులు దొర్లకూడదని ఐటిడిఎ పీవో కల్పనకుమారి ఆదేశించారు.బుధవారం స్థానిక ఐటిడిఎ కార్యాలయంలోని ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో పాలకొండ నియోజకవర్గంలోని నాలుగు మండలాల రెవెన్యూ,బూత్ లెవెల్ అధికారులకు శిక్షణా కార్యక్రమం నిర ్వహించారు.ఈ సందర్భంగా పీవో మాట్లాడుతు ఈ నెల 21వ తేది నుండి ఆగస్టు 21వ తేది వరకు ప్రతీ బిఎల్ఓ ఇంటింటికి వెళ్లి సర్వే చేసి ఓటర్ల జాబితాలోని తప్పిదాలను సరిచేయాలన్నారు. సున్నా నెంబర్తో ఉన్న ఇంటిపేర్లను,జాబితాను క్షుణ్ణంగా పరిశీలించి వాటిని సరిచేయాలన్నారు.ఒక కుటుంబంలోని సభ్యులంతా ఒకే పోలింగ్స్టేషన్లో ఉండాలన్నారు.ప్రతీ మండలంలో ఒక నోడల్ బిఎల్ఓని పెట్టుకోవాలని సూచించారు.ఫాం 8దా ్వరా తప్పులను సరిదిద్దుకోవాలన్నారు. బిఎల్ఓలు క్షేత్రస్థాయిలో పర్యటించాలని సూచించారు.ఎన్నికల కమీషన్ నుండి ఎప్పటికప్పుడు వచ్చే సూచనలు అందరూ తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్లు నర్సింహమూర్తి,డిటిలు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.



## హమ్మయ్య ఇద్దరూ కలిశారు!

### టీడీపీ శ్రేణుల్లో ఉత్సాహం... కానీ ప్రయాణం ఎంతవరకు?

శృంగవరపుకోట, జూలై 12 ప్రభాతవార్త

ఇద్దరు మధ్య కుటుంబ తగాదాలు లేవు, పాత కక్షలు లేవు, ఒకరినొకరు పలకరించుకోరు కానీ ఇద్దరిది ఒక్కటే సామాజిక వర్గం. అయినప్పటికీ రాజకీయంలో ఇవన్నీ మామూలే. అప్పటికి మిత్రులు శత్రువులు అవుతారు. శత్రువులు మిత్రులు అవుతారు. కానీ వీరిద్దరూ మిత్రులు కాదు.. శత్రువులు కాదు... ఒకే పార్టీలో ఉంటూ రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే టెక్కెట్ను ఆశిస్తూ తీవ్ర స్థాయిలో పోటీ పడుతున్నారు. వారే ఎస్.కోట నియోజకవర్గ టీడీపీ పార్టీ ఇన్ఛార్జి, మాజీ ఎమ్మెల్యే కోళ్ళలలితకుమారి, ఎస్.కోట నియోజకవర్గ టీడీపీ పార్టీ యువనేత, రాష్ట్ర టీడీపీ పార్టీ కార్యదర్శి గొంపకృష్ణలు, నిన్నటి వరకు ఎస్.కోట నియోజకవర్గంలోని టీడీపీ పార్టీలో రెండు వర్గాలుగా చీలిపోయి కోళ్ళ, గొంపకృష్ణల ఇద్దరూ పోటా పోటీగా పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తూ వచ్చారు. నువ్వానేనా అన్నట్లుగా ఇద్దరూ ఎస్.కోట నియోజకవర్గంలో సుడిగాలిలా పర్యటిస్తూ పార్టీ కార్యక్రమాలు సమర్థవతంగా నిర్వమించారు. ఇక ఎమ్మెల్యే టిక్కెట్ కోసం కోళ్ళ,గొంప కృష్ణలు ఇద్దరూ పార్టీ అధినేత చంద్రబాబు మొదలుకుని లోకేష్బాబు, రాష్ట్ర టీడీపీపార్టీ అధ్యక్షుడు అచ్చెంనాయుడును అలాగే పలువురు నేతలు చుట్టూ ప్రదక్షణలు కూడా జరిగాయి. అయితే అదిష్టానం మాత్రం ఎస్.కోట నియోజకవర్గం లో టీడీపీ పార్టని మరింత బలోపేతం చేయాలని రానున్న ఎన్నికల్లో ఎస్.కోట నియోజకవర్గంలో టీడీపీ పార్టీ గెలుపునకు ఇద్దరూ కృషి చేయాలని సూచించింది. దీంతో కోళ్ల, గొంపకృష్ణల ఇద్దరూ రెండు వర్గాలుగా చీలిపోయినా పార్టీ కార్యక్రమాలను విడివిడిగా నిర్వహిస్తూ అదిష్టానం ఎవరికి టిక్కెట్ ఇచ్చినా వారి గెలుపునకు పూర్తిస్థాయిలో కృషి చేస్తామని కోళ్ళ, గొంపకృష్ణలు ఇద్దరూ ప్రకటనలు కూడా గుప్పించారు. మరి వీరిద్దరూ బయటకు బాగానే ప్రకటనలు చేసినా లోలోపల మాత్రం ఎవరి దారి వారిదే అన్నట్లుగా తెలుస్తోంది. మొత్తం మీద వీరిద్దరు ్రకటనలతో ఒకరకంగా నియోజకవర్గ టీడీపీ శ్రేణుల్లో కొత్త జోష్ను నింపారనడంలో ఎటువంటి సందేహం లేదు. అయితే ఇది నిన్నటి వరకు ఇద్దరు మధ్యన జరిగిన కథ. ఇక కొత్త కథ విషయానికొస్తే యువగళం పేరుతో టీడీపీ జాతీయ కార్యదర్శి లోకేష్బాబు నిర్వహిస్తున్న పాదయాత్ర రెండు వేలు కిలోమీటర్లు పూర్తయిన సందర్భంగా సంఘీభావం వ్యక్తం చేస్తూ మంగళవారం నాడు లక్కవరపుకోగ మండలంలో నియోజకవర్గన్ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే కోళ్ళలలితకుమారి నిర్వహించిన పాదయాత్రలో రాష్ట్ర టీడీపీ పార్టీ కార్యదర్శి యువనేత గొంపకృష్ణ పాల్గొనారు. దీంతో ఒక్కసారిగా ఇరువర్గాల టీడీపీ శ్రేణుల్లో నూతనోత్తేజం మొదలైంది. అయితే కోళ్ళలలితకుమారి నిర్వహించిన పాదయాత్ర కార్యక్రమంలో గొంపకృష్ణ హఠాత్తుగా పాల్గొనడంపై ప్రస్తుత ఇరువర్గాల టీడీపీ శ్రేణుల్లో ఈ విషయం చర్చానీయాంశంగా మారినట్లు తెలుస్తోంది. మరి ఈ విషయానికొస్తే పార్టీలో ఎటువంటి వర్గ విబేదాలు లేకుండా పార్టీ బలోపేతం కోసం ఇద్దరూ కలిసి పార్టీ కార్యక్రమాలు నిర్వహించాలని పార్టీ అదిష్టానం నుంచి వీరిద్దరుకు ఆదేశాలు వచ్చాయో లేదా మరి ఇంకొక కారణమా అన్న విషయం తెలియాల్సి ఉంది. మరి కోళ్ళ, గొంపకృష్ణల మధ్య లోలోపల వ్యక్తిత్వాలు ఎలా ఉన్నా కోళ్ల లలితకుమారి నిర్వహించిన పాదయాత్రలో వీరిద్దరూ కలయికతో ఇక పార్టీలో వర్గ విబేదాలు ఉండవు అందరం పార్టీ కోసం సమిష్టిగా కృషి చేయాలని సంకేతాలు వెలువడునట్లు తెలుస్తోంది. మరి ప్రస్తుతం ఇరువర్గాల టీడీపీ శ్రేణుల్లో నూతనోత్సాహం కనిపిస్తోంది. హమ్మాయ్య ఇప్పటికి వీరిద్దరూ కలిశారు. మరి మున్ముందు వీరిద్దరి ప్రయాణం ఎంతవరకు కొనసాగుతుందో అంతవరకు వేచి చూడాల్సిందే.

## పవన్ కళ్యాణ్ను విమర్శిస్తే సహించేది లేదు -బాబు

బొబ్బిలి, జూలై 12 ప్రభాతవార్త



పవన్కళా ్యణ్పై విమర్శలు చేస్తే సహించేదిలేదని బొబ్బిలి జనసేన నాయకులు రాష్ట్ర కార్యక్రమాలు కార్యదర్శి పాలూరు బాబు హెచ్చరించారు. బుదవారం స్థానిక పార్టీకార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ ఏలూరు మీటింగ్లో వాలంటీర్లుగురించి అనుచిత వ్యాఖ్యలు చేసారంటూ కొంతమంది పవన్ కళా ్యణ్ దిష్టిబొమ్మను కాల్చడం, చెప్పులుతో కొట్టడం ఇలాంటి దుశ్చర్యలకు పాల్పాడ్డారని కొన్ని ప్రాంతాలలో పోలీసులుకు ఫిర్యాదులు చేసారని అదంతా అధికార పార్టీనాయకులు వెనుక నుండి చేయిస్తాన్నారని విమర్శించారు. 16వేలమంది మహిళలు ఇప్పటికి ఆచూకి ఇప్పటికి ఆచూకీతెలియరాలేదని దాని మీద దృష్టిపెట్టకుండా వాలంటీర్లును రెచ్చగొట్టడం ఎంతవరకు సమంజసంగా ఉందని అన్నారు.వాలంటీర్లు చేస్తున్న కొన్ని ఆకృత్యాలకు సంబందించి పేపరులో వచ్చినటువంటి కొన్ని వార్తలను ఈసందర్భంగా విలేకర్లకు క్లిపింగ్లు చూపించారు.మానాయకుడుకు వస్తున్న ప్రజాధరణను తట్టుకోలేక కొంతమంది అధికార పార్టీనాయకులు ఇలాంటి కార్యక్రమాలను ప్రోత్సాహిస్తూ ప్రజలను తప్పుత్రోవ పట్టిస్తూన్నారని విమర్శించారు.ఇకనైనా ఇలాంటి కార్యాక్రమాలు ఆపకపోతే భవిష్యత్లో అధికారపార్టీకి వెతిరేకంగా అనేక కార్యక్రమాలుచేపడతామని తెలియజేసారు. పవన్ కళ్యాణ్కు పాలాభిసేకం చేసారు.

## దీర్ఘకాలిక ప్రయోగాలు నిర్వాహణ పొలంబడి ఎంతో దోహదపడుతుంది

పాచిపెంట, జూలై 12 ప్రభాతవార్త

దీర్ఘకాలిక ప్రయోగాల నిర్వహణకు వైఎస్సార్ పొలంబడి కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని మండల వ్యవసాయాధికారి కొల్లి తిరుపతిరావు అన్నారు. మండలంలోని ప్రతి బుధవారం పత్తి పంటపై నిర్వహించే డాక్టర్ వైఎస్సార పొలంబడి కార్యక్రమంలో రైతులకు వివిధ విషయాలపై అవగాహన కల్పించడం కోసం ఖర్చులు తగ్గించి దిగుబడి పెంచే విధంగా పర్యావరణానికి హాని లేకుండా మిత్ర పురుగులను సంరక్షించుకుంటూ స్వల్పకాలిక, దీర్ఘకాలిక ప్రయోగాలను నిర్వహిస్తామని దీనిలో భాగంగా పత్తి పంటపై రసం పీల్చుపురుగుల నివారణ కోసం కాండంపై పూత అనిల్ దీర్ఘకాలిక ప్రయోగాన్ని నిర్వమించడం జరుగుతుందని వ్యవసాయ అధికారి అన్నారు. అమ్మవలస పొలంబడి క్షేత్రంలో రసం పీల్చు పురుగుల నివారణకు 20 రోజులకు, 40 రోజులకు ఇమిడా క్లోపరిడ్ అనే మందును 1.20 నిష్పత్తిలో నీటిలో కలిపి కాండంపై పూత పూసినట్లయితే 60 రోజుల వరకు రసం పీల్చు పురుగులు నివారించబడటమే కాకుండా అతి తక్కువ ఖర్చుతో నివారించవచ్చుని తెలిపారు. ప్రస్తుతం పత్తి పంటలో బీటీ పత్తి రకాలు సాగులో ఉన్నందున కాయతొలుచు పురుగులు 90 రోజుల తరువాత మాత్రమే కనిపించే అవకాశం ఉందని 90 రోజుల లోపు రసం పీల్చు పురుగుల ఉధృత్తి అధికంగా ఉంటుందని కాండంపై పూత ప్రయోగంతో రసం పీల్చే పురుగులను పూర్తిగా నివారించుకోవచ్చుని అన్నారు. ముందుగా రైతులను బాగస్వాములుగా చేయడం కోసం ఆటపాటలతో ఉత్తేజపరిచి పిదప పొలంబడి లక్ష్యాలను వివరించారు. రైతులను ఐదు గ్రూపులుగా విభజించి వారికి మిత్ర పురుగులైన తూనీగ కందిరీగ తేనేటీగ, సాలీడు వంటి పేర్లను పెట్టిగ్రూపుతో పొలంబడి లక్ష్యాన్ని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో విఎఎ మోహన్కృష్ణ, ఏపీసీఎంఎఫ్ సిబ్బంది యశోదమ్మ, తిరుపతినాయుడు, ఐసిఆర్పి విజయ్, రైతులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితా తయారీలో నిబంధనలు ఖచ్చితంగా పాటించాలి




పార్వతీపురం, జూలై 12 ప్రభాతవార్త

ఎలక్షన్ కమిషన్ నిబంధనలు ఖచ్చితంగా పాటించి, ఓటర్ల జాబితాను సంసిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్కుమార్ ధికారులను ఆదేశించారు. ఓటరు నమోదు అధికారులు, మండల తహశీల్దార్లు, ఇతర అధికారులతో బుధవారం ఉదయం వీడియో కాన్ఫరెన్స్లో సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎలక్షన్ కమిషన్ నిబంధనలు ప్రతీ ఒక్క అధికారి తుచా తప్పక పాటించాలన్నారు. జిల్లాఓల మొత్తం ఓటర్ల జాబితాను సంసిద్ధం చేయాలని అన్నారు. ఐటిఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, పిజి మెడికల్ కాలేజీలలో ప్రత్యేక శిభిరాలు ఏర్పాటు చేసి కొత్తగా ఓట్లు నమోదు చేయాలని తెలియజేశారు. ఓటరు లిస్టులో పొటో స్పష్టంగా ఉందో లేదో చూసుకుని పక్కా ఫొటో పొందుపరచాలన్నారు. ఇంటింటికి వెళ్ళి సర్వే నిర్వహించాలని వలసలు వెళ్ళిన వారి లిస్టు పక్కాగా ఉండాలని, ఒకే ఇంట్లో పది ఓట్లు మించి ఉంటే క్షుణ్ణంగా పరిశీలించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట కలెక్టర్ ఆర్.గోవిందరావు, పాలకొండ సబ్ కలెక్టర్ నూరుల్ కమర్, జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, డి సెక్షన్ సూపరింటెండెంట్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పవన్ దిష్టిబొమ్మ దహనాన్ని ఖండించిన జనసేన

మక్కువ, జూలై 12 ప్రభాతవార్త



మక్కువ నాలుగు రోడ్ల జంక్షన్ వద్ద మంగళవారం వాలంటీర్లు పవన్ కల్యాణ్ దిష్టిబొమ్మను దహనం చేయడాన్ని వ్యతిరేకిస్తూ వారిపై చర్యలు తీసుకోవాలని మక్కువ పోలీస్స్టేషన్లో మండల జనసేన పార్టీ నాయకులు రిషివర్ధన్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. గేదెల రిషివర్ధన్ అనంతరం మక్కువ జంక్షన్ వద్ద రాస్తారోకో నిర్వహించి ఈ వైసిపి ప్రభుత్వం ఒక వాలంటీరు నుంచి కేవలం ఐదు వేల రూపాయలు గౌరవవేతనం ఇచ్చి వారి రాజకీయ ప్రయోజనాలకు మిమ్మల్ని వాడుకుంటున్నారని అది వాలంటీర్లు అర్థం చేసుకోవాలని ఆయన కోరారు. జనసేన పార్టీ, పవన్కల్యాన్ ఎప్పుడు వాలంటీర్ల పట్ల అసభ్యకరంగా ప్రస్తావించలేదని ఆయన అన్నది కేవలం తప్పుని ప్రోత్సహిస్తున్న వాలంటీర్లని మాత్రమే అన్నారని కానీ ఇక్కడ ఉన్న వాలంటీర్లకు ఎదుకు కోసం వస్తుందో వాళ్ల విజ్ఞుతకే వదిలేస్తున్నామని అన్నారు. గ్యాస్ ధరలు కరెంటు చార్జీలు నిత్యావసర సరుకులు ధరలు వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ మక్కువ తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్కి వినతి పత్రం అందించారు.

# వ్యాపారాభివృద్ధి కోసం యాప్..



వ్యాపారానికి వినియోగదారులే పట్టుగొమ్మలు. అలాంటి వినియోగదారుల్ని ఆకట్టుకోవడానికి కొనుగోళ్లపై డిస్కౌంట్లు, క్యాష్‌బ్యాక్.. వంటి తాయిలాలు అందిస్తుంటాయి వివిధ సంస్థలు. అయితే ఇలా డిస్కౌంట్లు ఇవ్వడం, కస్టమర్లను పెంచుకోవడం.. పేరుమోసిన వ్యాపార సంస్థలకు పెద్ద విషయం కాకపోవచ్చు. కానీ మధ్యస్థ, చిన్న తరహా వ్యాపారులకు తమ వ్యాపారాభివృద్ధికి తగిన సదుపాయాలు, మార్కెటింగ్ టెక్నాలీ వంటివి అందుబాటులో ఉండకపోవచ్చు. క్షేత్రస్థాయిలో ఉన్న ఈ సమస్యల్ని అర్థం చేసుకున్నారు హైదరాబాద్‌కు చెందిన శ్రీదేవిరెడ్డి. వీటికి పరిష్కారంగా తన బృందంతో కలిసి ఓ యాప్‌ను అభివృద్ధి చేశారామె. దీని సహాయంతో మర్చంట్- కస్టమర్ రిలేషన్‌షిప్‌ను పెంచుతూనే. మధ్య-చిన్న తరహా వ్యాపారులు తమ వ్యాపారాల్ని అభివృద్ధి చేసుకోవడంలో పరోక్షంగా సహాయపడుతున్నారామె. ఈ క్రమంలో తన బిజినెస్ జర్నీ గురించి తెలుసుకుందాం.

నేను పుట్టి పెరిగిందంతా హైదరాబాద్‌లోనే! యుఎస్‌లో ఎంబిఎ చదివాను. ఆపై మాస్టర్స్ చేసి.. 13 ఏళ్ల పాటు ఐటీ రంగంలో వివిధ హోదాల్లో పనిచేశాను. వ్యాపారం చేయాలన్నది నా చిన్ననాటి కల! ఈ మక్కువే నన్ను యూఎస్‌నుంచి తిరిగి ఇండియాకు రప్పించింది.

**వాళ్ల ఇబ్బందులు చూశా....**

యుఎస్ నుంచి తిరిగొచ్చాక రిటైల్ బిజినెస్ చేశాను. ఈ క్రమంలో చాలామంది మధ్య స్థాయి రిటైల్ వ్యాపారులు మార్కెటింగ్ చేసే క్రమంలో, కస్టమర్లను చేరుకునే విషయంలో పలు సవాళ్లు ఎదుర్కోవడం నేను గుర్తించాను వాళ్ల ఇబ్బందులు చూశాక మార్కెటింగ్ టెక్నాలజీని సులభతరం చేయాలనిపించింది. ఇదే 'జితారా యాప్'కు తెరతీసేలా చేసింది. 2021లో ఈ యాప్‌ను ప్రారంభించా. ఇదొక లాయల్టీ స్టార్టప్. కస్టమర్లకు రివార్డులు అందించే ప్రక్రియ ద్వారా మధ్యస్థ-చిన్న తరహా వ్యాపారులు తమ వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవడంలో మా యాఫ్ కీలక పాత్ర పోషిస్తోంది. ఈ క్రమంలో మా యాప్‌లో సభ్యులైన మర్చంట్స్ వద్ద ఓ క్యూఆర్‌కోడ్ అందుబాటులో ఉంటుంది. అదే మర్చంట్స్‌తో వారి కస్టమర్స్‌ని కలిపి ఉంచుతుంది.

**ఆ లక్ష్యంతోనే...** కస్టమర్ ఆన్‌లైన్‌లో లేదా ఆఫ్‌లైన్‌లో ఏదైనా కొన్నప్పుడు వారికి కొన్ని రివార్డ్ పాయింట్లు అందేలా చూస్తాం. దీంతో పాటే మళ్లీ అదే షాప్‌లో షాపింగ్ చేసి మరో వోచర్ కొనుక్కోవచ్చన్న సందేశమూ వారికి వెళ్తుంది. అలాగే ఆయా సంస్థల అందించే ఆఫర్ల గురించి కూడా తెలియజేస్తాం. తద్వారా కస్టమర్‌ని ఎంగేజ్ చేయగలుగుతున్నాం. ఫలితంగా అటు వ్యాపారులకు లబ్ది చేకూర్చడంతోపాటు ఇటు కస్టమర్లూ సంతృప్తి పడేలా చేయాలన్నదే మా ప్రయత్నం.

**స్కాన్ చేయడమే తరువాయి....** ప్రస్తుతం మా యాప్‌లో సుమారు 250కి పైగా మర్చంట్స్ సభ్యులుగా ఉన్నారు. జితారా క్యూఆర్ కోడ్‌తో కస్టమర్ పేమెంట్ చేయగానే వారికి రివార్డ్ పాయింట్లు వెళ్లేలా ప్రోగ్రామ్ సెట్ చేశాం. వాటిని తిరిగి ఉపయోగించుకోవాలంటే కస్టమర్ యాప్ ఇన్‌స్టాల్ చేసుకోవాలి. అయితే ఇలా పొందిన పాయింట్లను అదే షాపులో అయితే నేరుగా వాడుకోవచ్చు. ఇతర షాపుల్లో వాడుకోవాలంటే. మా యాప్‌లోకి వెళ్లి.. ఆ పాయింట్లను వోచర్లుగా మార్చుకోవాల్సి ఉంటుంది.

**డ్యాష్‌బోర్డ్‌'తో....** ఏ రంగమైనా.. అది ఆఫ్‌లైన్ లేదా ఆన్‌లైన్ (వెబ్‌సైట్/యాప్) వ్యాపారమైనా.. ఒకటి కంటే ఎక్కువ బ్రాంచీలున్న వ్యాపార సంస్థలను మే టార్గెట్ చేస్తాం. బిజినెస్ సైజ్‌ను బట్టి మా క్యూఆర్ కోడ్ పొందిన మర్చంట్స్ నెలనెలా సబ్‌స్క్రిప్షన్ ఛార్జీలు చెల్లించాల్సి ఉంటుంది. మరోవైపు యాడ్స్, వోచర్ లిస్టింగ్ ద్వారా మాకు ఆదాయం వస్తుంది. అలాగే కొనుగోళ్లు, కస్టమర్ రిటెన్షన్‌ని పెంచడంలో మర్చంట్‌కి మేమిచ్చే డ్యాష్‌బోర్డ్ కీలకపాత్ర పోషిస్తుంది. దీని సహాయంతోనే మా వద్ద వినియోగదారులకు సంబంధించిన సమాచారాన్ని పొందుపరుస్తాం. అలాగే ఆన్‌లైన్ క్యాంపెయిన్ చేసుకోవడానికీ ఇది ఉపాయెగపడుతుంది. ఇక సంబంధిత మర్చంట్ తరుపున కస్టమర్లకు వివిధ సందేశాలన్నీ వాట్సాప్‌లోనే పంపిస్తాం. అలాగే వాట్సాప్ ద్వారా ఉత్పత్తుల విక్రయానికి అవసరమయ్యే క్యాటలాగ్‌ను కూడా రూపొందించి ఇస్తాం. వాట్సాప్‌లో వచ్చిన ఆర్డర్స్‌నీ ట్రాక్ చేసి చూపిస్తాం.

**కష్టమనుకోవద్దు...** ఏ వ్యాపారంలోనైనా తొందర పనికి రాదు. చిన్న లక్ష్యాలు నిర్దేశించుకొని ఓపిగ్గా వాటిని చేరుకున్నప్పుడే సక్సెస్ సాధించగలం. అలాగే ఎవరేమన్నా పట్టించుకోకుండా ముందుకెళ్లే ధైర్యం ఉన్నప్పుడే ఈ రంగంలో రాణించగలం. కష్టమనుకుంటే ఏదైనా కష్టమే. సానుకూల దృక్పథంతో ప్రారంభిస్తే ఎంత కష్టమైన పనైనా సులభంగా పూర్తి చేయచ్చు. ఎవరో రావాలి ప్రోత్సహించాలి.అని కాకుండా మనమే ధైర్యంగా ముందడుగు వేయగలిగినప్పుడు తప్పకుండా విజయం సాధజంరగలం. ❑

# అమ్మాయి కాదు.. సాంకేతిక మాయ



'ఒకే గూగుల్ అనగానే కావాల్సిన సమాచారం దొరికేయడం.. డ్రైవర్ లేని కార్లు.. చాట్‌బోట్లు.. ఏఐ ప్రతిరూపాలే! ఇన్‌ఫ్లుయెన్సర్ల రూపంలోనూ కృత్రిమ మేధ మనకు పరిచయం అయ్యింది. తాజాగా వార్తలూ చెప్పడానికి సిద్ధమైందని తెలుసా? ఏ విదేశంలోనో కాదు.. మన దేశంలోనే ! కాటన్ చీరలో.. నుదుటన బొట్టు, చెవులకు జుంకీలతో అచ్చమైన భారతీయ వనితకు ప్రతిరూపంలా ఉంది కదూ.. ఒడిశాలోని ఒక మీడియా సంస్థ యాంకర్ తను. పేరు లిసా. అయితే ఈమెకు ప్రాణమే లేదు. ఈ మాటే ఇప్పుడు అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. లిసా.. కృత్రిమ మహిళా యాంకర్. ఏఐ సాంకేతికతను ఉపయోగించి ఈ యాంకరమ్మను సృష్టించారు. అచ్చమైన అమ్మాయిలాగా కనిపిస్తూ వార్తలను గడగడా చెప్పేస్తోంది లిసా. వాస్తవానికి ఈ ఏఐ న్యూస్ యాంకర్‌కు దేశంలోని అన్ని భాషలు వచ్చు!కానీ ప్రస్తుతానికి ఒడియా, ఇంగ్లీష్ భాషలపైనే దృష్టిపెట్టామటోంది ఆ మీడియా సంస్థ యాజమాన్యం. లిసా నిజమైన మనిషి కాదు. సాంకేతిక మాయ అని తెలియగానే నెటిజన్లు ఆశ్చర్యపోతున్నారు. నిపుణులేమో దేశ జర్నలిజం చరిత్రలో ఇదో అద్భుతం. కృత్రిమ మేధను అందిపుచ్చుకోవడంలో మైలురాయి'అని ప్రశంసిస్తున్నారు. ముఖకవళికలు హావభావాలు, భావోద్వేగాలను కచ్చితంగా పాటించగలగడమే కాదు. రియల్ టైమ్‌లో యూజర్ల ప్రశ్నలకు సమాధానాలివ్వడం, తాజా కబుర్లను వెంటనే ఇవ్వగలగడం తన ప్రత్యేకత అన్నట్టూ లిసాకి సోషల్‌మీడియాలో ఖాతాలూ ప్రారంభించారట. ❑

# అందమైన రంగు రాళ్ల నగలు




ఎన్ని రకాల నగల డిజైన్లను చూసినా.. మెప్పించే మరో రకం కోసం వేచి చూడటం అమ్మాయిలకు అలవాటు. అందులోనూ ఫ్యాషన్ రుచి తెలిసినవారు ఈ విషయంలో ఓ అడుగు ముందే ఉంటారు. అలాంటి వారికోసమే ఈ రంగు రాళ్ల నగలు బంగారంతో చేసినవీ, వెండిపూతపూసినవీ.. అచ్చమైన వాటి ఆకృతితోనే అందంగా గొలుసుతో పాటూ గుచ్చినవీ ఎన్నెన్నో ఇప్పుడు సందడి చేస్తున్నాయి. ఆధునిక వస్త్రశైలి మీదకూ, ఫ్యూజన్ స్టైల్స్‌కూ జతగా ధరిస్తే మగువల మోమును మెరిపించడం ఖాయం. మీరూ చేసేయండి.













# రోగనిరోధకతకు వరం ఆపిల్..



యాపిల్‌లో యాంటీ ఆక్సిడెంట్లు, పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఈ పండులో దాదాపుగా 7500 రకాలున్నాయట. దీనివల్ల కలిగే ఆరోగ్య ప్రయోనాలు తెలుసా.. యాపిల్‌లో మాంసకృత్తులు, పిండి పదార్థాలు, పీచు ఉంటాయి. కొవ్వులు, సోడియం అస్సలుండవు. పొటాషియం, నియాసిన్, ఫోలేట్స్, థయామిన్ ఖనిజాలతోపాటు విటమిన్లు, ఎ,సి,ఇ,కె ఉంటాయి. దీంట్లోని యాంటీ ఆక్సిడెంట్లు శరీరానికి హాని చేసే ఫ్రీరాడికల్స్‌ను నిరోదిస్తాయి. సహజ చక్కెరలు (గ్లూకోజ్, ఫ్రక్టోజ్, సుక్రోజ్) తక్షణ శక్తిని అందిస్తాయి. అందుకే ఆకలిగా అనిపించినప్పుడు ఓ యాపిల్ తింటే సరి. ఎర్రటి పండులో ఇనుము ఎక్కువగానే ఉంటుంది. ఇది రక్తంలో హిమోగ్లోబిన్ శాతాన్ని పెంచి రక్తహీనత రానీయదు. ఎర్ర రక్తకణాల సంఖ్యను నియంత్రించడంతో పాటు శరీరంలోని అవయవాలకు ప్రాణ వాయువు సరిగ్గా అందేలా చూస్తుంది. ఈ పండులో రోగనిరోధకతను పెంచే విటమిన్-సి, యాంటీఆక్సిడెంట్లు ఎక్కువ. అలాగే ప్రొటీన్లు కూడా ఇవి ఇమ్యూనిటీని పెంచి శరీరం రోగాల బారిన పడకుండా కాపాడతాయి. దీంట్లో పీచు ఎక్కువని తెలుసు కదా. దీన్ని రోజూ తీసుకుంటే మలబద్ధకం సమస్య ఉండదు. అంతేకాదు శరీరంలోని మలినాలు బయటకు వెళ్లిపోతాయి. జీర్ణ సంబంధ సమస్యలూ తగ్గు ముఖం పడతాయి. విటమిన్ ఏ కంటి చూపు మెరుగ్గా ఉండేలా చేస్తుంది. అంతేకాదు దీన్ని తింటే బరువు నియంత్రణలో ఉంటుంది. ❑

**చెలి చిట్కా**

గోధుమ పిండి, ఉప్పు ఒకే మోతాదులో తీసుకొని తగినంత వెనిగర్ చేర్చి మిశ్రమంలా తయారు చేయాలి. దీంతో రాగి పాత్రలు తోమితే కొత్తవాటిలా కనిపిస్తాయి. ❑

# పొట్లకాయ కట్‌లెట్



**కావలసిన పదార్థాలు :** లేతపొట్లకాయ-1, బంగాళ దుంపలు-3, (మీడియం సైజువి), తరిగిన పిచ్చి మిర్చి-2, వెలుల్లిరెబ్బలు -3 (మెత్తగా చేయాలి), ఉల్లి తరుగు-పావు కప్పు, పసుపు-పావుటీ స్పూను, ఉప్పు- తగినంత, నూనె- డీప్ ఫ్రైకి సరిపడా, బియ్యప్పండి - కొద్దిగా.

**తయారు చేయు విధానం :** పొట్లకాయను శుభ్రంగా కడిగి, పెద్ద సైజు చక్రాలుగా తరగాలి (గింజలు తీసేయాలి) • ఉడికించి, తొక్క తీసేసిన బంగాళ దుంపలు ముద్దలా అయ్యేలా చేతితో మెదపాలి • స్టౌ మీద బాణలిలో నూనె కాగాక, ఉల్లి తరుగు, మెత్తగా చేసిన వెల్లుల్లి రేకలు వేసి ఉల్లి తరుగు మెత్తపడే వరకు వేయించాలి. • బంగాళ దుపం ముద్ద, తరిగిన పిచ్చుమిర్చి, పసుపు, ఉప్పు జతచేసి బాగా వేయించి దింపేయాలి. • ఈ మిశ్రమాన్ని పొట్లకాయ చక్రాలలో స్టఫ్ చేయాలి.

• సౌ మీద బాణలిలో కొద్దిగా నూనె వేసి కాచాలి. • స్టఫ్ ఏసిన చక్రాలను పొడి బియ్యప్పిండిలో పొర్లించి, కాగిన నూనెలో వేసి (డీప్ ఫ్రైకాదు) రెండు వైపులా దోరగా కాల్చి ప్లేట్‌లోకి తీసు కోవాలి. • టొమా టో సాస్ లేదా చిల్లీ స్టాప్ అందించాలి. ❑

# విపరీత భయం.. మాటలతో నయం

**వ్యథ**



డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి, సైకాలజిస్టు

**ప్రశ్న:** మా పదేళ్ళ పాప విపరీతంగా భయపడుతున్నది. ఆందోళనకు గురై విచిత్రంగా ప్రవర్తిస్తున్నది. కళ్ళు తేలేసి పిచ్చి చూపులు చూస్తుంది. శ్వాస అందని దానిలా ఆయాస పడుతుంది. ఐదు, పది నిమిషాలలో మామూలు స్థితికి వస్తుంది. రోజులో ఐదారు సార్లు ఇలా ప్రవర్తిస్తుంది. కారణం అడిగితే చెప్పలేకపోతున్నది. ఆమె మెదడు, నాడీ వ్యవస్థలో ఏదైనా లోపం ఉండవచ్చని అనుమానించి చెన్నైలో పేరున్న ఆసుపత్రికి తీసుకెళ్ళాము. అక్కడ అన్ని పరీక్షలు చేసి శారీరకంగా లోపం లేదని, ఇది మానసిక సమస్య అయి ఉంటుందని చెప్పారు. వివిధ రకాల పరీక్షలకోసం 70వేల వరకు ఖర్చు అయ్యింది. అలాగే వ్యాధి వచ్చినవాడు వెర్రివాడు అన్నట్టు ఇరుగుపొరుగు వారి మాటలు విని మంత్రాలు, తంత్రాలకు మరో 30 వేలు ఖర్చు చేశాము. ఆఖరికి ఒక సైకియాట్రిస్టు వద్దకు వెళితే ఆయన పరిశీలించి విపరీత భయాందోళనలకు గురవుతున్నదని తెలిపారు. కొందరిలో భయాందోళనవల్ల ప్యానిక్ డిజార్డర్ తలెత్తుతుందని తెలిపారు. ఆందోళన తగ్గడానికి ఒక మాత్ర రాసిచ్చారు. మంచి సైకాలజిస్టు ద్వారా కౌన్సెలింగ్ చేయించమని సలహా ఇచ్చారు. ఇంటికి వచ్చిన తరువాత ఎంత అడిగినా తన భయానికి కారణం చెప్పలేదు. ఆమె స్నేహితులను ఆరా తీస్తే అసలు విషయం తెలిసింది. వారి క్లాస్ టీచరు రోజు అందరిని చితక బాదుతుందని తెలిపారు. మా పాప ఒక్కోసారి దెబ్బలకు భయపడివణికి పోతుందని చెప్పారు. ఆ మధ్య పాప క్రిందపడి చేయిమణి కట్టువద్ద దెబ్బతగిలింది. బాగా నొప్పి వేస్తుంటే డాక్టరు చికిత్స చేసి అక్కడ బ్యాండేజి కట్టి పంపించారు. టీచర్లు చూసు కోకుండా దెబ్బపైనే బెత్తంతో కొట్టిందట. పాప విపరీతంగా నొప్పి వేయడంతో వెక్కి వెక్కి ఏడ్చిందట మరొక రోజు టీచరు ఒక అబ్బాయిని కొట్టినపుడు అతని వేలు చిట్లిపోయి రక్తం కారిందట. అది చూసిన అమ్మాయి వణికిపోయిదట. అప్పుడప్పుడు టీచర్ కొడుతుందని ఇంటిలో చెప్పినా మేము సరిగా పట్టించుకోలేదు. సహజంగా పిల్లలు చెప్పిన మాట వినకపోయినా, సరిగా చదవక పోయినా టీచర్లు కొడుతుంటారు. అలాగే మా పాపు టీచరు కొట్టి ఉంటుందని సరి పెట్టుకున్నాము. ఇప్పుడు ఆ టీచరు నిర్వాకంపై స్కూలు యాజమాన్యానికి ఫిర్యాదు చేయాలా! వద్దా? అని ఆలోచిస్తున్నాము. ఫిర్యాదుచేస్తే ఆమె మరింత కక్షపెంచుకుంటుందని భయపడుతున్నాము. కాబట్టి దీనిపై మాకు మార్గ దర్శనం చేయండి.కాగా సైకాలజిస్టు కౌన్సెలింగ్ చేస్తే భయం తగ్గుతుందా అన్న అనుమానం ఉంది. మేము చెప్పిన మాట లేక సైకాలజిస్టు కూడా చెపుతారు? అలాంటప్పుడు మా మాటలు వినని పాప సైకాలజిస్టు మాటలు విని ఎలా మారుతుందో అర్థం కావడం లేదు. కాబట్టి ఈ మానసిక సమస్య మీద మాకు సరైన అవగాహన కల్పించండి. **- ఒక సోదరి, కర్నూలు**



**జవాబు :** అమ్మా మీ అమ్మాయి విపరీత భయాందోళనలకు గురవతున్నదని అర్థమవుతున్నది. ఇలా భయాందోళనల వల్ల చాలా తక్కువ మందిలో ప్యానిక్ డిజార్డర్ తలెత్తుతుంటుంది దీనికి భయాందోళన రుగ్మతగా చెప్పవచ్చు. ఒక విధంగా చెప్పాలంటే దీనికి తీవ్రమైన ఒత్తిడి సమస్యగా చూడవచ్చు. అతి తక్కువ మందిలో ఒత్తిడి ఎక్కువయినప్పుడు ఇలాంటి సమస్యలు వస్తాయి. అయితే సహజంగా ఒత్తిడి పెరిగినప్పుడు శ్వాస సమస్యలు రావడం చేతులు, కాళ్ళు చెమట పట్టడం, పెదాలు తడారిపోవడం లాంటి లక్షణాలు కనిపిస్తుంటాయి. కొందరిలో ఒత్తిడి డిప్రెషన్‌కు దారి తీస్తుంది. అతి కొద్ది మందిలో ఒత్తిడి వల్ల వాంతులు విరేచనాలు కూడ అవుతుంటాయి. తలనొప్పి, ఒంటి నొప్పులు కూడ కొందరిలో వస్తుంటాయి. కొన్ని ఒత్తిడి లక్షణాలను మనవారు దిష్టిదోషంగా భావించి దిష్టి తీస్తుంటారు. దిష్టి తీయగానే చాల మంది స్వస్థత పొందుతుంటారు. సహజంగా ఉపశమనం పొందితే ఒత్తిడి తగ్గిపోతుంది. ఒత్తిడికి గురైన సమయంలో ఇష్టమైన వారితో గడపినా మనసు డైవర్ట్ అయినా, శారీరక వ్యాయామం చేసిన ఉపశమనం కలుగుతుంది. మనలో ప్రతికూల భావాలు, స్పందనలు కలిగినపుడు ఒత్తిడికి కారణమైన అడ్రినలిన్, కార్టిసాల్, ఇతర హార్మోన్లు విడుదల అవుతాయి. రక్తంలో కలిసిన ఆ రసాయనాలు జీవ రసాయన చర్యల ద్వారా (మెటబాలిజం) బయటికి వెళ్ళిపోతాయి. ఉపశమనం, సంతోషం, ఆనందం కలిగించే పరిసరాలు కల్పిస్తే సానుకూల రసాయనాలు విడుదలై ఒత్తిడి కలిగించే రసాయనాలు ప్రభావం తగ్గిస్తాయి. ఆత్మ విశ్వాసం, ధైర్యం, తట్టుకునే శక్తి వాస్తవిక దృక్పథం ఉన్న వారిలో ఒత్తిడి స్థాయి స్వల్పంగా ఉంటుంది. చాలా వరకు వివేకం కల్పించి, ధైర్యం కలిగించే మాటలు చెపితే మనిషిలో ఆత్మ విశ్వాసం పెరుగుతుంది. సమస్య నుంచి బయటపడేమార్గాలు సూచిస్తే నమ్మకం, ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. వాస్తవిక దృక్పథం వల్ల తట్టుకునే శక్తి పెరుగుతుంది. కాబట్టి కౌన్సెలింగ్ సమయంలో సైకాలజిస్టు చెప్పేమాటల ద్వారా ఒత్తిడి సమస్యలు నయమవుతాయి. దీనినే ఒక విధంగా చెప్పాలంటే మాటల చికిత్స అంటారు. దీనిని కొంత శాస్త్రీయ పరిజ్ఞానం, సృజనాత్మక శక్తి, భావవ్యక్తీకరణ నైపుణ్యం అవసరం ఉంటుంది. కాబట్టి అందరి మాటలు ఒకేలా పనిచేస్తాయని చెప్పలేము. ఇక మీ అమ్మాయిని టీచర్ ఎక్కువగా కొడుతున్న విషయం యాజమాన్యం దృష్టికి తీసుకెళ్ళడం మంచిది. కొందరు టీచర్ల నైపుణ్యాలు, ఓర్పు, సహనం లేకపోవడం వల్ల పిల్లలను తీవ్రంగా బాదుతుంటారు అలాంటి వారికి కూడ కౌన్సెలింగ్, శిక్షణ చాల అవసరం. ❑

# మహిమలు కోరని మమతలు

**ఆధ్యాత్మికం**

**లౌకికపరమైన** కోరికతో గాని, ఆధ్యాత్మికపరంగా కాని సాయిబాబాను చేరిన వారెందరో ఉన్నారు. ఈ రెంటికి భిన్నంగా వ్రేళ్ళమీద లెక్కింప కల్గినటువంటి వారున్నా లేకపోలేదు. ఉదాహరణ: గణపతిరావు కోతే పాటిల్ శ్రీమతి బయాజీబాయి కుమారుడు తాత్యాకోతే పాటిల్. తన బాల్యం నుండి సాయిబాబాతో మమతానుబంధం ఉండేది. సాయి దృష్టిలో బయజా అక్క (సోదరి), తాత్యా సోదరి కుమారుడు. షిరిడీలో ఎవరికీ లేనంత స్వేచ్ఛ సాయిపైనున్నాయి అతనికి, కోరికలు కోరినట్టు కానరాదు. సాయిబాబాతో తన బాల్యం నుండి నిద్రించేవారు ద్వారకామాయిలో. సాయి తాత్యాలు మేనమామ, మనల్లుని వలె ప్రవర్తించేవారు. షిరిడీలోని భక్తులు అనేక పనులను తాత్యా ద్వారా చేయించేవారు. తాత్యాతోనే చావడి ఉత్సవం అన్నట్లుండేది. సాయి భుజంపై జలతారు శాలువా వేసి చావడికి తీసుకుపోయేవాడు తాత్యా ఒక చేతితో సాయి ఎడమ చేతిని, మరోచేతితో లాంతరు పట్టుకుని, చావడిలో మొదట తాత్యా చిలుంపీల్చిన తరవాతనే సాయి పీల్చేవారు. నన్ను కనిపెట్టుకొని ఉండు, నీ ఇష్టమొచ్చిన చోటుకు వెళ్ళు. కానీ, రాత్రి ఏదో వేళలో ఒకసారి వచ్చి, నా గురించి విచారించు అనే వారు తాత్యతో సాయి. ఎంతటి ప్రేమ వారిది. ఆ లోకనాథుని గూర్చి రాత్రి వచ్చి విచారించవలసిన పని ఏమిటి? సాయి సామాన్య మానవునిలా నటించటంతప్ప. సాయిబాబా షిరిడి విడచి వెళ్లిపోతుంటే, బుజ్జగించి మరల షిరిడీలో ఉంచటం, సాయిచేత పాత కఫ్నీని మార్పించి కొత్త కఫ్నీని ధరింప చేయటం. సాయికి వివపరీతమైన కోపం వచ్చేటప్పుడు శాంతపరచటం, ఇలాంటి ఎన్నో చేయగల ఏకైక వ్యక్తి తాత్యా. సాయిని సాయిగానే ప్రేమించే వాడు. మేనల్లుడు కూడా తక్కువ తిన్నాడా! అంతకు రెట్టింపు కోపం ప్రదర్శించే వాడు. సాయిబాబాను దైవంగా కాదు, మమతానురాగాలుగల వ్యక్తిగా ఒక్కక్షణం ఆయనను వీక్షిద్దాం! అంతటి ప్రేమమూర్తి తన మేనల్లుని కోసం తన జీవితాన్ని తృణ ప్రాయంగా వదులుకున్నాడు! మానవప్రేమ ఎలా ఉండగలదో సాయి చూపాడు. సాయి భౌతికంగా కనుమరుగైనా, సాయి భక్తులకు సేవచేస్తూ తాత్యా మార్చి 12, 1945న సాయికి చేరువైనాడు.



**- యం.పి.సాయినాథ్**

## పర్యావరణ పరిరక్షణకు ప్లాస్టిక్ నిషేధించాలి




ఇచ్ఛాపురం, జూలై 12 ప్రభాతవార్త

పర్యావరణ పరిరక్షణ కోసం ప్లాస్టిక్‌ను నిషేదించాలని రవీంద్రభారతి ప్రిన్సిపాల్ గేదెల కన్నంనాయుడు అన్నారు. వరల్డ్ పేపర్ బ్యాగ్‌డే కార్యక్రమంలో భాగంగా రవీంద్రభారతి స్కూల్‌లో భూమి పరిరక్షణ వారోత్స వాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా విద్యార్థులు పాఠశాల నుంచి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి మానవహారం చేపట్టారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. ప్లాస్టిక్‌ను నివారించి పేపర్‌బ్యాగ్‌లు వాడాలని కోరారు. విద్యాసంస్థల చైర్మన్ ఎంఎస్ మణి, డైరెక్టర్ రేవాంత్ ఆదేశాలతో టెక్కలి డివిజన్ డీన్ నాగరాజు పర్యవేక్షణలో కార్యక్రమం నిర్వహించారు.

## విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

ఇచ్ఛాపురం, జూలై 12 ప్రభాతవార్త




విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సిఐ ఆర్.ఈశ్వర్ ప్రసాద్ అన్నారు. స్థానిక స్వర్ణభారతి డిగ్రీ కళాశాల ఫేర్‌వెల్‌డే వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విద్యా సంస్థల చైర్మన్ చాట్ల తులసీ దాస్‌రెడ్డి, మాజీ ఎఎంసి చైర్మన్ చాట్ల సుజాతరెడ్డి, రాము, నవీన తదితరులు సిఐను సన్మానించారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె.సందీప్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జయప్రకాష్ పాల్గొన్నారు.

## జగనన్న సురక్షతో గడప వద్దకే సంక్షేమ పథకాలు



ఇచ్ఛాపురం, జూలై 12 ప్రభాతవార్త

జగనన్న సురక్ష శిబిరం ద్వారా గడప వద్దకే సంక్షేమ పథకాలు అందుతున్నాయని మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి అన్నారు. 12, 13 వార్డుల సురక్ష శిబిరంలో పాల్గొన్నారు. వలంటీర్ వ్యవస్థ, సచివాలయం వ్యవస్థతో పథకాలు అందుతుండగా ధృవపత్రాలను ఉచితంగా అందిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ఎన్.రమేష్, వైస్‌చైర్‌పర్సన్ లాబాల స్వర్ణమణి, కౌన్సిలర్లు బచ్చు జగన్, నీలాపు లక్ష్మి, మధుమూర్తి, రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, మాజీ కౌన్సిలర్ నీలాపు ఢిల్లీ, ప్రకాశరావు పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్ఛాపురం యూనిట్ పంచాయతీరాజ్ ఉద్యోగుల నూతన కార్యవర్గం

ఇచ్ఛాపురం, జూలై 12 ప్రభాతవార్త



ఇచ్ఛాపురం యూనిట్ పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల నూతన కార్యవర్గం ఎన్నికలు జరిగాయి. మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో జరిగిన ఎన్నికల్లో అధ్యక్షులుగా కె.రామారావు, ప్రధాన కార్యదర్శిగా కమ్మకట్టు శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షులు దేవీప్రసాద్, సంయుక్త కార్యదర్శిగా నీలవేణి, కోశాధికారిగా పాణిగ్రాహి, జిల్లా కౌన్సిలర్లుగా సత్యాదేవి, శ్రీధర్‌లను ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా ఎల్.శ్రీనివాసరావు వ్యవహరించారు.

## పురుషోత్తపురం హైస్కూల్‌కు ఉపాధ్యాయుల కొరత తీర్చండి



ఇచ్ఛాపురం, జూలై 12 ప్రభాతవార్త

పురుషోత్తపురం ఉన్నత పాఠశాలకు ఉపాధ్యాయుల కొరత తీర్చాలని 1వ వార్డు కౌన్సిలర్ సుగ్గు ప్రేమ్‌కుమార్ కోరారు. ఈ మేరకు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయకు వినతిపత్రం అందజేశారు. వెంటనే డీఈఓ మరియు డిప్యూటీ డీఈఓలతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని కోరారు. సమావేశంలో హెచ్ఎం లత, ఫల్గుణరావు, తదితరులు పాల్గొన్నారు.

## 10వ వార్డులో భవిష్యత్తుకు గ్యారెంటీ

పలాస, జూలై 12 ప్రభాతవార్త



పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో 10వ వార్డు సంతోషి మాత ఆలయం వద్ద నుంచి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబూరావు ఆధ్వర్యంలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. వార్డులో ఇంటింటికి భవిష్యత్తుకు గ్యారెంటీ కరపత్రాలు పంపిణీ చేస్తూ టీడీపీ మేనిఫెస్టోలోని పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిసి సెల్ ప్రధాన కార్యదర్శి లొడగల కామేష్, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు నాగరాజు, నవీన్, గాలి కృష్ణ, హనుమంతు మురళిదొర, అంబటి కృష్ణమూర్తి, గోళ్ల చంద్రరావు, జోగమల్లి రవిశంకర్ గుప్తా, రామకృష్ణ, యవ్వారి మోహనరావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అపరిచిత వ్యక్తులతో జాగ్రత్తగా వ్యవహరించాలి

నరసన్నపేట, జూలై 12 ప్రభాతవార్త



సమాజంలో ఎవరైనా అపరిచిత వ్యక్తులు మనకు తారసపడినప్పు డు మనతో కలిసి మాట్లాడేందుకు ప్రయత్నించినప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని నరసన్నపేట మండలం ఉర్లాం మహిళా పోలీస్ మహమ్మద్ ఆశ తెలిపారు. బుధవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినిలకు గుడ్‌టచ్, బ్యాడ్‌టచ్‌లపై అవగాహన కల్పించారు. ఎవరికైనా ఎప్పుడైనా ఎటువంటి సంఘటనలు ఎదురైనా దిశ యాప్‌ను గాని 100 ఫోన్ నెంబర్ గాని ఉపయోగించాలని ఆమె సూచించారు.

## నిలువెత్తు ఆనందం



కోటబొమ్మాళి, జూలై 12 ప్రభాతవార్త

కోటబొమ్మాళికి చెందిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోయిన గోవిందరాజులును, జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు మెండ దాసునాయుడు ఇలా ఎత్తుకుని అక్కడున్న వారందరినీ ఆనందాన్ని కలిగించారు.

## భవిష్యత్ తరాల అభివృద్ధే జగనన్న ధ్యేయం : ఎంపీపీ శ్రీరామ్మూర్తి



నందిగాం, జూలై 12 ప్రభాతవార్త

భవిష్యత్ తరాల అభివృద్ధే ధ్యేయంగా ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని నందిగాం ఎంపీపీ నడుపూరు శ్రీరామ్మూర్తి అన్నారు. బుధవారం కాపు తెంబూరు గ్రామంలో సర్పంచ్ పోలాకి మోహనరావు అధ్యక్షతన జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎంపీపీ శ్రీరామ్మూర్తి పాల్గొని మాట్లాడారు. భవిష్యత్తు తరాల అభివృద్ధి ధ్యేయంగా విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ అన్ని గ్రామాల్లో మౌళిక సదుపాయాలు కల్పిస్తూ పేద ప్రజల మనసుల్లో జగన్మోహన్‌రెడ్డి చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. పిఎసిఎస్ అధ్యక్షులు కురమాన బాలకృష్ణారావు మాట్లాడుతూ ప్రతిపక్షాలు జగన్మోహన్‌రెడ్డికి ప్రజల నుంచి వస్తున ఆదరణను చూసి ఓర్వలేక తప్పుడు ప్రచారాలు చేస్తున్నాయని మహిళలంతా ఈ తప్పుడు ప్రచారాలు తిప్పి కొట్టి జగన్మోహన్‌రెడ్డికి అండగా నిలవాలని కోరారు. అనంతరం 11 రకాల సర్టిఫికేట్లును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నందిగాం మండల ప్రత్యేకాధికారి మురళీకృష్ణ, సుభద్రాపురం సర్పంచ్ బోరుభద్ర సోమేశ్వరరావు, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు చిన్ని జోగారావు యాదవ్,ఎంపిడిఓ శివప్రసాద్, తహశీల్దార్‌పద్మావతి, పిఎసిఎస్ అధ్యక్షులు బాలక మధుసూదనరావు, మండలస్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సేవలు మరింత విస్తృతం: తమ్మినేని వాణి సీతారాం

ఆమదాలవలస, జూలై 12 ప్రభాతవార్త



గత ప్రభుత్వ హయాంలో ఏదైనా సర్టిఫికేట్ కావాలంటే మండల కేంద్రాలకు వెళ్లి రోజుల తరబడి కాపలా కాస్తే గాని సర్టిఫికేట్లు అందేవి కాదని ఈ ప్రభుత్వ హయాంలో సచివాలయ వ్యవస్థ ద్వారా గడప వద్దకే సేవలు అందిస్తున్నారని జగనన్న సురక్ష వంటి క్యాంపుల ద్వారా సమస్యలను జల్లెడ పట్టి పరిష్కరిస్తున్నారని తమ్మినేని వాణి సీతారాం పేర్కొన్నారు. ఆమదాలవలస మండలం కట్యాచార్యులపేట గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని అర్హులకు సర్టిఫికేట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి తమ్మినేని శ్రీరామ్మూర్తి, పిఎసిఎస్ అధ్యక్షులు గురుగుబెల్లి శ్రీనివాసరావు మండల సచివాలయ కోఆర్డినేటర్ బొడ్డేపల్లి నిరంజన్‌బాబు, స్థానిక సర్పంచ్ ఎన్ని రామచంద్రరావు, తిర్లంగి రామారావు, మండల ప్రత్యేక అధికారి కాలేశ్వరరావు, ఎంపిడిఓ ఎస్.వాసుదేవరావు, తహశీల్దార్ గణపతిరావు, కార్యదర్శి సంతోష్‌కుమార్, సచివాలయం సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పేపర్ బ్యాగ్స్, కవర్లు వాడాలంటూ ర్యాలీ




ఆమదాలవలస, జూలై 12 ప్రభాతవార్త

ఆమదాలవలసలో రవీంద్రభారతి స్కూల్ యాజమా న్యం, విద్యార్థిని, విద్యార్థులతో ప్లాస్టిక్ బ్యాగ్స్ ప్లాస్టిక్ కవర్లు వాడకం పూర్తిగా నిషేదించాలని, పేపర్ బ్యాగ్స్ కవర్లు వాడి ప్రకృతి పరిరక్షించుకోవాలని ప్రజలకు తెలి యజేయాలనే మహత్తర సంకల్పంతో ర్యాలీ నిర్వహిం చారు. రవీంద్రభారతి స్కూల్ నుంచి మెయిన్‌రోడ్డు గుండా పోలీస్‌స్టేషన్ వరకు పిల్లలందరూ ప్లాస్టిక్ నిషేదించండని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. రవీంద్రభారతి జోనల్ ఇన్‌చార్జ్ వెంకటేష్, ప్రిన్సిపాల్ ఎం.టినేష్, ఎస్.నాగరాజు, డీన్, ఉపాధ్యాయులు సి.హెచ్.రాజేష్, టి.ఉదయ్‌కిరణ్, ఎం.సలీమ్, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఫిజియో థెరపి ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు చాలా ముఖ్యం : ఎంఈఓ

హిరమండలం, జూలై 12 ప్రభాతవార్త



ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఫిజియో థెరపి చాలా అవసరమని ప్రతి ఒక్క దివ్యాంగుల పిల్లల తల్లిదండ్రులు వినియోగించుకోవల్సి ందిగా మండల విద్యాశాఖాధికారి కిలారి రాంబాబు తెలిపారు. హిరమండలంలోని భవిత కేంద్రంలో ఫిజియో థెరపిస్ట్ డాక్టర్ గ్రేస్ శాంతి ఫిజియో థెరపి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ కె.రాంబాబు మాట్లాడుతూ ప్రతి బుధవారం భవిత కేంద్రంలో దివ్యాంగుల గల పిల్లలకు ఫిజియో థెరపి నిర్వహించడం జరుగు తుందని దివ్యాంగుల గల పిల్లలకు ఫిజియో థెరపి ఎంతగానో దోహదపడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.సీతంనాయుడు, ఎస్.గోవిందరావు, పిల్లలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పలు పరామర్శల్లో పాల్గొన్న సిరిపురం తేజేశ్వరరావు



పాతపట్నం, జూలై 12 ప్రభాతవార్త

పాతపట్నం మండలం బగదల గ్రామానికి చెందిన శిష్టు రాజు భార్య శిష్టు నాగరత్నం ఇటీవల అనారో గ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న పాత పట్నం నియోజకవర్గ నాయకులు సిరిపురం తేజేశ్వరరావు ఆ కుటుంబాన్ని పరామర్శించి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అలాగే మండలం పెద్దలొగిడి గ్రామానికి చెందిన మండల భాస్కరరావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈయన కుటుంబాన్ని కూడా సిరిపురం తేజేశ్వరరావు పరామర్శించి అతని చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ రెండు కార్యక్రమాల్లో శిష్టు ధర్మారావు, దారపు గోవిందనాయుడు, దారపు సతీష్, బలగ గౌరినాయుడు, సిరిపురం బాబూరావు, సరాలి సర్పంచ్ పడాల షన్ముఖరావు, మామిడి చినబాబు, మామిడి కామరాజు, మండల భుజంగరావు, మండల ప్రసాదరావు, మండల తిరుపతిరావు, తూలుగు గిరి, మిత్రబృంద సభ్యులు ఉన్నారు.

## బూర్గం గ్రామపంచాయితీలో జగనన్న సురక్ష

పాతపట్నం, జూలై 12 ప్రభాతవార్త



పాతపట్నం మండలం బూర్గం గ్రామపంచాయతీ సీతారాంపల్లి, బోరుభద్ర గ్రామపంచాయతీల పరిధి లోని బూర్గం సచివాలయంలో బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమం చేపట్టారు. మండలస్థాయి అధికారు లతో పాటు పాతపట్నం డిసిసిబి డైరెక్టర్ శ్యాంసుందర రావు, సర్పంచ్‌లు, ప్రహ్లాదపుల్ల కుమార్‌రెడ్డి, శ్రీనివాసరావు, వైసీపీ మండల పార్టీ అధ్యక్షులు ప్రదీప్, సూర్యం, పలువురు పాల్గొన్నారు.



## గుర్తు తెలియని మృతదేహం లభ్యం

పాతపట్నం, జూలై 12 ప్రభాతవార్త

మండలం గోపాలపురం గ్రామ సమీపంలోని మహేంద్రతనయ నదిలో గుర్తు తెలియని మృతదేహం లభ్యమైంది. ఇతని వివరాలు తెలియడం లేదు. ఎవరికైనా ఇతను ఎవరో తెలిస్తే పాతపట్నం పోలీస్‌స్టేషన్‌కు తెలియజేయాలని పోలీసులు తెలిపారు.

## ఆత్మహత్యకు పాల్పడిన గుర్తు తెలియని వ్యక్తి

పాతపట్నం, జూలై 12 ప్రభావార్త



పాతపట్నం కాపువీధి కాజీయేజంక్షన్ వద్ద మహేంద్రతనయ నది బ్రిడ్జిపై నుంచి దూకి గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## పిఎంఇజిపి రుణాలపై అవగాహన



పాతపట్నం, జూలై 12 ప్రభాతవార్త

స్థానిక మండల ప్రజాపరిషత్ సమావేశ మందిరంలో బుధవారం వెలుగు ఎపిఎం ఆధ్వర్యంలో పిఎంఇ జిపి రుణాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైస్ ఎంపీపీ సవిరిగాన ప్రదీప్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ చిన్న, సన్నకారు వ్యాపారులకు, రైతులకు, నిరుద్యోగ యువతకు, స్వయం శక్తి సంఘాల మహిళల పురోభివృద్ధికై వ్యక్తిగత రుణాలు ఇచ్చేందుకుగాను ప్రభుత్వం పిఎంఇజిపి రుణాలు మంజూరు చేయనుంది. అందుకుగాను వెలుగు సిబ్బంది, సిసిలు ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ప్రతినిధి దొర పార్వతీశం, ఎపిఎం మణిరత్నం, ఎస్‌బిఐ, ఆంధ్రాబ్యాంక్, డిసిసిబి, ఎపిజివిబి బ్యాంకులు ప్రతినిధులు, పెద్దింటి తిరుపతిరావు గోకవలస రాం, పెద్దింటి రాజాతో పాటు వెలుగు సీసీలు సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years

## గోవిందపురంలో జగనన్న సురక్షపై అవగాహన

సంతబొమ్మాళి, జూలై 12 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం గోవిందపురం సచివాలయంలో సర్పంచ్ రెయ్యి రామిరెడ్డి అధ్యక్షతన బుధవారం జగనన్న సురక్ష అవగాహన కార్యక్రమం జరిగింది. గురువారం నుంచి ప్రతి ఇంటికి తిరిగి వారి సమస్యలు అడిగి తెలుసుకోవాలని వాలంటీర్లు, గృహ సారధులకు సూచించి దిశా నిర్దేశం చేశారు. ఈ నెల 20న మన సచివాలయంలో జరుగు జగనన్న సురక్ష శిబిరం రోజున సచివాలయం పదరిధిలో ప్రజలకు సంక్షేమ పథకాలు, కావల్సిన ధృవపత్రాలు శతశాతం అందించాలని సర్పంచ్ సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎస్.ఢిల్లేశ్వర రావు, వాసు,చిన్నారావు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, గృహసారధులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే జగన్ సర్కార్ లక్ష్యం

### ఆంధ్రప్రదేశ్ శాసన సభాపతి తమ్మినేని సీతారాం

ఆమదాలవలస, జూలై 12 ప్రభాతవార్త



భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సుస్థిరంగా సుభిక్షంగా ఉంచే శక్తి ఒక్క జగన్మోహన్‌రెడ్డికి మాత్రమే ఉందని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. బుధవారం ఆమదాలవలస మున్సిపాలిటీ పరిధిలోని మెట్టెక్కివలస 11వ వార్డు పుట్టవీధి, కుప్పిలివీధిలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. వార్డులో ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత ం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయో లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు అందిన ప్రభుత్వ లబ్ధిని సచివాలయ సిబ్బందితో కలిసి వివరించారు. ఎవరికైనా అర్హత ఉండి సంక్షేమ పథకాలు అందకపోతే గ్రామసచివాలయంను సంప్రదించాలని సూచించారు. ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకు రావాలని కోరారు. గత నాలుగేళ్లలో మండలంలో ప్రతి గ్రామంలో జరిగిన అభివృద్ధిని ప్రజానీకం ముందు ఉంచేందుకు ఈకార్యక్రమం దోహదపడిందన్నారు. ప్రజల్లో మరింత అవగాహన చైతన్యం కల్పించే విధంగా చివరి లబ్ధిదారునికి కూడా పథకాలు అందుతున్నాయా లేదా అనే విషయాన్ని వారి నుంచే తెలుసుకునే ప్రయత్నం చేయడం గొప్ప విషయమన్నారు. ప్రభుత్వం అమలుచేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను గ్రామస్థాయి వరకు తీసుకు వెళ్లి సకాలంలో ప్రజలకు అందించేందుకు ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవి సుధాకర్, రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్, మున్సిపల్‌మాజీ ఫ్లోర్‌లీడర్ బొడ్డేపల్లి రమేష్‌కుమార్, వార్డు సచివాలయాల కోఆర్డినేటర్ అల్లంశెట్టి ఉమామహేశ్వరరావు, బొడ్డేపల్లి అజంత కుమారి, బొడ్డేపల్లి రవి, దుంపల శ్యామలరావు, కుప్పిలి సత్యన్నారాయణ, సంపతిరావు రామారావు, మామిడి రమేష్, సాదు చిరంజీవి, కూన రామకృష్ణ, పొడుగు శ్రీను, అనిల్, రవికాంత్, విజయ్, నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## బ్రెడ్స్-ఏపిపిఐ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో గిరిజన రైతులకు విత్తనాలు పంపిణీ

కొత్తూరు/పాతపట్నం, జూలై 12 ప్రభాతవార్త



పాతపట్నం మండలం పరిధిలోని పెద్దసున్నాపురం గ్రామపంచాయతీకి చెందిన దరఖాస్తుగూడ, బంబడుగూడ మారుమూల గిరిజన గ్రామాల్లో స్థానిక బ్రెడ్స్-ఏపిపిఐ (వేదవాహిని) ప్రాజెక్ట్ సిబ్బంది ఆర్.రామకృష్ణ, ఎం.లవకిషోర్‌ల ద్వారా బుధవారం పలువురు గిరిజన రైతులకు చిరుధాన్యాలైన కందులు, జొన్నలు, రాగులు, సామలు, కొర్రలు తదితర (మిలెట్స్) పంపిణీ చేయడం జరిగింది. ఈ మేరకు ప్రాజెక్ట్ సిబ్బంది మాట్లాడుతూ ఆధునిక ప్రపంచంలో చిరుధాన్యాల పంటలు అంతరించిపోతున్న తరుణంలో వేదవాహిని ప్రాజెక్ట్ సాయంతో బ్రెడ్స్ సేవా సంస్థ గిరిజన గ్రామాల్లో రైతులకు చిరుధాన్యాల అవసరం ఆవశ్యకత విలువలు ప్రాముఖ్యత వాటి వాడకం వలన కలిగే ప్రయోజనాలను గిరిజన రైతులకు అవగాహన కార్యక్రమాల ద్వారా చైతన్య పరుస్తూ తిరిగి ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో పునరుద్దరించాల్సి న అవసరం ఎంతో ఉందని వివరించారు. చిరుధాన్యాల పంటలు వేయడం వలన ప్రధాన పంటకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. అలాగే చిరుధాన్యాల్లో విలువైన పోషక పదార్థాలు ఉన్నాయన్న సంగతిని గిరిజన రైతులకు మరోసారి ప్రాజెక్ట్ సిబ్బంది ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రస్తుత కాలంలో చిరుధాన్యాలకు బహిరంగ మార్కెట్ మంచి డిమాండ్ ఉండడంతో పాటు వాడకం కూడా పెరిగిందన్నారు. కావున ప్రతి గిరిజన రైతు ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో సాంప్రదాయ పంటలను వేసేందుకు ముందుకు రావాలని సూచించారు. దీంతో పాటు గిరిజన సాంప్రదాయ పంటలను కాపాడాల్సి న బాధ్యత గిరిజన రైతులపైనే ఉందన్నారు. కార్యక్రమంలో బ్రెడ్స్-ఎపిపిఐ ప్రాజెక్ట్ సిబ్బంది ఆర్.రామకృష్ణ, ఎం.లవకిషోర్ పలువురు గిరిజన రైతులు పాల్గొన్నారు.

## జనసేన అధినేత చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలంటూ 'మామిడి' డిమాండ్



కొత్తూరు, జూలై 12 ప్రభాతవార్త

జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ ఇటీవల గ్రామ వాలంటీర్ల వ్యవస్థపై చేసిన వ్యాఖ్యలు భేషరతుగా క్షమాపణ చెప్పి తిరిగి వెనక్కి తీసుకోవాలని రాష్ట్ర తూర్పుకాపు కార్పోరేషన్ చైర్మన్ మామిడి శ్రీకాంత్ డిమాండ్ చేశారు. కొత్తూరులో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ అధికార ప్రభుత్వ పాలనలో తప్పులుంటే విమర్శించే హక్కు ప్రతిపక్షాలకు ఉందని వాటిని అధికారపక్షం సరిదిద్దుకుని ప్రజలకు ప్రభుత్వ సేవలు అందించడం జరుగుతుందన్నారు. నాలుగేళ్ల పాలనలో ప్రజలకిచ్చిన హామీలు 98 శాతం నెరవేర్చడం జరిగిందని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో వాలంటీర్ వ్యవస్థ అమలులోకి తీసుకు వచ్చి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఎటువంటి అవినీతి అక్రమాలు లేకుండా పారదర్శకంగా ప్రజలకు సక్రమంగా అందిస్తున్న వాలంటీర్ వ్యవస్థపై సినీనటుడు, జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ తప్పుడు వ్యాఖ్యలు చేయడంపై మామిడి శ్రీకాంత్ తప్పుబట్టారు. జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలు పట్ల ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతుందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. సమావేశంలో స్థానిక సర్పంచ్ ప్రతినిధి వైసీపీ నేత పడాల లక్ష్మణరావు, మండల పరిషత్ మాజీ అధ్యక్షులు స్వర్గీయ గోగుల చెల్లంనాయుడు తనయుడు వరప్రసాద్‌నాయుడు, యడ్ల గోవిందరావు, పిన్నింటి రామారావునాయుడు, కొమనాపల్లి వలిసినాయుడు, దారపు శ్రీరామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే జగనన్న సురక్ష




కోటబొమ్మాళి, జూలై 12 ప్రభాతవార్త

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే జగనన్న సురక్ష ముఖ్య ఉద్దేశ్యమని ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావు, జెడ్పీటీసీ దుబ్బ వెంకటరావులు అన్నారు. బుధవారం మండల కేంద్రం కోటబొమ్మాళి సచివాలయం వద్ద ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 11 రకాల వివిధ ధృవపత్రాలు లబ్ధిదారులకు ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. ప్రజలకు మరింత చేరువ చేయాలన్న ఉద్దేశ్యంతో ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు వారు తెలిపారు. లబ్ధిదారులకు వివిధ ధృవపత్రాలు అందజేశారు. సర్పంచ్ కాళ్ల సంజీవరావు,మండల ఉపాధ్యక్షుడు బోయిన నాగేశ్వర రావు, మండల ప్రత్యేకాధికారి డాక్టర్ మంద లోకనాథం, ఎంపీడీఓ కె.ఫణేంద్రకు మార్, పంచాయతీ రాజ్ ఏఈ లతాశ్రీ, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ కావ్యశ్రీ, గృహనిర్మాణశాఖ ఎఇ ఆర్.పాపి నాయుడు, ఉపతహ శీల్దార్ ఆర్.మధు, సచివాలయం సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, లబ్ధిదారులు పాల్గొన్నవారిలో ఉన్నారు




# ₹ 2,900 కోట్ల విలువైన జాతీయ రహదారుల ప్రాజెక్టులకు శంకుస్థాపన

**గురువారం, 13 జూలై 2023 | 11:30 గం.ల.కు | తారక రామ స్టేడియం, తిరుపతి**

## నాయుడుపేట – తూర్పు కనుపూర్ సెక్షన్

(పొడవు: 35 కి.మీ., **NH-71** | వ్యయం: ₹ 1399 కోట్లు)

## చిల్లకూరు క్రాస్ – కృష్ణపట్నం పోర్ట్ సౌత్ గేట్ సెక్షన్ వయా తూర్పు కనుపూర్

(పొడవు: 36 కి.మీ., **NH-516 W** | వ్యయం: ₹ 909 కోట్లు)

## తమ్మినపట్నం – నారికెల్లపల్లె సెక్షన్ మరియు ఇపూరు నుండి కృష్ణపట్నం పోర్ట్ వరకు డెడికేటెడ్ పోర్ట్ రోడ్డు పొడిగింపు

(పొడవు: 16 కి.మీ., **NH-516W & NH-67** | వ్యయం: ₹ 610 కోట్లు)

- కృష్ణపట్నం పోర్టుకు అంతరాయంలేని మరియు సురక్షితమైన అనుసంధానం
- నేషనల్ మాస్టర్ ప్లాన్ రోడ్లకు, ఇండస్ట్రియల్ నోడ్లకు మరియు నెల్లూరు SEZ కు వేగవంతమైన అనుసంధానం
- తిరుపతిలో గల శ్రీ బాలాజీ క్షేత్రము మరియు శ్రీ కాళహస్తిలో గల శివ క్షేత్రము వంటి ధార్మిక ప్రదేశములను సందర్శించే భక్తులకు మరింత సౌకర్యం
- నేలపట్టు పక్షి అభయారణ్యం మరియు శ్రీ హరికోటలోని షార్ వంటి పర్యాటక ప్రదేశములను అనుసంధానించడం ద్వారా పర్యాటక అభివృద్ధి
- పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాల కల్పన.

CBC 37107/15/0020/2324

## నితిన్ గడ్కరి

కేంద్ర మంత్రివర్యులు, రోడ్డు రవాణా మరియు జాతీయ రహదారులు

వారి అమృత హస్తాల మీదుగా

వీరి ఘనమైన సమక్షంలో

**జనరల్ (డా.) వి.కె. సింగ్ (రిటైర్డ్)**
కేంద్ర సహాయ మంత్రివర్యులు
రోడ్డు రవాణా, జాతీయ రహదారులు మరియు పౌర విమానయానం

**దాడిశెట్టి రామలింగేశ్వర రావు**
రహదారులు మరియు భవనాల శాఖ మంత్రివర్యులు,
ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం

పార్లమెంటు సభ్యులు

**బీద మస్తాన్ రావు | వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి | మద్దిల గురుమూర్తి**

www.morth.nic.in | www.facebook.com/MoRTHIndia | www.twitter.com/MoRTHIndia

FASTag
• Saving invaluable time of approx 40 crore hours per year • Saving fuel of approx 35 crore liters per year
• Ecological conservation by producing less carbondioxide of approx 10 lacs ton per year
Use FASTag... and contribute to the nation...

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.